శ్రీ భగవద్గీతా గర్భిత భావబోధిని

శ్రీ కోటా వెంకటరామానుజులు నాయుడుగారు రచించినది.

తెనుగులో, శ్రీమద్భగవద్గీతకు ఇంత చక్కని మహాభాష్యం మరొకటి లేదు. శ్రీ నాయుడుగారు భగవద్గీత అంతా చిరకాలం పారాయణ చేసీ, మననం చేసీ, మథించీ తాము తెలుసుకున్న గూఢార్థాలన్నీ లోకశ్రేయస్సుకోరి యీ గ్రంథరూపంగా భద్రపరిచి మనకు ప్రసాదించారు. వారు, ప్రతీ శ్లోకానికీ ముందు ప్రతిపదార్థం ఇచ్చారు. తరవాత ప్రశ్నోత్తరాల రూపంగానూ వివరణరూపంగానూ గూఢార్థాలన్నీ ఉల్లేఖించారు. ఈ గ్రంథం పరిశీలించకుండా ఎవ్వరైనా సరే "మేము భగవద్గీత చదివాము" అనుకోడం సాహసం అనిపించుకుంటుంది. రాయలు సైజున 724 పేజీలూ, 16 పేజీల అవతారికా గల గొప్ప గ్రంథం. కాలికో బైండు చెయ్యబడ్డది. కాని వెలమాత్రం పరమ సులభం. 6-0-0

సరస్వతీ గ్రంథమండలి : ౨

శుభయోగము

రెండవ భాగము

(శ్రీ సురేంద్ర మోహన భట్టాచార్య)

అనువాదకుఁడు :

"కవిరాజహంస — కవికులాలంకార"

శ్రీ ప్రోలేటి పార్వతీశము

(శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు)



పబ్లిషర్సు : అద్దేపల్లి అండ్ కో

సరస్వతీ పవర్ ప్రెస్

రాజమహేంద్రవరము

First Edition 1949

Saraswathi Power Press, Rajahmundry
Printed and Published by
A. Lakshmana Swamy Naidu
For Addepally & Co., Educational Publishers
Order No. 5347/1949

అవతారిక



ఈ శుభయోగమును వంగభాషయందు రచించిన కవిచంద్రుఁడు శ్రీ సురేంద్ర మోహన భట్టాచార్యులవారు. ఇది యా కవిశిరోమణి కావ్యమున కాంధ్రానువాదము. సాంసారికంబులగు నవలలలో నిది యుత్తమశ్రేణికి జెందినదని చెప్పవచ్చును.

ఇందుఁ బరస్పరైకమత్యమును బాటింపక స్వార్థపరత్వముచే భిన్నాకాంక్షులై సహోదరులు వ్యష్టిత్వము నాపాదించుకొనుటవలన గుటుంబము లెట్లు సర్వనాశనము లగుచుండునో విదేశ సాంప్రదాయానుసారంబుగా విద్యాభ్యాసము గావించి యందలిసారమును సంపూర్ణముగ గ్రహింపఁజాలక స్వదేశసదాచారముల నీసడించుటయె నాగరకత యని భావించి కేవల భౌతిక సుఖాభిలాషులై విద్యాధికులుకూడ స్వధర్మమును బరిత్యజించి యెట్లధఃపతితు లగుచుందురో, యన్యోన్య సామంజస్యము గల సమష్టికుటుంబములం దెట్టిస్వర్గసుఖము కరతలామలకమై యుండునో యీ నవలయందుఁ గన్నులఁగట్టినట్లు, మానసముల కద్దినట్లు యథోచితముగ వర్ణింపఁ బడియుండెను.

మానవత్వముం గాంచినందు కైహికాముష్మికసుఖంబుల నందఁగోరి తమలోఁ దా మన్నదమ్ములును, తల్లిబిడ్డలును, నత్తకోడండ్రును, బంధుమిత్రులు నగు నరనారీమణు లెల్లరు నీ నవలను శ్రద్ధతోఁ బఠించి నేర్చుకొనఁదగిన యుత్తమవిషయములిం దెన్నియో యున్నవని చెప్పుట కెట్టిసంశయమును లేదు. ఈ నవలాపఠనమువలన గొన్ని కుటుంబములైనను నిందలిపరమార్థమును గ్రహించి భారతవర్షోచితగార్హస్థ్యధర్మముల నవలంబించి పరమసుఖానందపరిపూర్ణములై యనేకసంసారముల కాదర్శస్వరూపములు గాకపోవని విశ్వసించుచున్నాము.

అనువాదకుఁడు

రెండవ భాగము

ఇంకను బాగుగ నెండ యెక్కకుండఁగనే పాంచకడీ యింటికి వచ్చెను. శచీశోనియభావముచే నింటివారందఱును దుఃఖించుచుండిరి. పాంచకడీ వచ్చినవెంటనే వదినె యగుగౌరాంగి గదిలోనికిఁ బోయెను. అప్పు డామె పరుండి యుండెను. పాంచకడీ "వదినే! లెమ్ము! ఏడ్చుటవలన నేమియును లాభములేదు. ప్రాణములర్పించినను గూడ నా మాణిక్యము మన కిఁక లభింపదు. అట్లుదొరకుట కవకాశమే యున్నచో నాయీ నిరర్థకశరీరమునమర్పించి నేనా కార్యమును సాధించియే యుందు" ననెను.

గౌరాంగి లేచి కూర్చుండి గోలుగోలున నేడ్చుచు "వాఁడెప్పుడును నీచెంతకు రావలె నని యుబలాటపడుచుండెడివాఁడు. మందభాగ్యురాల నగునేనే యాతని బలవంతముగ నడ్డగించి నిన్నుఁ జేరనిచ్చెడి దానను గాను. ఆపాపకార్యముచేతనే యాతఁడు కోపగించి నన్నుఁ ద్యజించిపోయినాఁడు! — బాబూ! శచీ! మీనాన్న యింటికి వచ్చినాఁడు! ఒక్కసారి రమ్మునాయనా! ఇఁక నేనెన్నఁడును నిన్నడ్డగింపను! తండ్రీ! ఒక్కసారి రావా?" అని యేడువఁదొడంగెను.

ఆసమయమునకు సరిగా దుర్గాంబ యటకు వచ్చి పాంచకడీని జూచి "ఇదేమిబాబూ! ఇప్పుడు నీవుమరల నేడ్పించుచున్నావా? — రామా! మీయత్తయ్య యేడ్చుచున్నది. ఒకసారిరమ్ము! నిన్నుఁ జూచియైన కొంచెము ప్రాణము కుదురుపఱచుకొనునేమో! పాంచకడీబాబూ! మఱచిపోవుచున్న వన్నియును స్మృతికిఁ దెచ్చి యేడ్పింపకుము! నీవు కొంచెమావల నుండుము!" అనెను. పాంచకడీ వెంటనే వెడలిపోయెను.

రామసేవకుఁడును దుర్గాంబయు స్థిరముగా నీయింటనే యుందురనియు, పుత్రహీనయగు గౌరాంగికి రామసేవకుఁడు పాలకపుత్రుఁడుగా నుండుననియు నానాఁడే నిశ్చయ మయ్యెను. పాంచకడీ యందుకు సంతోషింపలేదు. ఇంటిలోని వా రెవ్వరికినిగూడ నది యిష్టము

లేకుండెను. కాని గౌరాంగిమాట కాయింటిలో నెదురుచెప్పువా రెవ్వరున్నారు?

మఱికొన్నినాళ్లకు దానేశునికడనుండి పాంచకడీ కొకయుత్తరము వచ్చెను. అందిట్లున్నది:—

"చాలదినములనుండి మీయుత్తరములు లేవు. అన్నగారి కుమారుఁడు మరణించెననువార్త తెలిసి చాల విచారించితిని. కాని విధివిధానమునకు మానవు లేమి చేయఁగలరు? నేనింటికి వచ్చుట కెంతేపని కేమియును బంపకుండుట కనేక కారణములున్నవి. జీవితమునందనేక నిష్ఠుర కష్టములు వచ్చి పోవుచుండును — ఇప్పుడు నేనుద్యోగమును వదలివైచితిని. ఇక్కడఁ గలకత్తాలో స్వాంతముగా నొకగొప్పవైద్యశాలను స్థాపించితిని. నేనొక్కఁడను బనులన్నియు జూచుకొనఁజాలను. నీకింటి యొద్ద నంతగా ముఖ్యమైనపనులు లేవుగదా! ఈయుత్తర మందగానే నీవు బయలుదేఱి రమ్ము! ఇక్కడఁ గార్యభార మంతయు నీపై నుంచి నేను నిశ్చింతుఁడనై వైద్యవ్యాపారము సాగించుకొందును. ఈసందర్భమున నమ్మకముంచి యితరులకిది యంతయు నొప్పగించుట కష్టము. ఇంటియొద్ద నందఱును క్షేమముగ నున్నారని తలఁచెదను. విశేషములు వ్రాయుము"

శ్రీ దానేశుఁడు —

పాంచకడీ యాయుత్తరము చదివి యందఱికిని వినిపించెను. గౌరాంగి విని యందలి మంచిచెడ్డలను గూర్చి యేమియుఁ జెప్పలేదు. పుత్రశోకతప్త యగుచు నామె యింటిగొడవలలో నేమియుఁ జేయఁ జేసికొనుట లేదు. రమాదేవియు విచారముచే మంచముపట్టి యుండెను. కాని యభిమానురాలగుటచే నామెయే యన్నియును జూచుకొనవలసి యుండెను. ఇంతకష్టములో నుండియు నామె సంసార మెప్పటివలెనే జరుగుచుండ నమనాళ్లతో గనుపెట్టుకొనియుండెను. [illegible]

పాంచకడీని గాంచి "బాబూ! ఇప్పటికైన నాని దురదృష్టము వదలిన భాగ్యమునకు నీవు పోయెదవు! ముజఫరుపురము వదలినాఁడవుగదా! ఇఁకనైన భాగ్యవంతుడవయ్యెదవు. సీతానాథునికి సహాయముగా నుండుము!" అని చెప్పెను.

శాంతిదేవి ఎన్నియో నోములు నోచుచుండెను. ఎందఱో దేవతలను బూజించుచుండెను. ఎన్నియోవిధములఁ బ్రార్థించుచుండెను. ఇవి యన్నియు నెందుకొఱకు? గృహనాథునకు సమృద్ధి కలుగవలెనని — అతనికి మంచినడవడి యేర్పడవలయునని — ఆ దేవత లందఱికి నామె యెడల జాలిగాని, యామె సత్కర్మములచే సంతుష్టిగాని కలిగినదో లేదో చెప్పఁజాలము. కాని పాంచకడీ కలకత్తాకుఁ బోవుట యింటి వారి కందఱికిని సమ్మతముగనే యుండెను. శచీకుఁడు గూడ నాయింటిని విడిచి పోవలెనని పాంచకడీకిని తొందరగనే యుండెను.

పాంచకడీ కలకత్తాకుఁ బయనమయ్యెను. "ఒకసారి మీయన్నగారినింటికి రమ్మని చెప్పుము!" అని పాంచకడీతో జెప్పవలెనని శాంతిదేవి మిగుల నుబలాటపడెను. కాని సిగ్గుచే నామె యేమియును జెప్పఁజాలకపోయెను. ఆమెమనసులోని వాంఛ మనసునందే విలీనమైపోయెను. పాంచకడీ ప్రయాణమై పోయెను.

౪

ఇఁక క్షితీశుని సంగతి తెలిసికొనవలసి యున్నది. అతఁ డిప్పుడు దత్తవారింటనుండెను. ఆయూరికి మూఁడుమైళ్ళలో నున్న రామపురపువర్తకుని యొద్ద నాతఁడు నెల కాఱురూప్యముల వేతనమునకుఁ బని చేయుచుండెను. అతఁడు ప్రతిదినమును దెల్లవారుజామున లేచి బావయగు హరిచరణుని పొలముపనులను జూచుకొని యింటికివచ్చి స్నానముచేసి వంట యైనచో వేడియన్నము దిని లేకున్నచో జలిదయే భుజించి యుదియు

నీళ్ళన్నట్టో నింత తేనీరు త్రాగి తొమ్మిదిగంటలకుఁ బయలుదేరి నాయనపురమునకుం బోయి, రాత్రి తొమ్మిది గంటల కింటికి తిరిగి వచ్చుచుండెను.

నాయనపురమున వారమునకు రెండుసంతలు జరుగుచుండెను. ఆ చుట్టు ప్రక్కల పల్లెలవారందఱును దమకుఁ గావలసిన వస్తువులు నాసంతలోనుం బోయి కొని తెచ్చుకొనుచుందురు. నేఁడు సంతదినము. క్షితీశుఁడు కూరగాయలను, కొన్ని వస్తువులను మూటలు గట్టుకొని నెత్తిమీఁదను బుజముమీఁదను బెట్టుకొని యతిశ్రమతో నింటికి వచ్చుచుండెను. రాత్రి తొమ్మిదిగంటలు కూడ దాటిపోయెను. చీకటిరాత్రి! మబ్బు క్రమ్ముకొని చినుకులు పడుచుండెను. ఆతని కట్టుబట్టలును, తలయు, సకలాంగకములును తడిసిపోయెను.

అతఁ డాయాసముతో వగర్చుకొనుచు నత్తవారింటికి వచ్చెను. అప్పుడు హరిచరణుఁ డింట గూర్చుండి తల్లితోడను, అక్కచెల్లెండ్రతోడను, సుఖసంభాషణములు గావించుచుండెను. క్షితీశుఁడు బాడి కాళ్ళతో, తడిబట్టలతో, అనాచ్ఛాదనముతో, క్లాంత దేహముతో నుండెను. అప్పటి యాతని యవస్థను, ఆకారమును వాని తల్లిదండ్రులైన నన్నదమ్ములైన జూచియుండినచో జాలిచే వారినయనములు బాష్పజల పరిపూర్ణములు గాక మానవు! — ఆతనిం గాంచినంతనే హరిచరణుఁడు పకపకన నవ్వెను. ఆతని తల్లిగూడ నవ్వుచు "దరిద్రుఁడు! ప్రాసంతైనను బుద్ధిలేదు!" అనెను.

క్షితీశుని భార్య శివమోహిని యామాట విని మొగము ముడుచుకొని చటాలున నించుక జరగి కూర్చుండెను. కాని, యాసంగతి నెవ్వరును గనుపెట్టలేదు. క్షితీశుఁడు మిగులలజ్జితుఁ డయ్యెను. ఆతఁడు మూటలను క్రిందికి దింపి నిట్టూర్పు విడుచుచు "తల్లీ! విశ్వజననీ! ఇంకను! నాకెట్టిపాటులు పెట్టవలె నని తలఁచుచున్నావు!" అని యనుకొనెను.

మాటలాడినంతనే హరి నవ్వుచు "ఏమి యీ మాటలాడినావు!" అనెను. క్షితీశుఁడు [illegible] "[illegible] కాక మరేమనుకుంటివి?" యనెను.

హరి — నీకు బుద్ధి లేదు. అందుచేతనే యింత రాత్రివఱకు పని [illegible]! ఓహో — [illegible]!

క్షితీ — [illegible] తగిలి [illegible].

హరి — తరువాత మందు తెచ్చితివా?

క్షితీ — కొంచెము తెచ్చితిని!

హరి — కొంచెమేమి?

క్షితీ — డబ్బు లేదు. ఈనెలజీతము ముందుగనే చాలవఱకు వాడితిని. నేటిసంతకర్చుకే సొమ్ము చాలలేదు.

హరి — ఇదే నీ పాడుగుణము! ముందుగనే యంతయుఁ దీసి కూర్చుంటావా?

క్షితీ — ఏమి చేయుమను? నాకాకలి యెక్కువ — తెలివి తక్కువ!

హరి — కొంచెము తంబాకు చేసియిమ్ము.

క్షితీ — ఉండుము! గుండెలలో పోటుగ నున్నది కొంచెము నే పోనిమ్ము! తరువాతఁ జేసియిచ్చెదను.

హరి — నీకింత బద్ధకమేమి? మనుష్యులకు బద్ధకమే దరిద్రహేతువు! నాకు తంబాకు చేసియిచ్చి తరువాతఁ గాలునేతులు గడుగుకొని బట్టలను విడువుము!

క్షితీశుఁడు పరిశ్రాంతుఁడై యున్నను బావచెప్పినపని చేయక తప్పినది గాదు. అప్పుడు డాక్తరియత్తగారు చల్లగా "నేడు మేమందఱమును ఘోషుగారింటికి భోజనమునకుఁ బోయితిమి — నిన్నును బిలిచినారు. కాని నీకవకాశము లేకపోయెను. వేళతప్పి భుజించుటచే రాత్రి యెవ్వరును భోజనము చేయ నిష్టపడలేదు. అందుచే నీయొక్కనికొఱకు వంట చేయలేదు. నీవీరాత్రికి గొన్ని యటుకులు దిన్నుము. ఏమందువు?" ననెను.

“తప్పు చేసితిని” అని శ్రీతీశుండు చెప్పుచు నాలుగు పాట పాడి జత గాజులను గర్వముతో ధరించి వైచుచుండెను. కొంతసేపటికి గొన్ని యుడుకులును, గొన్ని పాలును, గొంత బెల్లము నాతనికి నిచ్చెను. శ్రీతీశుండు వాటిని గబగబ నంజు వైచి తిన్నగా శయనగృహమునకుఁ బోయెను. శివమోహిని గంభీరస్వరముతో నాతనింగూర్చి “తెచ్చి తిరా?” అని ప్రశ్నించెను.

శ్రీతీశుండు వినమ్రకరుణాస్వరముతో “లేదు” అనెను.

“లేదా? మంచిది!” అనుచు శివమోహిని కోపోద్రేకముతో బడకపైనుండి లేచి “అయ్యో! ఏమని నా బ్రతుకు? దేవా! నావంటి నిర్భాగ్యురాలిని దీసికొని పోవుటకు నీకేల కష్టము? ఏమి? నేనెన్ని పాపములు చేసి పుట్టితినో యీ మగనితో కాపురము సేయవలెను? పరమేశ్వరా! నాపాపముల కవధి లేదా?” అని ప్రశ్నించి బోరగిలపడి యేడువఁదొడంగెను.

శ్రీతీశుండు భయపడుచు “వినుము! ఇంతమాయ చేయుచున్నావే? నాచేతిలో డబ్బున్నచో నీకొక చీర కొని తెచ్చుటకు లోభింతునా? ఏమి చేయుదును? నాకును గష్టముగనే యున్నది. దేవుఁడు కరుణించినచో నెప్పటికైన మనకష్టములు తీరును. లేకున్నచో మనబ్రదుకింతే!” అనెను. శివమోహిని “పాడుమొగముదానను! బుద్ధిలేక నీవంటి వానిని యాచించితిని! ఈబెల్లిమాటలతో నేమిపని! చాలుచాలు!” అనియొకప్రక్కకొత్తిగిలి చుఱచుఱలాడుచుండెను.

శ్రీతీ — ఏమని చెప్పుదును! నాకాలుకూపాలజీతము! సంత ఖర్చులు నేనే పెట్టవలెను! ఎనిమిదిసంతలకు నెనిమిదిరూపాయలకుఁ దక్కువ గాదు. మీయన్నగారొక దమ్మిడీయైన నిచ్చుటలేదు.

శివమోహిని పాదములతో మంచపుపట్టెలపైఁ గొట్టుచు వికారస్వరముతో “ఎంతనీచబుద్ధి! మాయన్న మనయిద్దఱిని రెండుపూటలను

మేపుచున్నాఁడు. నీవు రెండుకాయలను, రెండుకూరలను దెచ్చినంత మాత్రమున నేమైనట్లు? ఇఁక మీరు తేనక్కఱలేదు. మీ పని మీరు చూచుకొనుఁడు! నాయదృష్ట మెట్లున్నదో యట్లగును!" అని యాతని ననేకవిధముల నిందింప నారంభించెను. అట్టియవస్థలో క్షితీశుఁడు శయ్యపై స్థానమును బడయఁజాలక గదిలోఁ గూర్చుండి మంచిపుస్తక మేదియును లేకుండుటచే నూతనపత్రికను జదువుకొనుచుఁ గూర్చుండెను. శివమోహిని నిద్రించెను. తరువాత క్షితీశుఁ డామెప్రక్క నించుక చోటు చేసికొని పరుండి యా రాత్రి వేగించెను.

౪౭

హరిచరణుఁడు వేకువజాముననే లేచి క్షితీశుని లేపి "కూలివాండ్రు పొలమునకుఁ బోవుచున్నారు. వారిలోఁ గొందఱి నొకపొలమునకును, గొందఱిని మఱియొక పొలమునకును బంపి వారికిఁ బనులు చెప్పి వచ్చి తరువాత నీవు నీపనిలోనికిఁ బొమ్ము!" అని యాజ్ఞాపించెను.

క్షితీశుఁ డించుక సంకోచముతో "రెండుపొలములకును బోయి కూలివాండ్రకుఁ బని చెప్పి వచ్చునప్పటికి రెండుజాములు [illegible] మూసను. నేను పనిలోని కెప్పుడు పోవుదును! కొన్నాళ్ళనుండి యాలస్యముగ వచ్చుచుంటి నని సాహెబుగారు విసుఁగుకొను చున్నాఁడు!" అనెను.

హరి — అందుకు నేనేమి చేయుదును? నాపనిని మాత్రము నీవు చూడవలదా? మీయిద్దఱిపొట్టలును నీ యాఱు రూపాయలతోనే నింపుచున్నావా?

క్షితీశుఁ డేమియు మాఱు చెప్పక పైపైని గుడ్డ పైఁ జేసికొని పొలమునకుఁ బోయి పదిగంటల కాయాసముతో నింటికి వచ్చునప్పటికి పెద్ద యల్లుఁడగు రామచరణుఁడు వచ్చియుండెను. అతఁ [illegible]

దైనను భాగ్యవంతుఁడై యింకను సంపాదించుచుండెను. కురూపియైనను, చదువులేనివాఁడైనను ధనవంతుఁ డగుటచే నాతనిభార్య మెడలనిండఁ గావలసినన్ని నగలను జేయించెను. ఇరుగుపొరుగువా రందఱు నాతని జూడవచ్చిరి. ఇంటివా రందఱు నాతని గౌరవించుచు బరివేష్టించి యుండిరి. అత్తగా రగుచండిక యల్లునకు మంచివంటకములు చేయుటకుఁ దొందర పడుచుండెను.

క్షితీశుఁడు వచ్చినతోడనే రాయచరణునకు నమస్కరించి కుశల ప్రశ్నలను గావించి యాతనికి తంబాకు సిద్ధముచేసి యిచ్చి స్నానము చేసి వంటయింటికిఁ బోయి "వంట యైనదా?" అని యత్తగారినడిగెను.

చండిక ముక్కును మూతియుఁ ద్రిప్పుకొనుచు "ఇప్పుడే వంట యెట్లగును? అల్లుఁడు వచ్చినాఁడు చూడలేదా? నీ శరీరమునందు మానవరక్తమే లేదు బాబూ!" అని విసుఁగుకొనెను.

క్షితీ — నేను పనిలోనికిఁ బోవలెను.

చండి — నే నేమి చేయుదును? ఒకనాఁడు పోకున్నఁ దప్పదా?

క్షితీ — చాలతొందరపని యున్నది.

చండి — అట్లయిన నేమి చేయుదువు? వంట యగుట కింకను చాల నాలస్యమగును. రాయచరణునకు సన్నబియ్యము వండి యాతని కూరలు సిద్ధమైన తరువాత నీయన్నము వండవలెను.

క్షితీ — అంత యాలస్యమా? అట్లయినచో నీనాఁడు పోవుట పడదు. తేనీరు త్రాగుట కేమైన నున్నదా?

చండి — ఏమున్నది? తొందరపడి నంతమాత్రమునఁ బవ్వాడుకునా? కొంచెము బెల్లము తీసికొని పానకము చేసికొని త్రాగుము!

క్షితీశుఁడు కొంచెము పానకము త్రాగి వికలహృదయముతోఁ జండీ మండపమునకుఁ బోయెను. నాఁడు పనికిఁ బోలేదు. పని చాలగ నున్నది, యిఁకను నేమి! తిండి తినకుండఁ బోవుట యెట్లు! నిన్న మధ్యాహ్నము

తిన్న యున్నను !

పెద్ద [illegible] చేసి గొట్టె తిని పాలు త్రాగి తాంబూలము [illegible] వచ్చెను. అతనితో హరిచరణుఁ డును వచ్చెను. [illegible] కలసి [illegible] నారంభించిరి.

ఇంటిలోపలనుండి [illegible] వచ్చెను. రాయచరణుఁడును, హరిచరణుఁడును లేచి లోపలికి [illegible]. "నేనునుగూడ వత్తునా?" అని క్షితీశుఁడు ప్రశ్నించెను. "[illegible] యింకను [illegible]!" అని చెప్పి హరిచరణుఁడు రాయచరణుని వెంటఁబెట్టుకొని పోయెను. క్షితీశుఁడు తెల్లపోయి మ్లానవదనమును వెనుకకు త్రిప్పుకొనెను.

అప్పుడొక పెద్దమనుష్యుఁ డాతనింగాంచి "క్షితీశబాబూ! నీ భోజన మెప్పుడు?" అనిప్రశ్నించెను. "ఎప్పుడువడ్డించిన నప్పుడు!" అని క్షితీశుఁడు విసుఁగుకొనుచు దెలియఁజేసెను.

అది చూచి యింకొకఁడు మొదటివానితో "తెలియలేదా? భాగ్యవంతుఁడైన యల్లుఁ డింటికి వచ్చినాఁడు! ఆతనికి విందుచేయవలదా? బావమఱఁది యాతనితోడనే యున్నాఁడు! ఇతఁ డింటియల్లుఁడే కాదా? ఇతని బుడమబియ్యపన్న మింకను నుడుకలేదు కాఁబోలును!" అనెను.

అది విని మొదటివాఁడు "క్షితీశబాబూ! కోపపడకుము! నీవు బాగుగ జదువుకొన్నావు! విశేషించి కులగౌరవము గలవాఁడవు. ఇట్లు నీవిక్కడ బడియుండు టెందుకు? ఇంటికిఁబోఁగూడదా? అన్న దమ్ములతోఁ బడకున్నచో వేఱుగ నుండవచ్చును. ఇట్టి యవమానమును భరించుచు నిచ్చట నుండుటయేమి? అత్తవారియింట బానిస తనము నీకు బాగుగ నున్నదా?" అనెను.

క్షితీశుఁడు వారికిఁ బ్రత్యుత్తరము చెప్పలేదు. ఇంతలో రాయచరణ హరిచరణులు భుజించి వచ్చిరి. హరిచరణుఁ డాతనితో "క్షితీశా! ఇఁక నీవు తిండికిఁ బొమ్ము! తంబాకు సిద్ధముచేసి మాకుఁ

బంపించి తరువాత నీవన్నము దినుము!" అని చెప్పెను. క్షితీశుఁడు దీనవదనముతో నట్లే యని చెప్పి వెడలిపోయెను.

చండిక యాతని కన్నము వడ్డించి "బాబూ! పెద్దయల్లుఁడు చాలదినములకు వచ్చినాఁడు. అతనికొఱకు ప్రత్యేకముగ కూరలును బిండివంటలును జేయవలసివచ్చినది. ఆతనిపంక్తి నున్నవారికిఁగూడ వడ్డింపవలెనుగదా! అందుచేత వ్యంజనము లన్నియు నైపోయినవి. ఈపచ్చడి మాత్రము మిగిలినది. దీనితో భోజనము చేయుము" అని చెప్పెను. క్షితీశుఁడు మఱిమాటాడక భోజనమున కారంభించెను. అన్నములోనికి గవ్యద్రవ్యము నిన్నను లేదు — నేఁడును లేదు!

౨౮

ఆరాత్రి భోజనమైన తరువాత క్షితీశుఁడు తనగదిలోనికిఁ బోయి శయనించెను. గంటలపై గంటలు తిరిగిపోవుచున్నవి. కాని యతని భార్యరాలేదు. వంటయింటిలో దీపము లేదు. ఇంటి పనులన్నియు నైపోయినవి. ఇంకను రాలేదేమని క్షితీశుఁడు గదివాకిలికి వచ్చి చూచెను. ప్రక్కగదినుండి సంగీతము వినవచ్చుచుండెను. అనంతస్వర మాతనికి జిరపరిచితమైనదే. శివమోహిని పాడుచుండెను.

క్షితీశుఁడు కిటికీనుండి తొంగిచూచెను. గదిలో నాయుచరణుఁడు మంచముపై నర్ధశాయియై యుండెను. ఆప్రక్కనే కూర్చుండి శివమోహిని యొక ప్రేమగీతమును గానము చేయుచుండెను. అది యాతనికి బాగుగ నగపడలేదు. కాని యాతఁడు తనభార్యను బిలువఁజాలకపోయెను. ఎవ్వరైన విని యేమనుకొందురో యని — అయినను నాతఁ డటనుండి పోజాలక ప్రక్కనే నిలువఁబడి తొంగి చూచుచుండెను.

ఇంతలోఁ జండిక యటకు వచ్చి తొంగితొంగి చూచుచున్న క్షితీ

శునిం గాంచి యగ్గిలోనిగుగ్గిలమువలె మండిపడుచు క్రోధగంభీరమగు స్వరముతో మెల్లగా "వినుచున్నావా బాబూ" అనెను. క్షితీశుఁడు వెనుకకుఁ దిరిగిచూచి యదరిపడెను. చండిక యాతని బిలుచుచు దన గదిలోనికిఁ బోయెను. ఆమె వెనువెంటనే క్షితీశుఁడుకూడ నాగదిలోఁ బ్రవేశించెను.

చండిక తనమొగమును కొరకచ్చువలె నమావాస్యరాత్రివలె నంధకారముగఁ జేసికొని "ఆచాటుననిలిచి యేమి చూచుచున్నావు బాబూ!" అని ప్రశ్నించెను.

క్షితీ — ఏమియును లేదు. వెలుపలికిఁ బోయితిని. పాట వినవచ్చుటచే నెవరు పాడుచుండిరో యనిచూచితిని.

చండి — నాకళ్లు తోఁచుటలేదు. అక్కమగనిమొగ్గ సుబ్బారావుప్రేమతో చనువుగా నుండును. నీవంతే తొంగితొంగి చూచు కొడుకువు!

క్షితీ — నాకాసంగతి తెలియదా? అక్కమగనితోను నన్నుమొన్న వలెనే మఱదంగ్రము చనువుగా పలుకుచుండుట చూచుచుంటి నేను! ఇట్టివన్నియును మన కన్నులకుఁ గ్రొత్తలా?

చండిక తోఁకద్రొక్కినత్రాచువలె దలయెత్తి గర్జించుచు "ఔను మేము బజారులోని వేశ్యలము!— అందుచేతనే యిట్లు చేసితిని! మీయమ్మయు, అక్కలును బతివ్రతలు! మీ ఘనతలు!" అని గద్దించెను.

క్షితీశుఁడు విభ్రాంతుఁడై విపన్నునిబోలి చేతులు జోడించుకొని వినీతస్వరముతో "అమ్మా! నాయపరాధమును క్షమింపుము! నేను తప్పుమాట యేమియు ననలేదు. కేవల మొకసారి పాడువారెవ్వరో యని తొంగి తొంగి చూచితిని!" అనెను.

చండి — ఎందుకట్లు చూడవలెను? అట్టి యనుమానముగల నీవంటి మూర్ఖులీలోకమం దెవ్వరైన నుందురా?

క్షితీశుని హృత్పిండము స్వాభావికముగాఁ గొట్టుకొనఁ దొడంగెను.

కాని యాతఁ డేమియు మాటాడఁ జాలకపోయెను. చండిక యాతని కులమును, కుటుంబమును, వారినడవడిని, వారి నీచవ్యాపారములను బహు పరి విధముల విశేషణములతో వ్యాఖ్యానము చే[illegible]లున నటనుండి పోయి, నేర్పుగా శివమోహినిని బిలిచి యలంకార యుక్తముగా సమస్త వృత్తాంతమును జెప్పి పడకటింటికిఁ బంపివైచెను.

కొలఁదిసేపటిలోనే శివమోహిని జేవురించిన మొగముతో శయన మందిరమునఁ బ్రవేశించి చాలసేపటివఱకును రోజుచుఁ దుదకు క్షితీశునిం గాంచి "ఏమైనది?" అని ప్రశ్నించెను.

"అగుట కేమున్నది?" అని క్షితీశుఁడు మందహాసము చేసెను. అది కేవలమును శుష్కహాసమాత్రమే — అందు నిరానందము వికట వికాసముం గాంచి యుండెను!

శివమోహిని కనుబొమలు ముడివైచి "నీవేమి చూడఁబోయితివి?" అనెను.

క్షితీ — నా శ్రాద్ధము!

శివ — అది శీఘ్రముగ నైనచో నీకష్టమే లేకుండును!

క్షితీ — అందుకొఱకే నేను నిత్యమును భగవానుని ప్రార్థించుచున్నాను. కాని యాతఁడీ నిర్భాగ్యుని ప్రార్థనమును జెవిని బెట్టుటలేదు.

శివ — మాటలు చల్లగనే యుండును గాని, గుండెలను మండించి బూడిదచేసి వైచును! నీవంటిమగని గాంచునంతటి నిర్భాగ్యురాలీ లోకమునం దింకొకతె యెవ్వతెయు నుండదు!

క్షితీ — ఔను. నీవన్నమాట నిజమే. కాని నేనిప్పుడు చేసిన తప్పేమున్నది? నాపై నింతకోప మెందుకు?

శివ — ఓ! కూడుపెట్టుట కొక్కరును లేరు గాని, కొప్పుగోయుట కందఱు పెద్దలే - కేవలము నాయక్కమగఁడు. ఆతనిచెంత గూర్చుండి మాటాడుచుంటిని. అందుకొఱకుఁ దొంగి తొంగి చూచుటా? అంతే

తాక యీయానికుదయమున మాయమ్మయొద్ద నిద్దమున్నప్పట్లు సంభాషించుటా? అన్నదానుని కంత కోపమెందుకు? అంతకోపమా?

క్షితీ — నాకేమికోపము. అన్నదానునేను మాత్రమే కాదు. క్రీతదాసుడనే. యింతిమానినవై యున్నాను. భగవంతుండెప్పటి కేయవస్థ కల్పించునో యెవ్వండెరుగ గలఁడా? ఇది యంతయును స్వయంకృతాపరాధమునకు ప్రాయశ్చిత్తము గాక మఱేమి?

శివ — ఎవరియవస్థకుం దగినట్లు నాయుడుంటు యొరులపైని వారికర్మఫలము వారనుభవింపక యితరు లనుభవింతురా?

క్షితీ — ఆమాట నిజమే. దానికేమి! చాల రాత్రి యైనది. ఇంకను నిద్రింపవా?

శివ — నేను నిద్రపోను.

క్షితీ — అట్లయినచో పావయొద్దకుం బోయి మఱిరెండు పాటలు పాడుము!

శివమోహిని క్రోధసింహమువలె నెగసిపడి గర్జించుచు "అట్లయినచో నేను పాటలు పాడుకొనుచు నిచ్చవచ్చినట్లు తిరుగుచున్నానా!" అని గద్దించెను.

క్షితీశుఁడు భార్యచేయి పట్టుకొని "కేకలు పెట్టకుము! నన్ను క్షమింపుము. నేను నిక్కముగ ననలేను. ఇప్పుడు మాయమ్మ నన్ను నోటికివచ్చిన ట్లెల్ల దిట్టిపోయునది. మరల నీవా!" అనెను.

శివ — అట్లయినచో మాయొద్ద నెందుకుండవలయును? నేను గయ్యాళిని — మాయమ్మ గయ్యాళిది. మాయన్న కటుభాషి — మేమందఱమును చెడ్డవారము — ఇట్టివారిపంచను బడి నీవుండు టెందుకు?

క్షితీశుఁ డిక మాటాడలేదు. క్రమముగా శివమోహిని స్వరము సప్తస్థానములను దాటిపోవుచుండెను. అది విని మరల సత్తగారు వచ్చునేమో యని మాతఁడు భయపడెను. ఊరకుండుటయే యుత్తమ

మని [illegible] పంపించుకొనియెను. శివమోహిని యేమేమో గొణుగు కొనుచుఁ గొంత సేపటికిఁ బడక వేసికొనెను.

౬౯

అనుమఱునాఁడు క్షితీశుఁడు జెండ యెఱ్ఱనప్పటికిఁ బొలములు దిరిగి వచ్చి తొందరగా స్నానముచేసి భోజనమునకై వంట యింటికిఁ బోయెను. చండిక యాతనికి జలిదియన్నము వడ్డించి "అల్లుఁడింకను నింట నున్నాఁడు. పెండ్లికొడుకనే వంట కాదని యెంచి రాత్రియే నీకొఱకు వంట చేసితిని" అని చెప్పెను.

క్షితీ — మంచిపని చేసితివి. నిన్నటి వేళకు భోజనములేక పనిలో నుండఁ జాలకపోయితిని.

"అన్నము లేక పోఁజాలనైతిని" అను నల్లునిమాట యత్తగారి చెవికి ములికివలె నాఁటెను. అనె క్రోధస్వరముతో "బాబూ! నీ మాటలన్నియును జండాలపుమాటలే. ఇందుచేతనే మాయమ్మాయియుఁ బోదరులును నీతోఁ బడలేకపోయిరి. నీకెప్పు డన్నము లేకపోయిన దమ్మా! తుదకుఁ గలిగినది మాకీ యపవాదా? మాయబ్బాయికిఁ దిండికి గతిలేదా!" అనెను.

క్షితీ — కాదమ్మా! నేనందుకు జెప్పలేదు. అన్నగారు వచ్చుట వలనఁ గొంచెము వంటయాలస్యమైనది. వేళ మించుటచే నేను బనికిఁ బోలేదు! ఇంతేనా నే నన్నది!

చండి — ఇదిగో! చూడుము! వక్రభావము లేకుండ నీమాట యొక్కటియు నుండదు. నాకందఱల్లుండ్రును నొక్కటియే. చేతికైదు వ్రేళ్లును సమానమే గాదా? నీకీ కడుపుబ్బెందుకు? రామచరణుఁడు వచ్చెనుగాన నేను నీకన్నము పెట్టలేదు! ఇంతేనా నీయభిప్రాయము! అయ్యో నాయనా! ఈమాట యెవ్వరైన విన్న నేమనుకొందురు!

[illegible] యెట్టులు సహించి పోషించుచున్నదియో ఆ మాతృహృదయము! [illegible] ప్రేమ పాముకు పాలుపోసినట్లయినది!

ఇట్టి సేవించిన సేవ వచ్చునో యని క్షితీశుఁడు మాటిమాటికిని నిత్యమువలెఁ బెట్టినదానిని గని యుత్తరాపోశనము పట్టి చేయి కడిగి కొని తనగదిలోనికిఁ బోయెను. శివమోహిని లోపలనే యుండెనుగాని నిన్న రాత్రినుండియు నామెయాతనితో మాటాడుట లేదు. క్షితీశుఁ డామెను దాంబూల మడిగెను. ఆమాట వినివిని పెట్టుకొనకుండ నామె పెరటిలోని వెలుపలికిఁ బోయెను. వేళ మించిపోవుచుండుటచే క్షితీశుఁడు తాంబూలముపై నాశవదలుకొని కార్యస్థానమునకు వెడలిపోయెను.

యజమానుఁడాతనిం గాంచి యనేకవిధముల చీవాట్లు పెట్టుచు "నీ వంటి వానివలన మాపనులు జరుగునట్లు లేదు. నిన్న నెంతయో పని నీవు రాకుండుటచే నాఁగిపోయినది. అందువలన నాకెంత దండుగ కలి గెనో నీకుఁ దెలియునా! కర్తవ్యజ్ఞానమును, బాధ్యతయు నెఱుఁగని నీవు నాయొద్దఁ బనిచేయుటకుఁ దగవు. నీలెక్క తేల్చుకొని యిచ్చి పుచ్చుకొనుటలు నేఁడే తీర్చుకొనుము! రేపటినుండి నీవు నాపనికి రానక్కఱలేదు!" అని స్పష్టముగాఁ జెప్పివైచెను.

ఆమాట లశనియుఁ దన్నుఁ గానట్లుగనే క్షితీశుఁడు తలవంచు కొని లెక్క వ్రాసికొనుచుండెను. యజమాని విసుగుతో నెన్నియో రీతులఁ గేకలువైచివైచి తుదకూరకుండెను. కాని తుదకు "మరల నెన్నఁ డైన నిట్టిపని జరిగెనేని నానాఁడే నిన్ను మెడఁబట్టి యావలికి గెంటించి వైచెదను!" అని యదలించి యటనుండి పోయెను.

"మానునకు గతిలేనివాఁ డెవ్వరేమన్న సహించి యూరకుండవల సినదే" అని క్షితీశుఁ డనుకొనెను. కాని యాసమయమున నాతని [illegible] లెవరైనఁ జట నున్నచో "బాబూ! ఈపాడుపొట్టకొఱకు క్షణక్షణమును బ్రతిదినమును నిట్టియవమానములను బడుట యెందుకు!

అప్పగింతనమునకు ఇల్లుపుకొనుటకంటె జన్మించుటయే మేలుగాదా?" అని బుద్ధిచెప్పియే యుండును. కాని క్షితీశుని యీదురవస్థకు హేతుభూతమైనది కేవలధనాభావము గాదు! అతని బుద్ధిదోషమే. దీని కంతకును మూలకారణమైనది!

క్షితీశుఁడు పని ముగించుకొని యింటికి వచ్చునప్పటికి నావడిలో నిరుగుపొరుగు వారందఱును జేరి యుండిరి. హరిచరణుని తమ్ముఁడగు రాధాచరణుఁ డాదినమున నింటికి వచ్చి రామాయణ పురాణ పఠనము గావించుచుండెను. ఆడువారందఱును, మగవారందఱును వేర్వేఱుగ గూర్చుండి వినుచుండిరి. రాధాచరణుఁడు చదివి వారికర్థము బోధించుచుండెను. ఒకచో నొకపద్యమును నాలుగైదుసారులు చదివి యర్థము చెప్పఁజాలక "నాకు దీనిభావము బోధపడలేదు" అనెను.

చండి — నాయనా! ఇంతచదువు చదివిన నీకే తెలియదా?

రాధా – అమ్మా! ఈపద్యము చాల కఠినముగా నున్నది.

చండి - మీపెద్దబావ నడుగుము. చెప్పునేమో!

రాధాచరణుఁ డాపద్యమును మరలఁ జదివెను. రామచరణుఁడు కూడ దానియర్థమును జెప్పలేకపోయెను. రాధాచరణుఁడు నవ్వుచు "దీని కిక్కడి వారెవ్వరును వ్యాఖ్యానము చేయఁజాలరు. చిన్న బావగారు చెప్పిన చెప్పవచ్చును" అనెను.

చండిక యామాటవిని యాశ్చర్యపడిపోయెను. చాల జదివిన రాధాచరణునకును మహాభాగ్యవంతుఁడై గొప్పయుద్యోగము చేయుచున్న రామచరణునకును దెలియనిది యాఱునూపాయల వేతనము దెచ్చుకొనుచు సన్నదాసుఁడై యున్న క్షితీశునకుఁ దెలియునన్న విషయము నామె విశ్వసింపలేదు. కాని క్షితీశుఁ డాపద్యమును జదివి స్పష్టముగా దాని యర్థము సంవత్సరికిని బోధపఱచెను.

అప్పుడు చండిక తనలో "పెద్దయల్లుఁడు పెద్దయుద్యోగము చేయుచు

భాగ్యవంతుఁడై యున్నను బద్యమున కర్థము చెప్పలేకపోయి నాఁడు! ఇంతబాగుగఁ జదువుకొన్న క్షితీశున కీదురవస్థయేల పట్టినది! ఇంతటి పండితుఁ డిట్లు కానివాఁడై యెందుకున్నాఁడు?" అని శంకించెను. రాయచరణుఁడు సిగ్గుపడిపోయెను. ఆతనికిఁ గోపముకూడఁ గలిగెను. రాధాచరణునియెడల కాదు దురదృష్టవంతుఁ డగు క్షితీశునిమీఁద! ఆతఁ డా కోపముతోఁ దనగదిలోనికిఁ బోయెను. అప్పుడు చండిక శివమోహినిం బిలిచి "అమ్మాయీ! బావగారికిఁ దాంబూలము నిమ్మా!" అని చెప్పెను. శివమోహిని వెడలిపోయెను. అంతలో బురాణపఠన మాఁగిపోయెను.

క్షితీశుఁడు పుస్తకమును విడిచి పాదప్రక్షాళనమునకై లేచెను. కాని బిందెలో నీళ్ళులేవు. శివమోహిని బావియొద్దకుఁ బోయినది. గత్యంతరము లేక క్షితీశుఁడు నూతియొద్దకుఁ బోయి నీళ్ళుతోడికొని, కాళ్లు కడుగుకొని, తనగదిలోనికిఁ బోయి భార్యరాక కెదురుచూచుచుండెను. శివమోహిని ఎంతసేపటికిని రాలేదు. క్షితీశున కించుక యనుమానము గలిగెను. అందుచే నాతఁడు బయటికి వచ్చి రాయచరణుని గది యొద్దకుఁబోయి మెల్లని స్వరముతో "ఒకసారి రమ్మా! కొంచెము పనియున్నది." అని భార్యను బిలిచెను.

రాయచరణుఁడు శివమోహిని నుద్దేశించి "పోమ్మా! నేను పెద్దపులిని! నిన్నిక్కడ గఱచి ముక్కలుచేయుదునో యని నీమగఁడు భయపడు చున్నాఁడు!" అనెను. క్షితీశుఁ డాపరిహాస్యభాషణమునకుఁ బ్రత్యుత్తర మిచ్చుట యుచితముగాదని భావించెను. శివమోహిని రోసరోస లాడుచు త్వరితగమనముతోఁ దనగదిలోనికిఁ బోవుచుండెను. ఆమె వెనువెంటనే క్షితీశుఁడును బోయెను.

శివమోహిని వెనుదిరిగి కన్ను లెఱ్ఱజేసికొని "అంతతొందరగా నన్నుని పిలుచుట కేమి చావువచ్చినది! సిగ్గు లేదా?" అనెను.

క్షితీ — నేను వచ్చి యెంతసేపైనది. ఒక్కసారియైన వచ్చి చూచితివా!

శివ — చీచీ! అంతపీడించుట యెందుకు? లోకు లేమనుకొందురు

క్షితీ—నాయొద్దకు వచ్చినచో లోకు లేమైన ననుకొందురా! అక్క మగని యొద్ద నొంటిగాఁ గూర్చుండి మాటాడుచున్నచో నెవ్వరు నేమియు ననుకొనరా?

కాగుచున్న నూనెలో జలబిందువు పడినట్లు శివమోహిని మండిపడి పోయెను. ఆమె రక్తముఖియు, రక్తాక్షియునై క్రోధకంపితస్వరముతో "అయ్యో! నాబ్రదుకెంతపనికి వచ్చినది. నాకిఁక గత్యంతర మేమున్నదమ్మా! అక్కమగనిచెంతఁ గూర్చుండుటే యపచారమైపోయినదా!" అని కేకలు వైవఁదొడంగెను. ఆమాటలు విని చండిక క్రోధోద్ధతయై చటాలున వచ్చిపడెను. ఆమెను జూచి శివమోహిని "అమ్మా! నేనిఁక బ్రదుకఁ జాలను. నాకును — రాయమహాశయునకునా! — అయ్యో! ఇఁక నే నురిపెట్టుకొని చచ్చెదను. ఇంకెందుకు నాబ్రదుకు!" అని యేడువఁదొడఁగెను.

చండిక కోపముతో క్షితీశునిం గాంచి "ఓరీ నీమండా! నాయింటఁ జెడ దినుచుఁ బైపెచ్చు నాకూఁతురిపైఁ గిలాడనిందలా! నీ పుణ్యాన వని చెప్పి నా యేకూతురైనను, నల్లుండైనను నాయింటికి రాఁగూడదా! అందు కొఱకా నాబిడ్డ లెవ్వరును నాయింట నుండఁగూడదా!" అని యామె యీవిధములైన పరుషవాక్యములను అల్లునిమొగముపై వర్షింప నారంభించెను.

౧౦

ఆగోల విని యింటివారందఱు నచ్చటికి వచ్చి యిదేమని ప్రశ్నించిరి. చండిక క్షితీశుని కానంతయు సంగతంత చేసి చెప్పుచు "తమరాఁక వీఁడు నాబిడ్డను గొట్టుటకుఁగూడ సిద్ధపడినాఁడు! చూచితిరా! అక్కమగనితో

మాటామాటయేనా యింటికిరా నేనొప్పు! నీవిప్పుడింటనుండి పొమ్ము!" అనెను.

రామచరణునకు శ్రీశీలునిపై నిదివఱకే కోపముగా నుండెను. అతఁడు సమయమును జూచుకొని "ఇంటిలోయిప్పుడు ...కన్న నింటి కితరులు వచ్చినచో నాకిష్టము గనుపట్టుచున్నది ... ఇంత గొడవ యెందుకు! నేను నేఁటి యాదరువునఁ బోయెదను!" అనెను.

చండి — అయ్యో! నేనేమి చేయుదును! ... నీచసంబంధము వచ్చినది. బంగారుబొమ్మవంటిబిడ్డను వీనికిచ్చి నప్పటినుండియు నేను పడుచున్న బాధ దేవునికే యెఱుక!

హరిచరణుఁ డప్పుడు కోపముతో శ్రీశీలునిఁగాంచి "ఇదిగో! నీవు మఱియొక మార్గము చూచుకొనుము! నేఁటినుండి నీవు మాయింట నుండుట కవకాశము లేదు!" అని స్పష్టముగాఁ జెప్పివైచెను.

ఇంతవఱకు కొన్ని మాట లనుచున్నను శ్రీశీలుఁడు బదులుచెప్పక మౌనము వహించి యుండెను. ఇప్పుడు హరిచరణునిమాటకు "అట్లే చేసెదను!" అనియెను. "సరే!" అని హరిచరణుఁడు శ్రీశీలునిప్రవర్తనముంగూర్చి యనేకవిధములు దోషారోపణముం జేసి నిందించుచు వెడలి పోయెను. ఇట్లందఱును బోయినతరువాత శ్రీశీలుఁడు పరాభూతుఁడైన యోధునివలె నేకాకియై భగ్నహృదయముతో దనగదిలోనికిఁ బోయి కూర్చుండెను.

అప్పు డాతనిహృదయమునఁ బరాభవదావానలజ్వాలలు ప్రజ్వలించు చుండెను. "నేనెవ్వరికొఱకింతపని చేసితిని! నేను నాభార్యను ప్రాణము కంటెఁ బ్రియముగఁ బ్రేమించితినిగదా! అట్టియమూల్యప్రేమ కిదియా ప్రతిఫలము!" అని భావించుకొనుచు నంతరంగమునందలి యంతస్సార మంతయుఁ గలఁగిపోవునట్లుగా నొక్కదీర్ఘశ్వాసమును విడిచెను. ఆ నిట్టూర్పుతో నాతఁడు శయ్యపై నొరఁగి పరుండెను.

క్రమముగాఁ జాలరాత్రి యయ్యెను. హరిచరణరాయచరణుల భోజనము లైనంతనే క్షితీశునకుఁ బిలుపువచ్చెను. కాని యస్వస్థతగా నున్నదని చెప్పి యాతఁడు భోజనమునకుఁ బోలేదు. ఆమాట విని చండిక హేళనగా "అయ్యగారికిఁ గోపము వచ్చినది కాఁబోలును. బ్రతిమాలి తీర్చువా రిట నెవ్వరును లేరు!" అనెను.

ఇంతలో శివమోహిని యన్నము దిని తాంబూలము వేసికొనుచు గదిలోనికి వచ్చెను. కాని యామె క్షితీశునితో మాటాడలేదు. మౌనముతోనే పడకపైఁ బరుండెను. క్షితీశుఁడును మాటాడలేదు. ఇట్లు కొంత సేపు గడచెను. ఇంటిలోనివా రందఱును నిదురించుచుండిరి. అప్పుడు క్షితీశుఁడు భార్యం గాంచి "ఒకసారి లేచి నామాట వినుము!" అనెను.

శివమోహిని మిగులవిరక్తితో "రాత్రి రెండుజాముల వేళ మీకింక నేమిమాటలు? నేఁజచ్చువఱకు నాకు మీపీడవదలదు కాఁబోలు!" ననెను.

క్షితీశుఁ డొక్కనిట్టూర్పు విడిచి "ఇదియే కడపటిసారి! నేఁటి నుండి నీవు సుఖముగా నుండవచ్చును! నేను నిన్నుఁ బ్రాణసమానముగఁ బ్రేమించుచున్నాను. నీకొఱకు నా తల్లిని, సోదరులను, బంధువులను గూడఁ బరిత్యజించి వచ్చితిని. నీకొఱకే స్వస్థానభ్రష్టుఁడనై పరద్వారములయొద్ద బానిసతనముచేయుట కొడంబడితిని. అట్టి నాప్రేమకు నీవు తగిన ప్రతిదానమునే గావించితివి!" అనెను.

శివమోహిని మొగము ముడుచుకొని కన్నులెఱ్ఱఁజేసికొని వికట స్వరముతో "మీరు నానిమిత్తమే సర్వమును త్యజింపవలసివచ్చినది! నేను మీకుఁ బరమశత్రువును! ఇట్టిచో మీరు నాయొద్ద నుండు టెందులకు! మీ కెక్కడ సుఖమో యక్కడకే పోయి యుండవచ్చును!" అనెను.

క్షితీ — ఇంటికా? కాదు! నేనెంతమాత్రము నింటికిఁ బోను! నాకీ ప్రపంచతత్త్వము బాగుగ బోధపడినది. ప్రపంచ మంతయు దేనికి వశమైయుండునో తెలిసిపోయినది! ఇఁక నేను ధన మెచ్చట నుండునో

యున్నటికిఁ బోయెదను.

శివ — మీ యదృష్టము వచ్చినప్పటికిఁ బొందు నాకేమి? ఊరక నన్ను లేపి పిలిచి పీడించు టెందుకు?

క్షితీ — నీవు గర్భవతిగా నున్నప్పుడే నీకనిన్నుఁ బిలుచును. పరుండుము! ఇంకొక్కమాట — ఇదిగో! నీకొఱకు క్రొత్తదినమున నొక సెంటు బుడ్డిని గొని తెచ్చితిని. తీసికొనుము! ఈజీవితములో నింక నీ కేవస్తువు నైన నొసఁగుట కసమర్థింప దనుకొందును.

అనుచు క్షితీశుఁడు బాష్పపూర్ణ నయనములతో అత్తరుబుడ్డిని శివ మోహినిచేతి కందించెను. "నాకంతగౌరవ మక్కఱలేదు." అని యా సీసాను విసరి పాఱవైచెను. అప్పుడు శివమోహిని మంచముమీఁద నుండెను. చాలసేపటినుండి క్షితీశుఁడు క్రిందఁ గూర్చుండి యుండెను. అందుచే సెంటుసీసా టక్కున నాతని కపాలమునకుఁ దగిలి క్రింద బడి పోయెను! ఆదెబ్బకు మొగముపై నొకచో గీచుకొనిపోయి రక్తము కారుచుండెను. రక్తధార యాతని చెక్కిలినుండి దిగజారుచుండెను. శివ మోహిని యావంకఁ జూడనైనఁ జూడక పరుండి నిద్రించెను. రక్త వేగము నాపుట కించుక ప్రయత్నమైనఁ జేయలేదు!

క్షితీశుఁడు కుండలోని జలముతో రక్తమును దుడుచుకొని తన బట్టలు కట్టుకొని చినుగులగొడుగు చేతఁ బట్టుకొని శివమోహిని నుద్దేశించి "ఒకసారి లేచి తలుపు వైచుకొనుము! నేనదృష్టమును వెదకు కొనుచుఁ బోవుచున్నాను. మనకింక నెన్నటికిని జూపు లుండవు - ఇదియే కడసారి యనుకొందును!" అనెను.

నిశీథ సమయమునఁ బథికసమ్మర్ద మించుకంతయును లేని గ్రామ్యపథము ననుసరించి యాతఁడు వెడలిపోయెను.

"ఎక్కడకుఁ బోవుదు ? ఇప్పుడే తిరిగి వత్తును !" అని శివమోహిని యనుకొనెను. గదిలో సన్నని దీపము క్షీణకాంతితో వెలుఁగుచు నుండెను. జాలకమార్గమున మెల్ల మెల్లగఁ జల్లనివాయువులు వీతెంచుచు నొంటిగనున్న శివమోహినిని వడకించుటయే కాక పగిలిన సెంటుసీసా నుండి పారిజాత పరిమళమును గదియంతయును గుబాళింపఁ జేయు చుండెను. "ఇప్పుడు వచ్చు నిప్పుడు వచ్చు నని శివమోహిని చాలసేపు గడపెను. "ఇంకెప్పుడు వచ్చెదరు; ఇఁక రానే రారా ? మామయన్న స్పష్టముగా బొమ్మనెను. మామయమ్మ నోటికిరాని తిట్లు తిట్టినది. ఇఁక మంద భాగ్యురాల నగు నేనో — కొంచెమైన లక్ష్యము చేయనైతిని. సీసాను విసరి నెత్తురువచ్చునట్లు గొట్టితిని. ఈకారణములవలన నాయన యిఁక రారేమో ! పోయెదనన్న బొమ్మంటినిగాని వలదన లేకపోయితి నేమి ? నేను వలదన్నచో నట్లు పోఁగలరా !" అని శంకించు కొనుచుండగనే శివమోహిని కన్నుల నీరు నిండిపోయెను. ఆమె పైట చెఱఁగుతోఁ గన్నీరు తుడిచికొనుచు ద్వారమునొద్దకుఁ బోయెను — ఒకసారి వాకిలివైపునకు దృష్టి సారించెను. ఏమున్నది! అంతటను నిశ్శబ్దము. సర్వత్రజనశూన్యము. ఎల్లెడల నంధకారము! ఆమె మరలఁ దలుపు మూసికొని మంచముపైఁ బడిపోయెను.

౫౧

శివమోహిని తెల్లవారకుండఁగనే లేచెను. అప్పు డామెకు గృహ మంతయు శూన్యముగా నగపడుచుండెను. హరిహరణుఁడు తల్లి నుద్దేశించి "క్షితీశుఁడు పొలమునకుఁ బోయినాఁడా !" అని ప్రశ్నించెను. చండిక [illegible] శివమోహిని [illegible] నాకతనిచర్య తెలియదు బాగుగ నగపడుట

లేను. నిన్న నాతఁడు కోపగించినాఁడు. తెల్లవారుజామున లేచి పోటకు పోవలె నని చెప్పితిని'' అనియెను.

చండి — ఏమైనాఁడో శివమోహిని నడిగి తెలిసికొనుము.

చండిక లేనయుయొద్దకుఁ బోయి యడిగెను. శివమోహిని మ్లాన వదనముతో ''రాత్రియే యెక్కడకో పోయినారు'' అనెను.

చండి — ఎక్కడికిఁ బోవును ? ఇంటికే పోయె ననుకొందును ! పోనిమ్ము ! శని వదలిపోయినది.

మఱియొకప్పుడైనచో శివమోహిని కామాట యంతకష్టముగా నుండక పోవును ! ఇప్పు డామెకు తల్లిమాట బల్లెమువలె గుండెలపై గ్రుచ్చుకొనెను. ఆమె విరక్తస్వరముతో ''పోక యేమి చేయుదురు ? ఎల్ల కాలము నీయింటనే పడి యుండవలయునా ?'' అనెను.

తల్లి యామాట వినిపించుకొనకుండఁ బోయి కుమారునితో ''రాత్రియే పోయినాఁడఁట !'' అని చెప్పెను. హరిచరణుఁడు క్రోధముతో ''ఎంతకృతఘ్నుఁడు. మంచి పనిదినములలోఁ బాఱిపోయినాఁడా ?'' అని నిందింపఁదొడఁగెను. శివమోహినియుఁ దమ్ముఁడగు రాధాచరణుఁడు నచ్చట నేయుండిరి.

రాధాచరణుఁ డన్నమాట విని మిగుల విచారముతో ''అన్నా ! నిన్న నీవాతని నన్నమాట కాతఁ డెట్లీయింట నుండఁగలఁడు ? మీ రందఱు నాతని నెంతో నీచునిగ భావించుచున్నారు. కాని నిజముగా నాతఁ డట్టివాఁడు గాఁడు ! మీ రందఱు నాతని మూర్ఖునిగ భావించుచున్నారు. కాని యాతఁ డట్టివాఁడును గాఁడు — కాని యోర్పనునది యందఱకు నెల్లకాలము నొకరీతిగ నుండదు !'' అనెను. కన్నీటితో శివమోహిని తమ్మునివంకఁ జూచుచు నాతనిమాటలు వినుచుండెను. ఆమె పొంగిపొరలి వచ్చుచున్న దుఃఖ శ్వాసములను లోలోననే యడంచుకొని ''నేను శతాపరాధములను గావించితిని. కాని యాయన నెన్నఁడును నన్ను గూర్చి యొక కటువచనమైన నాడియుండలేదు.

ఒప్పనుగాని యందఱికి నెల్లకాలము నొకరీతి నుండదు" అని చెప్పుకొనుచు రాధాచరణుని దగ్గఱిలోనికిఁ బిలిచి "తమ్ముఁడూ! నేనొక మాట చెప్పెదను. విందువా!" అనెను.

రాధా — అదేమో చెప్పుము.

శివ — నేను నీకు సొమ్మిచ్చెదను. ఎవ్వనినైనఁ గూలివానిని బంపి మీ భావ యింటియొద్ద నున్నారేమో తెలిసికొనిరమ్మని చెప్పుము!

రాధా — అట్లే పంపెదను. డబ్బీయనక్కఱలేదు. నాయొద్దనున్నది.

శివమోహినికన్నుల నీరునిండిపోయెను. ఆమె దుఃఖగద్గదస్వరముతో "ఈ సంగతి మనయింట నెవ్వరికిని దెలియఁగూడదు. కూలివానిని మనయింటికి రానీయవద్దు. వాని నటకుఁ బంపి క్షేమసమాచారము వానివలన నీవు తెలిసికొని నాకుఁజెప్పుము. తెలిసినదా!" అనెను.

రాధాచరణుఁడు అక్కచెప్పినట్లే చేసెను. క్షితీశుఁ డింటికిఁ జేరలేదని వార్తవచ్చెను. ఆవార్త నాతఁడు శివమోహినికిఁ దెలిపెను. అది విని శివమోహినిగుండె గుటుక్కుమనియెను. క్షితీశుఁడు తన్ను విడిచి పోయినఁ దనప్రాణము లిట్లు తల్లడిల్లిపోవునని శివమోహిని యింతకు ముందు గ్రహించుకొని యుండలేదు. "నేనువిసరిన సీసాదెబ్బకు మొగముపై గాయమై రక్తము ప్రవహించుచుండఁగా - అయ్యో! నిర్భాగ్యురాల నగు నేను రాక్షసివలెఁ జూచుచుంటిని. గాని చెంగుతోఁ దుడువ జాలకపోయితి నేమి! ఆయన చెమ్మగిలిన నేత్రములతో వడఁకుచున్న స్వరముతో పోయెద నని చెప్పినప్పుడు మాటాడ కూరకుంటిని గాని పాదములపైఁ బడి, వలదని బ్రతిమాలఁజాలకపోయితి నేమి!" అని పశ్చాత్తాపపడఁ దొడంగెను.

జాల్వాఱుచుండెను. అదిచూచి జయంతి "అదేమక్కా! ఏడ్చుచున్నావా? నేను త్వరగనే వచ్చెదను. నాకొఱ కింతదుఃఖ పడెదవేమిటను!" అనెను.

శాంతి కన్నులు తుడిచికొని "అక్కా ఈజగమున నన్ను ప్రేమించువారెవ్వరులేరు. నేను నిన్నే యాధారముగ జూచుకొని నీచెంత నుంటిని. ఇప్పుడు నీవు నన్నువిడిచి పోవుచుంటివి. అత్తగారు వృద్ధురాలైనది. ఆమె యింకను పిచ్చిదైపోకుండ నింటనే యుండుట మా యదృష్టమే యని యందఱు ననుచున్నారు. ఇఁక జిన్నయక్క జీవచ్ఛవమై యున్నది. ఒంటిదానగు నేను నీచెఱఁగు పట్టుకొని యెట్లోతిరుగుచున్నాను. నీవును బోయినచో నీయింట నేనొంటిగా నెట్లుండఁగలను!" అనియెను.

జయం — నేను పోక తప్పదు తల్లీ! ఆమె కించుక యారోగ్యము కలిగినవెంటనే తిరిగి వచ్చెదను.

శాంతి — అక్కా! పోక తప్పదేమి! ఎక్కడనో మామేనత్త యత్తగారు! నీకెంత దగ్గఱసంబంధము! ఆమెకు జబ్బుగా నున్నచో నుపచారములు చేయుటకు నీవే పోవలసిన పని యేమి? ఇంకెవ్వరు నుండరా?

జయం — పోకుండుట యధర్మము! ఆఁడుదాని కట్టియుపేక్ష తగదు. ఈవిషయము నీకెన్నాళ్ళనుండియో బోధించుచున్నాను. తనవారు, పెరవారు ననుభేదము నెంచకుండ రమణీమణి యగునది రోగార్తులకు శుశ్రూష చేయవలెను. శోకార్తుల నూఱడింప వలయును. ఎవ్వరు ప్రార్థింతురో యెవ్వరు శరణాగతు లగుదురో వారందఱికి నుపకారము గావించుటయే స్త్రీకిఁ బరమ ధర్మము.

శాంతి — అట్లయినచోఁ బొమ్ము! త్వరగా వచ్చెదవా?

జయం — రాకేమి! ఈలోపల బుల్లి మఱఁది యుత్తరము వ్రాసి [illegible] నాకుఁ గబురు పంపుము.

శాంతి — నాకట్టి యాశ లేదు. మఱఁది పాంచకోడీకలహ్రస్తాకుఁబోయిన యీమూఁడుమాసములలోను నైదుజాబులను వ్రాసెను. కాని యాయన యొకయుత్తరమైన వ్రాసినారా! మఱఁది వ్రాసినజాబులలోని భావమును గ్రహింప లేదా?

జయం — గ్రహించితిని — ఆవన్నెలవిసనకఱ్ఱ చీకటి నయ్యగారునాకు వెంబడించియే తిరుగుచు బీడించుచున్నది.

శాంతి — ఇందాడయ్యాపు దోషమేమున్నది!

జయంతి నవ్వుచు "నీవు దానివలె నాతని వశపఱచుకొనఁ జాలితివా?" అనెను.

శాంతి — ఆమాటలు నిజమే — నాకంతశక్తియే యున్నచో నీవు నన్ను విడిచి పోఁగలవా!

జయంతి శాంతిని ముద్దుపెట్టుకొని వంటయింటిలోనికిఁ బోయెను. శాంతియు నామెవెనువెంట ననుసరించెను. ఆరాత్రి తెల్లవారు జామున జయంతి బండిపై బయలు దేఱిపోయెను. ఏయింట బాధలును, దుఃఖములును, యాతనలు నుండునో, యాయిండ్లకెల్లఁ బోయి శక్తికొలఁది సాయపడుచుండుటయే జయంతి జీవితమునకు ముఖ్యవ్రతమై యుండెను. ఫలాపేక్ష లేకుండ నామె తనవిధాయుక ధర్మములను నిర్వర్తించి నిశ్చలము, నపారమునగు నానందానుభవము నందుకొనుచుండును.

జయంతి వెడలిపోయినతరువాత నాయింట శాంతియు, గౌరాంగియు, రామసేవకుఁడును, నాతనితల్లియు, రమాదేవియు, దాసియు మాత్రమే యుండిరి. రమాదేవి ముసలితనముచేతను, విచారముచేతను గ్రుంగి యుండెను. ఆమె యెప్పుడును వంటయింటికి వచ్చుటలేదు. పుత్రశోకాతుర యగుగౌరాంగియు నట్లేవిరక్తయై యేపనికిని జేయి చేసికొనుట లేదు. దుర్గాంబ యింటికి వచ్చినచుట్టము. అందువలన నామెచే వంట గాని, యితరకార్యములు గాని చేయింపఁగూడదుగద! ఇఁక శాంతి

పను లన్నియును దాసీసాయముతో శాంతియే తీర్చుకొనవలసి యుండెను. శాంతి కా పని లేమియుఁ గష్టముగఁ దోఁచుటలేదు. ఆమె ప్రాతఃకాలముననే లేచి రాత్రి రెండు జాములవఱకు నింటిపనులను జేసికొనుచునే యుండెను. జయంతి యామెను దిద్దితీర్చినది! ఆఁడుది పనిచేయుటకే జన్మించె ననియు, సేవ చేయుటయే యామెకు మహావ్రత మనియు నామె శాంతికి బోధించినది. శాంతి యావ్రతమును బ్రాణపణముగ నిర్వహించుచున్నది.

ఉత్తుంగశైలశిఖరము నధిరోహించి యున్న వ్యక్తి ప్రబలవాయు తాడనములవలనను, ప్రచండమార్తాండ కిరణతాపమువలనను, దారుణ వర్షధారాప్రహారములవలనను సంక్షుభితుఁ డగుచుండియు దిగంత వ్యాప్తమును, విశ్వమోహనకరము నగుప్రకృతిదేవి నగ్నసౌందర్యమును దర్శించుచు నెట్లు తన్మయుఁడై యుండునో, యట్లే శాంతిదేవియు స్వామి తిరస్కారమును, స్వామివిరహమును, కుటుంబ దారిద్ర్యమును, దుస్సహజీవితకష్టములను ననుభవించుచుండియును బతిదేవతాసందర్శనము గావించుచుఁ బతిధ్యానతన్మయురాలై యుండెను. ఇట్టిశిక్షణము నామెకు జయంతి యుపదేశించియుండెను. ఆమెయే శాంతి కెట్లు సుఖములభించునో యట్లుగావించెను. స్త్రీ కింతకంటెను సుఖమేమున్నది? సతీమణికి జగదానందమే యాత్మానందము. రమణీమణికిఁ బవిత్రత్వమును, గార్యనిర్వహణమునుమాత్రమే వాంఛనీయములైనవి. ఏ యువతి హృదయాంతరాళమునం దనంతప్రేమాకులోచ్ఛ్వాసము ప్రతిక్షణమును దరంగిత మగుచుండునో, అవిచ్ఛిన్న ప్రేమబంధముచే నేరమణీమణి తనయాత్మేశ్వరుని దనచిన్నహృదయమున నిలుపుకొనఁగలిగి యుండునో యట్టిపతిప్రాణయగు పతివ్రతకుఁ బతివియోగదుఃఖ మెట్టి [illegible] గలిగింపఁగలదు?

సుమ్మీ. అందుచేతనే ఎవ్వతె యింతకుం బూర్వ మాత్మేశ్వరుని క్షణ విరహమునుగూడ సహింపఁజాల కుండెనో, యెవ్వతె పంచప్రాణములు యించుకంతైనఁ బతిస్పర్శకొఱ కల్లాడుచుండెనో, అనంత సుమధురభాషణముల నాలకించుట కెవ్వతె శ్రవణములు ... స్వాన్తములై యుండెనో, హృదయ మాకులభావ ... చుండెనో యవి యన్నియును మఱచి యిప్పు ... యితరుల కధీనఁ బోయినను, తనకొకసారియైన దర్శన ... సకలమర్మాంతిక వేదనలును దన్ను వేధించుచున్నను ... ప్రాణములతో నిలువఁబడి యుండఁగల్గినది! ఏనికసితి ... ముకుళితానురాగము తనవాంఛితధనమును ... సాలింగనమునందు బంధించి నిలుపఁ ... ప్రియసంభాషణ మాలకించుట లభింపక యాభిమానముచే నే ... పుష్పములనుండి యశ్రుముక్తామణులు జాలువారుచుండెనో, యెవ్వని యనాదరశంకచే నేత్క్షణహృదయము దడదడఁ గొట్టుకొనిపోవుచుండెనో యావాంఛితధనము — ఆ జీవితసర్వస్వ మిప్పు డన్యాధీన మైపోయి నది — ఇవియన్నియు స్మృతికిఁ దోఁచినప్పుడెల్ల ... పగిలి పోవుచుండెను — కాని యామె యిప్పుడు తనమనస్సు నందు దృఢనిశ్చయము గావించుకొన్నది. "నే నాయనకుటుంబమున కును, ఆయనమందిరద్వారములకును విధాయకకృత్యములను గావించు చుందును. ఇదియే నాకుఁ బరమసౌభాగ్యము! ఇదియే నా నారీజన్మము నకు సార్థకత్వము! ఆయన గుణవంతులు! నేనజ్ఞానురాలను! గుణహీను రాలను! నామూలమున నాయనకు చిత్తవినోదము లభించుట కవ కాశము లేదు! లభింపదు! ఆయనసుఖానందముల నేనేల విఘ్నము గూర్పవలయును! ఆయన సుఖముగ నుండనిమ్ము! నేను మందభాగ్యు రాలను. ఎట్లో యీజీవితశేషమును గడపుకొందును" అని —

ముచేఁ బొంగిపోవుచు "జన్మజన్మాంతరములయందు నేను గావించిన మహాతపము వలననే యీ కుమారరత్నమును గర్భమున ధరించితిని" అని సంతుష్టి పడుచుండును. మేనత్తమాత్ర మాతని నడవడి నెంత మాత్రమును మెచ్చుకొనుట లేదు.

ఆ తరువాత నాతని స్నానప్రకరణము. స్నానమునకుఁ బోయి యీఁదుట మొదలగు కృత్యములతోఁ గొంత కాలక్షేపము చేయును. తరువాత వచ్చి వస్త్రపరివర్తనము చేసికొని యద్దముచెంతఁ దల దువ్వుకొనుట, తిలకధారణము మున్నగువానితోఁ గొంతసేపు గడపి భోజనము చేయును. తరువాత మరల నిద్ర - ఆ నిద్రతో నపరాహ్ణమంతయును గడచిపోవును. పిమ్మట సాయంకాలమునకు ముందు దుస్తులను మార్చుకొని, కేశసంస్కారము చేసికొని, యుపాహారము గావించి తేనీరు ద్రావి వెలుపలికి వచ్చును. రామసేవకుని పగటి కార్యక్రమమిది! తరువాత రాత్రిలీల!

రామసేవకుఁ డెన్నఁడును పెద్దమనుష్యుల యింట కాలు పెట్టినవాఁడు గాఁడు. రాత్రులు కృషికులందఱును గలసి యిష్టాగోష్ఠితో నుండు సమయమునఁ రామసేవకుఁడు సభాపతిత్వమును నెఱవేర్చుచుండును. ప్రతిదినమును రాత్రిపని యాతని కిదియే. అప్పు డాతఁడు వారికి రాజనీతి, సామాజికనీతి, మతము, విజ్ఞానము, దర్శనములు మున్నగు సకలవిషయములం గూర్చియు నుపన్యసించి చెప్పుచుండును. ఆతఁడు చెప్పినమాట లందఱును వినవలసినదేగాని వ్యతిరేకముగ నెవ్వఁడును మాటాడఁ జాలకుండును. అందఱు నానందముతో విని యాతని ముఖమున నించుక జ్ఞానలాభము గలిగినట్లు తృప్తి పడుచుండిరి.

రామసేవకుఁడు నిర్లక్ష్యముగా [illegible] యథార్థముగ నది చెప్పివైచును. కలకత్తాలోని స్త్రీలందఱును [illegible]

చేయుచుండెననియు, నాంగ్లేయులు మద్యముతో స్నానము చేయుట చేతనే తెల్లవారైరనియు, సికందరుషాదుషా హైకోర్టు బారిష్టరనియు, ఆతని తలను లార్డ్ దొరగారు పదివేలకుఁ గొని రనియు, నాతఁడు మరణించి నప్పు డాతనితలలో నెంతబుద్ధి యున్నదో కనుపెట్టఁబడె ననియు, రవీంద్రునకు మొదట నక్షరజ్ఞానమే లేదనియు, ఆ విచారముచే నాతఁడు రాత్రి రెండుజాముల వేళ గంగలో దుముకఁబోవుచుండఁగా సరస్వతి యాతనికి సాక్షాత్కరించి వరమిచ్చెననియు, నప్పటినుండి యాతఁడు కవి యయ్యెననియు, నాతనియొద్ద జాలమందికవులుండి రనియు, వారందఱికిని దానే పెద్ద యనియు ని ట్లేవేవియో విషయములంగూర్చి తాను చూచి వచ్చినవానివలె వారికిఁ జెప్పుచుండును. వారందఱును గన్ను మూయకుండ నాతనివంకఁ జూచుచు నాతఁడు చెప్పిన దంతయును విని యానందించి పొలములకుఁ బోయినప్పు డావిశేషములను వారి మిత్రులతోఁ జెప్పుచుందురు.

ఈవిధముగా నాపల్లెకాపుల కందఱకు నాతనియెడల గురుభావము గలిగెను. ఆతనిమెడలోని మూఁడుపేటల తులసి తావళము, తలపై నొత్తుగ బెరిగిన నీలకుంతలములు, నుదుట గోపీచందనతిలకమును జూచి కాపులందఱు నాతని బరమభక్తునిగా భావించి యుండిరి. ఇంతేకాక యాతఁడు కంజర వాయింపఁగలఁడు. గౌరాంగునివలెఁ బాటలు పాడుచు నృత్యము చేయఁగలఁడు — విశేషించి గంజాయిని సేవించుటలో దిట్టయై యుండెను. మఱియు నాతఁడు మారణము, ఉచ్చాటనము, వశీకరణము, జలస్తంభనము, అగ్ని స్తంభనము, ఇంద్రజాలము మున్నగు మంత్రములను నేర్చియుండె నని వారినమ్మకము. తాయెతులు కట్టుట, మందు లిచ్చుట మొదలగు పనులచే రామసేవకుని యెడల వారికిఁ బరమభక్తి యుదయించెను.

పూర్ణహర్షోదయములతో వినుచుండిరి. ఆతఁడు యోగ శాస్త్రమును గూర్చియు, భారతీయులనుగూర్చియుఁ జెప్పుచుండును. కాని తఱచుగా శ్రీకృష్ణుని ప్రేమలీలలంగూర్చియే విశేషించి యుపన్యసించు చుండును. ఒకనాఁడు ప్రక్కయూరినుండి ఘనశ్యాముఁ డనువాఁడు బంధుత్వముం బట్టి యొక కాపు నింటికి వచ్చి రామసేవకుని యుపన్యాసము వినవలె నని యాసాయంకాలసభకు వచ్చియుండెను. ఘనశ్యాముఁడు కృష్ణభక్తుఁడు. చైతన్యభాగవతము బృందావనవిహారము మున్నగు కొన్ని భాషాగ్రంథ ముల నధ్యయనము గావించినవాఁడు. అప్పుడు కృషికు లందఱును ఘన శ్యాముని రామసేవకునకుఁ బరిచితుం గావించి కృష్ణకథ నీరాత్రి యుపన్యసింపవలయు నని ప్రార్థించిరి. రామసేవకుఁ డప్పుడు గంజాయి ప్రభావముచే నెఱ్ఱనైయున్న కన్నులతో జలువ్వారుచు గద్గదస్వర ముతో నీక్రింది విధముగా నుపన్యసింప నారంభించెను —

“ఒకనాఁడు శ్రీమతి రాధాదేవి బజారుచేసికొనుటకై మధురానగ రికిఁ బోయి తిరిగివచ్చుచుండెను. ఆసమయమున దేవదేవుఁడగు శ్రీగోపాలకృష్ణుఁడు గోవులను మేపుకొనుచు యమునా నదీతీరమున విహరించుచుండెను. ఆకస్మికముగా నాయుభయుల పరస్పర సందర్శనము- అంతలో గోపాలదేవునకు ప్రేమభావావేశమయ్యెను! అప్పు డాతఁడు గద్గద ఖిన్న కంఠస్వరముతో —

“జగమునం దెక్కడను లేని ♦ చక్కఁదనము
నమరినది నీకుఁ బ్రత్యవ ♦ యవములందుఁ
గనులు మిఱుమిట్లుగొలుపు నీ ♦ కమ్ర తేజ
మెట్లు నీక బ్బెనో చెప్పు ♦ మేము రాధ!” అని గానముచేయ

నారంభించెను.”

రామసేవకుఁ డీ యుపన్యాసము చెప్పుచు నూరకుండక తానును ఎత్తుగొంతుతో గానము చేయఁదొడఁగెను. అచటి కాపు లందఱును

"ఆహా హా! అహా!" అను భావసూచక వచనములతోఁ దమయానంద
మును బ్రకటించిరి. కాని ఘనశ్యాముఁడుమాత్రము మెచ్చుకొనలేదు.
పరీక్షింపవలె నను తలంపునకు బుద్ధి పుట్టి రామసేవకుని సమీపించి
"అయ్యా! మీవంటిమహాపురుషుని నేనెచ్చటను జూడలేదు. నేను
మూఢుఁడను. సంస్కృతమునకైన నర్థము తెలియనివాఁడను, దయ
యుంచి నాకు దానియర్థమును బోధింపవలయును" అని యడిగెను.

రాము — ఆమంత్ర మేదియో చదువుము.

ఘనశ్యాముఁడు —

"అజ్ఞానతిమిరాంధస్య జ్ఞానాంజనశలాకయా
చక్షురున్మీలితం యేన తస్మై శ్రీగురవే నమః."

అని చదివెను. రామసేవకుఁ డించుకంతయు జంకక యించుక
యాలోచన నభినయించి దృఢస్వరముతో "బాబూ! ఇట్టి గూఢమంత్ర
మునకు సామాన్యు లెవ్వరు వ్యాఖ్యానము చేయఁగలరు? నేను శ్రీ
గోస్వామిగురువరుని కృపవలన దీనికర్థము నొకించుక తెలిసికొనఁ గలిగి
తిని. "అజ్ఞానతిమిరాంధస్యజ్ఞానాంజనశలాకయా" అనఁగా — అజ్ఞానులకు
మూఁడుమణుగుల పదిశేరులబరువుగాఁ దోచుపదార్థము జ్ఞానులకు జీలుగు
బెండుకంటెను దేలికగా నుండు నని కాదా? ఇఁకఁ దక్కినభాగమున
కర్థము సులభముగనే బోధ యగుచున్నది!" అనియెను.

లేదు. జమీందారువారికిఁ బన్ను లిచ్చుకొనుటకు బదులు పుట్టుటలేదు. ఇట్లున్నను వారిరక్తార్జిత మగుధన మంతయుఁ గ్రమముగా గంజాయి గొట్టముమీఁద భస్మీభూత మగుచుండెను. నిష్కు లిచ్చుటచేఁగూడ రామసేవకుని ధూమపానము మఱియు నధిక మయ్యెను. అతఁడు గంజాయిమత్తుచే నాకాశవిహారము చేయుచు నింటికిఁ బోయి తఱచుగా చాలరాత్రివఱకును గందరగోళము చేయుచుండెను.

౫౪

రామసేవకుఁ డెప్పుడును రాత్రి పదునొకండు గంటలకుఁగాని యింటికి వచ్చుటలేదు. ఒకొక్కప్పుడింకను జాలరాత్రి యగుచుండెను. కాని యెంతరాత్రియైనను నాతనికొఱకు భోజనము చల్లారిపోఁగూడదు. శాంతి దేవి యీవిషయమునఁ జాల కష్టపడుచుండెను. ఇంటిలో మగవారెవ్వరును లేరు. పెద్దకోడలు జయంతి యూరికిఁ బోవుటచే వంటపని యంతయు నామెపైఁబడియెను. ఆమె యత్తగారు చాల నీరసపడి పోయెను. సాయంకాల మామె కించుక జ్వరముకూడ వచ్చుచుండెను. అందుచే నామె రాత్రివేళ వంటయింటివైపు తొంగిచూచుటయైన లేదు. గౌరాంగి సంజవేళకే నిద్రలో మునిఁగిపోవును. ఇఁక శాంతియే వంట చేసికొని రామసేవకుఁడు వచ్చువఱకు నొంటిగా గనిపెట్టుకొని యుండును. ఎంతో బ్రతిమాలఁగా మనసు కుదిరినప్పుడు దాసి వంటయింటిగుమ్మమునొద్దఁ బరుండి యుండును. ఇష్టము లేనప్పు డది సాయంకాలమే తనయింటికిఁ బోవుచుండును. ఎంతరాత్రి యైనను శాంతిదేవి రామసేవకునికొఱకు నిరీక్షించి యుండవలసినదే—

కొలఁది రామసేవకుని దుర్భాషణము లధిక మగుచుండెను. అప్పటి యాతని కన్నులు, మొగమును జూచి శాంతిదేవి యాతని కన్నులను బెట్టఁజాలక యాతనితల్లిని బిలుచుచుండును. అప్పుడు దుర్గాంబ విరక్త స్వరముతో నెన్నియో కల్పనలు చేసి "ఇదేమమ్మా! చంటిపిల్లవాఁడు! వీనినిజూచి యింత సిగ్గందుకమ్మా! ఎవరిమనస్సు చంచలమో వారికే యిట్టిసంశయములు కలుగుచుండును!" అని విసిగికొనుచు కుమారునకు దానే యన్నము పెట్టుకొనుచుండును. రామసేవకుఁడు మదఘూర్ణిత నయనములతో "చూడు మమ్మా! మెడగొరికి రక్తపానము చేయుటకు నేనేమి పెద్దపులినా!" అని శాంతిదేవిగుండెలు కొట్టుకొనిపోవునట్లు ఘోర చూపులతో నామెను దిలకించుచుండును. శాంతిదేవి యేమియు మాటాడక మేలిముసుఁగు సవరించుకొని వంటయిల్లు విడిచి పోవుచుండును. అట్లయినను రామసేవకుఁ డామెతో ననేకపరిహాసము లాడుచుండును. శాంతిదేవి మేలిముసుఁగు భుజముపై వైచుకొని యింట నొంటిగా వంట చేసికొనుచున్నప్పుడు రామసేవకుఁడు చప్పుడు చేయకుండ వచ్చి చాటున దాగి దొంగచూపులతో నామెనంతఁ జూచుచుఁ దృప్తిపడుచుండును. కాని యామెకూడఁ దననుఁ జూడవలెనని యాశపడుచుండును. శాంతిదేవి చేతిలోనిపని ముగించుకొని యింటను మొగమెత్తినంతనే యిరువురిచూపులును సమ్మిళితము లగుచుండును. అప్పుడు రామసేవకుఁడు కన్నులు చికిలించుచు వెక్కినవ్వు నవ్వుచు నుండును. ఆసమయమున శాంతిదేవి భయముచే గొయ్యవాఱిపోవుచుండును. అంతలోనే యామె మేలిముసుఁగు సవరించుకొని యటనుండి పాఱిపోవుచుండును. ఈవిషయము లన్నియు నామె యత్తగారితోఁ జెప్పినప్పుడు "గారాంగితోఁ జెప్పి మందలింపఁ జేసెదనులెమ్మా!" అని సమాధానము చెప్పుచుండును. శాంతి యాపాటు పడఁజాలక గారాంగితోనే చెప్పినప్పు డామె "శాంతీ! నీమనసు మంచిది. కాదమ్మా!

రామసేవకుఁడు కుష్ఠువాఁడు గాదఁటమ్మా! వాఁడేమేమిదో "పం...
లించినంతమాత్రమున సేమగును. అంమచే మహాభాగవత మంచితము
గల్పమమైపోవునా? మ తేమియు భయుము లేదు!" అనుచుండును.

శాంతిదేవి మాఱుమాట చెప్పఁజాలక కన్నీరు విడుచుచు, విదేశ
ముందున్న నాథుని దలఁచుకొని తనలోఁ దానే "ప్రాణేశ్వరా! నాస
స్వామీ! నన్నీవిధముగా నెన్నిదినము లుంతుమనెదరు? మీ చదు
వెప్పుడు ముగియునా యని నేనెంతయో యాశతో నిరీక్షించితిని. మీ
కుద్యోగ మగుననియు, నచ్చట నేను మీతోఁ గలసియుండి నిత్యమును
మీ పాదసేవ చేయుచుండఁ గలననియుఁ గుతూహల పడితిని. అట్టి
నన్ను మీ కేల పాదములతోఁ ద్రోసివైచితిరి? నేనంతగాఁ జదువు
కొనలేను - గీతనృత్యములు నా చేతఁ గావు — నిజమే. కాని నా స్వధర్మ
మగు మీ పాదసేవ విషయమున నే నెన్నఁడును లోపము చేయలేదే!
నా సేవయు, శుశ్రూషయు మీ కంతగా నానందమును గూర్చుట
లేదా? అట్లే యైనచో నా కేల చదువు నేర్పఁగూడదు? సంగీతము
నేర్పింపఁగూడదు? మీ తృప్తికొఱకు నన్నేమి చేయుమన్నను జేయు
కుందునా? ఎందుకు నన్నుఁ గాళ్ళతోఁ దన్నివైచితిరి? త్యజించి
వైచితిరి? పోనిండు! ఇట్టి స్థితిలో నా ప్రాణములు మీ పాదార్పితములు
గాక మీ యవజ్ఞా ప్రతారణములను సహించి యింకను నేను మృత
జీవినై యిట్లున్నా నేమి? — ఓ యమధర్మరాజా! ఇప్పుడిక నీవే
నా కేకమాత్రసహాయుఁడవై యున్నావు! నా స్వామి నన్నుఁ ద్యజించి
వైచినాఁడు. నీవును నన్ను మరచిపోయితి వేమి? సాధ్యమైనంత వేగ
ముగా నీ యాశ్రయమును నాకు దయచేయుము!" అని యనేక విధములఁ

రామసేవకుఁడు చూచి సహించి మృదువచనములతో "నేనంత యదృష్టవంతుఁడను గాను, పరమయోగిని, భక్తుఁడను, నీవు నాకు సహాయ పడుము. నాతో హాసలీలఁ గాపింపుము. మన మిసుపురమును జీవించి రసూండఁగనే శ్రీకృష్ణ సాక్షాత్కారమును గాంచఁగలము. అంతమునందు బుస్సు రఘానాథు [illegible] గో[illegible]శ్రవణమును చేయఁగలము" అనియెను.

శాంతిదేవి [illegible] వినఁజాలక పోయెను. గోలుగోలున [illegible] అచ్చటనుండి పారిపోయెను. ఆ నాఁటి సంగతి కూడ నామె యత్తగారికిని, గారాంగికిని దెలియఁ జేసెను గాని, యందువలన నెట్టి ప్రయోజనమును లేకపోయెను. క్రమ క్రమముగా రామసేవకుని సాహసకృత్యము లధికము లగుచుండెను.

౫౫

ఒకనాఁటి రాత్రి శాంతిదేవి యన్నము వడ్డించి తిరిగి పోవుచుండఁగా రామసేవకు డామె పైఁటకొంగును బట్టి లాగుచు నాడిన మాటలను విని శాంతిదేవి సగము చచ్చినట్లై పోయి యటనుండి యొక్క యుదుటున లోపలఁ బ్రవేశించి యాందోళనమునవ్రాలి యేడువ నారంభించెను. అంతలో నచ్చటికి దుర్గాంబ వచ్చి శాంతిం గాంచి "ఏమమ్మా! అట్లేడ్చు చున్నావు? మరల నిప్పు డేమిగోల పుట్టినది?" అని ప్రశ్నించెను.

శాంతిదేవి యేమియో చెప్పఁబోవుచుండఁగనే రామసేవకుఁడు క్రుద్ధస్వరముతో "ఇఁక మన మీయింట నుండఁగూడదు. నేనేమి యీమెకు మామగా రగుదునా? ప్రభువు నగుదునా? అన్నవుఁగంచ మెట్లు పెట్టినదో చూచితివా? దూరముగ నిలువఁబడి నాముందటికి విసరివైచినది! ఇట్లు చేయుటకంటెఁ దాను నాకువడ్డించుటయే మానఁ గూడదా? నేనీమాట యన్నందుకే యింతదుఃఖమును!" అనియెను.

ఆమాట విని దుర్గాంబ మండిపడుచు "ఇదేమమ్మా! మేము

రెండు మెతుకులకొఱకు మీా యిల్లు చేరితి చూచుకొన్నావా? నా కుత్తి వాని మేనత్త - తండ్రితోఁడఁబుట్టిన మేనత్త. ఆమె నన్ను బిడ్డ వోలె సుఖించు చుండఁగా నించుక యూఱడింపవలె నని వచ్చితిని. ఈపిల్లవానిపై నీ కింతవిమదృష్టి యెందుకు? నీతిండి తినుచున్నాఁడా, నీబట్ట కట్టు చున్నాఁడా! వీనిపై నీకింతయధికార మెందుకు?" అని గర్జించెను.

శాంతిదేవి యేమియు బదులు చెప్పలేదు. ఆమె ప్రాణము చలించి పోవుచున్నది. కాలిక్రిందిమన్ను జారిపోవుచున్నట్లుండెను. అప్పు డామె కన్నీటిధారలు గండస్థలముల జాలువాఱుచుండ గౌరాంగిగదిలో నికిఁ బోయెను. ఈ సంగతి సత్త్రాజితోఁ జెప్పుటవలన లాభము లేదని యామె భావించెను. గౌరాంగియప్పుడు గాఢనిద్రయం దుండెను. శాంతి యతికరుణగద్గద స్వరముతో "అక్కా! ఒకసారి లెమ్ము! నీతో నొకమాట చెప్పవలసి యున్నది!" అని లేపెను. కాని గౌరాం గికి మెలఁకువ రాలేదు. అప్పుడు శాంతిదేవి యామె పాదములను బట్టుచు "అక్కా! ఒకమాట వినుము!" అని లేపెను. గౌరాంగి యించుక రొమ్మెత్తి కొంచెము కన్నులు తెఱచి యావులించుచు "ఏమి! ఎందుకుఁ బిలిచితివి?" అనియెను.

శాంతిదేవి యేడ్చుచునే జరిగినసంగతి యంతయును దెలియఁజేసెను. రామసేవకుఁ డప్పుడు "నీవు న్యాయముగా నంగీకరింపకున్నచో బలవంతే పెట్టక మానను. అప్పుడు నానోటికడను బెరికికొనుట కొంతవాఁకిని సాధ్యము గాదు. నేను గావలసినంతభూమి గలవాఁడను. ఒక దేశము నుండి మఱియొక దేశమునకు నిన్నుఁ దీసికొనిపోయెదను. నన్నెవ్వరును బట్టుకొనఁజాలరు. అట్టికష్టము నెత్తిమీాఁదికిఁ దెచ్చుకొనకుండ నీవే యంగీకరించినచో నిక్కడనే యిరువురమునుగలసి ధర్మకర్మములఁ గావించుకొనుచు నుండవచ్చును" అని చెప్పి యుండెను. ఆమాటలన్ని యును గౌరాంగికిఁ జెప్పి, యామె పాదములపైఁబడి శాంతిదేవి యేడ్చుచు

“అన్నా! నన్ను రక్షింపుము. నేను నీయింటికోడలను - నిన్నాశ్రయించినదానను - నీసోదరిని - నీవే రక్షింపకున్నచో నా కిం కెవరున్నారు ?” అని ప్రార్థించెను.

కీచకభయముచే భీతియగు సైరంధ్రి యిట్లే మున్ను విరాటపత్ని పాదములను బట్టుకొని యభయమును వేఁడుకొనియెను. గౌరాంగి యెట్టిదైనను జాతిప్రత్యగౌరవముగల రమణీమణి - ఒకసతియవమానముం గూర్చి వినుటచే నిజముగా నామెహృదయము వికలమైపోయెను. అప్పుడామె నిశ్శబ్దముగా నేమేమియో యాలోచించుకొనుచుండఁగా నిల్లంతయుఁ బ్రతిధ్వనించునట్లు “ఓసిజగడగొండీ!” అని కేకలు వైచుచు దుర్గాంబ యచటికి వచ్చి శాంతిదేవివంక వక్రభీషణదృష్టిం గాంచుచు “ఓసిజగడగొండీ! పిల్లవానిని వెడలఁగొట్టువఱకు విడువవా! ఆహాహా! కన్నులు తెఱవనిచిన్నిపాప! వానిమీఁద పగ పట్టితి వేమే! వాఁడు వానిమేనత్తయింటికి వచ్చినాఁడు. పొట్టకూటికి రాలేదు. బ్రదుకఁజాలక రాలేదు! ఔరా! ఇంతయవమానమా! వదినే! మాకింక సెలవిమ్ము తల్లీ! మేమును గృహస్థులమే. మేము మాయింటికే పోయెదము. సెలవిమ్ము!” అనియనేకవిధముల వాగ్వాహిని బ్రవహింపఁజేయుచు నుపసంహారముగా రామసేవకుఁడు తనతోఁ జెప్పినమాటలను వికృతముగ మార్చి చేర్చి యలంకారయుక్తముగఁ జేసి గౌరాంగికి విన్నవించెను. ఆమాటలు విని గౌరాంగి దోషము శాంతిదేవిదే యనినిశ్చయించి యామె నించుక మందలించి పంపివైచెను.

ఇఁక శాంతిదేవి యెక్కడకుఁ బోఁగలదు! అత్తగారిగదిలోనికేఁ బోయెను. ఆనాఁ డామెకు జ్వరము హెచ్చుగా వచ్చెను. శాంతి యామె నొకటి రెండుసారులు పిలిచెను. పలుకలేదు. ఒడలిపైఁ జేయివైచి చూచెను. జ్వరతీవ్రతచే నొడలిచర్మము పగిలిపోవునంతటి వేఁడిగా నుండెను. అటనుండి శాంతి తనగదిలోనికిఁ బోవుచుండఁగా [illegible]

నేనతోఁ జేష్టను వచ్చి వికటహాసముచేయుచు "నీ వెక్కడకుఁ బోయి నను నన్నుఁ దప్పించుకొనఁజాలవు. నన్ను మన్నించి నా యభీష్టమును దీర్పుము. ఇరువురమును సుఖముగా నుందము. కాకున్నచో మీ యమ్మ, మీ తాత దిగి వచ్చినను నా చేతినుండి నిన్ను రక్షింపఁ జాలరు" అని యదలించెను. వల చేతఁబట్టుకొని వచ్చుచున్న వ్యాధుని దప్పించుకొని భీతయు చంచలితయు నిశ్వసితయు నగు హరిణి యెట్లు పరుగెత్తిపోవునో యట్లే శాంతిదేవి యొక్కపరుగునఁ దనగది లోనికి దుమికి తలుపు గొళ్లెము వైచికొనియెను.

అట్లు విపన్నచిత్తయై శాంతి శయ్యపైఁ బడి యేడ్చుచు "ఓ ప్రభూ! హృదయనాథా! సతీమానసంరక్షకా! నీవు నా కెక్కడ నున్నావు? నీ యింటిలోనే నిర్భాగ్యురాలగు నీ దాసి యొక దుర్వృత్తునిచే నవమానింపఁబడుచున్నది! పీడింపఁబడుచున్నది. పాపాత్ముఁడగు నా దుష్టబుద్ధి సతీజన్మమునకు సారమును, పాథేయమును, ధర్మమును, పవిత్రమును, మహాస్త్రీరత్నమునగు శీలగౌరవమును ధ్వంసము గావించెద నని భయపెట్టుచున్నాఁడు. ఇట్టిసమయమున నీ వేల రాకున్నావు? ఎందుకు రక్షింపఁ దలంపకున్నావు? నేనితరదైవతముల నెవ్వరి నెఱుంగను. నిన్నుఁ దక్క మఱి యేదేవతనైనఁ బిలిచి ప్రార్థించుట నాకు సిగ్గుగా నుండును. నీవే నాస్వామివి! భక్తుని యార్తనాదము విని నీవు స్థిరముగా నుండఁజాలవు గదా! అట్టినీ విప్పు డేల రాకున్నావు. నేను నిన్నెట్లు పూజింపవలెనో యెఱుంగను. నిన్నేభాషతోఁ బ్రార్థింపవలయునో కూడ నెఱుంగను — అందుచేతనా యెంతగాఁ బిలిచినను రాకుంటివి!" అని పలవించుచు నామె శయ్యపై నిటునటు పొరలుచుఁ దల్లడిల్లిపోవుచుండెను.

అప్పుడామె యాలోచనాపరితప్తచిత్తమునందు "ఆ పాపాత్ముఁడు చెప్పినట్లు, భయపెట్టినట్లు నిజముగాఁ గార్యరూపమున బరిణమింపఁ జేసినచో, నప్పుడు నన్ను రక్షించువా రెవ్వరు? ఏ యర్ధరాత్రివేళనో

కొందఱు శిష్యులను వెంటనిడుకొని వచ్చి నన్ను బంధించి నానోట గుడ్డలు క్రుక్కి తీసికొని పోవుచున్నచో నప్పుడు నాకు రక్షకు లెవ రుందురు! అప్పుడు నాగతి యేమి కావలసినది?" అను భయము కలిగి నంతనే యామె సర్వాంగకములును గంపించి పోయెను. ఒడలంతటను చెమ్మటలు గ్రమ్మెను. ఆమె యింక బరుండజాలక లేచి కూర్చుండెను. కూర్చున్నను నామెకు శాంతి గలుగలేదు. మరల బరుండెను; లేచెను; తుదకామె యటనుండి తప్పించుకొని పాఱిపోవలెనని నిశ్చయించు కొనెను. కాని కఠిన శిలాకంటకమయం బగు సంసారపథమున సుఖ గమనము గావించుట కవకాశము లేదని, పాపము లోకజ్ఞాన మెఱుంగని యామె కెట్లు తెలియును? ఆమె యనుకొన్న దేమనగా:— ఆ ఘాతుకుండున్న యిల్లు వదలగలిగినచో స్వాతంత్ర్యజగద్వృక్షమున నెట్లో నిలువబడి యుండగల ననియు, సతీత్వమను నమూల్యనిధానము నెట్లో సంరక్షించుకొనుటకు సమర్థురాలను గాగలననియు మాత్రమే— ఆమె కుపాయమును బోధించువా రెవ్వరును లేకపోవుటచేత, ఎవ్వరును ధైర్యముచెప్ప దిక్కు లేకపోవుటచేత, నామె యట్టి సంకల్పమునే స్థిరపఱచుకొనెను.

అత్తగారు జ్వరముతో బడియుండె ననియు, నామెకు సేవ యెవ్వరు చేయుదురనియు నామెహృదయమునం దొకసారి సందేహము కలిగెను. అందువలన నామె కన్నీరు మున్నీరయ్యెను. "అత్తగారిజబ్బుకొఱకు నే నిందే యున్నచో నీవిపత్తునుండి నన్ను గాపాడువా రెవ్వరు?" అని యంతలోనే యామెమనసున భయము గలిగెను. ఇన్నియూహ లూహించినది కాని పాప మామె "పాఱిపోవుట యెక్కడకు?" అనువిషయము నొక్కసారియైన భావించుకొనలేదు. దుఃఖముచే నెఱ్ఱనగు కన్నులతో నామె యప్పుడు రమణీయములగు వస్తువులతో జక్కగ నలంకరింపబడియున్న తనగదివంక జూచి నిట్టూర్పులువిడుచుచు నందలిమనోజ్ఞ వస్తువులను ద్దేశించి "మీయందఱును నేను సవరించినట్లే [illegible]

మీ యీ నిర్భాగ్యురాలికి చిరకాలమువఱకును సెలవొసంగుఁడు. ఆ వార్త వచ్చినచో "ఆమెయే యీవిధముగా మమ్ము నీకొఱకు సవరించి యి ల్లంతయు నిట్లలంకరించినది!" అని మనవి చేయుఁడు. అనుచుండఁగా నామె కన్నుల నీరు నిండిపోయెను. ఆమె యట్లేడ్చుచునే యా నిశీథాంధకారమున నిల్లు వదలి బయటఁబడి పోయెను. వీధిఁబడునప్పటి కాకాశమందొక్క గుభిల్లుమనియెను నలువంకలను దిలకించెను. నిరాశ, నిస్సంధము నెల్లయెడల భయంకరముగా నలుముకొనియున్న ట్లామెకుఁ బొడకట్టెను. భయభ్రాంతయై దిక్కుతోఁచక యట్లు పోవుచు నొక్కయాకు చప్పుడైనను గడగడ వడఁకిపోవుచుండెను. తుట్టతుద కేబలమునచే నామె సర్వేంద్రియములును స్తబ్ధములై పోయెనో, యామెచైతన్యము విస్మృతమైపోయెనో, యాత్మజ్ఞానమే నశించిపోయెనో యెవ్వరెఱుంగుదురు! దీర్ఘవిదీర్ణంబును, వేదనాప్రపూర్ణంబు నగు హృదయముతో నామె యా నిర్జన నిశీథాంధకారపథమున ననుద్దేశ్యంబును, నపరిచితంబును నగు ప్రదేశముఁబట్టి యప్పు డెక్కడకో బయలుదేఱి పోయెను.

౫౬

శాంతిదేవి బాహ్యజ్ఞానశూన్యయై యున్మాదినివలె నాయంధకారమార్గమున రాత్రియంతయుఁ బ్రయాణము గావించెను. ఏమార్గమున — నెక్కడకుఁ బోవలయునో యామె నిశ్చయించుకొనలేదు. ఆమె కాజ్ఞానమే లేదు! ఇల్లు వదలి పోవలయును గావునఁ బోవుచుండెను. అట్లు పోవుచుండఁగా నామె కొకయే రడ్డము వచ్చెను. ఆనది యగాధపూర జలములతోఁ దీవ్రవేగమునఁ బ్రవహించుచున్నది! ఇఁక ముందు నడచుటకుఁ ద్రోవలేదు — అప్పటి కామెకు బాహ్యజ్ఞానము కలిగెను. ఈ నదిని దాఁటినఁగాని తాను నడచుట కిఁక మార్గములేదని యామె తెలిసికొనెను. ఆమెకుఁ దెలివి వచ్చినంతనే భయమువచ్చి యామె హృద

యమునందు సంప్రాప్తాధికారమును బూని [illegible] ఇప్పుడామె భయవిహ్వలయై [illegible] క్రిందఁ గూలఁబడిపోయెను [illegible] దనయవస్థయు, దానొనరించినపనియుఁ దెలియనట్టి [illegible] భావము లామెహృదయమును విపర్యస్తముగఁ జేసివైచుట [illegible] చెను. ఎక్కడకుఁ బోవుదును, ఏమి చేయుదును! [illegible] నేను చేసిన పని యేమి! — [illegible]! [illegible] కులు తృణకంటకములచే క్షతవిక్షతము లైపోయెను. [illegible]చే నామె యవసన్నయై పడిపోయెను అప్పుడఁ గూలఁబడి యామె చాలసే పేడ్చెను. ఆదుఃఖముతో మకల నామెకు స్మృతి తప్పిపోయెను. ఆకస్మిక ముగా నదీతీరమునం దొకపక్షి కూసి యామవిశ్రాంతసానాస్త్రను ఘోషిం చెను. ఆకూతతో నామెకు స్మృతి కలుగుటచే ప్రాణములు చలించు చుండ దిక్కులు చూడఁదొడంగెను. పూర్వాకాశమునఁ బ్రభాతకాం తులు స్ఫుటము లగుచుండెను. ఏదియో తెలియనివిపత్తును శంకించు కొనుచు నామె వడఁకిపోవుచుండెను. తెల్లవారినచో నీనిర్భాగ్యురాలి గతి యేమగునో యని యామె తల్లడిల్లిపోవుచుండెను.

ఆ సమయమునం దొక పల్లెవాఁ డానదిలోఁ జేఁపలను బట్టి చేఁపల బుట్టను నెత్తిపైఁ బెట్టుకొని, జాలమును జంక నుంచుకొని గట్టెక్కి పోవుచు నొక మహాభక్తుఁడు రచియించిన చిరనూతనంబును, చిరమధు రంబు నగు నొక గీతము నీ క్రింది విధముగా గానము చేయుచుండెను.

నిలువ నీడ యిఁకేడ నమ్మా — ననుఁ బ్రోచు
బలియు రిఁకెవరు గారమ్మా.

1. తలమీఁద నల మూరు ♦ తల్లి నెక్కించుకొని
కలుకుచుండెడు తండ్రి ♦ కొడుకులను జూచునఁటె — ॥నిలువ॥

2. పిల్లవారలమీఁది ♦ ప్రేమ పూనంగఁ తైనఁ
దల్లినే దిగనాడు ♦ తండ్రి కెల్లుండునే — ॥నిలువ॥

శీ. శివుఁ డట్టులయ్యోఁ గాం • చిన తల్లిక్షమైన
సవతితల్లినిఁ బోలి • చన వీయకున్న చో... 1. 8. 86 ...లువ॥

ఆ పురాతన మధురగీతము నప్పుడా ప్రభాతవాతపోతము తన వక్షమునం దిడుకొని మోచి తెచ్చి హతభాగిని యగు నా శాంతిదేవి శ్రవణరంధ్రముల జారవిడిచెను. అందువలన నామెకు గుండెనిబ్బరము కలిగెను. ఇఁక నాకు భయమేమని నిశ్చయించుకొనెను. "మరణము నావెంటనే యున్నది! ఈ చల్లని, నున్నని, స్వచ్ఛమైన నదీజల మధ్యమున నా సకల విపత్తులును సమసి పోకుండునా? ఈ నదీపాదశైలమునందు శాంతి లేకుండునా? ఓ ప్రాణేశ్వరా! ఈ యపారపారావార మధ్యమునందు నీవే నా కేకమాత్ర శరణ్యుఁడవై యున్నావు" అని గొంతెత్తి యేడువ నారంభించెను. ఆ నిర్జనస్థానమునందు మానవ కంఠస్వరము వినవచ్చుటచే నామె హృదయము కొట్టుకొని పోవుచుండెను. మానవ సందర్శనవిషము మరల బాధించునేమో యని భావించి యామె చటాలున లేచి ఆ గీతము వినఁబడిన దిక్కున కవ్వలి మొగముగా నదీతీరమునుండి పరుగెత్త నారంభించెను.

అట్లు కొంతదూరము పోవునరి కామె కొక శ్మశానము గానవచ్చెను. అంతట సలవోకగ వీతెంచు ప్రభాతవాతములు — ఎదుట గలగల ప్రవహించు నదీప్రవాహము — ఊర్ధ్వాకాశమునఁ దేజోవిహీనంబగు తారకాపుంజము - నిలిచినచోటు ఆశ్మశానము! ఆమె ప్రాణము స్తంభించి పోయెను - శ్మశానమందు నిలిచియున్న యామెకు శవభుక్కులగు శునకజంబుక విరావములు వినవచ్చుచుండెను. చర్మమాంస విహీనంబులగు శవకళేబరములు పలుదెసలఁ జెదరిపడి యుండెను. మృతకళేబర భక్షణమునకై కుక్కలు నక్కలును బోరాడుకొను చుండెను. ఆ మృత కళేబరము లన్నియు "పూర్వము నాకును రూపయౌవనము [illegible] బంధుమిత్రులు లున్నారు; ధనధాన్యము లున్నవి; [illegible]

లున్నవి; సర్వేంద్రియములు నున్నవి; సకల మనోవృత్తులు నున్నవి. ఆ యన్నిటి పరిణామమును నిశ్శబ్ద శ్మశానమునఁ జూచితిరా? వినుఁడు! వినుఁడు!" అని పరాసవృల కంకణములు బోధించుచున్నవా యన్నట్లుండెను. పగిలిన కుండలు, చినిగిన దుప్పటములు, కాలిన వెదురు గడలు, సగము కాలిన శవముల కట్టెలు, నల్లనైన బూడిద - ఈయన్నిటి నడుమను బ్రాహ్మణులు, చండాలురు, చక్రవర్తులు, నిరుపేదలు మొదలగు వారి యర్ధదగ్ధము లగు కళేబరములు తారతమ్యము లేక కొలఁది గొప్పతనములు భిన్నభావములు లేక యొక్కటే పోలికను జెందిన వంకరలై పడియుండెను. శాంతిదేవి యా దృశ్యముం గాంచి భయపడ లేదు. ఎందుచేతనో గాని యామె కా చోటు విడువవలయునని బుద్ధి పుట్టుట లేదు. "ఇచ్చట నెట్టి యత్యాచారములును లేవు; ఎట్టి యనాదరములును లేవు. రామసేవకు నిందలు దురాత్ముల పాపదృష్టులును లేవు" అని యామె మనసునకుఁ దట్టియుండును.

కాని యామె యచ్చోట చాలసేపు నిలువఁజాలక పోయెను. క్రుళ్ళిన శవముల దుర్గంధము నామె భరింపఁ జాలదయ్యెను. అందుచే నామె యచ్చోటు వదలి మరలఁ బ్రయాణము చేయుచుండెను. క్రమముగాఁ బ్రభాత మయ్యెను. సూర్యోదయముం గాంచి భయముచే నుషాదేవి వెడలిపోయెను. ఆ పగటివెలుఁగు నూదినంతనే శాంతిదేవికి భయము గలిగెను. ఇప్పు డామె యెట్లాత్మరక్షణము చేసికొనఁ గలదు? ఈ భావమే యామె హృదయమును వ్యాకుల పెట్టుచుండెను. ప్రతి వృక్షశాఖయందును, గాకులు, కోకిలలు, భరతపక్షులు మొదలగు విహంగము లన్నియును గలసి యేకకంఠముగఁ గూయుచుండెను. జపా కుసుమ సన్నిభములగు తరుణారుణప్రభ లున్నత వృక్షాగ్రముల యందు శోభాయమానము లగుచుండెను. ఆ నదీనీలసలిలములం దా యరుణ బింబము విచిత్రద్యుతులతోఁ బ్రతిబింబించుచుండెను. భయముచేతను,

పరితాపము చేతను, నిద్రలేమిచేతను, ప్రయాణాయాసము చేతను వసివాడియున్న శాంతిదేవి యకస్మాత్తుగ "అమ్మా!" యని నిట్టూర్పులు విడుచుచు, నా నదీతీర సైకతస్థానమునం గూలంబడిపోయెను.

అంతలో వెనుకనుండి యెవ్వరో "నీవెవరవమ్మా! రూపకాంతిచే నీ ఘట్టమునంతను ప్రభావంతముగం జేయుచున్నావు?" అని ప్రశ్నించినట్లయ్యెను. "అయ్యో! ఇక్కడ గూడ మరల నా పాడుసౌందర్యమేనా!" అని శాంతి యదరిపడి వెనుకకుం దిరిగిచూచెను. ఆమె వెనుకవైపున నిరువురు ప్రౌఢాంగనలు జలకలశములు కక్షములం దాల్చి నిలువంబడియుండిరి. వారిం గాంచినంతనే శాంతి చటాలున లేచి పాఱిపోవుట కుద్యమించెను. కాని, కదలంజాలకపోయెను. అవసన్నములై యున్న యామెచరణములకు గమనశక్తి లేకుండంబోయెను. అందుచే నామె యేడవందొడంగెను. అప్పు డందొకయువతి "భయ మెందుకమ్మా! మేముమాత్ర మాడువారము గామా? ఎక్కడికిం బోయెదవో చెప్పుము?" అనియెను. శాంతి రుద్ధకంఠముతో మాటలు తడంబడుచుండ "అమ్మా! నేను దిక్కుమాలినదానను. ఎక్కడకుం బోవలయునో నాకే తెలియదు. యమమందిరమునకు మార్గమును వెదకుకొనుచుంటిని. కాని నాకింకను నది దొరకుట లేదు" అనియెను.

అప్పు డాయిరువురుకాంతలును "అత్తయనాదరముననో, ఆడుబిడ్డ పోరుననో, మగనిపీడవలననో యీయామె యిట్టిల్లువదలి పుట్టినింటికిం బోవు నుద్దేశముతో వచ్చి యుండును. త్రోవ తప్పి యీవిధముగా నిచ్చటికి వచ్చినది" అని యనుకొనిరి. అప్పుడు వారి కరుణాహృదయమునకు నామె కెట్లయిన నాశ్రయ మీయవలెనని తోంచెను. తోడనే యందొకయువతి "నీకేమియు భయములేదమ్మా! మాయింటికి రమ్ము! మేము భాగ్యవంతులము. [illegible]" అని చెప్పెను.

శాంతి తనలో "ఈపగటివెలుఁగులో నేనెక్కడకుఁ బోవుదును ? మార్గమం దెన్నియో కష్టములు తటస్థింపవచ్చును. ఇప్పటికి వీరియింటికిఁ బోయి తల దాఁచుకొందును. తరువాతిమాట యాలోచించుకొన వచ్చును. నాపుట్టినయూ రేదిక్కున నున్నదో తెలియుట లేదు. అక్కడకుఁ బోయినచో నేబంధువులయింటనైన జాకిరీచేయుచుఁగాలక్షేపము చేయవచ్చును." అని నిశ్చయించుకొని యంగీకారసూచకముగా లేచి నిలువఁబడెను. ఆకాంత లిరువురు నామెను వెంటఁబెట్టుకొని పోవుచుండిరి.

అప్పటి కింకను రవికిరణము లరుణకాంతులతోనే యుండెను. ఇంకను ప్రభాతవాయువులు చల్లఁగనే యుండెను. ఇంకను కలవిహంగములు ప్రభాత గీతములు పాడుచునే యుండెను. ఇంకను ప్రఫుల్లకుసుమములు పరిమళించుచునే యుండెను. అప్పు డాయూరిపెద్ద శంభురాయఁడు ప్రభాతవిహారమునకు బయలుదేఱి వచ్చుచు నాయువతుల నెదుర్కొనెను. శంభురాయనివయసు నలుబదియేండ్లు కెక్కువగనే యుండెను. జాతిచే నాతఁడు జఘన్యబ్రాహ్మణుఁడే - కాని నైదాఱుపురుషాంతరములనుండి వంగదేశమునం దుండి కనోజిబ్రాహ్మణత్వప్రశస్తిని గాంచి యుండెను. ఆ గంగారామపురమునందలి కృషికు లందఱు నాతని నాశ్రయించి యుండిరి. ధనధాన్యముల కాతని కెట్టికొదవయును లేదు. ఆ కృషికయువతులవెంట వచ్చుచు సాక్షాత్కరించిన యుషాదేవివలె నున్న శాంతిదేవి నాతఁడు చూచి విస్మితుఁడై పోయెను. ఏమి యీ రూపము ! ఏమి యీసౌందర్యము ! కుసుమసుకుమారి యగునీలావణ్యవతి యెటనుండి వచ్చినది ? చెదరిన యామెముంగురులు శిశిరశీకరసిక్తములై యుండెను. శోకలోహితములగు దీర్ఘనయనములు వికసించి యుండెను. మందసమీరమునఁ గుసుమవల్లివలె నామె కంపించిపోవుచుండెను. భీతకురంగివలె నామె చంచలగమనములతో దర్శనీ[illegible]యుండెను. శంభురాయఁ డామె చక్కదనముం గాంచి [illegible]

యాయన సొప్పసిద్ధయైనతని నుద్దేశించి "ఓ కాష్ఠకోకిలా ! ఈమె యెవ్వరు?" అని ప్రశ్నించెను.

ఆ యువతి యించుక విభ్రాంతిమ్మదయముతో "పెనిమిటినిఁ గోలె నది యొద్దనున్న నౌకనగఁ గూలఁబడి యేడ్చుచుండఁగా జాలరివారి నన్నామెను మా యింటికిఁ దీసికొనిపోవుచున్నాను." అని చెప్పెను.

శంభురాయఁడు మరలమరల నాకాశానయనములతో శాంతిదేవినంతఁ జూచుచు వెడలిపోయెను. ఆ యువతు లామెను వెంటఁ బెట్టుకొని పోయిరి. శంభురాయఁ డామెను మఱచిపోలేదు. ఇంటికిఁ బోయినను వానిని స్వాంతమునందుఁ దామె సౌందర్యస్మృతియను చెదరిపోలేదు. అతని కనికరపు మనస్సు కాదనునది కాకపోయినను జనిత్రీపుత్రీ సహాయ్యము వాసెను. సౌందర్యమునకు నెంత 'నిషా' మత్తున్నదియో యాతని కంతవఱకుఁ దెలియదు. ఆతఁ డప్పుడు బంధకియను నొకదాసిం బిలిచి సకల వృత్తాంతమును దెలిపి యామె నాకాష్ఠకోడలియింటికిఁ బంపించెను.

బంధకి మహాహిమ్యకులమునఁ బుట్టి భర్తవలన నిద్దఱు తనయులను, నిద్దఱుతనయలను గాంచియు నావల్లెయందలి క్రొత్తసాతాని కమరిగి యాతనితోఁ గలసి గౌరాంగరసానుభవముచే మత్తిల్లియుండెను. క్రమముగా నా యుపాసనవలన సుబలుఁడను పేరు గల పుత్రరత్నమా మెకు లభించెను. వాఁడు చిన్నతనమునందే గౌరాంగ పురమునకు వెడలి పోయెను. ఇప్పుడా సాతాని బావాజీ కూడ నామెను త్యజించి యెక్కడకో పోయెను. ఆమె కిప్పటికి మూఁడుపయసులును గడచిపోయినవి. గత్యంతరము లేక యిప్పుడామె యింటింటను దాసిపనులు చేయుచు, నవకాశము దొరకినప్పుడు చెడునడతఁగల కామినులను విటులకుఁ దార్చుచుఁ గైసయుఁ బఱికయు సంపాదించి దినము గడపుకొనుచుండెను.

ఇప్పుడామె కాష్ఠకోడలియింటికిఁ బోయి యామెతో నేదియో మాటలాడుచు విచ్ఛిన్న సుమవల్లరింబోలి శుష్కమలిన దేహముతో

నున్న శాంతిదేవి యొక్కరుఁ జని యాకుటుంబల [illegible] కిం గలిగిన యవ్యాజవాత్సల్యమును గూర్చియు, [illegible] మహాభాగ్యముం గూర్చియు, వర్ణించుచు నిది యంతయు [illegible] యని యామెకు గోలిపెను. ఆమాటలు విని శాంతిదేవి ముఖమునఁ బంధకిఁ, రాయ మహాశయుని దూషింప నారంభించెను. [illegible] జేయునది లేక శంభురాయని కీవృత్తాంతము నెఱింగించెను. అంతయు వినను నాతని మోహాలుబ్ధహృదయము ప్రబోధ ప్రతిహతము గాఁజాలకుండెను.

౫౭

ఓరూపమా! నిన్నుఁ బొగడవలయునా? కాక తెగడవలయునా? నా కేమియుఁ దోఁచుటలేదు. కాని నీవు విశ్వప్రియవు! నిజముగా నీవు స్వర్గవాసినివి. కాకున్నచో స్వర్గమునందు నీకింత గౌరవ మేల? తిలోత్తమ, రంభ, మేనక, ఊర్వశి యను నచ్చరలంగూర్చి యిన్ని వ్యాఖ్యానము లెందుకు వచ్చినవి? నందనకాననమున కంతటి రామణీయక మేల కలిగినది? నీవు స్వర్గవాసినివి కావుననే ముల్లోకములయందును నీవు యౌవనవతివై యున్నావు. నీకటాక్షముచే వరానులును ధ్యానమును త్యజించి తమతపఃఫల మంతయును నీపాదములచెంత ధార వోయుచు నుందురు. కవికల్పన లన్నియు నిన్నుఁ బరివేష్టించియే యుండును! ఈ విశ్వమునందలి యౌవన మంతయును జేతులు చాచి నీసమావేశమునే యాచించుచున్నది. నీ సకలభావములను బాగుగ నాలోచించి చూచి నప్పుడు నిన్ను మంచిమాటలతోఁ గీర్తింపవలయు ననియే తోఁచు చుండును. నీస్పష్టాకృతిని గనుఁగొని యానందింపవలయు ననియే యభి లాష కలుగుచుండును. కాని నీవు పాడుభూలోకమునకుఁ జేరి మర్త్య యౌవనమును వదిలపఱచి కైకొనినంతమాత్రమునఁ దృప్తివహించి [illegible]వు! వ్యాకులత్వమును, లాంపట్యమును, నువ్మత్తతను [illegible]

చుచు సుంకువు. అందుచేత నిన్నుఁ దిట్టవలయు నని యెవ్వరికైనను గోప[illegible]గా! మేఘమండలి విద్యుత్తు గగనపథమునుండి జారి భూలోకమున కేగి సర్వసంహారము గావించును! అట్లే నీవును —

శంభునాయుఁడు [illegible]లోఁ బడి వేగిపోవుచుండెను. మానవ రూప మిట్లే [illegible] గావించును! అతనిహృదయము మోహాలుబ్ధమై తల్లడిల్లిపోవుచుండెను. అతఁ డిక సైరింపఁజాలక గోపాలదేవునిఁ బిలువ నంపించెను. శాంతిదేవిని దనయింట నిలుపుకొన్నది యాతనిభార్యయే! గోపాలదేవు పొలమునుండి నాయుమహాశయుని చండీమండపమునకు వచ్చెను. శంభునాయుఁ డాతని సన్మానవిధముల గౌరవించి యక్కడ నింకను జాలమంది యుండుటచే నాతని నిర్జనస్థానమునకుఁ దీసికొని పోయెను. అక్కడ వారిరువురికిని శాంతిదేవివిషయమున సంభాషణ జరిగెను. వాదోపవాదము లయ్యెను. తుదకు గోపాలదేవు "ఆమాట నిజమే — మీరు గ్రామాధికారులు. నేను మట్టిగొట్టుకొనువాఁడను. మీయిష్టమునకు విరుద్ధముగాఁ బనిచేయుట నాకు సాధ్యమగునా ?" అని చెప్పి యటనుండి వెడలిపోయెను. కాని యాతని మొగము కేవలము నప్రసన్నమైపోయెను.

సాయంకాల మైనతరువాత గోపాలదేవునకును నాతనిగృహిణికిని వాగ్వాదము జరుగుచుండెను. అచ్చట నితరులెవ్వరును లేరు. మాటలు కూడ నెమ్మదిగనే జరుగుచుండెను. అప్పుడు గోపాలదేవునిగృహిణి కుంచితభ్రూవల్లియై వికృతస్వరముతో "అట్లన్నఁటికిని జరుగనీయను!" అనియెను.

గోపా — ఇందు దోషమేమున్నది ? ఆమె మన కెవ్వరు ?

గృహి — ఎవ్వరును గాదు - కాని మనల నాశ్రయించి వచ్చినది.

గోపా — ఇంతటి ధర్మపాశమును వెంటఁ [illegible] లోక వ్యాపారములు జరుగఁ జాలవు.

గృహి — ఛీ ఛీ! మీ రేమనుచున్నారు? మీ హృదయమునం దించుకంతయైన దయ యనునది లేదా? ప్రేమ యనునది లేదా? అయ్యయ్యో! పాప మామె దీనవదనమును గన్నులారం గాంచియు మీ రేమొగము పెట్టుకొని నిర్దయులై యామె నా వ్యాఘ్రముఖమున కొప్పగించెదరా? పతివ్రతల మానభంగమునకు సహాయ పడుటయా? అయ్యో తల్లీ! ఇంకేది గతి! ఇట్టి దుష్కార్యము గావించినచో మన వంశము నిలుచునా?

గోపాలుని యప్రసన్న వదనము మరింత మ్లాన మయ్యెను. అతఁడు దీనస్వరముతోఁ "ఏమి చేయుదును? అతఁడు గ్రామాధికారి —" అనియెను.

గృహి — (చుఱుకైన కంఠమున విరక్తస్వరముతో) గ్రామాధికారియే యగుఁ గాక! ధర్మముకంటె నెక్కుడను గొప్పవాఁడు కాఁజాలఁడు!

గోపా — ఆ మాట నిజమే - కాని మనకాతఁ డిచ్చిన యప్పునకు మన సర్వస్వమును విక్రయించి మనలను భికారులుగాఁ జేయఁగలఁడు.

గృహి — అతఁడు గ్రామాధికారి - వయసు గడచినవాఁడు గదా! ఇంకను నాతని కీ దుర్బుద్ధి యేల? నేనిప్పుడే యాతని భార్యయొద్దకుఁ బోయి యాఁడుదాని సతీత్వగౌరవముం గూర్చి బోధించెదను.

గోపా — (అదరిపడి) నిదురబోవు పెద్దపులిని మేల్కొల్పి సర్వనాశనముగావింపకుము! అట్లయినచో. మన సర్వస్వమును బోకమానదు.

గృహి — (దర్పితబాహుయుగళమును సారించుచు) అయ్యో! అట్లయినచో మనము ధర్మమును విక్రయించి యా మూలమున జీవింపవలయునా? అట్టి నీచకృత్యమున కొడఁబడుటకంటె భిక్షమెత్తుకొని బ్రదుకుటయైనను మేలే! కాదేని మన మీ యూరే విడిచి పోవుదము!

గోపా — అంతవఱ కాఁగునా? ఇంకొక భయముకూడ నున్నది!

గృహి — ఏమా భయము?

గోపా — రాత్రి నలుగురు మనుష్యులను మనయింటికిఁ బంపి యామెను బలవంతముగ రప్పించుకొందునని యాతఁడు ఖండితముగాఁ జెప్పియున్నాఁడు —

భర్తమాట ముగియకుండఁగనే గృహిణి దర్పితస్వరముతో "ఔరా! నా యింటిమీఁదికి మనుష్యులా! దేశమంత యరాజకముగా నున్నదా? రానిమ్ము! నా యింటినుండి సతీమణి యగు రమణి నెవ్వరు బలవంతముగఁ గొనిపోఁగలరో చూచెదను!" అనియెను. అప్పుడామె సర్వాంగముల నుండియు విద్యుత్ప్రభలు వెలువడుచున్నట్లు క్షీణదీపాలోకమున గోపాలదేవు వీక్షింపఁ గలిగెను. ఇఁక నాతఁడేమనుటకును సాహసింపఁ జాలక యటనుండి కదలిపోయెను. కాని యా మహాజనునివలన భయమాపసి హృదయమును మిగుల వ్యాకుల పఱచుచుండెను. గృహిణి యప్పుడు కోపముతో రగులుచు వంటయింటిలోనికిఁ బోయెను.

శాంతిదేవి యప్పుడా గృహమునందే యవ్వలి వైపునఁ గూర్చుండి దుఃఖించుచుండెను. ఆ భార్యాభర్తలు మెల్లగ మాటాడుకొనుచున్న మాటలన్నియు నామె చెవులఁ బడుచుండెను. నిరాధార యగు నామె బంధకి మాటలవలననే బెదరిపోవుచుండెను. ఆ భయముచే నామె కెట్లు చప్పుడైనను మేఘగర్జనమువలె వినవచ్చుచుండెను. అందుచేతనే యామె వారిమాట లన్నియును స్పష్టముగా వినఁ గలిగెను. వారు పోయిన తరువాత నామె యచ్చటనే చాలసేపు గూర్చుండి యెన్నియో విధముల నాలోచించెను. తుద కామె దృఢనిశ్చయము చేసికొనెను. "ఇచ్చట నిఁక నేడ్చుచుఁ గూర్చుండుట వలనఁ బ్రయోజనము లేదు. ఇప్పటికే తెలివితక్కువ పని చేసితిని. అత్తగారితో నేమియుఁ జెప్పక, పుట్టినింటి బంధువులకైనను దెలియఁజేయక, యూరిలోని నలుగురు పెద్దమనుష్యుల సాహాయ్యమునైన యాచింప

పాడుప్రాణముల నాహుతి చేయుటయే యుక్తమగు ప్రాయశ్చిత్తము” అని స్థిరపఱచుకొనెను.

“ఇంక నిక్కడ నేనున్నచో సర్వనాశన మగును. ఆ బలవంతుఁడగు పాపాత్ముని బారి నుండి నన్ను రక్షించుట యీరాయొక్కయ్యకు దానికి సాధ్యమగునా? అగుఁగాక - అందువలన వారి కతిదుస్సహంబగు దుస్థితి కలుగక మానునా? నామూలమున వీరు సర్వనాశనము కావలసి నదా? ఇంక నీప్రాణముల నాహుతి చేయుటకంటె నీదుష్కర్మమునకు సమాప్తి లేదు. అతిసులభముగ నాపని నెఱవేర్చుకొనుటకు నది సమీపమునందే యున్నది. ఒకనిమిషమైన నాలస్యము చేయుట కూడదు” అని యనుకొని యామె యెవ్వరితో నేమియుఁ జెప్పకుండ నటనుండి వెడలిపోయెను.

వెన్నెలరాత్రి - వెన్నెలవెలుఁగున దారి చూచుకొనుచు శాంతి దేవి నదీతీరమున జేరుకొనెను. అప్పు డామె గట్టుమీఁద నిలువఁబడి బాహువులు పైకెత్తి ముకుళితాపనతహస్తయై “ప్రభూ! హృదయేశ్వరా! పోవుచున్నాను. ఒక్కసారి దర్శింపవలయు నని యాశ యున్నది. ఈ యవసానదశయం దాకోరిక యెట్లు సిద్ధించును?” అని యనుకొనెను. ఇంక నేమియు మాటాడ లేదు. ఎత్తుగానున్న యాగట్టు నుండి బలవంతముగ నదీజలములలోని కొక్కదుముకు దుమికెను.

ఆసమీపమునందే ప్రయాణము చేయుచున్న యొకనౌకనుండి దీప కాంతులు ప్రసరించుచుండెను. పడవలో నున్న పెద్దమనుష్యుఁ డావెలుఁగునం దా పతనముం గాంచి పడవవాండ్రతో “ఓరీ! త్వరగఁబోయి చూచిరండు! నదీజలమునం దెవ్వరో పడిపోయిన ట్లున్నది!” అనిచెప్పెను.

౫౮

శాంతిదేవి యిల్లు విడిచి పోయినది - కళంకము దేశమంతటను ప్రాకి పోయినది. కులకామిని కులమును త్యజించి దుష్కులమందు పదార్ప

నము గావించె నని యామె పవిత్రశీలమును నోటికి వచ్చినట్లు నిందింప నారంభించిరి. కాని యెట్టివారును మనస్త్యాచారభయముచే జ్ఞానశూన్యులై యేమియుఁ దోఁచక సత్యాంశమును లేక యిట్టియవివేక కృత్యముం గావించిరో యెవ్వరును దెలిసికొనియుండలేదు. నిజము తెలిసికొనుట కెవ్వరును బ్రయత్నింపను లేదు.

లోకు లనుకొనునది యొకటి ; వినునది మఱియొకటి ; జరిగినది యింకొకటి — "శాంతిదేవి ప్రతిరాత్రి యామెయొక్క యునకుఁడు వచ్చి రాత్రి యందంతయు దాఁగి [illegible] జాముదాఁక [illegible] రాము సేవకుఁడు వచ్చునప్పటికి నాయస్యము చేసినదో [illegible] శివశాన ముండదు; అతఁడు చాల రాత్రికిఁ గాని యింటికి రాఁడు. ఆలోపలనే శాంతి యాతనితో లేచిపోయెను!" అని రామసేవకుని పల్లి గ్రామ మంతటను ప్రచారము గావించెను. గోపాలకృష్ణులకు నా మాత్ర గ్రామము దంతటను మాఱుమ్రోగుచుండెను. అంతఃపుర స్నానఘట్టములందును, వాల్మీకా- ధూమఘూసరితమగు కృషికుల చండీమండపమునందును, గురు మహాశయుని పాఠశాలయందును, పెద్దమనుష్యులసభయందును, కేవల మీ మాటలే — యీ యాలోచనలే యాందోళితము లగుచుండెను.

గ్రామమునందలి విజ్ఞనర్కారు తానెన్నివిధముల నాలోచించినను నిందలివాస్తవమును గ్రహింపఁజాలకుండెను. శాంతిదేవివంటి యుత్తమ సాధ్వి యీగ్రామమునందు మఱియొకరు లేరని యాతనికిఁ దెలియును. గౌరవ కుటుంబములో జనించినయామె కులమును త్యజించి, స్వామిని విసర్జించిపోయె ననుకొనుట యాతనికి విశ్వాసయోగ్యముగఁ దోఁచుట లేదు. అతఁడు సంధ్యాకాలకృత్యములను ముగించుకొని కజ్జలము లాంతరును

నున్నను. నెలకు జరిగిన విచారమాత్రము తెలుపుదునని చెప్పుచుండెను.

విష్ణువర్ధనుడు తిన్నగా నామె యొద్దకేపోయి "వదినె! యిదేమి స్థితిలో నుంటివి!" అని ప్రశ్నించెను. రమాదేవి తలవంచుకొని యేమియు నుత్తరం బీయలేదు. విష్ణువర్ధనుఁ డొకపీటపైఁ గూర్చుండి "ఏమమ్మా! ఈ గతిని యుంటివి? నీ యుద్దేశ మేమి?" అని ప్రశ్నించెను. రమాదేవి మూగగా కన్నీరు నించుకొని యుండి "ఏమో నాకించుకంతయును తెలియుట లేదు!" అనియెను.

విష్ణు — (ఇంచుకవిరక్తస్వరముతో) నీకేమియుఁ దెలియుపని నసుటి యెఱుకే యనుకొన్నాను. నీ వేమియును జూచుకొనుట లేదు. ఇట్టులుండ మనసం దెవరెన్నించవలయునో యీవిషయమున నీ వేమాత్రమును శ్రద్ధ తీసికొనుట లేదు. అందుచేతనే యీసంసార మింత యస్తవ్యస్తమైపోయి నది. యిప్పటినుండి యింటివిషయమునఁ గట్టుబాటులు సరిగాఁ జేసి కొనుటకుఁ బ్రయత్నింప కూరకున్నచో నిక్కే కుటుంబమునందు కుండలు పడి పోవును. ఈ దుర్ఘటనమునకు రామసేవకుఁడు కారణమై యుండు నని నా కనుమానముగ నున్నది.

రమా — (దీర్ఘశ్వాసమును విడిచి) నేను బ్రదికి యుండియుఁ జచ్చిన దానసే — ఎవ్వరేమైన నేనేమి చేయఁగలను?

విష్ణు — ఒకసారి రామసేవకు నదలించి యడుగవలె నని యనుకొను చున్నాను.

రమా — వలదువలదు! నీవట్టివని చేయవలదు. కొంపలు మునిఁగి పోవును. ఇఁక నీ యింటిలోనే యుండలేము!

విష్ణు — నీవిట్లు భయపడుచుండుటచేతనే యింతవఱకు వచ్చినది. ఏమైనను నేనాతని నిర్బంధించి యడిగినఁ గాని యిందలినిజము తేలదు. సత్యము బయటఁ బడకున్నచో నీవిషయమున శాంతిదోష మెంతవఱకు నున్నదో తెలియదు. నిజముగా నామె నిర్దోషురాలే యైనయెడల —

ప్రతిరాత్రి మోసమునఁ జిక్కుకొన్నదే యైనయెడల దానికిఁ దగిన ప్రతీకారమును గావింపవలసి యుండును.

ఇట్లు చెప్పుచు విష్ణుచంద్రుఁడు జాసింగూర్చి "నిస్తారిణీ!" అని పిలిచెను. నిస్తారిణి వచ్చినంతనే యాతఁడు "రామసేవకుఁ డెక్కడ నున్నాఁడు?" అని ప్రశ్నించెను.

నిస్తా — ఇప్పుడే తేనీరు త్రావి వీధిలోనికిఁ బోవుటకు సిద్ధముగా నున్నాఁడు!

విష్ణుచంద్రుఁ డాతని బిలుచుకొని రమ్మనినంతనే దాసి పోయి రామసేవకున కాసంగతి విన్నవించెను. అప్పు డాతఁడు తాంబూలచర్వణము చేయుచు గర్వితగమనముతో నచ్చటికి వచ్చెను. విష్ణుచంద్రుఁడు కనుబొమలు కుంచించి వక్రదృష్టితో నాతని యాపాదమస్తకము నొకసారి తిలకించి "కూర్చుండుము! నీతో మాటాడవలసి యున్నది." అనియెను.

రామ — కూర్చుండుటకు నా కవకాశము లేదు. చెప్పవలసిన దేమియో త్వరగ చెప్పుఁడు!

విష్ణు — అంత తొందర పడెదవేమి? ఇప్పుడు నీవే యీయింటి పెద్దవై యున్నావు. అన్నిసంగతులును నీవే చెప్పవలసి యున్నది. నీవే తెలిసికొనవలసి యున్నది.

రామ — ఈ మాటలతో మరల నా యొడలు మండించు టెందుకు? నే నేవిషయము తెలిసికొనకుండ నున్నాను? ఆమె యిల్లువిడిచి పారిపోయినది గాని నా కంటిలో దుమ్ము గొట్టఁగలిగినదా? నా కన్ని సంగతులును దెలిసియే యున్నవి.

విష్ణు — కుజ్ఞతనవు మాటలవలన నేమి ప్రయోజనము! మంచిది! ఈ మాట నీవలన నే నింతవఱకును విననేలేదు. చెప్పుము దానియు క్షేమముజరిగనది!

రామ — వినుటవలన నేమిలాభము! ఆమె [illegible]

విజ్ఞు — కాకపోవచ్చును — కాని యీ సంఘటన మెట్లు జరిగినదో చెప్పుము.

రామ — సంఘటన సంగతి యెవరికిఁ దెలియును. నేను వీధిలో నుండి చాల రాత్రివఱకు నింటికి వచ్చుటలేదు. వచ్చువేళలందుఁ దఱచుగా నా కంటఁ బడుచునే —

అనుచుండఁగా సరిగా నా సమయముననే దుర్గాంబ వగర్చుకొనుచు వచ్చుటకి వచ్చిపడెను. విజ్ఞుచంద్రుఁడు కోపముతోఁ దన బంగారుతండ్రి నేమిచేయునో యను భయముచే నామె యంత త్వరితముగా కొమరున కడ్డముగ వచ్చి నిలువఁబడెను. అప్పుడు విజ్ఞుచంద్రుఁడు రామసేవకు నుద్దేశించి "నీ కంటఁబడిన దేమియో చెప్పుము!" అని ప్రశ్నించెను. అప్పుడు దుర్గాంబ యాత్రముతో "అయ్యో! వాని మాటయేమి? నేనును చాల దినములనుండి చూచుచునే యున్నాను. ఆ సంగతి తలఁచు కొన్నంతనే యిప్పటికిని శరీరము కంపించి పోవుచున్నది!" అనియెను.

విజ్ఞు — నీ వేమి చూచితివి రామసేవకా!

రామ — ఒక యువకుఁడు! వయసెంతయో లేదు! సరిగా నాయీడే యుండును. నే నొకటి రెండు సారు లాతని నడ్డగించికూడ నున్నాను.

విజ్ఞు — వాఁడు శాంతిదేవి కొఱకే వచ్చియుండెనని యెట్లు తెలిసి కొనఁ గలిగితివి?

దుర్గాం — (మాట కడ్డము వచ్చి) తెలియకేమి? ఇద్దఱును గలసి మాటాడుకొనుచుండఁగా నేను రెండుసారులు చూచితిని.

విజ్ఞు — ఈ సంగతి యింట నెవ్వరికైనఁ జెప్పితివా?

"చెప్పకేమి! దాసితోఁ జెప్పితిని" అని రామసేవకుఁడు చెప్పెను. విజ్ఞుచంద్రుఁడు దాసిని బిలిపించి యడుగఁగా నా కెవ్వరు నీ సంగతి యెన్నఁడును చెప్పియుండలేదని యామె చెప్పెను. అప్పుడు దుర్గాంబ కష్టగొంతుక చేసికొని "ఓసి కృతఘ్నురాలా! అసత్య మాడుచున్నావా

వీని మేనత్త కూతురినుచు నీ కుఱ్ఱవానిమీఁద శత్రుత్వమా? సమయము వచ్చినప్పుడు నిజము చెప్పకక్కఱలేదా? ఇవి యిప్పుడు మా కెంత యవమానము చేసితి నన్నావు?" అని యుగలించెను. దాసి యిట్టి బెదరింపులకు లొంగు వ్యక్తి కాదు. ఆమె ముక్కు మూతిని చేసికొని, గొంతుగొప్పగ చేసికొని "ఏమమ్మా! మీ రింతేసి తిట్లు పెట్టుచున్నందుకు నే నసత్యము చెప్పవలెనా? — చాలు చాలు! చాల సుఖపడుచున్నాను! లేకున్నచో నా బ్రదుకెట్లు?" అనియెను.

దుర్గాం — నీ కేమి! నీవు దాసి వలె లేవు! రాణివలె నున్నావు. మేమే నీకు నమస్కరించవలసినవారము. ఇఁక మేము పోయెదము లెమ్ము! పప్పులు, ఫలహారములును నీవే యారగించుచుండుము!

విష్ణు — (విరక్తితో) ఈ జగడాలెందుకు? నే నడిగినదానికి బదులు చెప్పుము! — మంచిది రామసేవకా! ఇట్టి దుస్సంఘటనముం గూర్చి దాసిదానితోఁ జెప్పుట యేమి? ఇంటిలోని వారికెవ్వరికైనఁ జెప్పక పోయితివా?

రామ — లేదు - చెప్పలేదు.

దుర్గాం — చెప్పుట యెట్లు? మేము పరాయివారము! చెప్పినచో నెవ్వరి కేమికోపము వచ్చునో!

విష్ణు — రామసేవకా! ఎప్పుడైన మీ మేనత్తతో నీ సంగతి చెప్పితివా? ఆమె నిన్నుఁ బరాయిగాఁ జూడదుగదా?

రామ — చెప్పకేమి?

విష్ణు — నేనామె నడుగవచ్చునా?

రామ — మీతో నామె మాటాడుట యెట్లు?

విష్ణు — ఆమె నా కోడలు! నాతో మాటాడకేమి?

దుర్గాం — వీఁడు చెప్పినను, నిత్యమును బుత్రశోకము [illegible] కుములుచున్న మా వదిన వినిపూట చెవిని బెట్టినదో లేదో [illegible]

చెప్పఁగలవు ?

విష్ణు — చెప్పనక్కఱలేదు ! అంతయు నాకే తెలియును ! రామ సేవకా ! ఒకమాట వినుము !

రామ — అది యేమో చెప్పుము !

విష్ణు — చెప్పుట కేమున్నది ? నీవే యీ దురవస్థ కంతకును మూలకారణమై యున్నావు.

రామ — నేనా?

విష్ణు — ఔను! నీవే యామెయెడల నత్యాచారము గావించుట కుద్యమించితివి ! అందుచేతనే పాప మాబాలిక వెనుక ముందు లాలోచించుకొనలేక విపత్సముద్రమునఁ బడిపోయినది !

రామ — సరే! అట్లే యనుకొనుము !

విష్ణు — అట్లే యనుకొని యూరకుండనా ? ఎప్పుడు నీవిధముగనే దినములు గడచునని యనుకొనకుము. వేయికన్నులతో సర్వేశ్వరుఁడు విశ్వమంతయును బిలకించుచున్నాఁడు ! పాపము చేసిన వారికి త్వరలోనే తగినశాస్తి కాక మానదు!

"అయినప్పు డనుభవింపవచ్చును" అని రామసేవకుఁడు వెడలిపోవుచుండఁగా విష్ణుచంద్రుఁడు "రామసేవకా ! నామాట వినుము ! ఇప్పుడైనను సత్యము చెప్పినచో భయపడి పాఱిపోయిన యామె నెట్లయిన నన్వేషించి తెచ్చుటకుఁ బ్రయత్నించెదను !" అనియెను. పోవుచున్న రామసేవకుఁడు చటాలున వెనుకకుఁ దిరిగి నిలువఁబడి "ఇది యెక్కడి దేశాచారమో నాకుఁ దెలియలేదు. లేచిపోయిన కోడలిని మరల నింటికిఁ దెచ్చిపెట్టుకొనుటయా!" అని తుత్తి పాడిచి తన దారిని బోయెను. దుర్గాంబయు నాతని మాటనే ప్రతిధ్వనితము గావించెను. విష్ణుచంద్రుఁడు మ్లానవదనుఁడై వెడలిపోయెను. రమాదేవి చిరకాలముక్రిందట మరణించిన భర్తను, పెద్దకుమారుని, విదేశమున నున్న దాసేశుని దలఁచుకొని దుఃఖింప నారంభించెను.

మేఘమండలమును భేదించుకొని యపరాహ్ణసూర్య కిరణములు పొలములవెనుకనున్న పుష్పవృక్ష శిఖరములపైఁ బ్రకాశించుచుండెను. యోజనములకొలఁది వ్యాపించియున్న యీ విశాలభూభాగ మంతయు భుగభుగ లాడుచుండెను. ఆ ప్రదేశమంతయు నిర్జనమై సస్యవిహీనమై యుండెను. కృషికులు పండిన వరిచేలను గోసివైచి [illegible] కేదారము లన్నియు ఖండితమూలములతో [illegible] యుండెను. రెండునెలలక్రిందట జలపూర్ణములై యున్న యా [illegible] లన్నియు నాతపతాపమునఁ గ్రాగి యిప్పుడు శిలా కఠినములై యుండెను.

అందొకచోట నొకపుష్కరిణి నిర్మలనీలజలములతోఁ నిండి కమల కహ్లారవిలసితమై యుండెను. జలచరపక్షిగణము లందు మెలఁగుచు విహరించుచుండెను. ఆ పుష్కరిణీతీరమునుండి యొక యాంగ్లేయుఁడు సైకిలుపై నెక్కిపోవుచు నాకస్మికముగా నొకదెబ్బ తగులుటచే ద్విచక్రశకటముతోఁ గూడ నాతఁడు క్రిందఁ బడిపోయెను. ఆసమీపమునందే యొక చెట్టుక్రింద నొకమార్గస్థుఁడు కూర్చుండి గమనాయాసము తీర్చుకొనుచుండెను. దొరగా రట్లు పడిపోవుటం గాంచి యాతఁడు చటాలున లేచి దొరగారిని సమీపించెను. పావ మాంగ్లేయునకు గట్టిదెబ్బయే తగిలెను. ఒకదిబ్బపైఁ బడుటచే నాతని తలపై గాయమయ్యెను. ఆ గాయమునుండి రక్తము స్రవించుచుండెను. ఆ దెబ్బతో దొరస్మృతి తప్పి పోయెను. సైకిలు విరిగి పోయెను.

పథికుఁ డప్పుడు తనయుత్తరీయమును జించి దొరగారి గాయమునకు గట్టుకట్టి పుష్కరిణినుండి తామరాకులతో నీరు తీసికొని వచ్చి యాతని మొగముమీఁదను, గన్నులమీఁదను, గాయముమీఁదను జల్లఁదొడంగెను. చాలసేప ట్లాతఁడు శుశ్రూష గావింపగా దొరగారికి స్మృతి కలిగెను. అట్లు సేవ గావించిన పథికుఁడు మన క్షితీశచంద్రుఁడు!

తెలివి వచ్చినంతనే దొర తేజ నలుగడలను జూచి యప్పటి తన యవస్థను బాగుగఁ దెలిసికొనఁ జొచ్చెను. తనతలపైఁ దగిలిన గాయమును కట్టును దడచుకొనుచున్న యువకుని క్షితీశుని గాంచి "ఎవరండి మీరు?" అని ప్రశ్నించెను.

క్షితీ — అయ్యా! నేనొక దరిద్రపథికుఁడను. ఈ చెట్టుక్రింద నా యాసము తీర్చుకొనుచుఁ గూర్చుండఁగ మీపెట్టె కడ పోవుటం గాంచి చటాలున లేచి వచ్చితిని. మీ రెవ్వరు? ఎక్కడికిఁ బోవుచున్నారు? మీబండి పాడైపోయినది. ఇఁక మీప్రయాణ మెట్లు?

దొర — ప్రస్తుతము దుర్భిక్షముగా నుండుటచే నేనీ సౌరాష్ట్ర దేశమునందలి పల్లెలను గాంచి కష్టసుఖములను దెలిసికొన వలయునని స్వయముగా వచ్చితిని. కలకత్తాయందు నేనొక ప్రతికాసంపాదకుఁడను. ఇప్పుడు పూనాకిఁ బోవలయునని యత్నము జేసితిని. మీ రెక్కడకుఁ బోయెదరు?

క్షితీ — నేను పోవుటకు నాకొక స్థలనిర్దేశము లేదు. నేను చాల పేదవాఁడను. ఏదైన నౌకరీ దొరకు నేమో యను నాశతో నిందందుఁ బరిభ్రమించుచుంటిని.

దొర — మీరు వంగదేశస్థులవలె నగపడుచున్నారు. పనికొఱ కీదేశమున కేల వచ్చితిరి? ఈదేశ మంతయు దుర్భిక్షముగా నున్నది. కలకత్తాకుఁ బోలేదా? అక్కడ మీ కేమియును బని దొరకలేదా?

క్షితీ — దొరకలేదు దొరగారూ! కలకత్తాయం దెన్నాళ్ళో ప్రయత్నించితిని. లాభము లేకపోయినది. కావలసినపెద్దల సాహాయ్యము లేనివానికి నౌకరీ యెట్లు దొరకును?

దొర — ఇట్లాత్మీయులకు సాయపడకపోవుటయందు మీబంగాళా బాబు లందఱును చాలఘను లని స్పష్టపడుచున్నది. మీవంటి దరిద్రులకు నెల కేఁబదిరూపాయలపని గల్పించినచోఁ గుటుంబముతో సుఖ

ముగాఁ గాలక్షేపము చేయఁగలరు. అంతటి గొప్పబాబు లున్న కలకత్తాయందు సిపాయిలయొక్క కష్టములపాలై ప్రయత్నించి తుదకు నిరాశచే వెడలి వచ్చుచుంటిని! అయ్యో! స్వజాతి నుద్ధరింపఁజాలని స్వార్థపరాయణుల కిప్పటికైన జాతీయ గౌరవము లభించునా? ఎన్నటికిని లభింపదు. అట్టి జాతి యుగయుగాంతరములకైన నున్నతి నందఁ జాలదు.

క్షితీ — దొరగారూ! సాయంకాల మగుచున్నది. మీబండి విరిగి పోయినది. పూరీ యిక్కడ కెనిమిదిక్రోశముల దూరముండు నని తోఁచుచున్నది. ఇఁక మీరెట్లు పోయెదరు?

దొర — అదే బాబూ, ఆలోచించుచున్నాను. మీ రెక్కడకుఁ బోయెదరు?

క్షితీ — నేనుకూడ పరదేశముఁ గపరిచితుఁడనే—కాని దూరము నందు కొబ్బరిచెట్ల శిఖరములు గానవచ్చుచుండుటచే నట నొక గ్రామ ముండునని భావించుచున్నాను. అక్కడ జేరుకొని నేనీరాత్రి గడపఁ దలఁచితిని.

దొర — పదండి. నేనును మీతోడనే వచ్చెదను. నాభాష యీ దేశమువారికిఁ దెలియదు. ఇంగ్లీషువిద్య యిక్కడ చాల తక్కువగనే యున్నది. నీవు నాతో నున్నచో నాకుఁ గొంచెము సుళువుగా నుండును. ఇందుకు నీకెట్టి యభ్యంతరము నుండ దనుకొందును!

క్షితీ — అభ్యంతర మేమి? పదండి. గ్రామ మిక్కడి కింకను క్రోసు దూర ముండు నని తోఁచుచున్నది. మీబండి దీసికొనిపోవుట యెట్లు?

దొర — ఊరిలోనికి బోయి కూలివాని నంపి తెప్పించుకొనవచ్చు.

క్షితీ — అట్లయినచో బయలుదేరుఁడు.

ఇట్లనుకొని వారిరువురును బయలుదేరిరి. గాయమునుండి చాల రక్తము స్రవించుటచేతను, ఒడలంతయుఁ జితుక గొట్టినట్లగుటచేతను దొరగా రలసియుండిరి. మెల్లగా నిరువురును కొబ్బరిచెట్లు గుర్తు చేసి

కొని నడవ నారంభించిరి. వెలుఁగుండఁగనే వా రూరు చేరుకొనిరి. అది కేవలము చిన్నపల్లె. కృషికులును, గార్మికులును మాత్రమే యందు నివసించి యుండిరి. దొరగారిని జూచి వారు భయముచేఁ బారిపోవ నారంభించిరి. క్షితీశున కోఢ్రభాష రాకపోయినను నెట్లో కష్టపడి "మీరు భయపడ నక్కఱలేదు. మేము చాలకష్టములోఁ బడి మీ కతిథులమై వచ్చి యున్నాము" అని వారికిఁ దెలియునట్లు చెప్పఁగలిగెను.

ఆ యిరువురు నప్పు డొక పాడింటి ముంగిట నివాస మేర్పఱచి కొనిరి. క్షితీశుఁడు దొరగారి నటనుండి యొక కూలివానిని గుదుర్చు కొని పొలమునకుఁ బోయి యాతనిచే సైకిలును దెప్పించెను. తరువాత గొన్ని పాలును, అరటిపండ్లును దొరగారికిఁ దెచ్చిపెట్టి తానేదియో తిని యారాత్రి గడపివైచెను. తెల్లవారినంతనే యొక సవారిని గుదిర్చి దొరగారిని బూరీ పంపుట కేర్పాటు చేసెను. ఆతనితోఁ గూలివాఁడు సైకిలును దీసికొని పోవుచుండెను. పోవునప్పుడు దొరగారు క్షితీశునిం గాంచి "బాబూ! నీవు చేసిన మహోపకారమునకు సంతుష్టుఁడనైతిని. నీవుకూడ నాతో రాఁగూడదా!" అనియెను.

క్షితీ — నేను కేవలము నౌఖరీకొఱకే యీ దేశమునకు రాలేదు. పూరీకిఁ శ్రీజగన్నాథస్వామి యిలువేలుపు! ఆ దేవుని, దేశమును దర్శించి, యిక్కడ నేదియైనఁ బని దొరకినచో మంచిదే; లేకున్నచో మరల గలకత్తాకే పోవఁ దలఁచుకొంటిని.

దొర. — మీరు కలకత్తావచ్చినచో ఎస్ప్లనేడ్ రోడ్డున ... నెంబరు నింట నన్నుఁ గలసికొనుఁడు! మీ పేరు, గ్రామము, మండలము నేదియో నాకుఁ దెలుపుఁడు!

క్షితీశుఁడు తనవిలాస మంతయు నాతని కెఱిఁగించెను. దొరగారు తన నోటుబుక్కులో నంతయు వ్రాసికొని వెడలిపోయెను.

బౌబజారుసందిలి యొక మూడంతస్తుల మేడ ముంగిలి మహాలులో నొక యౌషధాలయము నెలకొల్పఁ బడియెను. అచ్చట నెప్పుడు నిద్దఱు గురు పని చేయుచుండిరి. దాని ముఖద్వారమునందు బల్లపై "మిసెస్ జెదాసీ చికిత్సాలయము - డాక్టరు డి. సి. రాయ్. యల్. యమ్. యస్. సర్వదా రోగులను బరీక్షించి మందుల నిచ్చుచుండును. రోగపరీక్షకు ఫీజు లేదు" అని లిఖింపఁ బడియెను. ఆ యింటిలో రెండు మహాలులు గలవు. అందు పెద్ద మహాలులో భాగ్యవంతుఁ డగు నొక మార్వాడీ నివసించి యుండెను. చిన్న మహాలులో యూథికాదాసి, దినేశచంద్రుఁ డును (డి. సి. రాయ్) వాసము చేయుచుండిరి. పాంచకడీ కూడ వారితో నచ్చటనే యుండెను.

ఆకలిగొన్న గ్రద్ద మాంసఖండ లోలుపమై వక్రదృష్టితోఁ దిలకించు చున్నట్లే యూథిక పాంచకడీవంక దృష్టిప్రసారము గావించుచుండెను. వేగవతినది తీవ్రప్రవాహము వంతెన స్తంభములకు సంఘర్షణముం గూర్చుచు నుద్దామగతిచే నుచ్ఛ్వసితం బగునట్లే యూథిక హృదయము నందలి యదమ్యమోహోజ్జృంభణము పాంచకడీ కుడియెడమలఁ గల సర్వావయవములను విక్షుబ్ధములుగను, విధ్వస్తములుగను, విపులావరుద్ధములుగను జేయుటకై యమిత ప్రబలవేగమును సాధించుకొను చుండెను. ఆమె తన హృదయావేగము నడచుకొనుట కెంతమాత్రమును సమర్థురాలు గాకుండెను.

సంధ్యా సమయమునకు దరువాత నా యింటి మూడవ యంతస్తు నందలి డాబాపై రెండు పడకకుర్చీలయందు యూథికయు పాంచకడీ యును గూర్చుండి యుండిరి. పైని విశాలమగు ననంతాకాశము - అందు జ్యోతిర్మయుఁ డగు చంద్రుఁడును, మృదులాల్ప తేజోమయము లగు తారకలును గలసిన ప్రేమపులకప్రపూర్ణ పద్మోశనమాధుర్యము!

ఆ ప్రేమాంచలమున విశ్వమంతయు నాలోకప్రపూర్ణమై యుండెను. ఇంక నుద్యానభాగమున మృదు మంద గంధవహ విహారము ! భూతలమున వీథులలో "మల్లెపూలు! మల్లెపూలు!" అను పుష్పలావికల కోమల కంఠస్వరములు! మఱియును యువతీయువకుల ప్రేమపులకాంచిత గమనాగమనములు !

యామిక యా దినమునం దపూర్వముగ నలంకరించికొని యుండెను. ఆ నాఁ డామె నిశ్చయముగాఁ దనలో "ఇఁక సహింపఁ జాలను! గడియగడియకు, నిమిష నిమిషమునకు నీఁక మండి బూడిద నగు చుండుట కోపఁజాలను. ఇదియే తుదిదినము - అతని నా హృదయ సింహాసనమునన్నైన నధివసింపఁ జేసెదను. కాకున్నచోఁ గాలిక్రిందఁ బడవైచి యుత్సవాంత నిర్మాల్య కుసుమమాలికల వలె నిస్సారునిగ నైనఁ జేసెదను" అని ప్రతిజ్ఞ చేసికొనెను. అందుచేతనే యామె సాయంకాలమునకుఁ బూర్వమునుండియు సిద్ధపడి యుండెను. అపూర్వముగ నలంకరించుకొని, యపూర్వ సౌరభములచే సకల సుకుమారాంగకములను బరిమళింపఁ జేసికొని, వినీలకుంతలములను సుగంధతైల యుక్తములుగఁ జేసి యపూర్వ విచిత్ర వేణీరచన గావించుకొని విశ్వమోహినివలెఁ బడకకుర్చీపైఁ గూర్చుండి యుండెను. ఆకసమునుండి వెన్నెల క్రిందికి దిగివచ్చి యామె సకలాంగకములను మిలమిల మెఱయించుచుండెను. ఆమె యెట్టయెదుటనే పాంచకడీ! పాంచకడీ ధైర్య స్థైర్య గాంభీర్యరాశివలె నుండెను. అతని గాంభీర్యము మిగులఁ బవిత్రమైనది; మిగుల మధురమైనది; మిగుల నవికలమైనది! యామిక యలంకార రచనయందలి చక్కఁదనమును, నామె మృదులాంగకముల యందలి రామణీయకత్వమును, వినీలకుంతలముల యందలి స్నిగ్ధసౌందర్యమును, కటాక్షముల యందలి కౌటిల్యమును, కపోలముల యందలి యారుణ్యమును, అధరోష్ఠములందలి హాసవిద్యుత్తేజమును, శరీరచ్ఛాయ

యందలి లాలిత్యమును, భ్రూభంగములందలి మోహనవిలాసమును గాంచి సుస్థిరహృదయులై యుండఁజాలిన పురుషుఁడీలోకమునం దెందఱో యుండరు. అట్టి యవికలచిత్తులలోఁ బాంచకడీ యొకఁడు.

పాంచకడీ యోగియా? ఇట్టి మోహినీమూర్తిం గాంచి మహాయోగీశ్వరుల మనంబులైనను జలించి పోకుండునా? పాంచకడీ మాతృదేవతోపాసకుఁడు! శక్తిసాధకుఁడు! అందుచేతనే యాపాఁడిదమిత్థమని నిశ్చయింపఁజాలని యనంత సౌందర్యముం గాంచి యిట యంతయుఁ దన యుపాస్యదైవతమగు మాతృమూర్తి దివ్యసౌందర్య వికాసమే యని తలంచి గంభీర పులకితహృదయమునందు భావించుకొను చుండెను. మఱియు భక్తిభావకంపిత కంఠముతోఁ దనలోఁ దానే "అమ్మా!" యని పిలుచుకొను చుండెను. "అమ్మా" యను శబ్దము చాల మధురమైనది. అమృత మధురమగు "అమ్మా" అను నామమునం దదమ్యమగు శాత్రవముకూడ శిథిలమై పోవును. ప్రాణము పులకించి నృత్యము చేయును. నేత్రములనుండి యానందాశ్రుధారలు పొంగి పొరలును! అమ్మా యని పిలువనేర్చినవాఁ డగుట చేతనే — శబ్ద స్పర్శ రూప రసగంధ మయియు, ననంతసౌందర్యశాలినియు నగు "అమ్మ"ను బాగుగ గ్రహించిన వాఁడగుట చేతనే పాంచకడీ యాత్మవిజయుఁడై యుండెను. ఎంతవఱ కింద్రియము లన్నియు శబ్ద స్పర్శరూపరస గంధలాలసములై యుండునో, యెంతవఱకు భోగ కాంక్షావశంవదములై యసంతృప్తి నందియుండునో యంతవఱకును మానవ హృదయములందు నూతనాభిలాషలు పుట్టుచునే యుండును. మనసునందుఁ గ్రొత్త కోరికలు పుట్టి యవి పుష్పింపక ఫలింపక వినష్టములై పోవుచుండును. ప్రకృతి యీ విధముగనే యాశాపూర్ణులుగఁ జేసి జీవులను బంధించు చుండును. కాని యీ యనంత ప్రకృతిని విశ్వమాతృమూర్తిగా భావింపఁ గలిగినచో — ప్రాణము పులకించు నట్లొక్క-

నాకి "అమ్మా!" యని పిలువఁ గలిగినచోఁ దక్షణమందే సకల ప్రకృతి బంధములను వదలిపోవును. ఆ శక్తి యొక్క విశ్వవ్యాప్తిం గాంచిన యా జీవాత్మ తన్ను దైకొని విశ్వభోగముల నన్నిటి ననుభవింపఁ జేయును. విశ్వవికారముల నన్నిటిని లీలగాఁ జూపించుచున్నది. ఒక్కసారి "అమ్మా, అమ్మా!" యని పిలిచినంతనే కరుణామయి యగు నా విశ్వమాత యే త్రోవను నాకిచ్చునో యా త్రోవనే పోవుచు నా జీవితము మఱచి పోఁగొట్టుకొన్న యమూల్యమైన సేవ మరుత్పథము మఱల నాతనికిఁ గ్రమముగాఁ బ్రదర్శిత మగుటకు సాయపడు చుండును. దీనినే శక్తిసాధన యందురు. ఈ జ్ఞానమును సాధించువారే శక్తిసాధకులు! పాంచకడీ యిట్టి సాధనయందు సిద్ధపురుషుఁడు!

యమాధిక — పాంచకడీ! నామాట వినుము! నాహృదయము వంకఁ దిలకింపుము. ఇందలి ప్రత్యేకపరమాణువునుగూడ భవన్మోహనమూర్తి మయమై యున్నది; నేను నిక్కముగా నిన్నే యభిలషించుచున్నాను.

పాంచ — (గంభీరస్వరముతో) ఏమిటీ యనర్హప్రవృత్తి? నేను నీబిడ్డను గానా?

యమాధి — ఈ నీ పూర్వపుమాట లన్నియును విడిచిపెట్టుము! చాల దినములనుండి ప్రార్థించుచున్నాను. నేను స్వతంత్రురాలను. నాకెట్టి బంధములును లేవు. ఎవ్వరితోడను నాకెట్టి సంపర్కమును లేదు. నేను స్వేచ్ఛావిహారిణిని! అట్టి స్వేచ్ఛతోనే నేను నిన్నుఁ బరిగ్రహించెదను. నీవు నావాఁడ వగుము!

పాంచ — అది యెట్లు? నీవు నాతల్లివి!

యమాధి — మరల నదే మాటయా? మీయన్నగారు చూచి యేమనుకొనునో యని సంశయింపవలదు. రహస్యముగనే నాయభీష్టముం దీర్పుము!

పాంచ — అమ్మా! నాయెడ్డ నిక నిట్టి దుర్భాషణము లుపయోగింపవలదు!

యూధి — వినుము పాంచకడీ! నీ పాదములపై బడి యింతగాఁ గరుణాభిక్షమును వేడుకొనుచుంటిని. నాజీవితమునం దెన్నఁడు నిట్టి నిష్ఫలరోదనమును గావించి యుండలే దని నీవు నిశ్చయముగా దెలిసికొనుము! ఒకించుక కనుసన్న మాత్రముననే శతశత సహస్రసహస్ర కలభములు వచ్చి యీయగ్నిజ్వాలయం దాహుతి యైపోయినవి. అదియును దెలిసికొనుము! — అయినను నిన్ను మాత్రము నేను వశపఱచుకొనఁజాలకున్నాను! ఎక్కువగా నిన్నుగోరుట లేదు. ఒక్కనాఁడు — ఒక్కసారి మాత్రము "నేను నిన్నుఁ బ్రేమించితిని" అని యాదరింపుము. అంత మాత్రముచే నేను కృతార్థురాలనైతి నని సంతృప్తి నందెదను — చరితార్థనై యానందించెదను.

పాంచ — నేనెవ్వఁడను యూధికా! ఏల నాకొఱకు నీవింతగా సుబలాట పడియెదవు? చీచీ మఱచిపొమ్ము! నా యీ దొమ్మలు ఖండించి చూడుము! ఇందున్నది కుక్కలునక్కలును దినఁదగిన పదార్థమే గాదా? ఒకగడియ కోసి పాఱవైచినచో దుర్గంధము కంటె నింకేమి యుండును? ఒక్కనిముషమైన నీవాదుర్వాసనకడ నిలిచి యుండఁగలవా?

యూధి — పాషాణహృదయా! ఇంకను శఠత్వమేనా? ఇంకను బ్రవంచనమేనా? ప్రతారణమేనా?

పాంచ — నేను నిన్ను మాతృమూర్తిగనే భావించి యున్నాను. మరలఁ బిలుచుచున్నాను. "అమ్మా!" అని — అమ్మా! నన్ను క్షమింపుము! నన్ను రక్షింపుము!

యూధిక కన్నులనుండి నిప్పులు రాలుచుండెను. ఆమె గభీర తీవ్రోత్తేజనాపూర్ణస్వరముతో "ఇంతేనా? నీవు నానిర్బంధమును — నా విన్నపమును — నా వ్యాకుల ప్రార్థనమును — నా యేకాంతదీనాలాపమును — మన్నింపవా?" అని గద్దించెను.

పాంచకడీ స్థిరహృదయముతో దృఢస్వరముతో "మన్నింపఁ

జాలను" అనియెను.

యూథిక యున్మత్తరూపముం దాల్చి, చటాలున లేచి నిలువఁబడెను. ఆమె బాహుప్రచారము గావించుచుఁ దీవ్రస్వరముతో "అట్లయినచో సిద్ధపడి యుండుము! సన్ని విధముగా మోహానలజ్వాలలలోఁ ద్రోసివైచి నీవు మాత్రము సుఖముగా నుండఁగలవా? అట్లైనన్నటికి జరుగ దని బాగుగ దెలిసికొనుము! ఇదిగో! చూడుము! నీవును విషమవిష జ్వాలామధ్యమున భస్మమై పోయెదవు!" అనుచుఁ దన కంచుకమునుండి యొకవస్తువును బైకిఁదీసి పాంచకడీకిఁ జూపుచు "తెలిసినదా?" అనెను.

పాంచ — తెలిసికొంటిని.

యూథి — దీనిసంగతి యంతయును వింటివా?

పాంచ — వింటిని.

యూథి — నిన్నే దోషిగాఁజేసి న్యాయస్థానమునం దొప్పగించెదను.

పాంచ — నేనేమి యపరాధము చేసితిని?

యూథి — ఏమిచేసితివా? యూథికసర్వప్రాణమనుమనములను పదతలమునఁ బడవైచి చూర్ణవిచూర్ణము లగునట్లుచేసితివి! కానిమ్ము! ఇఁక నీవెట్లు సుఖముగానుండఁగలవో! నాసంగతి చూపించెదను. నీవెట్లాత్మరక్షణము గావించుకొనఁగలవో చూచెదను. ఇప్పుడైనను నావాఁడవగుదువో కావో చెప్పుము! ఇప్పటికిని గొంచెము సమయ మున్నది. ఇది తప్పినచో నీకిఁక నవకాశము గాని, నిష్కృతి గాని యెంతమాత్రమును లభింపదు. అప్పుడు నేనుగూడ నేమియు నుపకారము చేయఁజాలను. తెలిసినదా! ఇప్పుడే చెప్పుము! ప్రియతమా! నావాఁడవయ్యెదవా?—

పాంచకడీ యవికంపితకంఠస్వరముతో "కాఁజాలను!" అనియెను.

యూథిక పండ్లు పటపట గొరుకుచు "ఇంకను గాఁజాలవా!" అని యుదలించెను.

పాంచ — తల్లిగారొక్కం సూమారునిన్నాపారి మనస్సు సమయముల యందు నన్ని యవస్థలయందు నొక్కలాగుననే యుండును!

యూ ఛిక మాట నొ. . . . . పాతకీమూర్తితో నున్మత్తగమనముతో వెడలిపోయెను. పాంచకడీ కే వస్తువును జూపించెనో పోల్చుసప్పుడామె దానిని జూడం బేసికొనయే పోయెను. పాంచకడీ యక్కడ కూర్చుండి చాలసేపటివఱకు నాలోచించెను. పిమ్మట మధురకంఠస్వరముతో నొక గీతములోని కొంత భాగమును మరల మరలం బాడుకొనుచు మెల్లగా మేడనుండి క్రిందికి దిగిపోయెను.

అతఁడు పాడినది యిది :—

"కాలభయహారిణీ! భద్ర ♦ కాళి! జనని!
కూలుపకుమమ్మ! ననుఁ గాల ♦ నీలజలధి;
కన్ను తెఱవని బిడ్డపై ♦ నెన్నఁడైనఁ
గన్నతల్లికే కోపంబు ♦ గలుగునఁటవె!"

౬౧

రమణీహృదయము నందలి మహిమయు, విశ్వమండలము నందలి గరిమయు సృష్టినైపుణ్యములు! నారీరత్నమనునది విలాసవంతులకు విలాసము; సాధకులకు సాధన; యోగులకు యోగము; తపస్సులకుఁ దపస్సు — నారీమణి రూపమున శేఫాలికా కుసుమము; మాధుర్యమున నపరాజిత కుసుమము; మార్దవమున శిరీషకుసుమము; సతీత్వగరిమమున యోజనగంధ మగు పారిజాత కుసుమము - సీమంతిని స్నేహమున మందాకిని; పవిత్రతను గోముఖి; దయాదాక్షిణ్యములను భాగీరథి; ప్రణయమున వల్గుణీతరంగిణి — శాంతయే సహనమునందు జానకి; పాతివ్రత్యమున సావిత్రి; తేజంబున ద్రౌపది — స్త్రీరత్నమనిన

స్నేహానుబంధములయందు గృహిణి; సంతాన పాలనమున జననీ; అతిథి సేవనమున నన్నపూర్ణ; దీనరక్షణమున మూర్తీభవించిన కరుణ — సతీమణి యపారమహిమను మాటలతోఁ బ్రకటించుట కవకాశము లేదు. ఎంత వివరించినను సంపూర్ణము కాఁజాలదు.

ఇట్టి దేవీమూర్తి దానవి యెందుకగును? మానవి యెందుకు నాగిని యగును? — సతీత్వము కాంతామణికి స్వర్గము ధర్మమే కాక సాంసారిక గర్వముకూడ నైయున్నది. పరమణి యట్లు కాదో యామెకు నారీత్వము లేదు. అప్పుడే దేవి దానవి యగును. మానవి నాగిని యగును. ఆ గులాబిపువ్వునందలి పరిమళ మంతయును పోయి కంటకములు మాత్రమే మిగులును. అందలి స్వర్గపారిజాతగంధము పోయి మర్త్యమదగంధముగా మాఱును. యమాధిక యిప్పు డున్మత్తేం ద్రియముల యుద్దామోత్తేజనముచే నట్టి యమూల్య ధనమును లాల సత్వమను పంకిలహ్రదమున నిసర్జించి వైచినది. అందుచేతనే యా దేవి రాక్షసి యైనది; అందుచేతనే యా మానవి నాగిని యైనది. పాంచకడీ సంయమము నెదుట నామె లాలసత్వము నిష్ఫలప్రార్థనముగా జ్వలించి పోయెను. అందుచేతనే యా కాలభుజంగిని మోహవిషానల జ్వాల లామె కన్నులను భగభగ మండించుచుండెను! ఆమె ప్రతినిశ్వాసము నందును దావానల తీవ్రతాపము వెలువడుచుండెను. ఆమె ప్రతిమాట యందును, ప్రతిచూపునందును హాలాహల ముద్గీర్ణ మగుచుండెను. ఆమె చటాలున మేడ దిగి పోయి సోఫాపైఁ గూర్చుండి సేవకుని బిలిచి డాక్టరుబాబును దీసికొని రమ్మని యాజ్ఞాపించెను.

సేవకుఁడు వెడలిపోయెను. గృహమధ్యమున గ్యాసుదీపము వెలుఁగు చుండెను. యమాధిక లేచి యాప్రక్కనున్న నిలువుటద్దమునందు దన చక్కదనము నొకసారి చూచుకొనెను. మరలవచ్చి సోఫాపైఁ గూర్చుండి యతిమృదులస్వరముతో మెల్లమెల్లగా "ఓరిమూాధా! నీవిట్టి

యప్సరస్సౌందర్య పూర్ణంబగు సర్వాంగ పరిణతమూర్తిని ప్రేమభరంబగు ప్రాణముతో నెట్టిప్రతిఫలాపేక్షయు లేకుండ నీకుం గానుక గావింతు నని చేసిన వ్యాకులప్రార్థనమును నిర్లక్ష్యముగాం గాలితో దన్ని వైచితివా ? దర్పాంధా! నీగర్వ మేమో చూచెదనుగాక! ఇట్టి దివ్యసౌందర్యము, ఇట్టినవయౌవనము, ఇట్టియున్నతవిద్య, ఇన్నిటిని మించిన విలోలలాలసత్వము—వీని నన్నిటిని నీపాదములచెంత నర్పించి, నాలుగు మాసములు తపించి, యాచించి, దుఃఖించి, యెన్నియో పాటులుపడి చూచితిని! కాని నీకెంతగర్వము! ఎంత యహంకారము! నీవెట్లయిన నంగీకరించితివా? అందుచేతనే యంత్యప్రతీకారముగా నింతటి భీకర తంత్రము గావింపం దలపెట్టితిని. పాషాణహృదయా! దానికి దగిన ఫల మనుభవించెదవు లెమ్ము! పాంచకడీ యీలోకమందున్నంతవఱకు యీయూధిక ప్రాణములకు శాంతి లేదు. ఎట్లు నీవులేకుండం బోయెదవో, యెట్లు నీజీవితలీల తుదిముట్టిపోవునో యట్టిప్రయత్నము గావించుటయే యిప్పుడు నా కేకమాత్రలక్ష్యము! ఏకమాత్రోద్దేశము!" అని నిశ్చయించుకొనెను.

ఇంతలో దానేశుం డటకు వచ్చి గర్వితదాసపీస్వరూపముం దాల్చి యున్న యూధిక నముత్కట సౌందర్యముం గాంచెను. దానేశుం డా విష స్వరూపమునందే యమృతమూర్తిం గాంచి పులకితుండై పోయెను. ఆతండు మెల్లగా "ఎంత బాగుగ నలంకరించు కొన్నావు!" అనియెను.

యూధి — ఒకమాట — వినియెదవా ?

దానే — వెలుపల నెందఱో మాటలో విని వచ్చితిని. ఇప్పుడు నీమాట నీవు చెప్పనిదే యెట్లువినంగలను?

యూధి — ఈరసికతల కేమిలెమ్ము? వ్యాపారము చాల దుస్సాహసమునది.

దానే — అది యేమి?

యూధికి యింతకుఁ బూర్వము మేడమీఁదినుండి తెచ్చిన వస్తువును దానేశునకుఁ జూపించెను. చూచినంతనే యాతఁడు పదరిపడి "ఇది మన యింటి కెట్లు వచ్చినది?" అని ప్రశ్నించెను.

యూధి — ఇది యంతయును మీతమ్ముని ప్రభావమే—

దానే — ఎంతదారుణము! వాఁడేమి చేసినాఁడు?

యూధి — ఈసంగతి యంతయు నాకుఁ దెలిసినది. ఇంటివారికిని దెలిసినది!

దానే — ఇప్పు డేమగును?

యూధి — వారిప్పుడు పోలీసువారికి జెప్పుదురు — పాంచకడీని నిర్బంధించుట యగును.

దానే — ఇఁక నుపాయ మేమి? ఈ విపత్తంతయు నీమూలముననే వచ్చినది! నాకు వాని సంగతి తెలియును. అందుచేతనే మజఫర్‌పురము నుండి వానిని వెడల గొట్టివైచితిని. నీవే మరల వాని నిక్కడకుఁ దీసికొని వచ్చితివి! ఇప్పుడు మరియాద పోయినది. కులగౌరవము నశించినది. ఏమి చేయవలెనో చేయుము!

యూధి — చేయు టేమి! నేనిప్పుడే యా మార్వాడీభార్యయొద్దకుఁ బోయెదను - నీవు మార్వాడీకి క్షమాప్రార్థన చేయుచు నొకచీటి వ్రాయుము. పాంచకడీని సత్వరము యిటనుండి పంపివైచెద ననికూడ వ్రాయుము. ఇట్లు చేసినచో నీగొడవ యంతయును నేనడంచివేయఁగలను.

దానేశుఁ డించుక యాలోచించి "నేను ముందుగనే యీ తప్పు నంగీకరించి వ్రాతమూలకముగాఁ దెలియఁజేయుటా?" అనెను.

యూధి — వారి కిదివఱకే యంతయును దెలిసిపోయినది. ఇప్పు డీరెండు వస్తువులును వారి కిచ్చివైచినచో తగవు లేకుండఁ బోవచ్చును. లేకున్నచో వారు పోలీసులకుఁ దెలుపుదురు. నన్ను సాక్షిగాఁ జేయు

దురు. నేను ప్రాణముండఁగా నసత్యము చెప్పఁజాలను. ఈ యాంగ్లేయ రాజ్యమునందు పాంచకడీ తప్పించుకొని యొక్కడకుఁ [illegible]

దానే — అట్లయినచో నభియోగము నుపసంహరించు పద్ధతిని చీటి వ్రాయుదును.

అని చెప్పి యాధికను సమ్మతింపఁజేసి "మహాశయా! మీరు నా మొగము చూచి క్షమింపవలయును. వానిని కొలఁది దినములలోనే యిటనుండి పంపివైచెదను. ఇక్కడ నున్న యన్ని సాక్ష్యముల వానిని గను పెట్టి చూచుచుందును. మీ వస్తువులను బంపించితిని— ఇట్లు— శ్రీదానేశచంద్రరాయి" అని యుత్తరమును వ్రాసెను. యాధిక యాచీటి నందుకొని వెడలిపోయెను. దానేశుఁడు పాంచకడీ కొఱకుఁ గబురు పంపించెను.

జరగిన సంగతి యేమనఁగా:— ఆయింటిలో నద్దెలిమహాలునందున్న మార్వాడీభార్య యొక్క హారమును, నొకయుంగరమును బారవైచుకొనెను. ఆమె భయముచే భర్త కాసంగతి తెలుపలేదు. తరువాత మార్వాడియే యావిషయమును గ్రహించి యావస్తువు లేమైన వని భార్యను బీడింప దొడంగెను. ఎక్కడనో పడిపోయిన వని యామె భయపడుచుఁ జెప్పెను. ఆమార్వాడి భార్యయందించుక యనుమానము గలవాఁడు. ఆమెనడివడియందాతని కంత నమ్మకము లేదు. కాని యా రమణిమాత్రము లక్ష్మీస్వరూపిణి! భర్త యామెపై నెన్నియో దోషముల నారోపించెను. తుదకా సమాచారము పోలీసులకు దెలియఁజేసెను. అది యిప్పటికి మూఁడుదినములక్రిందటి మాట — ఒక్కయింటిలోనే వసించుటచే నీగొడవ యంతయు నా సౌధమునందలి వారి కందఱికిని దెలిసిపోయెను.

కాని యీదుష్కృత్య మంతయు యాధికయే కావించినది. యాధిక - పాంచకడీయెడల దనకుఁగల యభిలాషమును బూర్తిచేసి

కొనఁజాలక తత్క్షణమె యొక యుపాయప్రయత్నము గావించెను. శేఆచుహా నామె యొక వార్డ్రోబుపెట్టెలో బెట్టుచుండును. ఆమె నామె యుపకారశీల జూచుకొని యూవస్తువులను దొంగిలించెను. దానవ్రేమ నిరాకరింపఁ బడి ప్రతికూలవ్యక్తిచేఁ బ్రతిహింసానలజ్వాలగా మారిపోయెను. అందు చేతనే యూధిక పాంచకడీ సర్వనాశనమునకుఁ బూర్ణప్రయత్నము గావించెను.

సేవకునితోఁగూడ పాంచకడీ వచ్చి యున్నయెదుట నిలువఁబడియెను. దానేశుఁడు సేవకు నావలికిఁ బంపివైచి పాంచకడీ నుద్దేశించి విరక్త భావముతో క్రోధకర్కశ కంఠస్వరముతో "నీవు నా ప్రాణములు దీయుట కిచ్చటి కేల వచ్చితివి?" అని చీదరించెను.

పాంచ — ఏమి? నేనేమి చేసితిని?

దానే — ఇంకను నేమిచేసితి ననుచున్నావా! గాడిదా! నీ మూలమున నా కొంప మునిఁగిపోయినది. నీవు దొంగిలించిన హార మెవరిది?

పాంచ — నేనట్టి దొంగతనమును చేయలేదు.

దానే — ఓరి మూర్ఖుఁడా! నీవుగాక దానిని నేను దొంగిలించితినా?

పాంచ — నేను నీ పాదములు ముట్టి ప్రమాణము చేసి చెప్పు చున్నాను. నేను దొంగిలింప లేదు. మొట్టమొదట నే నా హారమును యూధిక యొద్దనే చూచితిని.

దానే — అట్లయినచో యూధిక దొంగిలించినదా?

పాంచ — ఆ సంగతి నాకుఁ దెలియదు.

దానే — కృతఘ్నుఁడా! యూధిక నిన్నెంతగా నాదరించి పుత్రుని వలె గారవించుచున్నది! నీ కొఱకిప్పుడు వారిని క్షమాభిక్ష గోరు కొనుటకుఁ బోయినదే! అట్టియామె యొద్దనా మొట్టమొదట నా హారమును జూచితినని చెప్పి తప్పించుకొను చున్నావు! విశ్వాస విహీనుఁడా! తొలఁగు! నా యెదుటనుండి లేచిపొమ్ము!

అశ్రుతరళ నయనములతోఁ బాంచకడీ మృదులస్వరమున "యమాధిక మా యమ్మ! ఆమె నన్నేల గారవింపకుండును? నేనిటనుండి రేపటి యుదయపు బండిమీఁద నే పోయెదను. కాని - అన్నా అభయదానము చేసి నన్నొక మాట చెప్పనిమ్ము! ఒక్కటే మాట - నీవు నా సహోదరుఁడవు. నీ శ్రేయమే నాకును శుభము - కావుననే చెప్పుచున్నాను. నీవీమెతోడి సంపర్కమును వదలుకొనుము! గృహలక్ష్మి యగు మా వదిన తినుటకుఁ దిండిలేక, గత్యంతరము తోఁచక రేయుం బవలు తల్లడిల్లి పోవుచున్నది. ఈ కాలకాకోదర విషజ్వాలలోఁ బడి నీ విక్కడఁ దపించి పోవుచున్నావు! ఇది నీకుఁ గాని, కుటుంబమునకుఁ గాని యేమి శ్రేయము?" అనియెను.

దానికతఁ డామాట కేమియు బదులు చెప్పలేదు. తర్జనభర్జనములు చేయుచు నటనుండి వెడలిపోయెను. పాంచకడీ స్వదేశమునకుఁ బోవుటకు బట్టలు సరుదుకొనుచుండెను.

౬౨

ఆ మార్వాడీ పే రేమైన నేమి! అందఱు నాతని రాజాసాహేబని పిలుచుచుందురు. ఈ బిరుదాతని కెట్లు వచ్చినదో యెవ్వరికిని దెలియక పోయినను నాతని నందఱు నిట్లే పిలుచుచుందురు. మనముకూడ నా నామమునే యుపయోగింతము. రాజాసాహేబు వసనభూషణ ప్రవర్తనము లన్నియు నాధునిక పద్ధతినే యనుసరించుచున్నను నాతఁడు తనజాతీయతను మాత్రము విసర్జింపలేదు. ఆతని తండ్రి స్వదేశమునుండి వట్టిచేతులతోఁ గలకత్తాకు వచ్చి, యిల్లిల్లు దిరిగి బట్టల నమ్ముకొనుచు నా వర్తకమువలనఁ గ్రమముగా విశేషధనము నార్జించి పరలోకగతుఁ డయ్యెను. ఈ రాజాసాహేబు కలకత్తాయందే జనించి, అందే ఇంగ్లీషు విద్య నభ్యసించెను.

ఇప్పటి కాతనికనూను యుప్పొంగి రోగోక్షకు నించి యుండదు. ఆతేడు క్రొత్త క్రొత్త ప్రవ్రాయములను గ్రంథములను క్రమక్రమముగ నవ్వుగా నిచ్చుచు, వర్తకుల సాహాయ్యము వృద్ధి చేసికొనుచుండెను. ఆమూడంత స్తులమేక యూతని చే - ఒక భాగమునకు దానుండి రెండవ భాగమును దానేసిన కష్టైకమ్మెను. తా నుమ యూథికపై నాతని యనుగ్రహదృష్టి ప్రసరించెను. కాని యూథిక యున్నతమైన మనస్థితిలో లేదు. ఆమె స్వాతంత్ర్య చిత్తముతో నిర్బంధ విముక్త యౌవనపథమున విహరించుట లేదు. ఇప్పు డామె యొక సుందర పురుషుని ప్రేమించి యాత్మార్పణము గావించుకొని హృదయవేదనతోఁ బరితపించి పోవుచున్నది. సూర్యకిరణములు పాత్రభేదము బట్టి రూపభేదముం గాంచునట్లే ప్రేమయు వివిధ రూపములం గాంచుచుండును. రాజాసాహెబు మోహదృష్టి తనపైఁ బడినను యూథిక గ్రహించి యుండెను. కాని యొక్కనాఁడైనను నామె యాతని నంతగ నించుక కృపాకటాక్షము నైనను బరగింపలేదు. నేఁడు యూథిక స్వేచ్ఛగా రాజాసాహెబు గృహద్వారమును జేరి యాతని రహస్యముగా బిలుచుకొని పోయెను. ఇప్పు డా యిరువురును రెండుకుర్చీలపై నెదురెదురుగాఁ గూర్చుండి యుండిరి.

రాజా — డాక్టరుసాహెబా! నేఁడు మాగృహము పావనమైనది. నీవు వచ్చినపని యేమి? నీదర్శనము మాకుఁ బరమసౌభాగ్య దాయకమైనది.

యూథి — సౌభాగ్యమో దుర్భాగ్యమో బోధ యగుటలేదు. రాజాసాహెబా! నేను నిన్నెల్లదినములఁ బ్రేమించి యుంటిని. నేను ప్రాణముతో నుండి నీయనిష్టమును జూడఁజాలను - అందుచేతనే నిన్ను దర్శింప వచ్చితిని.

రాజా — ప్రేమించితివా? ఎట్టిమధురామృతధార నాహృదయమును బవిత్రముగఁ జేసినది! డాక్టరుసాహెబా! నాయనిష్ట మేమో చెప్పవా?

యూథి — అట్టిమాట చెప్పి నీ పవిత్రకోమల హృదయమునకు

విచారము కలిగింపఁ జాలకున్నది.

రాజా — అంతటి విచారకారణ మేమి? చెప్పుమా! నేను మనసు దిటవుపఱచుకొనియే యున్నాను.

యూధి — నేను విన్నంతవఱకు [illegible] చెప్పవచ్చితిని. చెప్పకున్నచో నీకు చాల [illegible] — నీ కళంకము నెవ్వ రెక్కడ వెల్లడించెదరో? ఎవ్వరు ప్రయత్నించి విపత్తును బిలిచి తీసికొని వచ్చెదరో?

రాజా — జరిగినసంగతి యేమిటో చెప్పుమా! నీ మాటలవలన నా హృదయము ఘల్లున జలించిపోవుచున్నది.

యూధి — నీభార్య చాల మంచి పతివ్రతగా దేశమంతయు యెంచఁబడిన [illegible] దామలాలసక్తయై డాక్టరు సాహెబున్నతో [illegible] పడినది!

రాజాసాహేబ బొక్కయుచుండగ లేచి నిలువఁబడెను. అతని కపాల నాడీమండలము బిగిసికొని పోయెను. ఆతఁడు ముత్తేజిత స్వరముతో "ఏమిది! ఈసంగతి నీకెవరుఁ జెప్పినారు?" అని ప్రశ్నించెను.

యూధి — వినుము రాజాసాహెబా! నేను నిన్ను ప్రాణాధికముగఁ బ్రేమించితి నని యిదివఱకే చెప్పి యుంటిని. ఆప్రేమచేతనే యీ రహస్య వృత్తాంతమును నీకెఱింగింపవచ్చితిని. మనసు చెదరఁ గొట్టు కొనకుము! పురుషోచితధైర్యముతో నెల్లసంగతుల నాలకింపుము!

రాజా — వినవలె నని లేదు. చెప్పుము! సంక్షేపముగ నొకటి రెండుమాటలతోఁ జెప్పుము. నిదర్శనములతోఁగూడఁ జెప్పుము. చెప్పుము — చెప్పుము — ఆలస్యము చేయకుము!

యూధి — నీభార్య తన కంఠహారమును, ముద్రికను డాంచకడీకిఁ బ్రేమోపహారముగా నిచ్చి వైచినది.

రాజా — (పూర్వాధి కోత్తేజిత స్వరముతో) అసత్యము! మిథ్యా భాషణము! ఆమె యీవస్తువులను దాఁచిపెట్టుకొన్నది. నీకీ యనన్య

మొత్త నన్నురు చెప్పిరి.

యూధి — అతడు యిట్లు నిజముగాఁ బాఱవైచుకొనియే యున్నచో నిష్కాసకముంచే మా సంగతి నీకుఁ జెప్పియుందును. నీకుఁ దెలియకుండ గాలము గడపుద మనుకొన్నది కాని నీవడిగితివి. అప్పుడు పాఱవైచుకొంటి ననుటకుఁ బెట్టి నీకెట్లు సమాధానము చెప్పఁగలము ?— ఆ యుంగరము, హారమును గూడ నివిగో ! చూడుము !

రాజాసాహేబు కన్నుల నిప్పు లొలుకు చుండెను. ఆతని తలతిరిగి పోవుచుండెను. గుండెలు పగిలి పోవుచుండెను. ఆతఁడు పండ్లు పటపట కొఱుకుచు “ ఔను ! ఇవియే ! ” అనెను.

యూధి — అట్లు తత్తరపడియెద వేమి ? నీవు మగవాఁడవు; సాధారణ స్త్రీలవలె సిట్టిస్వల్ప విషయములం గూర్చి యస్థిరుఁడవుగావలదు ; వినుము ! ఎల్లసంగతుల నాలకింపుము !

రాజా — ఇఁక నాకు వినవలె ననిలేదు ; అయినను చెప్పుము !

యూధి — ఈవిషయముంగూర్చి డాక్టరుబాబు నీ కొక చీటి వ్రాసి పంపి యున్నాఁడు. ఇదిగో చూడుము ! చూచి నీవు క్షమించిన క్షమింపవచ్చును. దయ యున్నచో ననుగ్రహింపవచ్చును.

అని యామె యాచీటి నాతని కిచ్చెను. దానిని రాజాసాహేబు చదివి శతఖండములుగఁ జించి పాఱవైచి కర్కశకంఠస్వరముతో “క్షమయా ! పాంచకడీ రక్తముతోనే దీనికి క్షమ ! నీవిఁకఁ బొమ్ము !” అనియెను.

యూధి — నీవింత తొందరపడియెద వేల ? మరలఁ జెప్పుచున్నాను. రాజా సాహేబా ! ప్రాణాధికా ! నేను నిన్నుఁ బ్రేమించుట చేతనే సర్వము నెఱింగించితిని. సావధానుఁడ వగుము ! ఓరుపు వహింపుము ! నీకు విచారము గలిగింప వలయు నని నాయుద్దేశము గాదు.

రాజా — కుక్కలకొడుకు ! ఉచ్ఛిష్టభోజి ! అతని నాశము చేయుటలో దోష మేమియును లేదు.

యూధి — అందువలన నీకుమాత్రము విపత్తు గలుగదా?

రాజా — నాకు విపత్తు సంభవించునా ! ఎవ్వనియిల్లాలు పరాసక్తురాలై పోయెనో, వానికి సంపద్విపత్తులతోఁ బని యేమున్నది, డాక్టరు సాహెబా !

యూధి — దుష్ట సంస్కారము! సరె యీ విక్రమ శిక్షణము! ప్రేమ యనునది బలవంతముచేఁ గలుగునది కాదు. డాక్టరుబాబు నన్నెంతయో యాదరించు చుండును. అయినను నా ప్రాణములెప్పుడును నీపాదతలముననే పొరలుచుండుట యేమి?

రాజా నా కేమాటలచేఁ దెలియుట లేదు డాక్టరు సాహెబా ! నా హృదయము మంతయు నగ్నికుండమువలె మండి పోవుచున్నది. పాంచకడీ రక్తమున గాని యీమంట చల్లారదు !

తనప్రయాస యించుకంతయు వ్యర్థముగఁ బోలేదని యూధిక స్పష్టముగా గ్రహింపఁగలిగెను. విషము పని చేయుట కారంభ మైనది. ఆమె యీ యుపయుక్తసమయమును విడువక "అట్లయినచో నీవిషయమున నేమిచేయఁ దలఁచితివి ?" అని ప్రశ్నించెను.

రాజా — చేయుట కేమున్నది ? పాంచకడీ గుండెలు చీల్చి రక్తము పానము చేయుటయే !—

యూధి — ఈస్వల్ప విషయమునకై యాత్మవినాశ మేల చేసికొనవలయును ? ఇది ఇంగ్లీషుప్రభుత్వము ! ఇందు హత్య చేసినవానికి ఉరి శిక్ష తప్పదు !

రాజా — కానిమ్ము! నాకదియు నంగీకారమే—

యూధి — వలదు ! అందువలన ననిష్టము తప్పదు. అది చాల దుస్సహమైనది. నీవాతని గారాగృహమునకుఁ బంపఁగూడదా ?

రాజా — నాశరీరము నందలి రక్తమంతయు బంగాలీల రక్తమువలె చల్లారి పోయి యుండవలెను.

అనిచాలసేపు యూథిక లేచి నిలుచుండియెను. ఆమె తన కన్నుల నుండి నీరు తుడుచుకొనుచు "ఇట్టియనర్థోదానిని...! నేనే కార్యమును సాధింపఁగలను. వినుము రాజాసాహెబా! పాంచకడీ నన్నెంతయో బాధ పెట్టినాఁడు! జీవితకాలముగా నా చరిత్రమును వినష్టము చేయఁ బ్రయత్నించినాఁడు! నా యన్నమ్రుల నెన్నిసార్లో దొంగిలించినాఁడు. ఆతని మరణము నాకెంతో సుఖము — అతనిని హత్యచేఁ గాని నాకు మనశ్శాంతి కలుగదు. అతఁడు నిజముగా రేపటి యుదయమున నిటనుండి తన యూరికిఁ బోవును. నేను యౌషధాలయమునఁ బ్రవేశించి యాతని హత్యచేసి రాఁగలను. అచ్చటనే యాతఁడు పరుండును. ఆ హాలు తలుపులు తీసియే యుంచెదను" అని చెప్పెను.

రాజాసాహెబున కేమియుఁ దెలియుట లేదు. ఏమాటలు నర్థమగుటలేదు. ఆ రాక్షసి మన్త్రతంత్రమునకుఁ జిక్కి యామె కుటిలాలోచనము నంగీకరించి యామెచేతిలోని బొమ్మ యైపోయెను. తన యుద్దేశము ఫలించెనని ప్రఫుల్లహృదయముతో యూథిక వెడలిపోయెను.

అప్పుడు రాజాసాహెబు తన నమ్మకమైన వంట బ్రాహ్మణుని బిలిచి పాంచకడీని హత్య చేయవలెనని యాజ్ఞాపించెను. వాఁడు పాంచకడీ నెఱుఁగును. రాజాసాహెబాతనికి బహుమానముగా రెండువేల రూపాయల నిచ్చెద నని చెప్పెను. వంటబ్రాహ్మణుఁడు ద్విసహస్ర రజత ముద్రల యందలి లోభమును త్యజింపఁ జాలక పోయెను. అతఁడు మొదట చాలసేపేమేమో యాలోచించుకొనెను గాని, తుదకు హత్య చేయుట కంగీకరించెను.

౬౩

ప్రతిదినమును వైద్యాలయమునకు సేవకుఁ డుదయముననే వచ్చి పాంచకడీని లేపి తలుపు తీయించి గ్యాసుదీపము నార్పివైచి యిల్లు తుడిచి

పోవుచుండెను. అక్కడ నేమనుస వచ్చి [illegible] తలుపు కొట్టినట్లవే
తలుపులు పడిపోయెను. [illegible]
యొక పెద్దకేక వైచెను. పాంచకడీ శయ్యపై పడియుండెను. [illegible]
పడక యంతయు రక్తప్లావితమై యుండెను. పడకమీఁదనుండి రక్తధారలు
గోడలమీఁదికిఁ గూడఁ జిమ్మియుండెను. గదియంతయు రక్తమయమై యుండెను.
అది చూచి సేవకుఁడు "ఖూనీ" జరిగినదని కేకలు వైచుచు [illegible].

ఆ కేకలు దానేసుని చెవులఁబడెను. ఆతఁడు [illegible]లో
రెండవయంతస్తునందు శయనించి యుండెను. అటనుండి యాతఁడు
తత్తరముతో దిగి వచ్చి యంతయును జూచి కేకలు వైచెను. ఘోర
రక్షకభటుఁ డాకేక విని వచ్చి చూచెను. అచ్చట రాజాసాహెబు,
యూధిక మొదలగువారు కూడఁ జేరి యుండిరి. పాంచకడీ హృదయ
రక్తమును జూచి రాజాసాహెబొక దీర్ఘనిశ్శ్వాసమును విడిచెను.
యూధిక కన్నులు మూతలు పడిపోయెను. ఆమె హృదయమునుండి
నిశ్శబ్దకరుణవిలాప ధ్వనులు వెలువడుచుండెను. అట్లు తల్లడిల్లిపోవుచున్న
హృదయావేగము నడంచుకొని యామె "పాంచకడీ లేఁడు!"
అనియెను. ఆమె కన్నులలో నశ్రుబిందువులు లేవు. ఉచ్ఛ్వాస నిశ్వా
సములు దీర్ఘములై వెడలుచుండెను. మొగము కుంచించి పోయెను.
అప్పు డామె యున్మాదినివలె నయ్యెను.

పాంచకడీ మరణించినచో - పాంచకడీని హత్య గావించినచో
నింకను నామె హృదయజ్వాల యెట్లు వర్ధిల్లిపోవునో యామె ముందుగా
గ్రహింపలేదు. ఆమె ప్రకృతిశాసితమగు మోహామునకుఁ గ్రీతదాసి
యైయుండెను. ప్రేమించిన యాతఁడు తన్నుఁ ద్యజించినను ప్రేమిక
కాతనియం దభిమానము మాత్రము పోఁజాలదని యామె ముందుగా
దెలిసికొన లేకపోయెను. ఏమనిన :— ఆమె యింతవఱ కెవ్వరిని
ప్రేమించి యుండలేదు! ఇతరుల హృదయములను, ప్రాణములనుగూడ

నపహరించి విలాసవిహారము గావించినది. వాని పునఃప్రాణములను ప్రేమచరణ దళితములుగాఁ జేయుచు, విలాసహాసము గావించుచుఁ గాలక్షేపము చేసినది. కాని యామె పాంచకడీని మాత్రమే నిక్కముగఁ బ్రేమించినది. తెలియకుండఁగనే తనప్రాణముల నాతని పాదపీఠముచెంత సమర్పించినది. తనకుఁ దెలియకుండగనే తన సర్వస్వము నపహరించుకొని పాంచకడీ వెడలిపోయెనని యామె యప్పటి కాగ్రహింపఁ గలిగెను. అయ్యో! ఇదియేమి? ఇంతటి సర్వనాశనము సంభవించినది! ప్రాణముల నపహరించి వానితో విలాసఖేలనము గావించుచుండు నామె కిప్పుడు ప్రాణఘాతుక వ్యాపారము తటస్థించినది. ఆమె తన వక్షమునందుఁ దానే బాకుతోఁ బొడుచుకొన్నది! రక్తము! రక్తము! — ఎవరిరక్తము? అబ్బా! ఎంతటి దారుణకృత్యము! ఆమె నిలువఁజాలక పోయెను - కూర్చుండ లేకపోయెను. ఈ విశ్వమంతయు నామెకు నరకానలజ్వాలామయముగఁ గనపడు చుండెను. ఆమె ద్రుతపదగమనముతో నటనుండి వెడలిపోయెను.

దానేశుఁ డేడువ నారంభించెను. రాజాసాహేబునివంటివాఁడు తన ప్రేమాధారమగు కనిష్ఠసోదరుని పాంచకడీని తరుణవయస్కుని హత్య గావించె నని యెవఁడు తెలిసికొన లేకపోయెను. ఆతఁడట్లే యేడ్చుచునే స్టేషనునుండి రక్షకభటాధికారిని దీసికొని వచ్చుటకై సేవకుని బంపించెను. కొలఁది సేపటిలోనే భటసహితముగా పోలీసు ఇన్‌స్పెక్టర్ వచ్చి హత్యాస్థానమును జాగ్రత్తగాఁ బరిశీలించి యొకచోట రక్తసిక్తమై పడియున్న కత్తిని గని పిమ్మట నింటిసేవకుని బిలిచి "ఈ తలుపులు గొళ్లెము లేకయుండుట నీవెప్పుడు వచ్చి చూచితి?" వనెను.

సేవ — తెల్లవారుచుండఁగా నైదుగంటలవేళ — నేను ప్రతిదినము నావేళకే పోయి బాబును బిలిచి తలుపు తీయించు కొనుచుందును.

ఇన్ — ఈతలుపులు ప్రతిదినమును లోపల గొళ్లెము వేయఁబడియే [illegible]

నేవ — అట్లే యుండును. నిన్నరాత్రి నేనింటికి బోవునప్పుడు బా బీలోపలికిఁ బోయి గొళ్ళెము వైచుకొనియెను. పోవు చుండగా నా చప్పుడు నాకు వినఁబడినది.

అప్పుడు ఇన్‌స్పెక్టరు దానేశునింగాంచి "హంతకు లీయింటిలోని వారే యెవ్వరో యైయుందురు. కాదేని యెవ్వరో యీగదిలో ప్రవేశించి యీకరవాలముతో నాతని నఱికి చంపి యీఁగఁక తెలియకుండు నట్లు శవకళేబరము నెత్తుకొనిపోయి యుందురు. హంతకుఁ డొక్కఁడైన నింతపని జరుగదు. హంతకు లొకరికంటె నధిక సంఖ్యగలవారై యుందురు" అనియెను.

"అట్లయినచో నింక హంతకులను బట్టుకొనుట కుపాయములేదా?" అని దానేశుఁడు నిలువునఁ గూలఁబడిపోయెను. ఆమాట యాతని హృదయము నందలి తీవ్రవిషాదోచ్ఛ్వాస మాత్రమే — ఇన్‌స్పెక్టరు తన యుద్దేశాను సారముగ నచ్చటి పరిస్థితుల ననుసంధానము గావించుకొని పదిగంటలవేళ నటనుండి వెడలిపోయెను.

దానేశుఁ డచట నేకాకియై పడియుండి కూర్మితమ్మునికొఱకు శోకసంతప్త హృదయుఁడై తల్లడిల్లి పోవుచుండెను. ఇన్నాళ్ళకుఁ దరువాత నాతనికిఁ దనపల్లెటూరు సంగతి మనసునకు వచ్చెను. దానితో నాతనితల్లి జ్ఞప్తికి వచ్చెను. అందువలన నాతఁడు బాలకునింబోలి రోదనము చేయుచు "అమ్మా! నీయొడిలోనిబిడ్డ పాంచకడీ యింక లేఁడమ్మా! ఈ వార్త తెలిసినంతనే నీ వేమైపోవుదువోగదా తల్లీ! అమ్మా! అమ్మా! నాయపరాధము వలననే, నా యసావధానతవలననే నీ నయనచింతామణి చూర్ణవిచూర్ణమైపోయినది జననీ!" అని పెద్దపెట్టున రోదనము చేయ నారంభించెను.

ఆసమయమునందే పోస్టుజవాను వచ్చి రెండుత్తరముల నాతని యెదుటఁ బడవైచెను. అందొక యుత్తరము తన యింటియొద్ద నుండి

వచ్చినది. ఇంకొకటి యాతని పుత్రుఁడగు కామపురపు జమీందారుఁడు రాసప్రాణపసుపు వ్రాసెను. అందు "ఈజాబు చూచిన వెంటనే బయలుదేఱి రావలయును — మాయింట నొక యువతి జీవిత సంశయావస్థలోఁ బడియున్నది. మీరు వచ్చినంతనే కర్చంతయు నిట నిచ్చెదను. ఇతరము లగునవి లేవి యున్నను విడిచిపెట్టి తప్పక రావలెను. అందువలన మీకుఁ గలుగునష్టము సంతయు నేనిచ్చుకొందును. మీరు చాలసారులు మాయింటి వైద్యము చేసితిరి. ఇంటివా రందఱికి మీయందే విశ్వాస మున్నది. అందఱును మీ రాకనే కోరుచున్నారు" అని యుండెను. తరువాత నింటి యొద్ద నుండి వచ్చిన రెండవ యుత్తరమును జూచెను. చూచినంతనే యాతఁడు క్రోడమునందు మూర్ఛావస్థలోఁ బడియున్న బిడ్డను జూచి తల్లి యెట్లుగా నెంతటి దుఃఖతాపసంతప్త హృదయయై యుండునో, "ఎక్కడకుఁ బోవుదును? ఏమిచేయుదును!" అని తల్లడిల్లిపోవుచుండునో దానేశుఁ డిప్పు డట్టి యవస్థలోఁ బడిపోయెను.

ఆయుత్తరము విష్ణుచంద్రసర్కారు వ్రాసినది. అందు "దానేశా! మీకుటుంబమునందు నీవే విద్యాధికుఁడవై యున్నావు. నీ యాత్మీయు లందఱు నీమీఁదనే యాశ పెట్టుకొని యున్నారు. కాని నీవుమాత్రము కేవల మధఃపతితుఁడ వైపోయితివి! నీపైఁ బెట్టుకొన్న యాశ లన్నియు వ్యర్థము లైపోయినవి. పోనిమ్ము! వానిమాట కేమి! అన్నిటికంటె నిప్పుడు తటస్థించిన కష్ట మేమనఁగా:—చిన్నకోడ లెక్కడికో పోయినది. ఆమె పోఁబడింగూర్చి లోకు లనేకరీతుల చెప్పుకొనుచున్నారు. కాని యామె నిష్కల్మష హృదయ యని నా విశ్వాసము — ఏవో తెలియరాని యుచ్చటి యత్యాచారములను సహింపఁజాలక — ఆ విష జ్వాలలను భరింపలేక వెనకముందు లాలోచించుకొనలేక, విపద్విముక్తి కొఱకు — శాంతికొఱకు — ఆశపడి యెక్కడకో పలాయిత యైె

యుండును. ఇచ్చట మీతల్లియవస్థకూడఁ జాలశోచనీయముగా నున్నది. నీవీ యుత్తరము చూచినంతనే యింటికి రావలయును. వచ్చునప్పుడు పాంచకడీని గూడ వెంటఁ బెట్టుకొని రమ్ము." అని యుండెను.

"శాంతీ! శాంతిదేవి! నీవు కులటవా? అయ్యో! నిర్భాగ్యుఁడవగుదానేశా! ఇంతకాలమునకుఁ దరువాత నే మొగము పెట్టుకొని శాంతిదేవి నామము నుచ్చరించుటకు సాహసించుచున్నావు!" దానేశుఁడు స్వయముగనే యీమాటల నుచ్చరించెను. పిమ్మట నాతని హృదయమున 'పాంచకడీని వెంటఁ బెట్టుకొని రావలెను! అయ్యో తమ్ముఁడా పాంచకడీ! నీవెక్కడ నున్నావు!' అను దుఃఖభావావేశ మొక్కసారిగా బ్రబలి యాతని సర్వాంగములను గంపితములుగాఁ జేసివైచెను.

౨౮

అశనితాడిత వృక్షమువలె స్తంభితుఁడైపోయిన దానేశుఁ డచ్చటఁ జాల సేపటివఱకును బడి యుండెను. అప్పు డాతని హృదయమునందు బంధుమిత్రులు, దేశవిదేశములు, భూమ్యాకాశములు, స్వర్గనరకములు మున్నగువానిం గూర్చి యెన్నెన్నియో యాలోచనలు తోఁచెను. పిమ్మట నాతఁడు తనలో "ఈ దుస్సహశోక తాపమును భరింపఁ జాలను! ఏమి చేయుదును? ఎక్కడకుఁ బోవుదును? ఎచ్చటికిఁ బోయిన నీ భీషణ జ్వాలలు చల్లారును? రామ ప్రాణబాబు నింటికిఁ బోయెదను! రైలులోఁ బడి బహిఃప్రపంచమును దర్శించుచు నీ దుర్దమశోకమును గొంతవఱకైన మఱచిపోఁ గలనేమో! ఈ యగ్నిజ్వాల యించుకంతైనఁ జల్లారునేమో!" అని యనుకొనెను.

అంత దానేశుఁడు లేచి యింటిలోనికిఁ బోయెను. వంట సిద్ధమైనది. దానేశుఁడు స్నానము చేసి యొకసారి నామమాత్రముగా భోజనమునకుఁ గూర్చుండెను. రామప్రాణబాబు నింటికిఁ బోవలసి యుండుటచే

భుజింపక తప్పదు గావున నన్యమనస్కుఁడై యాహారమునకుఁ గూర్చుండెను. కాని యన్న మాతనినోటికిఁ బోలేదు. అతఁడు లేచి వచ్చి సేవకునిం గాంచి "యూథిక స్నానభోజనము లైనవా?" అని ప్రశ్నించెను.

సేవ — లేదు బాబూ! ఆమె యవస్థ చాల విషమముగా నున్నది. ఆమె కేవలము పాంచకడీబాబు కొఱకు హాహాకారము గావించు చున్నది. కేవలము పిచ్చిదానివలె నై పోయినది.

దానే — ఆమె యెచ్చట నున్నది?

సేవ — పడకగదిలోఁ బడియున్నది.

ఊరికిఁ బోవలసిన దుస్తులం దాల్చియున్న దానేశుఁ డప్పుడు యూథికం గాంచుటకై మేడమీఁదికిఁ బోయెను. అప్పటి యూథిక యాకారము భీకరమై యుండెను. తలవెండ్రుకలు చెల్లాచెదరై మొగముపై విరియఁబాఱి వికృతముగ నుండెను. తోడిగిన యుడుపులు స్ఖలితములై కన్నులనుండి యగ్ని స్ఫులింగములు వెలువడుచుండ నామె కేవల మున్మాదినివలె నగపడు చుండెను. ఆమె స్థిరముగాఁ గూర్చుం డుటకుఁ గాని, నిలిచియుండుటకుఁ గాని యోపఁజాలకుండెను. దానే శుఁడు లోపలికి వచ్చినంతనే యామె లేచి యాతనియెదుట నిలువఁ బడెను. అప్పుడామె యున్మత్తవికటశుష్కహాసము గావించుచు "ఏమి డాక్టరుబాబూ! చిన్నతమ్ముని రక్తపానముచేఁ గడుపు నిండలేదా? ఇంకను బొట్టచేతఁబట్టుకొని డబ్బు సంపాదించుకొనుటకు బయలు దేఱితివా? హహ్హాహ్హాహ్హా - పాంచకడీ - ఇహ్హిహ్హిహ్హి - నేనాతని పవిత్ర నామము నుచ్చరించుటకుఁ గూడ నెంతమాత్రము యోగ్యురాలను గాను!" అనియెను.

దానేశుఁ డామె యవస్థంగాంచి దుఃఖముపై దుఃఖము ననుభవించుచు "యూథికా! నీవు పాంచకడీని ప్రేమించితివా?" అని ప్రశ్నించెను.

యామిక యున్మాద తీవ్రకఠోరస్వరముతో "ప్రేమించుటయా? ఎవరికిఁ బ్రేమ? పాంచకడీని ప్రేమించితినా? — ఛీ! నీవు పిచ్చివాడవు! నే నల్పురాలను - ఆతఁడు మహాత్ము! నేను పాపాత్మురాలను - ఆతఁడు పుణ్యాత్ముఁడు! నేను క్రూరభుజంగినిని - ఆతఁడు దేవతామూర్తి! నేనా యాతనిఁ బ్రేమించుట? స్వర్గమునందలి యప్సరస్సుందరు లాతని ప్రేమించుట కర్హులై యుందురేమో? ఎంత దుష్కృత్యము గావించితిని! నావానిగాఁ జేసికొనుటకై యాతనిపాదములపై వ్రాలి యెంత కన్నీరు విడిచితిని! ఎంత నిర్బంధించినను నాతఁడు నావాఁడు గాలేదు. అగుట యెట్లు! ఆతఁడు మహాత్ము! ఆతఁడు పావనమూర్తి. నేను నాచేతులార నాతని జంపుకొంటిని — కాని యీనా కళంకవ్యాపారము నెన్నఁడు నెవ్వరియొద్దను బ్రకటింపవలదు — ఘుణాక్షరన్యాయముగ నైన బహిరంగ పఱుపవలదు!"

డానేశుఁడు నిలువునఁ గూలఁబడిపోవుచు నించుకంతసత్యము గల్పించుకొని నిలిచి "యామికా! నీవేనా?" అనియెను. అట్లు దానవీమూర్తిం దాల్చియున్న యామిక వికృత తీవ్రదృష్టితో డానేశుని మొగమువంక జూచుచు నట్టి యున్మత్త భీషణస్వరముతోనే "కాను! నేనుగాను. అంతయు నసత్యము చెప్పితిని. కాని యంతయు నెఱుఁగుదును! కొంచె మాఁగుము! ఆలోచించుకొననిమ్ము! పాంచకడీని, గూర్చి యొకసారి భావించుకొననిమ్ము! తరువాత నంతయుఁ దెలియఁ జేసెదను" అనియెను.

సరిగా నాసమయమందే రాజాసాహేబు గృహమందు కలకలము బయలుదేరెను. అప్పుడొకమనుష్యుఁడు వగర్చుకొనుచు వచ్చి "డాక్టరుబాబూ! డాక్టరుబాబూ! మీరు శీఘ్రముగా రావలయును! మహారాణిమానుఁరాలు గొంతున కురిపెట్టుకొన్నది. ఎంతసేపైనదో! చాలసేపై యుండును. ప్రాణములు పోయినట్లే తోఁచుచున్నది!" అని

చెప్పెను. దానేశుఁ డతి త్వరితముగ రాజాసాహేబు నింటికిఁ బోయి చూడఁగా నచ్చట జాలనుండి గుంపుగూడి యుండిరి. శవమింకే బరుపు క్రిందఁ బడి యుండెను. రక్షకభటుఁడు దానేశునిం గాంచి "బాబా! ఈమె యురిపెట్టుకొని చచ్చినట్లునా? ఎంత వింత! ఒక్క-దినముననే యొకయింటిలోనే యువకుఁ డొకఁడును, యువతి యొకతెయు మృత్యుముఖమునఁ బతితులై పోయినారు. ఈ రెండు హత్యలకును బరస్పర సంబంధమున్నదని యనుమానముగ నున్నది!" అనియెను.

దానేశుఁ డాతనిమాటలు విని పరీక్షించి "బాహ్య లక్షణములం బట్టిచూడఁగా నురిపెట్టుకొని చచ్చినట్లే తోఁచుచున్నది. శవపరీక్షవలన నన్నిసంగతులును స్పష్టముగాఁ దెలియును" అని చెప్పెను. పోలీసులు శవమును బరీక్షకుఁ బంపించిరి. పాంచకడీ హత్యకును, నీమె యుద్బంధన మునకును బరస్పరసంబంధ ముండు నను నుద్దేశముతోనే రక్షకభటాధి కారు లనుసంధానము గావించుట కారంభించిరి.

రాజాసాహే బాకస్మికముగ మిగుల విపన్నుఁడై పోయెను. అతఁడు దానేశుని రామపురమునకుఁ బోనీయలేదు. అతఁడు దీనస్వర ములో "డాక్టరుబాబూ! కొంచెమునే పాఁగుము. ఇది యంతయు నల్లకల్లోలముగా నున్నది. శవపరీక్షయై యా రిపోర్టును జూచిన తరు వాత నీవు పోవచ్చును. ఒకదాని వెనుక నొకటి! రెండుఖూనీలు! నా మనసంతయు గందరగోళముగా నున్నది" అని బ్రతిమాలుకొనెను. పోలీసు ఇన్‌స్పెక్టరు రచ్చటనే యుండెను. రాజా సాహేబు భయ భ్రాంతుఁడై యున్నట్లును, నాతని సర్వాంగకముల యందు నేదో యొక విపత్సంశయ ఘనచ్ఛాయ యావరించి యున్నట్లును నాతఁడు గ్రహింపఁగలిగెను. అతఁడు తనలో "ఈతని భార్యకును పాంచకడీకి నేదియో యధర్మగూఢసంబంధ ముండియుండును. దానికి ఫలముగా పాంచకడీ రాజాసాహేబుచేతనో, యాతని సహాయుని చేతనో నిహతుఁ

డై యుండును. ఆస్త్రీకూడ నిట్లే యుంటించుకొని యుండును. కానిమ్ము! శవపరీక్ష ద్వారా సంభవించు నీ యుపపత్తు చేయబడును గాని సందేహ వలయును” అని యనుమానించి నిశ్చయించుకొని సాహసించెను. కాని రెండు రెండ్లును భటులను సాక్షిగా నాయంటికి గొనిపోయెను.

దానేశుని ప్రాణసఖు లతిజాగ్రత్తముగ గొట్టుకొని పోవుచుండెను. కీలుబొమ్మవలె రాజాసాహేబుతో శవపరీక్షా సర్వవృత్తాంతమును తెలిసి కొనుటకై పోయెను. ఉరివలననే యామె మరణించినట్లు వైద్యశాలా యందు వారికి దెలిసినదట. దానేశుడు దీక్షాగ్రహముతో నింటికి సెలవుగైకొని గొనుస్వాస్థ్యమును బుచ్చుకొని పోవునట్లు స్వకుటుంబములకు బోయెను. అపరాహ్ణము నాలుగుగంటల కాలము గడిచెను. ఒంటిగా నాతఁ డొక్కఁడే— “యూవిక యేమని చెప్పింది? పాండుఁడీని దరపాప ప్రాప్తకు సమ్మతింపఁ జేయఁజాలక హాత్యజేసితివా? ఛీ! ఛీ! ఎంతటి ఘోరకృత్యము! అయ్యయిపచో పావనహృదయుఁ డగు నాతమ్ముఁడు నింద్య చరితయగు నావేశ్యచే నిహతుఁ డయ్యె ననుమాట! ఇంక నెందుకు? నేను నరాధముఁడను. సర్వమును ముంచి గణికామోహమున మునిఁగిపోయితిని. ఉస్! ఎంతసర్వనాశము గావించితిని! నా యాపరా ధమువలననే నా భార్య యగపడకుండఁ బోయినది! ఓహృదయమా! ఈ సకలవార్తలను వినుచుండియు నీ వింకను బగిలిపోకున్నావేమి? శాంతి దేవీ! నే నధమాధముఁడను; అపవిత్రుఁడను; ఇంద్రియదాసుఁడను! నీవు హైందవకుల నధూరత్నమువు! నీ విట్టియుకార్యము నేల చేసితివి? నీ వేల నీయిల్లు విడిచి పోయితివి? ఎందుకు నాయెడల ననహ్యించు కొంటివి? వేల నాహృదయమునఁ దుఃఖానలమును రగులుకొలుపఁ గడంగితివి?” ఇవియే యాతని భావవికారములు!

ఇంతలో రైలుబండి కామపురపు స్టేషనునకు వచ్చి యాఁగెను. అప్పటికి సంధ్యాకాలము గడచిపోయినది. కూలివాండ్ర కేకలచే దానే

తనకు బాహ్యస్మృతి కలిగెను. చంచలమును, భయ భ్రాంతమును, సంకుచితమును, ఉద్విగ్నము నగు హృదయమును గుప్పిట పట్టుకొని దానే శేఁడు మెల్లమెల్లగా బండిమీఁది దిగెను. స్టేషనువెలుపల నాతని కొఱకు సవారి సిద్ధముగా నుండెను. దానిపై సధిరోహించి యాతఁడు వెడలి పోయెను. అక్కడనుండి రామపురము నొక మైలుదూరమునందే యుండెను.

౬౫

రామప్రాణబాబు భాగ్యవంతుఁ డగు జమీందారుఁడు. గ్రామముల వలన నాతని కధికాదాయము వచ్చును. నగదుకూడ చాల నున్నది. ఆతఁ డాపల్లెగ్రామములలో మహారాజువలెఁ గీర్తింపఁ బడుచుండెను. ఆతఁ డున్న రామపురము చాల పెద్దపల్లె. అందు నాలుగు పుష్కరిణులు గలవు. వాని ప్రక్కనే యుద్యానము లుండెను. ఆతని పశుశాల, వస్తుభాండాగారము, దేవాలయము, విద్యాశాల మొదలగునవి గ్రామమునందు సగముభాగ మాక్రమించుకొని యున్నవి. రామప్రాణ బాబు విద్యాధికుఁడును, ధర్మాత్ముఁడు నైయుండెను. ఆతని కొక కొడుకు, నిద్దఱు కూతుండ్రును గలరు. కుమారుఁడు హైకోర్టువకీలు. తనయ లిరువురును వివాహితలును సంతానవతులు నై యుండిరి. దానే శేఁడు సవారి దిగి దర్శనగృహమునఁ బ్రవేశించెను. అక్కడ రామ ప్రాణబాబు డాక్టరు కొఱకు కనుపెట్టుకొనియే యుండెను. ఆతని జూచి నంతనే రామప్రాణుఁడు "మీరు రెండుగంటల బండిమీఁదనే వచ్చెద రనియాశించితిని. పనితొందరచే నట్లు రాఁజాలక పోయితి రనుకొందును.! ఏమైన నేమి! ముందు రోగిని బరీక్షింపుడు! తరువాత మాటాడు కొందము" అని రామప్రాణబాబు లేచెను. ఒకసేవకుని లాంతరు పట్టు కొని ముందు నడువు మని యాజ్ఞాపించెను. ఆవెలుఁగున నాతఁడు

డాక్టరును వెంటబెట్టుకొని యంతఃపురాభిముఖుఁడై పోయెను. అప్పుడు డాసేనుఁడు "రోగికేమిజబ్బు? ఇదివఱకే వైద్యునిచే నైనఁ జూపించితిరా?" అని ప్రశ్నించెను.

రామ — రోగి కాఁడు, రోగిణి! — ఒక వైద్యుఁడు చూచెను.

డాసే — ఏమి జబ్బు?

రామ — గొప్పజ్వరము - కడుపులో వేదన-

డాసే — ఎవరు పరీక్షించినారు?

రామ — నేటివు వైద్యుఁడు!

డాసే — రోగమున కాతఁ డెట్టి నామనిర్దేశము గావించెను?

రామ — మొట్టమొదట నాతఁడు న్యూమోనియా యని నిర్ణయించెను. నిన్న సాయంకాల మాతఁడు రోగము నాకుఁ బట్టుపడుట లేదని చెప్పివైచెను. అందుచేతనే మిమ్ముఁ బిలిపించితిని.

డాసే — సాధారణముగా జ్వర మెట్లు వచ్చుచుండును?

రామ — దిన మంతయు జ్వరతాపమే — తఱచుగా నూటమూఁడుటి యారుపాయింట్లవఱకు వచ్చుచుండును. సాయంకాలము మాత్రము కొంచెముగా దగ్గుచుండును. రాత్రి పండ్రెండుగంటలకు నూటుడిగ్రీలకు దిగును. కడుపులోనివేదన జ్వరము హెచ్చునప్పు డంతగా నుండదు. తగ్గుచున్నప్పుడు తాపము హెచ్చుచుండును.

డాసే — ఆమెకు స్మృతి యుండునా!

రామ — జ్వరసమయమున నుండదు. తగ్గిన సమయమునఁ బిలిచిన-చోఁ బలుకును.

ఇట్లు వారు సంభాషించుకొనుచు లోనికిఁ బోయిరి. ఒక సువరిష్కృత మగుగదిలో రోగిణి శయనించి యుండెను. ఇరువురు నాగదిలో బ్రవేశించిరి. రోగిణిచెంత రామప్రాణబాబు భార్య స్వయముగాఁ గూర్చుండి యుండెను. ఆమెతో నింకను నిద్దఱుముగ్గురు స్త్రీలుగూడ

నుండిరి. డాక్టరుగారును, రామప్రాణబాబును, పైకి వచ్చుటం గాంచి స్త్రీలందఱును పక్కగదిలోనికిఁ బోయి వైద్యుఁడేమి చెప్పునో విన వలయు నని యుత్కంఠితలై యుండిరి. రోగిని సర్వాంగకములును శుభ్రవస్త్రాచ్ఛాదితములై యుండెను. గదిలో గాజదీపము వెలుగుచు నుండెను. శయ్యాసమీపమునఁ జని రామప్రాణబాబు "అమ్మా! తెలివి వచ్చినదా?" అని ప్రశ్నించెను. ప్రత్యుత్తరము లేదు. అప్పు డాతఁడు స్త్రీలున్న గదివైపు చూచి "నేఁటింకను నీ మెలఁకువ రాలేదా?" అనియెను. రామప్రాణునిభార్య యగు నొకస్త్రీ సపలంబనముగాఁ జేసికొని మృదుస్వరముతో "సాయంకాలమునకుఁ దరువాత స్మృతివచ్చినది. అప్పుడు మందు తీసికొని, పథ్యమును భుజించి పండుకొన్నది. ఇప్పుడు నిద్రించుచున్నది కాఁబోలును!" అనెను.

దానే — అట్లయినచో మీలో నెవ్వరైన రోగిణివద్దకు వచ్చి కూర్చుండుఁడు! నేను నాడీపరీక్షయు, హృదయపరీక్షయుఁ గావింప వలయును.

అప్పు డొకవిధవ యగు ప్రౌఢాంగన వచ్చి రోగిణియొద్దఁ గూర్చుండెను. దానేశుఁడు పరీక్షార్థమై మంచమునొద్దకుఁ బోయి యామె మొగము మీఁది ముసుఁగు నించుక యోసరించెను. ఆ యుజ్జ్వల దీపకాంతిలో సాంధ్య కమలమునలె వ్యాధివిషాదక్లిష్టమై వాఁడియున్న యామె మొగముం గాంచి దానేశుఁడా త్రుళ్ళిపడిపోయెను. ఆతనికన్నులు తిరిగి మూర్ఛ వచ్చునట్లుండెను కాని యెట్లో కుదురు పఱుచు కొనియెను. అప్పు డాప్రౌఢయువతి రోగిణి నుద్దేశించి "అమ్మా! నీ కింకను మెలఁకువ రాలేదా?"అని ప్రశ్నించెను. రోగిణి నిజముగా నిద్రించుచునే యున్నది. ఆమెమాటలను విని యించుక కన్నులు తెఱచెను. ఆవెంటనే యామెకు సాక్షాత్కరించిన వా రెవ్వరు? ఎట్టయెదుటఁ దన జన్మజన్మాంతరములయందుఁ గూడఁ బరమభక్తితో నారాధింపఁదగిన పావనదివ్య

విగ్రహము ! ఎన్నియో దినములనుండి నిశ్చల చిత్తముతో ధ్యానించుకొనుచున్న దేవతామూర్తి ! దానేశచంద్రుఁడు ! ఏమిది ? అలీక సుస్వప్నమునందలి సుహాసచ్ఛాయయా ? — కాక స్వభావసిద్ధమగు సశరీరజీవన్మూర్తియా ? — ఆరోగిణి యెవ్వ రనుకొనుచున్నారు ? పాఠక మిత్రులారా ! ఆమె మన శాంతిదేవి !

దానేశుఁడు రామప్రాణునిం గాంచి "మహాశయా ! కొంచెమునే పాఁగ వలయును. నాతల యతిభయంకరముగఁ దిరిగిపోవుచున్నది. ఇప్పుడు నేను రోగపరీక్ష చేయఁ జాలను" అనియెను. శాంతిదేవి బలవంతముగ లేచి కూర్చుండుటకుఁ బ్రయత్నించెను గాని శక్తి చాలకపోయెను. ఒత్తిగిలి పడిపోయెను. చూచిన వారందఱును హాహాకారములు గావించిరి. శాంతిదేవి యున్మాదినివలె హీనదీనస్వరముతో "నాకడసారియాశ తీరినది. నాయవసానవాంఛ పరిపూర్ణమైనది. ఇఁక సుఖముగా మరణింపఁ గలను. ఇంకొకసారి దర్శింపనిండు ! నేనింకను గనులార, మనసార వీక్షింపనేలేదు !" అనియెను.

ఆమెరోగము హెచ్చిపోవుచున్నదనియు, నందుచేతనే పరాకు మాటలాడుచున్నదనియు నందఱును భయపడిరి. సన్నిపాతవికారము చేతనే యట్లు లేచిపడుచున్నదని వారు భావించిరి. కాని సంసారరసాభిజ్ఞుఁడగు రామప్రాణబాబు మాత్రము తనలో "పరమేశ్వరుని లీలామందిర మగునీజగంబునం దెచ్చటెచ్చట నెట్టి లీలాసంఘటనము లగుచుండునో యెవ్వ రెఱుంగఁజాలుదురు ? ఈ యువతీ యువకుల నడుమ నేదియో యొక నిగూఢసంబంధముండుటచేతనే యిరువురి యందు నిట్టి మనోవైకల్యము సంభవించినది!" అని యాతఁడు నిశ్చయించుకొనెను. డాక్టరుబాబు క్షణమునందే గది వెలుపలి వరాండాలోనికిఁ బోయెను.

రామప్రాణుఁ డాతనిం బిలిచి "బాబూ ! లోపలికి రమ్ము ! ఈమె

...స్థి యంతమాత్రము లేదు. ఎందుచేతనన్నట కాలక్షేపము చేయుచుండు [illegible] తీసుకొని రాదు" అనవలెను. కాని డాక్టరుబాబు లోపలికి [illegible] పోయెను. ఉద్వేల ఉద్వేలిత విక్షుబ్ధ చంచల ప్రశస్త హృదయము [illegible] కొంతు చేతుల తోడను బిగియఁ బట్టుకొని దర్శనగృహమునకు వెడలిపోయెను.

౨౭

కొంతసేపైన తరువాత డాక్టరుబాబు రోగిణి గదిలోనికిఁ బోయి యామెను పరీక్ష చేసి వచ్చి మరల దర్శనగృహమునఁ బ్రవేశించెను. అచ్చట రామబ్రహ్మమునకును దానేశునకు నీక్రింది విధముగా సంభాషణ జరిగెను.

రాము — ఆమె యారోగ్యము చక్కఁ బడుటకును మీరిచ్చటనుండి కదలఁ గూడదు.

దానే — నేనిచటఁ జాలసేపుండుట కవకాశము లేదు. కలకత్తాయందు నేనొక కఠినరోగికి వైద్యము చేయుచున్నాను. నేఁడే నేనచ్చటికిఁ బోవలసియున్నది! ఏమియు భయపడవలదు. ఆమె త్వరగనే యారోగ్యము నందఁగలదు! నీళ్ళలో మునిఁగి చాలనీటిని ద్రాగివైచినది. అందు కొంత బయటికి వచ్చినది. కాని యింకను గొంత ఫుప్ఫుసమునందు నిలిచి యున్నది. ఆనుషంగికముగ గొప్ప జ్వరము వచ్చుచుండుటచే నింతటి నీరసము గలిగినది. నేను చెప్పి నట్లే చేయుచుండుఁడు! దానివలన మంచిప్రయోజనము గలిగి క్రమముగా రోగము శమింపఁగలదు.

రామ — డాక్టరుబాబూ! నిజము చెప్పెదవా? ఆరోగిణి నీకేమి యగును?

దానే — (అదరిపడి) నాకా? నాకు నామెకు నేమి సంబంధము! లేదు — ఆఁ!

రామ — నిజముగా లేదా? ఆమె నీభార్యయైయుండు నని తోఁచుచున్నది.

దానే — నాభార్యయా? మీ కెక్కడ లభించినది?

రామ — చెప్పెదను వినుము! నేను నాజమీందారీ గ్రామములకు బోయి చూచుకొని యింటికి వచ్చుచుండఁగా నాకస్మికముగా నొక మానవుఁడు నదీజలములలోఁ బడినచప్పుడు వినవచ్చెను. నేను పడవను మరలించి యాశబ్దము వినఁబడిన దిక్కునకు వెదకుఁడని పడవవాండ్ర కాజ్ఞాపించితిని. అయిదారు నిమిషములకు వారు కేవలము మృతప్రాయమై యున్న యామెను బడవలోఁ బడవైచిరి. ఎంతయో ప్రయత్నము మీఁద నెన్నియో యుపచారములు చేసినపిమ్మట మూర్ఛితయై యున్న యామె శరీరమునం దించుక ప్రాణచైతన్యము గలిగెను. తరువాత నేనామెను నాబిడ్డగా భావించి మాయింటికిఁ దీసికొని వచ్చితిని. ఆ యమ్మ యప్పటి నుండియు స్మృతి తప్పియే పడియుండెను. ఆమెవిషయమున నింతవఱ కేమి యడుగుటకు నవకాశము గలుగలేదు. కాని యామె జ్వరతాపము నందును, వ్యాధి వేదనానుభవమునందును బ్రలాపించు పరాకుమాటలను వినుటం బట్టి యామె నిష్కల్మష చరిత్ర యనియు, విషమసాంసారికవిషజ్వాలలచే దగ్ధురా లగుచున్న దనియును గ్రహింపఁగలిగితిని.

దానేశుని కన్నులనుండి నిప్పులు గురియుచుండెను. అతని హృదయాంతరమున సహస్ర సహస్ర వృశ్చిక దంశనజ్వాలలు ఎగసిపడుచున్నట్లు బాధానుభవ మగుచుండెను. అతఁడు దృఢ స్వరముతో "లేదు! ఆమెకు నాకు నెట్టిసంబంధమును లేదు" అనెను.

ఇంతలో నొకదాసి యచటికి వచ్చి రామప్రాణబాబుం గాంచి "బాబూ! మీ రొకసారి లోనికి రావలయును!" అని మనవిచేసెను. అప్పుడు రామప్రాణుఁడు దానేశునిం గాంచి "బాబూ! మీరు

కొంచెమునీ వంకనుండుము! నే నిప్పుడేవచ్చి మీరు రైలునకుఁ బోవుట కేర్పాటు చేసెదను” అని చెప్పి లోపలికిఁ బోయెను.

అప్పుడు రోగిణీమంచముకడ నిలువఁబడి రామప్రాణునిభార్య మందహాసము చేయుచుఁ దనకరకమలములతో రోగిణి లలాటము నందలి ముంగురులను సవరించుచుండెను. రామప్రాణుఁ డచ్చటికిఁ బోయి “ఎందుకు పిలిపించితివి? నీవేమో కొంచెము సంతోషముగ నున్నట్లున్నావే! ఈమె కించుక యారోగ్యము కలిగిన వనుకొందును! ఏమి యెట్లున్నది?” అనెను.

గృహిణి — చాల బాగుగా నున్నది. డాక్టరుబాబు మం దెంతపని చేసినదో యాతని దర్శనము కూడ నంతపని చేసినది! ఈ యమ్మాయి యెవ్వరో యెఱుంగుదురా?

రామ — నా కెట్లు తెలియును?

గృహి — ఈమె మా యక్కయ్యకూతురు! శాంతి!

రామ — ఏ యక్కకూతురు?

గృహి — నా కెంద అక్క లున్నారు - మేమిరువురమే యక్క చెల్లెండ్రము!

రామ — అట్లయినచో నీమెతల్లి సాగరమణియా?

గృహి — మాతల్లికి మగబిడ్డలులేరు. మేమిరువురమే యాఁడుబిడ్డ లము. శంభునగరమునందు మాయక్కకు పెండ్లియయ్యెను. ఆమె మగఁడు చిన్నతనమునందే మరణించెను. అప్పటి కామె కీయొక్క యాఁడుపిల్లయే జనించినది. అక్కకూడఁ గొన్నాళ్ళకు మరణించినది. ఈశాంతియే యామెకూఁతురు. నేను దీనిపేరుమాత్రమే విని యుంటిని. కన్నులతో నింతవఱ కెన్నఁడును జూడనేలేదు. మీయనుగ్రహముచేఁ దనయను, జామాతనుగూడ నిన్నాళ్ళకుఁ జూడఁగంటిని. ఒక్కసారి గానే యామె నా కూఁతు రనియు, డాక్టరుబాబు నాయల్లుఁ డనియు

తెలిసికొను నదృష్టముగలిగినది.

రాము — శాంతికి బాగుగఁ దెలివివచ్చినదా?

గృహి — ఆఁ! నే నీమెసంగతి యంతయు నడిగితిని. శంభునగరము మా పుట్టినయూ రనియు, శోణపురము మాయత్తవారియూ రనియుఁ జెప్పినది. నేను శాంతిని గాని, జామాతను గాని తానన్నను జూడకపోయినను నల్లునినామమును, నాతని గ్రామమును దెలిసికొనఁగలిగితిని. నేను మందభాగ్యురాలను! మాపుట్టినింటివా రెవ్వరును లేరు. ఉన్న మాయొకయక్కయైనను లేదు. ఇఁక నీ యల్లుని గూఁతురిని పాలించుటకు నా రెవ్వరున్నారు?

రాము — శాంతి యేటిలోఁ బడిపోవుటకుఁ గారణ మేమో యడిగితివా? ఏయూరిచెంత నీమె పడిపోయినదో యాగ్రామము పేరు గంగారామపుర మని తెలిసికొంటిని. ఈమె యాగ్రామమున కెందుకు వచ్చినది?

శాంతి యప్పుడు కొంచె మొత్తిగిలి లేవఁబోవుచుండెను. రామప్రాణుని ప్రశ్నకు బదులు చెప్పవలెనని కాఁబోలును. కాని గృహిణి యామెను లేవనీయలేదు. ఆమె మెల్లగా "అమ్మా! ఇప్పుడు నీవు విశేషించి మాటాడినచో నిబ్బంది కలుగును. అన్ని సంగతులును రేపుచెప్ప వచ్చును లెమ్ము!" అనియెను. శాంతి యిఁక లేవనులేదు. ఏమియును మాటాడను లేదు. రామప్రాణుఁ డచటనే కొంతసేపు కూర్చుండి యేమేమో యాలోచించుకొని "చాల నానందమైనది! కాని—"

అనుచుండఁగనే యతనిభార్య మిగుల నుత్కంఠితయై "కాని—" అనుచున్నా రేమి?" అని ప్రశ్నించెను.

రాము — డాక్టరుబాబు హృదయమున నేదియో యుష్ణచ్ఛాయ యావరించుకొన్నది — సంశయకళంక మంకితమై యున్నది. కాని మనబిడ్డ శాంతిమాత్రము నిష్కళంకచరిత్రయనియే నావిశ్వాసము.

ఏ కారణముచే నయ్యానుయయుం జగుపరమేశ్వరుం డీక్రిసంసారమునను శోకార్తి యయ్యెదనో యమ్మాశ్చర్యముచేతనే యుండి తీరును. వేరైనను భయములేదు.

రామప్రాణబాబు గృహిణి యేమేమో చెప్పఁబోవుచుండెను. కాని చెప్పలేదు. ఇంతలోనే రామప్రాణబా బటనుండి వెడలిపోయెను. ఆతఁడు వృద్ధుఁడైనను గావలసినంత దేహదార్ఢ్యము గలవాఁడు. అందుచే చేతనే యాతఁడు శీఘ్రవేగముగ నగ్నిసగృహమునకుఁ బోయెను. పోయి యచ్చో డటఁ గూర్చుండి యేమేమో యాలోచించు కొనుచుండెను. ఆతని విచారమునకుఁ బారము లేదు. ఒకవంక భ్రాతృశోకము — మఱియొక వంకఁ గలుషకూపాశ నిష్ఫలప్రణయమువలని తీవ్రవేదన — ఇంకొకవంక నర్ధాంగియగు శాంతిదేవి సందిగ్ధచరిత్రము — ఈమూఁడును ప్రేతాగ్నుల లంబోలి పూతనివాృదయము నుడికించి వైచుచుండెను. అప్పుడాతఁడు తనలో "శాంతీ నీవేల చావలేదు? మరల నిన్నుఁ జూచుట తటస్థించిన దేమి? పాంచకడీ మరణించెను. నీవు మరణింపలే దేమి! అట్లయినచో నేనును సుఖముగా మరణింపఁ గలుగుదునే! శాంతీ! నిక్కముగా నీవు కళంకిత వేనా? కావు! కావు! నాశాంతి యెన్నఁటికి నపవిత్రురాలు కాఁజాలదు? నే నపవిత్రుఁడను — శాంతి పవిత్ర — సతీరత్నము — సాధ్వీశిరోరత్నము! కాని — కాని యామె యిల్లువదలి యెందుకు పోయినది? ఇంటియందు దామె కెట్టిదుఃఖము సంభవించినది?" అని యనేకవిధముల భావించుకొనుచుండెను. సరిగ నా సమయముననే రామప్రాణబాబు నవ్వుచు నవ్వుచు నటకు విచ్చేసెను.

దానేశుఁ డాతనిం గాంచి త్రుళ్ళిపడియెను. ఆతఁ డప్పుడు తనగడియారము జూచికొని "బాబూ! వేళ యైనది. రైలునకుఁ బోవలయును. ఆలస్య మైనచో రైలు దొరకదు!" అనియెను. రామప్రాణబాబు నిశ్చలస్వరముతో "ఈరాత్రి నీప్రయాణము సాగదు" అనియెను.

"స్త్రీప్రయాణము!" రామప్రాణబాబు ఎంతవృద్ధుఁడైనను, ఎంతటి భాగ్యవంతుఁడగు జమీందారుఁడైనను దానేశునుద్దేశించి యెన్నఁడును "నీవు — నీయొక్క" అనుమాటల నుపయోగింపలేదు. ఆకస్మికముగా నిట్లు పలుకుటకుఁ గారణ మేమి? దానేశుఁ డించుక విరక్తస్వరముతో "అట్లుకాదు మహాశయా! నేను తప్పక పోయి తీరవలయును" అనియెను.

రామప్రాణబాబు నవ్వుచు "నాభార్య నీకు సెలవిచ్చుట లేదు. నేనేమిచేయుదును బాబూ! నీవామె యొద్దకే పొమ్ము! ఆమె నిన్ను వదల్చు కొనఁగలదేమో! పోయి యడుగుము. ఇఁక నాకేల చెప్పెదు!" అనియెను.

దానేశున కేమియు నామాటలు బోధపడక యూరక యాతని మొగమువంక జూచుచుండెను. అప్పుడు రామప్రాణుఁడు "ఇది యెంత యును నీకు వింతగానున్నదా! అవును! వింతపడవలసినదే — నీకన్ని సంగతులును దెలియలేదు! ఏమైన నేమి? నీవింత వఱకు మాత్రము తెలిసికొనుము! నీవు మాయల్లుఁడవు! ఇప్పుడే నేను నాగృహిణివలన నీ యొక్కయు, నా తనయయొక్కయు, సంపూర్ణపరిచయమును దెలిసి కొనివచ్చితిని." అని గృహిణివలనఁ దెలియవచ్చినవిషయము లన్నియు నాతని కెఱుకపఱచెను.

దానే — ఔను మాయత్తవారికుటుంబమున నాకొక పిన్నత్తగారు మాత్ర మున్నదని నేనును వినియున్నాను. కాని యామె వృత్తాంత మేమో నాకిప్పటివఱకును దెలియలేదు.

రామ — (నవ్వుచు) మాకును నీపరిచయము గలుగలేదు. నిన్ను మేము కలకత్తాడాక్టరు వని మాత్రమే యెఱుఁగుదుము. ఏయూరివాఁడవో, యెవ్వరివాఁడవో యన్నివిషయములను దెలిసికొనవలసినపని లేకపోయినది. రమ్ము! లోపలికిరమ్ము!

దానే — నన్ను క్షమింపవలయును. నేనీరైలునకుఁ బోవకతప్పదు!

నేను మీబిడ్డవంటివాఁడనుగదా! ఆజ్ఞయైనచో. చెప్పుటకైనను వచ్చెదను! కాని —

రామప్రాణుఁడు మాట కడ్డమువచ్చి "మనసునం దేమియును సంశయింపకుము. మాయమ్మాయి చరిత్రము నిష్కళంక మైనది. ఈవిషయము నేను ప్రతిజ్ఞచేసి చెప్పుచున్నాను. కళంకిని యెన్నఁడును ప్రాణత్యాగము చేసికొనుటకుఁ బ్రయత్నింపదు. ఆమె నాపదసలో నజ్ఞానావస్థయందు బడియున్నప్పుడు కేవలము మనస్స్వామినే, హృదయనాథునే ప్రార్థించుట నారంభించినది. అట్టిసతీమణి యనుమానింపఁదగిన వ్యక్తి కాదు" అనియెను.

దానేశుఁడు దీర్ఘశ్వాసమును విడిచి "ఆమె యెట్టిదో తరువాత నాలోచింపవచ్చును. నేనిప్పుడు శోక భయాంతర విపత్సముద్ర మధ్యమునఁ బడియున్నాను" అనియెను.

రామ — అది యెట్టి యాపద?

దానే — నాచిన్నతమ్ముఁడు నాయొద్దనే యుండెను. అతఁ డెప్పుడును మాడాక్టరుఖానాయందే శయనించుచుండును. నేఁడు తెల్లవారుజామున మాసేవకుఁ డటకుఁ బోయి తలుపుతెఱచి చూచెను. నాతమ్ముని నెవ్వరో చంపివైచిరి.

రామ — (అదరిపడి) ఏమనుచున్నావు? ఖూనీయా!

దానే — చిత్తము!

రామ — అయ్యో! చాలవిచారముగా నున్నది!

దానే — ఇంతవఱకు కింకను బోలీసువారి హడావుడి తగ్గలేదు — అందుచేఁ దప్పక నేనింటికిఁ బోవలయును.

రామ — అట్లయినచో నేను నిన్నభ్యంతర పెట్టను. ఈసంగతి మీయత్తగారితోఁ జెప్పుట యెట్లు?

దానే — రహస్యముగా బిలిచి చెప్పుము. శాంతికిమాత్రము

తెలియ నీయవలదు. దుఃఖముచే నామెరోగము మఱింత తీవ్రరోగము గాఁగలదు" అనియెను.

రామ — ఔను! అట్లే చేసెదను.

అని చెప్పి యాతఁడు కోశాధికారిని బిలిపించి "ఈతనికి ఫీజుక్రింద నూఱురూపాయ లిమ్ము! పల్లకిని సిద్ధము చేయింపుము!" అని యాజ్ఞాపించెను. ఆమాట విని దానేశుఁడు "రూపాయల నుండనిండు — ఎప్పుడైనను వచ్చి తీసికొందును!" అనియెను.

రామ — (మందహాసముతో) కూఁతురు పుట్టినింట నస్వస్థురాలై యున్నప్పుడు — అల్లుఁడైనను డాక్టరుఫీజు తీసికొనుచుండు నాచారము కలకత్తాయందున్న డాక్టరులలో జిరకాలమునుండి యుండనే యున్నది.

దానేశుఁ డామాట కేమియు బదులు చెప్పక యొక్క-శుష్క-హాసము మాత్రము వెలువరించి రామప్రాణబాబునకుఁ బ్రణామము గావించి సవారిలో గూర్చుండెను. వాహకులు పల్లకిని రైలుస్టేషనునకు మోచికొనిపోయిరి.

౩౭

రామసేవకుని తల్లి దుర్గాంబయే యిప్పు డింటి యజమానురాలు. రామసేవకుఁడే యింటి కంతకును బెద్దయై యుండెను. గౌరాంగి మును పెట్లుండెనో యిప్పుడు నట్లే యున్నది. రమాదేవిమాత్రము పిచ్చిదై పోయినది. ఆమె చావనులేదు; బ్రదుకను లేదు. ఇప్పు డామె యెల్ల విషయములందును నిర్లిప్తయై నిరుద్దేశపృష్టులతో నొకచోటఁ బడి యుండి విచారించుచుండును. ఒకప్పు డామెనయనములు శుష్కములై నిప్పులు చెరగుచుండును. ఒకప్పుడు సిక్తములై కన్నీరు విడుచుచు నుండును. దాసి యామెను స్నానము చేయించినచో జేయును; లేకున్న మానును. వంటవను లన్నియు నిప్పుడు దుర్గాంబ చేతులందే యున్నవి.

ఆమె యనుగ్రహమును బట్టి, యభిమానిని బట్టి యేదినమునను కాలానేను దాసి బతిమాలగా రమాదేవి భోజనము చేయుచుండును. కాని యన్నపానములం దామెకు స్పృహయేలేదు.

ఆనాఁడు పదిగంటలవేళ దుర్గాంబ వంట చేయుచుండెను. రామ సేవకుఁడు గోడకుఁ జేరఁబడి కూర్చుండి యామెతో మాటాడుచుండెను. వంట చేయుచున్న యామె కుమారునిమాటలవలన నాతని ప్రస్తవాన గౌరవాధిక్యమును గ్రహించి పులకిత సర్వావయవ యగుచు నడుమ నడుమ నానందసూచకముగా బ్రత్యుత్తరము లిచ్చుచుండెను. అప్పుడు రామసేవకుఁడు మాటల వెంబడిని "అమ్మా! ఎవనికి దినములు మంచివిగా మాఱునో యాతఁడట్లే గొప్పవాఁ డగుచుండును" అనియెను. దుర్గాంబ యానందముతో "బాబూ! నీవు నాకుఁ బరమేశ్వరుఁ డిచ్చిన దివ్యధనమవు! నీమూలమున వంశము వర్ధిల్లగా జూడవలయునని నేనింతవఱకును బ్రదికి యుంటిని. సర్వసౌభాగ్యసంపన్నుఁడ వగు నీచేతులలో మరణింప వలయునని యాసించుచున్నాను!" అనియెను.

రామ — అమ్మా! నేనసత్యము చెప్పుటలేదు. ఈకొలఁది దినములలోనే యీగ్రామమునందు వైద్యమువలన నాకెంత ప్రఖ్యాతి గలిగిన దనుకొన్నావు! ఒక్కనెలలో నేను నాలుగైదు రూపాయల సొమ్ము సంపాదింపఁగలిగితిని. ఈయూరికృషికు లందఱును నాశిష్యులే. అందఱును నేను చెప్పినట్లుచేయుదురు! ఇంకొకమాట యున్నది చెప్పనా?

దుర్గాం — అదేమిమాటయో చెప్పుము బాబూ!

రామ — బదరీనాథపురమునందు మిత్రవంశీయులపిల్ల యొకతె యున్నది. ఆమె దేవతాకాంతవలె నెంతో చక్కనిదఁట! ఆమెతండ్రి యెక్కడనో జడ్జియఁట! ఆపిల్లను నాకీయవలెనని యున్నదఁట!

దుర్గాం — ఇంతకంటెను నానందము మఱేమున్నది బాబూ! కాని నగలు, చీరలు, పెండ్లిఖర్చులు, వీనికి మనయొద్ద డబ్బెక్కడిది!

..ఎం — సరిలేసమ్మా! అంతయు మన కొంప కమ్మా! ఆపిల్ల మొపల నిండ బంగారమే — ఇంకను పుట్టుకం గట్నముగా వేయిరూపాయ లిచ్చి వారే పెండ్లి చేయుదురు !

దుర్గాం — ఈశ్వరుండు వారి కట్టి బుద్ధి నిచ్చునుగాక! గొప్ప గాషం కాని మనవంటి వంశము, నీవంటియల్లుండు నీకుంగ యివ్వాలి యొద్దునం దెక్కడ దొరుకును?

సరిగా నీ సమయమునకే ఆ గ్రామము నందలి చాకీదారు తనయుండు డుదుఫ్పులను దొడుగుకొని, పాగా తగిలించుకొని, లాఠీపట్టుకొని వచ్చి యింటిలోం బ్రవేశించి "రామసేవకమహాశయా! నిన్ను పోలీసు ఇన్‌స్పెక్టరుగారు పిలుచుచున్నారు!" అని కేకవైచెను. ఆకేక విని రామసేవకునిగుండె గుభిల్లుమనియెను. ఆతండు డాబామీందనుండి దిగి వచ్చునప్పటికి కాతనితల్లియు నింటిలోనుండి బయటికి వచ్చి "రామా! చొక్కా తొడిగికొని మఱిపొమ్ము!" అనియెను. రామసేవకుండు విరక్తస్వరముతో "తొడిగికొనుట కిప్పు డవకాశములేదు!" అనియెను. దుర్గాంబ యడ్డము వచ్చి "బాబూ! కొంచె మాంగుము. అద్దము దువ్వెనయు నిచ్చెదను. తల చింపిరిగా నున్నది. దువ్వుకొని మఱి పొమ్ము! నీవంటి జుట్టు మఱి యెవ్వరికున్నది?" అనియెను.

చాకీదారు నవ్వుచు "ఎందుకమ్మా! తలదువ్వుకొన్న నిప్పుడు వచ్చిన దేమి? ఇన్‌స్పెక్టరుగారు బైట నిలిచి యున్నారు. త్వరగా రావలయును" అనియెను.

రామసేవకుండు మెల్లమెల్లగా నడచుట ప్రారంభించెను. చాకీదారు త్వరగ నడువు మని యదలించెను. ఆయదల్పు దుర్గాంబకు మిగుల వ్యత్యస్తముగం దోంచెను. చాకీదారు రామసేవకుని దారోగా యొదుటికిం దీసికొనిపోయెను. ఇన్‌స్పెక్టరు రామసేవకునివంక వక్రకఠోర దృష్టిని బరగించుచు "నీపేరెవరు?" అని ప్రశ్నించెను.

రామ — (వడకుచు) రామసేవకుఁడు.

దారోగా యొక కనేస్టేబిలును బిలిచి "ఈతని చేతులకు సంకెలలు దగిలింపుము!" అని యాజ్ఞాపించెను. రక్షకభటుఁడు తనజేబులోనుండి యరదండాలను దీసి చౌకీదారుని(బిలిచి "పట్టుకొనుము!" అనియెను. ఇరువురు నాతని చేతులు బిగియఁబట్టుకొనిరి. రక్షకభటుఁడు సంకెలలను దగిలించి యాతనిచెంపపై నొక చపేటాఘాతము గావించెను. అరె స్టయినట్టిచిహ్న మదియేకదా! అయవస్థఁగాంచి ద్వారమునొద్ద నున్న దుర్గాంబయు, రామసేవకుఁడు మిగుల దుఃఖించుచుండిరి. దూరమునందు వీధిలో నిలువఁబడి విష్ణుచంద్ర సర్కారు మందహాసము చేయుచుండెను. అప్పు డింకొకరక్షకభటుఁడు పోయి గ్రామములోని పెద్దలను బిలుచుకొని వచ్చెను. ఆవచ్చినవారిలో జగన్మోహనోపాధ్యా యుఁడు విష్ణుచంద్రునిం గాంచి "ఈవ్యాపార మంతియు నేమి" అని ప్రశ్నించెను. విష్ణుచంద్రుఁడు నవ్వుచు "మ ఱేమియును లేదు. ఈయింటి చిన్నకోడ లగపడకుండ బోయినసంగతి వింటివి గదా! ఈనిర్భాగ్యుని మూలముననే యట్లుజరగియుండు నని నావిశ్వాసము! నేనెంతియో ప్రయత్నించితిని గాని వీఁడు నిజము చెప్పలేదు. అందుకే దారోగాబాబు నాశ్రయించి తీసికొని వచ్చితిని. మీరందఱు నిచ్చటనే యుండుఁడు! ఇప్పుడు సత్యము బయటఁ బడఁగలదు. మీరందఱును వినెదరు గాక!" అనియెను. "ఎంతకష్టపడి యెంత ప్రయత్నము చేసితివి?" అని జగన్మోహనోపాధ్యాయుఁడు నవ్వెను. విష్ణుచంద్రుఁడు పెద్దమనుష్యులతోఁ గూడ నందఱిని చండీమండపమునకుఁ దీసికొనిపోయి ఇన్ స్పెక్టరు నుద్దేశించి "దారోగాబాబూ! ఈపిల్లవాని నేల నిర్బంధించితివి? వీఁడు చాల గౌరవకుటుంబములోని వాఁడు!" అనియెను.

దారోగా ప్రత్యుత్తరము చెప్పకుండఁగనే రామసేవకుఁ డేడ్చుచు బిగ్గఱగా "నే నెట్టిగౌరవము గలవాఁడనో మీరందఱు నెఱుగుదురు

గదా! నన్నిట్లు నిర్బంధించు టెందుకు?" అనియెను. అప్పుడు దుర్గాంబ ద్వారము దాటి బయటికి వచ్చి "దారోగాబాబూ! నీకు నమస్కారము! వీనిని విడిచిపెట్టుము! వీఁడల్లరిపిల్లవాఁడు గాఁడు!" అనియెను.

దారో — మంచివాఁడా? మంచివాఁడైనచో ఖూనీ యెట్లు చేయఁ గలిగెను.

దుర్గాం — (భయకంపిత కంఠముతో) ఖూనీయా? మా పిల్లవాఁ డెవరిని జంపినాఁడు దారోగాబాబూ!

దారో — ఎవరినా? ఈయింటికోడలిని —

రామ — అయ్యో! అదేమి బాబూ! ఆమె యిల్లు విడిచి పోయినది. నేనామె నెట్లుగా, నెందుకొఱకు హత్య చేయుదును?

దారో — నోరు మూయుము! ఉరికంబముపై నెక్కినప్పు డంతయు నిజము చెప్పెదవు గాని—

"అయ్యో! ఇదేమికర్మము బాబూ! మేమీయింటి కేల వచ్చితిమి బాబూ! నా బంగారుతండ్రివంటి కుమారరత్న మింకొకఁ డెవ్వఁడైన నున్నాఁడా?" అని కేకలు వైచుచు దుర్గాంబ యేడువఁ దొడంగెను. ఆమెతోఁ గలసి రామసేవకుఁడుకూడ నేడువనారంభించెను. విష్ణుచంద్రుఁడు దారోగాను జూచి "బాబూ! నిజముగా వీనికులగౌరవము మంచిదే — వీఁడు నిజముచెప్పినచో నురిశిక్ష కాకుండ క్షమించి విడిచి పెట్టెదరా?" అనియెను. దారోగా నవ్వుచు "నిజము చెప్పినచో నట్లే క్షమించెదను. కాని వీఁడు చాల తుంటరి. దొంగ! ఎన్నఁటికిని సత్యము చెప్పఁడని నానమ్మకము!" అనియెను.

అప్పుడు దుర్గాంబ యేడ్చుచు "మా వంశమం దెన్నఁడును దుంటరులు, దొంగలును జన్మించి యుండలేదు. ఆ లేచిపోయినదే తుంటరి! అదియే దొంగతనముగాఁ బోయినది! దానిమూలముననే

యింత గందరగోళము పుట్టినది!" అనియెను.

విష్ణుచంద్రుఁ డామె నదలించుచు "నీవే నీ గోపాలకృష్ణు నిట్టి యవస్థకుఁ దీసికొనివచ్చితివి! నీ గారముచేతనే వీఁ డింతగా నధఃపతితుఁడైనాఁడు. ఇఁక నైన నిజము చెప్పనీయకున్న చో వీని కింకెంతమాత్రమైన రక్షణము లభింపదు. నిజము చెప్పు మనుము! అప్పుడు దారోగాబాబు వీనిని విడుదల చేయును. వీని కన్ని సంగతులును దెలియును" అనియెను.

రామసేవకుఁ డేడ్చుచు "నేను చెప్పెదను! అంతయు సత్యముగ జెప్పెదను. ఆ తల్లి కెన్నఁడు నురిశిక్ష కాఁజాలదు! ఒకవిధముగా నాకే యురిశిక్ష కావలయును. ఆ తల్లివిషయమున నేనొక్క యసత్యమైన నెట్లు చెప్పుదును? నేను మహాభక్తుఁడను. ఈనాకంఠ మూల యూనఁగా నిజము చెప్పెదను." అనెను.

దారో — చెప్పుము! నిజము చెప్పుము! ఆమె యెట నున్నది?

రామ — అయ్యో! నేను నిజము చెప్పుచుంటిని. ఆమె యెక్కడకుఁ బోయినదో నాకుఁ దెలియదు. కొందఱు మనుష్యులను బంపి వెదకించితిఁ గాని యామెపోఁబడి తెలియలేదు.

దారో — ఒక్క యక్షరముకూడ నసత్య మాడవలదు! అట్లు చెప్పిననే నీకు విడుదల యగును. సరే! ఆమె యెందు కిల్లు విడిచిపోయినది?

రామ — వినోదముకొఱకుఁ బరిహాసముగా నొకటి రెండు మాటలాడితిని. అందుచే నామె భయపడి యుండును.

దుర్గాంబ — బాబూ! మాఅబ్బాయికి తెలియకుండగా నవ్వులాటమాటలాడుచుండుట యలవాటు. అందఱితోడను నట్లు హాస్యము లాడుట మంచిది కాదని వానికి బోధించుచునే యుందును. అందఱును బరిహాసముగ భావింతురా? నాబిడ్డ నిజముగా నేమియు నెఱుఁగఁడు. చాల మరియాదగాఁ బ్రవర్తించుచుండును.

విష్ణుచంద్రుఁ డామె నదలించుచు "నీవు నోరుమూసి కొనియుండఁ జాలవా? కొంపకున కుసిశిక్ష యగునంతవఱకు నూరకుండవు గాఁబో లును!" అనియెను. దుర్గాంబ యిఁక మాటాడలేదు. దారోగా పునః రామసేవకునిం గాంచి "హాస్యమునకే యనుకొందము! నీ వామెతో హాస్యమున కేమంటివి?" అని ప్రశ్నించెను.

రామ — ఆమె నాతో నెన్నఁడును మాటాడుట లేదని యామెను మాటాడించుటకై యప్పుడప్పుడు నేను కొన్ని కొంటెపనులను జేయు చుంటిని.

దారో — అందువలన నామె యేమి చేయుచుండెడిది?

రామ — ఆమె పోయి మామేనత్తకు సర్వమును దెలుపుచుండె డిది. ఒక్కొక్కప్పు డామాటలు విని మామేనత్త నన్ను నదలించు చుండెడిది ఒకప్పుడు విని యూరకుండెడిది. అట్టిసమయములం దా శాంతిదేవి యేడ్చుచుండెడిది.

దారో — సరే. తరువాత!

రామ — ఆనాఁడు మిగుల నధికముగా దుఃఖించుచుండెను. అప్పుడు నేను "నీ సతీగౌరవ మంతయు నొక్కనిమిషములో వదలించి వైచె దను. ఈరాత్రి కొందఱు మనుష్యులు వచ్చి నిన్ను బలవంతముగాఁ నెక్కడకో తీసికొని పోఁగలరు! అప్పుడు నీకు దిక్కేమున్నది?" అని బెదరించితిని. ఆమె యెంత వెఱ్ఱిబాగులదో కాని నా కల్లబొల్లి మాట లకే భయపడి యారాత్రియే పాఱిపోయినది.

దారోగాబాబు విష్ణుచంద్రునివంకఁ జూచెను. విష్ణుచంద్రుఁడు క్రోధ కర్కశస్వరముతో "ఓరీ! నీ వింతఃఱకు నీ గ్రామమువారందఱి యెదుట నేమని చెప్పియుంటివో జ్ఞాపకమందున్నదా?" అని ప్రశ్నించెను. అప్పుడు దుర్గాంబ "అయ్యో! తండ్రీ! నీ వెంతటి పెద్దమనుష్యుఁడ వయ్యా! లోకమం దెవ్వరైనఁ దమతప్పును దామే బయట పెట్టుకొనఁ

గలరా? ఈ మాత్రము మీకుఁ జెప్పకుండుటయేనా! ఇంత ఘాతుకమగునని మొట్టమొదట నెట్లు తెలియును? ఇప్పుడు మిత్రుఁడాడు గొంతునకుఁ దగులుకొన్నది గానఁ జెప్పవలసివచ్చినది!" అనియెను.

ఈసారి దారోగా యామెను గట్టిగా నదలించి తిరస్కరించెను. దుర్గాంబ వచ్చిన జ్ఞాపకమునకు తెచ్చెను. అప్పుడు రామసేవకుఁడు "నిజమే బాబూ! నేను నిజముగా చాల తప్పుమాటలాడి యామె యొక యువకునితో లేచిపోయిన దని యపవాదము నామెపై చెప్పితిని" అనియెను.

విష్ణు — ఆమాట యసత్యమేనా?

రామ — ఔను.

విష్ణు — ఏమాట?

రామ — నేను మొదట సందర్భమునందు చెప్పినమాట —

విష్ణు — మొదటిమాట కల్లయైనట్లును, ఇప్పుడు చెప్పినది నిజమైనట్లును నిదర్శన మేమి?

రామ — నిదర్శనము మామేనత్తయే — నేనా రాత్రియాడిన తప్పు మాటలను గురించి శాంతిదేవి యప్పుడే మామేనత్తకు జెప్పి దుఃఖపడినది. కాని మామేనత్త యెట్టిప్రతీకారమును గావింపక యూరకున్నది. అందువలన నాకును కొంత యధికమయ్యెను — తరువాత ....

విష్ణు — మంచిది! ఇఁకఁ జెప్పనక్కఱలేదు.

అని యాతఁడొకపిల్లవానిని లోపలికిఁ బంపి దాసీని బిలుచుకొని రమ్మనియెను. దాసి యా ద్వారమునొద్దనే యున్నది. ఆమె స్వయముగనే యామాట విని యటకు వచ్చెను. విష్ణుచంద్రుఁ డామెం గాంచి, "నీ విక్కడనే యుండి యంతయు వినుచుంటివి గదా! ఈ రామ సేవకుఁడు కడపటఁ జెప్పినమాట నిజమో కాదో గౌరాంగి నడిగి తెలిసికొని రమ్ము!" అని పంపించెను. దాసి వెడలిపోయెను. అందఱు నామెరాక కెదురుచూచుచుండిరి. కొన్నినిమిషములలోనే దాసి వచ్చి,

"పెద్దకోడలుగా రిట్లు చెప్పిరి: "నే నంతయు నెఱుంగుదును. శాంతిదేవియందెట్టి దోషమును లేదు. రామసేవకుఁ డెట్టి యత్యాచారము గావించునో యనుమానముచేతనే గృహత్యాగము గావించినది. నేను యుక్తవయస్కుఁడను జాగ్రత్త పడకపోవుటచేతనే యిట్టి సర్వనాశనము సంప్రాప్తించినది" అని రామమోహనరాయలకు దాసు తెలియఁజేసెను.

అప్పుడు విష్ణుచంద్రుఁడు గ్రామస్థు లందఱిని జూచి "అయ్యా! మీరందరు నా సాధ్వీమణిని గళంకితము గావించితిరి. ఆమె జీవించియున్నను, లేక యపూర్వసతీత్వమును గాపాడుకొనుటకై జీవితమును ద్యజించినను నామె నిశ్చయముగాఁ బతివ్రతాతిలకమే యని మీకుఁ దెలిసినదా? ఆమె సతీరత్నమే యని మీరందఱును వింటిరిగద! ఒకరాక్షసుని ఘోరకృత్యమునకు భయపడి యాపాపాత్ముని పాపకృత్యములకు గుఱి కాకుండ నాత్మరక్షణము చేసికొనుటకై యామె గృహత్యాగము చేసినది. అత్తగారికిఁ జెప్పినను, దోడికోడలికిఁ దెలియఁజేసినను బ్రయోజనము లేకపోయెను. భర్తకు నివేదించుకొనుట కనకాశమే లేదని మీకందఱికిని దెలియును. ఇఁక నాశ్రయము లేక, దిక్కు లేక హతభాగిని యగునామె మానభంగభయమున గత్యంతరము లేక యిల్లు విడిచి పాఱిపోయినది." అని చెప్పెను. ఆ మాటలు విని యందఱికన్నులు నశ్రుపూర్ణములైపోయెను. దారోగా బాబు నాజ్ఞచే నప్పుడు చౌకీదారు రామసేవకునిసంకెలలను వదలించివైచెను. అందఱును రామసేవకుని పేరెత్తి నిందింప నారంభించిరి. రామసేవకుఁడు కన్నీటితోఁ జేతులయందలి సంకెలనొక్కులను జూచుకొనుచు, నుత్తరీయపుఁజెఱగుతోఁ గన్నీ రొత్తుకొనుచు లోపలికేఁగెను.

౩౫

ప్రాతఃకాల సూర్యకిరణములు మంచుతెరలను జించి చిందరవందర చేయుచుఁ జెట్లయాకులమీఁదను, మేడగోడలమీఁదను, వెదురుపొదల

లేంపలను మిలమిల మెఱయుచుండెను. శీతలమందసమీరణములు ప్రసరించుచుండెను. పక్షిగణము ధరాతలమునఁ జేరి యాహారమును వెదకుకొనుచుండెను. అప్పు డాగ్రామమున రాయకుటుంబమునందలి శారద యనునొకయువతి శివమోహినియింటికి వచ్చి "శివూ! ఎక్కడ నున్నావు? నిన్నుఁ జూచి చాలదినము లైనది. రేపు నాకత్తవారింటికిఁ బ్రయాణము. కావున నిన్నొకసారి చూచి పోవలయు నని వచ్చితి!" యనియెను. శివమోహిని చటాలున లోపలినుండి వచ్చి "సోదరీ రమ్మా! ఎన్నాళ్ళ కగపడితివి! అత్తవారింటికిఁ బోయెదవా? రమణీమణులకుఁ బుణ్యతమ తీర్థస్వరూప మగు నత్తవారింటికిఁ బోయెదవా? ఎంతో పుణ్యముచే నిప్పుడు నీ దర్శనము లభించినది. అత్తవారింటి కేఁగు నీ దర్శనమే పుణ్యదర్శనము!" అనుచుండఁగా నామెకన్ను లశ్రుపూర్ణము లైపోయెను. ఇంతకు ముందే యామె ముఖము శుష్కించి, కన్ను లశ్రుభారాక్రాంతములై, ప్రాణములు తల్లడిల్లిపోవుచుండెను.

అప్పుడు శారద "శివమోహినీ! నీకు మరల నత్తవారియింటపై నంతభక్తి గలిగిన దేమి? చిరకాలమునుండి నీ మాటయే యెత్తుట లేదే! ఏమి, నీ విప్పు డింతసంతసముగా నున్నావు?" అని ప్రశ్నించెను. శివమోహిని మృదుస్వరముతో "పద! లోపలికిఁ బద! చాలదినములనుండి నిన్నుఁ జూచుట లేదు. నా ప్రాణము లెంత తల్లడిల్లిపోవుచుండెనో నీకింతవఱకును వినుపింపలేదు. లోపలికి వచ్చినచోఁ గొంతవఱకైన వినిపించెదను. పద!" అనియెను. ఆ మాటలు విని శారద ముఖము కూడ కించుక వాఁడిపోయెను. ఆమె జాలితో "పద సోదరీ! నీభావమును గాంచిన నాకును భయ మగుచున్నది. ముఖ్యవిషయ మేమో స్పష్టముగాఁ జెప్పుము!" అనియెను. శివమోహిని తనచేతిలోని పని ముగించుకొని శారదను తనగదిలోనికి వెంటఁబెట్టుకొనిపోయెను.

శార — పినాయక్క వచ్చినదఁట గాదా? నెలక్రిందటనే వచ్చిన దని

పడియున్నాను. కాని యొకసారి వచ్చి చూడలేకపోయితిని.

ఇంక — ఔను. మాయత్తగారింటికి వచ్చినది. ఆమె గొప్ప యుద్యోగస్థుని యిల్లాలు — కొడుకున్నంత వరకేమి! నేను గుండ్రభాగ్యురాలను. నామగఁడు పేదవాఁడు! అందుచేత నేను మాయత్తగారికి, ఆమె పిల్లలకుఁ జేయవలసిన యుపచారము లన్నియుఁ జేయవలసి వచ్చుచున్నది. ఏ మాత్రము లోపము గలిగినను నామెకుఁ గోపము! ఇఁక మాయత్తగారు యెన్నివిధముల నవమానించునో, యెంతగా హేళన గావించునో చెప్పఁజాలను! శారదా! పతిపాదపీఠమునందే పడఁతుల సర్వసుఖ సౌభాగ్యములును, సర్వస్వాతంత్ర్యములును నాధారపడియుండె నని నేను మొట్టమొదటఁ దెలిసికొనఁ జాలకపోయితినే! తెల్లవారి లేచినది మొదలు రాత్రి పదిగంటలవఱకు విశ్రాంతి యనుమాటయే లేక చచ్చి పోవుచున్నాను. నేనేమైనఁ దింటినో, లేక పస్తుంటినో తెలిసికొని యాదరించి యడుగువా రింటిలో నొక్కరైనను లేరుగదా! నే నెంత నిర్భాగ్యురాలనో, ఎంతటి పాపాత్మురాలనో సోదరుఁడే యగుఁగాక, తల్లియే యగుఁగాక, సోదరియే యగుఁగాక- నానాథుఁడు నాయెడలఁ జూపించు నంతటి యాదరము, నంతటిప్రేమ, అంతటిదయ యితరు లెవ్వరును జూపింపఁ జాల రని నేనప్పుడు తెలిసికొనలేక పోయితినే! భర్తృగౌరవమును బట్టియే భార్యకు గౌరవ మను సంగతి నాకప్పు డెంత మాత్రమును దెలియనేలేదు. అప్పుడు నాకు జబ్బు చేసినప్పు డెంతయో కష్టపడి యుపచారములు చేయుచుఁ జికిత్స చేయించెను. కాని నేను నిర్భాగ్యురాలను! అప్పు డాయన గౌరవమును గ్రహింప జాలకపోయితిని. అప్పుడు గొప్ప జ్వరము! పదిదినములు వేఁగిపోయితిని! ఉపవాసములు చేసితిని. కేవలమును బుడిసెడు మంచినీళ్ళు — ఇంత పంచదార — అవి యైనను సమయమునకు సరిగా లేవు! సోదరి! నిజము చెప్పుచున్నాను — ఇఁక సహింపఁజాలను! ఇఁక మరల నా

కాయన దర్శనము లభించునా?" అని చెప్పుచుండఁగా నాయమనంచా లితమగు వర్షాకనుమ వల్లరినుండి జలబిందువులు పడినట్లుగా నామె కన్నుల నుండి యశ్రుబిందువులు జాలువారుచు నామె గండ భాగము లను దడిపి వైచుచుండెను.

మరల నామె రుద్ధకంఠ స్వరముతో "వినుము శారదా! నేను నిర్భాగ్యురాలను! పాపాత్మురాలను! పాపజ్వాలలచే వేఁగిపోవు చున్నాను. నాయవస్థ మనస్సునం దుంచుకొనుము. ఆత్తేశ్వరుఁడును, అత్తవారిల్లును మాత్రమే రమణీమణుల కీ యిహలోకమునఁ బరమసుఖ సంపన్నిలయములని తెలిసికొనుము! స్వామి యందును, నాతఁడు చేయు పనులందును, నాతని యాజ్ఞల యందును, నాతని ప్రియవస్తువు లందును భక్తిశ్రద్ధలు గలిగి యుండుము! ప్రాణపణముగ నాతని యాజ్ఞలను నిర్వర్తించు చుండుము. అట్లు గావించినచో సకలవ్రత ఫలములును, సకల తీర్థఫలములును లభింపఁగలవు" అనియెను. ఆ మాటలు విని శారదనేత్రాంతముల నుండియు నశ్రుబిందువులు వెలువడఁ దొడంగెను. ఆమె మృదుస్వరముతో "బావగారి వర్తమాన మేమియును దెలియుట లేదా?" అని ప్రశ్నించెను.

శివ — లేదు. పరమేశ్వరుఁ డాయనకు దీర్ఘాయువు నిచ్చునుగాత! నన్నాయన ప్రాణముల కంటె నధికముగఁ బ్రేమించి యుండెను. కాని నేను మాత్రము దురదృష్టవంతురాలను! నేనంతటి భాగ్యము ననుభ వింపఁగలనా? ఆయన నేను చెప్పినవను లెల్లఁ గావించెను. నా సుఖము కొఱకు వాన యనక, యెండ యనక కష్టపడి సర్వోపాయములఁ బ్రయ త్నించెను. నామాట విని తల్లిని, సోదరులను, వదినలను, స్వగృహమును గూడఁ ద్యజించి మాయింటికి వచ్చెను. నేను సుఖముగానుండు నను కారణమున నిట నుండి యెన్నియో యవమానములు, ఎన్నియో తిరస్కారములు, ఎన్నియో యీసడింపులు సహించి యూరకుండెను.

కాని నేను చేసినపని యేమి? ఆయన యెడల భక్తిశ్రద్ధలు చూపుటకు, సేవాశుశ్రూషలు గావించుటకు మాట యటుండ నిమ్ము! నేను చేసిన యపచారములను నీతోఁ జెప్పఁ జాలను శారదా! కాని యీ మాట మాత్రము చెప్పెదను. నేను గావించిన యపరాధములకుఁ దగిన శాస్తియే యీ యవమానమును, దుస్సహమగు పశ్చాత్తాప జ్వాలయును — ఇఁక నా కాయనదర్శనము లభింపదు. ఇక నన్నాయన వలెఁ బ్రేమించి యాదరించువారెవ్వరు నుండరు. ఆయనదర్శనము మాట కేమి? ఆయన యెచ్చటనైన సుఖముగా నున్నారనువార్త వినఁ గలిగినను నేను సుఖి నయ్యెదను. అశ్రుపూర్ణ నయనములతో నాయన నన్ను విడిచి పోయెను. ఇంతవఱకు మరల రాలేదు. నిర్భాగ్యురాల నగునే నట్టి సమయమునందుఁ గూడ నొక్క సాంత్వన వచన మైనఁ బలుక నైతిని.

శివమోహిని యిఁక మాట్లాడఁ జాలకపోయెను. ఆమె కంఠ స్వరము శోకరుద్ధ మైపోయెను. శారద సహానుభూతిని సూచించు స్వర ముతో "ఇట్టిస్థితిలో నీవత్తవారింటకే పొమ్ము! అచ్చటి కేఁగినచో నీకెంతయో శాంతి గలుగును" అనియెను. శివమోహిని గొంతు సవ రించుకొని "శారదా! నా పాపమువలననే యచ్చటి పండువంటి సంసా రము పాడైపోయినది. ఇప్పు డా యానందకానన మహారణ్యక్షేత్ర ముగాఁ బరిణమించి పోయినది. నేనిప్పు డచ్చటికిఁ బోయి యేమి చేయుదును?" అనియెను.

శార — ఇంతగాఁ బరితపించిపోవు టెందుకు! పరమేశ్వరుని బ్రార్థిం పుము! దయామయుఁ డగునాతఁడే నిన్నుఁ గరుణించును. తప్పక బావగారు మరల నింటికి రాఁగలరు-నీవు పొమ్ము! అత్తవారింటికే పొమ్ము.

శివ — సోదరీ! శారదా! పరమేశ్వరుని బ్రార్థించుటకు నాకర్హత యెక్కడ నున్నదే! ఏ పాపాత్మురాలి కాత్మేశ్వరునియం దశ్రద్ధయు,

నభక్తియుఁ గలిగి యుండెనో, ఏ క్రూరురాలు నాథుని ననంత హృదయవేదనాజ్వాలలచేఁ బరితపింపఁజేయుటకు నొనుడీయలేదో, దానిమెకు భగవంతుని ప్రార్థించుట కధికార మెట్లున్నది? లేదు! నే నే కర్మమును గావించితినో యట్టిఫలమునే యనుభవించుచున్నాను. ఇంతవఱకు ననుభవించితిని. ఇంకను నెట్టియనుభవము కలుగనున్నదో యేమని చెప్పఁగలను?

ఆసమయమున హరిచరణుఁ డొకచీటిని జేతఁబట్టుకొని నవ్వుచు లోపలఁ బ్రవేశించి తల్లిని, సోదరి శివమోహినిని బిలిచెను. వారు వచ్చినంతనే యింటిలోనివా రందఱు నచ్చటికిఁ జేరిరి. హరిచరణుఁ డట్లే నవ్వుచు వ్యంగ్యస్వరముతో "అమ్మా! అదృష్టచక్రము తిరిగిన దమ్మా! నీ చిన్నికొమరితను దీసికొనిపోవుటకై యామెయత్తగారు బండి పంపించినది! ఉత్తరము కూడ వ్రాయించినది!" అనియెను. హరిచరణునితల్లి చండిక యవజ్ఞాసూచకముగ నవ్వుచు "ఎంత యదృష్టము! మాననీయుఁ డగు నా పెద్దమనుష్యుఁడు స్వగృహమునకుఁ జేరుకొన్నాఁడా యేమి?" అనియెను.

హరి — లేదు. ఇదిగో! ఉత్తరము చదివెదను! వినుము:

అని హరిచరణుఁడు చదువుట నారంభించెను. ఆయుత్తరమున నిట్లున్నది :— "బాబూ! హరిచరణా! నా దురదృష్టమును, నాదుర వస్థయు నీవు వినియే యుందువు. దుర్గాంబయు, రామసేవకుఁడు నిట నుండి లేచిపోయినారు. దుర్గాంబయే యింతవఱకు నేదో యొకవిధముగా వంట చేసి పెట్టుచుండెను. ఇప్పు డొకపట్టెఁడన్నము వండి పెట్టువా రింట నొక్కరును లేరు. ఎన్నాళ్ళు బాధపడవలెనో, యెన్నాళ్ళు పాపఫల మనుభవింపవలెనో, యెన్నాళ్ళు బ్రదికి యుండవలెనో యన్నాళ్ళు నీ పాడుపొట్ట కింతపిండము పడవేయుచుండుట తప్పదు గదా! కాని యేమి చేయుదును? వండి పెట్టువా రెవ్వరు?

గారాంగి పుత్రశోకముచే మంచము పట్టియేయున్నది! అందుచేతనే బంప నంపించితిని. శ్రీమతి శివమోహినిని దప్పక యింటికిఁ బంపవలయును! దాసి నిస్తారిణినిగూడఁ దోడుగా నుండుటకుఁ బంపితిని. యతీశునివార్త తెలిసినది. అతఁడు బ్రదికియే యున్నాఁడు! అంత మాత్రమే — క్షితీశ దానేశ పాంచకడీల వర్తమానము తెలియుటలేదు. నేనిప్పు డట్టియవస్థలో నుంటిని. గనుక నిబ్బంది పెట్టక సత్వరముగాఁ బంపుఁడు.

చిరాయురస్తు

సమాజేశి”

అది విని చండిక గర్జించుచు “ఏమది! పంపవలయునా? నాకూఁతు రచ్చటికిఁ బోయి వంటపనులును, దాసీపనులును జేయవలయునా? దాసి లేదా? దానిని బతిమాలుకొని, మంచిబట్టలు, కట్నములు నిచ్చి చేయించుకొనఁ గూడదా? ఇన్నాళ్ళ కామెకుఁ జిన్నకోడలు కావలసివచ్చినదా?” అని విసిగికొనెను.

శార — దొడ్డమ్మా! అట్లు కోపగించుకొనవలదు. పంపక యేమి చేయుదువు? అత్తగారు పూజ్యురాలు! కష్టసమయమునందుఁ గోడ లామె కుపచారము చేయనక్కఱ లేదా?

చండిక మతింత యుచ్చైస్స్వరముతో “సరిసరి లేవే! పూజ్యురాలి సేవయా? ఇన్నాళ్ళు నది యెక్కడకుఁ బోయినది? ఇప్పుడు నాపెద్ద కూఁతురు పురిటికి వచ్చినది. నేఁడో, రేపో ప్రసవించున ట్లున్నది! ఇట్టిస్థితిలో దీనిని నేనత్తవారింటికిఁ బంపుటా? ఏమో దానియిష్టము! పోయినచో నేను చేయవలసిన దేమున్నది?” అనియెను.

అప్పుడు శివమోహిని వినమ్రదృఢస్వరముతో “అమ్మా! నేను పోయెదను!” అనియెను.

ఆ మాట విని తల్లి కోపముతో “పోవలయు ననియున్నచోఁ

బోమ్మ్న! కాని, బుడిబుడి కన్నీళ్లు తీయుచు మరలఁ బరుగెత్తుకొని యిచ్చటికి వచ్చుట కవకాశ ముండదు! బాగుగ నాలోచించుకొనుము! మరల నిచ్చట నీకాశ్రయము లభించు ననుట కల్ల! ఈమాటను మన మునం దుంచుకొని మఱిపొమ్ము!" అనియెను. శివమోహిని యా మాటకు బదులు చెప్పలేదు. ఆమె తనమనసులోనే "అట్లే కానిమ్ము తల్లీ! అయినంత — ఈ పవిత్రసత్పురుషాశ్రమమున సంశ్రయము లేకపోయి నచో నేమేటిలోనో, యేమూలనో నాకు నిల్లని యాశ్రయము లభిం పకపోదు!" అని యనుకొనెను.

అంతలో నిస్తారిణి సమీపపుష్కరిణిలోఁ గాలుసేతులు గడిగికొని వచ్చెను. సాయంకాలము కావచ్చుచుండెను. అప్పుడు శారద "శివా! అట్లయినచో నీవు నత్తవారింటికిఁ బోయెదవా?" అని ప్రశ్నించెను. శివమోహిని యశ్రుపూర్ణనయనములతో నామెవంకఁ దిలకించి తన సన్నచేతనే "పోయెదను! అన్న గొంతెయ్యన్న చెప్పినను మానను!" అను భావమును సూచించెను.

౬౯

చిరప్రతీక్షా వైఫల్యము చేతను, చిరప్రయత్నక్లేశ వైయర్థ్యముచేతను యామెక హృదయమునఁ బొంగిపొరలుచున్న దుఃఖ వేదన పాంచకడీ హృదయరక్తపాతమువలన మఱింత యతిశయించి యొక్కసారిగాఁ దీవ్రమై, భీషణమై, దుస్సహమై ప్రకోపించెను. ఆమె యున్మాదవటికను నారకీయ విలోల లాలసత్వమును మద ద్రవ్యసేవనముచే మత్తిల్లి యుం డెను. ఆయున్మత్తతలో నామె స్వర్గీయము లగు ననేక పవిత్రవృత్తులను నిర్లక్ష్యముగ, నిర్విచారముగఁ జరణదళితములుగాఁ జేసివైచెను. తుట్టతుదకు పాంచకడీనిగూడఁ దన పొట్టను బెట్టుకొనియెను. కాని యాతని దానెంతగా ప్రేమించెనో యాసంగతిని గ్రహింపఁ జాలకపోయి

నది! పాంచకడీ లేక పోవుటచేఁ దన కిట్టి యున్మాదావస్థ తటస్థించు నని యామె మొట్టమొదట దెలిసికొనఁజాలక పోయెను. తెలిసినచో నాతని హత్యకొఱ కింతటి కుతంత్రము గావింపకయే యుండును. పాంచకడీ రక్తపాతమువలనఁ దన హృదయజ్వాల చల్లారి పోవు నని యామె యప్పుడనుకొనియెను. ప్రేమికుఁడు వశుఁడు కానప్పుడు ప్రతిహింసానలజ్వాలను రగులుకొల్పుటయే తఱచుగఁ జరుగుచుండు నవలలలోని సంఘటనలను జదువుట కారణముగా నైన నామె యట్లు చేసి యుండును. ఆ ప్రతిహింసా జ్వాలలయందుఁ బడి పాంచకడీ భస్మమై పోవు ననియు, నిఁక నాపెఁ డీలోకమునందు జేసు లేకుండ నశించుననియు నామె నిశ్చయించుకొనియెను. కాని యామెయంటనే దానును మండి బూడిద నై పోవలసి వచ్చు నని యప్పుడామె యించుకంతయు నాలోచించు కొనలేదు. పామైనను మానవుని జీవనలీలను దుదముట్టింపవలయు నని మనసుపడి యాయుద్దేశము చేతనే హృదయమును రాయిగఁ జేసికొని విషదంశనము గావింపదు! పామునకుఁ గఱచునప్పు డట్టియాలోచన మేమియు నుండదు. కేవలము కోపము వచ్చినప్పు డది తన విసపుగోరలచే నొక్కసారి కఱచివైచి నిశ్చింతగాఁ దన దారిని బోవును. యూథిక పాపకృత్య మట్లు గాలేదు.

యూథిక యెంత మాత్రమును మనసును కుదుటపఱచుకొనఁ జాలకుండెను. స్నానము చేయు మని యామెను సేవకుఁడు బతిమాలుకొనుచుండెను. భోజనము చేయు మని వంటవాఁడు పిలుచుచుండెను. కాని యామె స్నానాహారములను గావింపలేదు. ఆమె కన్నులప్పు డూర్ధ్వదృష్టిలోఁ బడి యుండెను. ఆమె వస్త్రము లన్నియు నస్తవ్యస్తములై యుండెను. కుటిల కుంతలము లయత్న విన్యస్తములై యుండెను. దానేశుఁడు వెడలిపోయిన తరువాత నామె సేవకునిం బిలిచి రాజా సాహెబు నింటి సమాచారమును దెలిసికొని రమ్మని పంపించెను.

ఉద్యోగము పోయి పిమ్మట రాజాసాహేబు భార్యయగుట పట్టుకొని నుండెండును వని చెప్పెను. అప్పుడు సంతాపోద్వేలితం బగు నామె హృదయమును ఎవ్వరికిని యుచ్ఛ్వాసితమైపోయెను. మూఁడు జాముల కాలము దాసీజనులు సేవకులును బ్రతిమాలుటచేఁ గొంచె మన్నమును దిని యిన్ని నీళ్లను మాత్రము త్రాగెను. సాయంకాల మైనతరువాత నామె స్థిరముగా నుండఁ జాలకపోయెను. అప్పు డామె సేవకుని బిలిచి "ఇన్‌స్పెక్టరింకను నిచ్చటనే యుండినచో నాతఁడు నాకీ హత్యసంగతులన్నియుఁ దెలియునని చెప్పి యాతని నిటకుఁ దీసికొని రమ్ము" అనిచెప్పి పంపించెను.

సమాచారము తెలిసినంతనే దారోగా యమీనాదిక యున్నచోటికి వచ్చి యామెను దర్శించెను. ఆమె కేవలము నొడలు తెలియని యవస్థలో నున్నదని దారోగా గ్రహించి "ఈ కొమరుయే నిజముగా నీహత్యను చేసియుండును. కాకున్నచో నీహత్యాకాండమునందు సంబంధము నిలిగ యైన నుండును. ఇప్పుడు పశ్చాత్తాపపడుచు నీయపరాధమును నా యెదుట నంగీకరింపఁ దలఁచుచున్నది" అని యనుకొనెను. అప్పుడు యమీనాదిక గంభీరవదనముతో, ననుద్విగ్నస్వరముతో "ఇన్‌స్పెక్టరుబాబూ! ఇంక వంచకుఁడీ లేనే లేఁడు. ఎంతప్రయత్నించినను మరల నాతనిఁ దీసికొని రాఁజాలము. నా యాతని జంపిన దురాత్ముని బట్టి శిక్షించుటకుఁ బ్రయత్నించవలయును. ఇదియే నా కోరిక!" అనియెను.

దారో — నా కోరికకూడ నదియే గాని, యేవో యొకసూత్రము లభింపనిదే హంతకునిఁ బట్టుకొనుట సాధ్యముగాదు.

యమీనా — సూత్రము లభింప నేమి? ఆ హంతకుని నామపర్యంతమును నేను చెప్పఁగలను.

దారో — తెలిసినచో జెప్పఁగూడదా? చెప్పినచో నాతని నిప్పుడే నిర్బంధించి తీసికొని పోయెదను! ఎవ రాతఁడు?

యమీనా — రాజాసాహేబు!

దారో — ఈయింటి మార్వాడీయేనా?

యూధి — ఔను!

దారో — ఆతఁడు స్వయముగనే హత్య చేసెనా?

యూధి — స్వయముగనే చేసెనో, లేక యితరులచేఁ జేయించెనో యాతని నిర్బంధించి యడిగినచో సంతయుఁ బయటఁ బడును.

దారో — అలాగా! ఈ విషయమున నీకుఁ దెలిసినంతవఱకు జరిగిన సంగతులను జెప్పుము!

యూధి — రాజాసాహెబుభార్యకును, పాంచకడీకిని ప్రేమసంబంధమున్నది. అది తెలిసికొని రాజాసాహెబు పాంచకడీని హత్య గావించెను. మఱియుఁ దనభార్యను జిదుకఁ గొట్టుటచే నామె యవమానమును భరింపఁ జాలక క్రోధక్షోభములచే నాత్మహత్య గావించుకొనియెను.

దారో — నేనుఁగూడ నట్లే యనుమానించుచుంటిని. కాని నిదర్శనము లేవియు దొరకకుండ నరెస్టు చేయుటకుఁ గాని, న్యాయస్థానమున రుజువు చేయుటకుఁ గాని యవకాశము లేదు.

యూధి — నిదర్శనములా? కావలసినన్ని యున్నవి.

దారో — ఏమి యేమీ! చెప్పుము!

అప్పుడు యూధిక ఇన్‌స్పెక్టరున కనేకవిషయములను దెలియఁజేసెను. యూధిక హృదయమునందుఁ బ్రజ్వరిల్లుచున్న దారుణనరకవహ్ని యెట్లును జల్లారుట లేదు. ఈసమస్తానత్య విషయములును గూడ నట్టి నరకానలమునందలి యుచ్ఛ్వాసములే. మానవహృదయ క్షేత్రమునం దొకసారి పాపబీజ మంకురించినచో నది క్రమముగా మహావృక్షము గాక మానదు. యూధికమాట లన్నియును మనసునఁ బెట్టుకొని దారోగా బాబు " యూధికా! నేను నీవు చెప్పిన విషయముల ననుసరించి యనుసంధానము గావించుచుండెదను. దానిఫలితముంగూర్చి సమయము వచ్చినపుడు నీకెఱిగించెదను " అని చెప్పి యాతఁడు వెడలిపోయెను.

దానేశచంద్రుఁడు తెల్లవాఱుజామున నింటికి వచ్చెను. ఆ వెంటనే యాతఁడు యూధిక పడకగదిలోనికిఁ బోయి చూచెను. యూధిక దుస్తుల నస్తవ్యస్తాకారముతో నొకసోఫాపైఁ బడి యుండెను. ఆమె గాఢమగు నిద్రమత్తులో నుండెను. కాని యది సుఖనిద్రమాత్రము గాదు. అప్పు డామె యనేకబాధాకరము లగుదుస్స్వప్నములం గాంచుచున్నట్లు దానేశుఁడు స్పష్టముగా గ్రహింపఁగలిగెను. ఆమె మొగము నల్ల బడిపోయెను. నాడులు, సిరలునుగూడ నస్వాభావికముగ స్ఫీతము లును, గుంచితములును, వక్రములు నగుచుండెను. ఆమె దారుణ పాపచింతానలజ్వాలలు స్వప్నరూపమున విస్తరిల్లి యామెను దహించి వైచుచుండె నని దానేశుఁడు గ్రహించెను. ఆతఁ డొకసారి యామెను బిలిచెను. ఆవెంటనే యామె యదరిపడి మేల్కాంచి తత్తరముతో లేచి కూర్చుండి, నిర్లక్ష్యవిరూపదృష్టులఁ బరగించుచు దానేశును ద్దేశించి "నీవు పాంచకడీవి గావు! ఇట్టిచో నీవెందు కిటకు వచ్చితివి! యూధి కాప్రేమను గైకొనుటకా? హాహ్హాహ్హా! ప్రేమయా? — వట్టిమాట! మీవంటివా రందఱు నింద్రియమహారణక్షేత్రమున దప్పులు ప్రయోగించు వారు మాత్రమే — మీరు ప్రేమపరమావధిని గ్రహింపఁజాలరు! జీవితసాఫల్యమును ధ్రువతారను లక్ష్యముగాఁ జేసికొని యెట్లు మరణింప వలయునో పాంచకడీ యొక్కఁడే యెఱుంగును. ఎఱుఁగును గావుననే యాతఁ డంతటి మహాత్త్వముం గాంచఁగలిగెను. అంతటిపవిత్రుఁడు కాఁగలిగెను. నీవు నాయెదుటనుండి పొమ్ము! ఇఁక రాకుము! నా యుపాసనమునకు—నాధ్యానమునకు—నేల విఘ్నము గల్పింతువు?" యనెను.

దానే — యూధికా! నీవు నిజముగనే పిచ్చిదాన వైపోయితివే!

యూధి — హాహ్హాహ్హా! పిచ్చిదాన నైతినా! లేదు — ఇంతకాలము నటకును బిచ్చిదాననై సంచరించితిని. ఇప్పుడు ప్రకృతిస్థనై యే

యున్నాను. ఎవ్వఁడు సత్యస్వరూపమును దెలిసికొనఁజాలఁడో యాతఁడే పిచ్చివాఁడు - అట్టినీ విఁకను బిచ్చివాఁడవుగనే యున్నావు. కావుననే తనే నీవింకను జొంపుడు కుక్కవలె నావెనువెంట నంటి తిరుగుచున్నావు! ఎందుకు తిరుగుచున్నావు! ప్రేమలోభముచేత! — హాహ్హాహ్హా! ప్రేమ యన నేమో నీకుఁ దెలియునే. తెలియదని చెప్పితిని గాదా! హాహ్హాహ్హా! ఇంతవఱకు నాకును దెలియదు! పాంచకడీయొద్ద నింకను ప్రేమతత్త్వ మును గూర్చి నేర్చుకొన్నాను. కాని యాతఁడు నాస్వగతమును బోధ పఱచి సమూలముగ దానిని ఖండించివైచి పోయినాఁడు. చిరకాలము నుండి నేను నాకతనియెడలఁ గలిగిన ప్రేమను రహస్యముగ నా హృదయ మునందే యుంచి పోషించుకొను చుంటిని. అజ్ఞానుఁడవై అంధుఁడవై నీ వెంతమాత్రమును నాసంగతి గ్రహింపఁజాలకపోయితివి! ఆతఁడు మహాత్ముఁడు! పవిత్రుఁడు! నిష్కళంకుఁడు! ఆతఁడీనా యపవిత్ర హృదయమును గైకొనునా? అల్పు లగుమీవంటివారు మోహప్రలోభ నమునకు వశులై పోవుదురు. ఆతని కట్టిప్రమాద మేల కలుగును? ఆ మహాత్ముని హృదయరక్తముతో నాహృదయకల్మషమును గడిగివైచి కొంటిని. ఇఁక నీవు నన్నంటకుము. నీవు పిశాచమవు! కావుననే పిశాచీ ప్రేమకు లోభించి పిశాచివై నన్నంటి పరిభ్రమించుచున్నావు." అనిపలుకు చుండఁగా యూథికకన్నులనుండి యనలజ్వాలలు వెడలఁదొడంగెను. ఆమె పండ్లు పటపట గొరుకుచు హాహ్హాహ్హాహ్హాయని నవ్వుటకారంభించెను.

ఇంతకాలము వఱకును దానేశుని హృదయమున ననుతాపజ్వాలలు ప్రజ్వరిల్లలేదు. అప్పు డాతఁడు తనలో "నేను నిజముగా బిశాచమనే! నిజముగా నేను పవిత్రమును, శాంతమును, సుశీతలమును నగు వస్తువును బరిత్యజించి ఘోరనరకమునకై ప్రాఁకులాడితిని. అందుచేతనే భగవం తుఁడు నాకీ శాస్తి గావించె నని తెలిసికొంటిని. అందుచేతనే నాశాంతి నా హృదయమున నశాంతినరకజ్వాలలను దరికొల్పి కులత్యాగము

గావించె నని గ్రహింపఁగలిగితిని. నిజముగా నామె కళంకినియేనా ?—
కాదు ! కాదు ! ఆమె యత్యాచార విషజ్వాల నదిమింపలేక స్వగృహ
మును త్యజించి పోయినది. పాపాత్మురాలు మరణించుటకు సాహసింప
దని రామప్రాణనాథు చెప్పియున్నాఁడు. ఆతని మాట సత్యము.
అజ్ఞానావస్థలోఁ గూడ శాంతి నన్నే ప్రార్థించుచుండె నట ! రామప్రాణ
నాథు విద్యాధికుఁడు ; ధార్మికుఁడు ; బహుశ్రుతుఁడు ; [illegible]. ఆతఁ
డెంతమాత్రమును బొంకఁబాటు పడువాఁడు గాఁడు. అందుచేతనే నాశాంతి
నాదే యైనది. ఇఁక యూథికయో — యూథిక నన్నుఁ గల్లపలుకులచే
మఱపించి కైవసము చేసికొన్నది. ఇంద్రియలంపటుఁడ నగు నే నామె
హృదయమును గ్రహింపఁజాలనైతిని! పాపాత్మురా లగు నామె మాయచే—
కపటనటనముచే నాతమ్ముని గూడ లోఁబఱచు కొనుటకుఁ బ్రయ
త్నించినది. కాని వాఁడు బుద్ధిమంతుఁడు ! ఇది పాప మనియు, నింద్య
మనియు నాతఁడు గ్రహింపఁగలిగెను. అయ్యో ! అట్టి పాపవాంఛిత
మునకు సమ్మతింపలేదని యీ దురాత్మురా లాతని యమూల్య జీవన
మునే యపహరించి వైచెను." అని భావించు కొనుచుండెను.

అప్పుడు యూథిక రక్తవికసిత నయనములతో "ఏమి యాలో
చించు కొనుచున్నావు ! నావిషయమా ? యూథిక చచ్చిన దని యను
కొనుము ! ఇఁక నెన్నఁడు నాయొద్దకు రాకుము. నీకు భార్యయున్నదని
వినియున్నాను. ఆమె యొద్దకుఁ బొమ్ము ! వైద్యాలయములో
నా కెంతమాత్రమును బనిలేదు. అది యంతయును నీవే తీసికొనుము !
నా సొంతడబ్బుతోనే నేనీజీవితశేషమును గడపుకొందును. స్పష్టముగా
జెప్పుచున్నాను. ఇఁక నీవు నాయెదుటఁ బడకుము ! ఈ నిర్భాగ్యురాలి
జ్వాలామయ హృదయము చెంత కిఁక రాకుము ! నేను నిశ్చలచిత్త
ముతో నామహాత్ముని పవిత్రచరిత్రమును ధ్యానించు కొను చుండెదను.
నీవు వచ్చి యెట్టి ధ్యానభంగమును గావింపవలదు !" అనియెను.

దానేశుని హృదయము మహ్హాదనుతాపానలముచే దగ్ధమై ప్రజ్వలించుచుండెను. ఆజ్వాల యా నిమిషములో దావానలజ్వాల యైపోయెను. మానవుఁడు తనజీవిత మంతటిలోను నట్టి యొక్క నిమిషమునందే తనపాపముల నన్నింటిని దలఁచుకొని యవసన్నుఁడైపోవును! తన జీవిత మంతటిలోను సంపాదించిన తీవ్రహాలాహలము నొక్కసారిగా నట్టి నిమిషమునందే పానము గావించి యస్థిరుఁడైపోవును: సంక్షుభితుఁడైపోవును! అట్టి శుభముహూర్తము, అట్టి పవిత్రమైన నిమిషము మానవజీవితమునం దెప్పుడు తటస్థించునో యెవ్వరుచెప్పఁగలరు! ఆసమయమే తటస్థించినప్పుడు మానవుఁడు తత్క్షణమందే భస్మీభూతుఁడైపోవును. ఆవహ్నియే దివ్యవహ్ని! అట్టిశుభక్షణము నన్ని మానవజీవితములకును లభించునది కాదు!

దానేశునిజీవితమునం దిప్పుడట్టి శుభముహూర్తము తటస్థించినది. ఆతఁడా దివ్యవహ్నియందు భస్మమై పవిత్రుఁడైనాఁడు. దానేశుని కన్నుల కప్పుడు యాధిక రాక్షసివలె నగపడుచుండెను. చిరకాలము నుండి నెలకొనియున్న యామెపైఁ గలవల పిప్పుడు విదగ్ధమును, విధ్వస్తమును నైపోయెను. దానేశుఁ డట నిలువక వైద్యాలయమునకు వెడలిపోయెను. అచ్చటనే యాతఁ డావినిద్రయామినిం గడపి తెల్లవారు జాముబండిపై కామపురమునకుఁ బయనించెను.

౨౧

ఆతఁడు కామపురము చేరునప్పటికిఁ బ్రాతఃకాల మెనిమిదిగంట లయ్యెను. అచ్చటికిఁ బోయి దానేశుఁడు శాంతికి బాగుగ నారోగ్యము కలిగినట్లు వినెను. ఆమెకు నిన్న జ్వరము తగిలినది గాని నేఁడు తగులలేదు. ఆమె హాయిగఁ గూర్చుండి యందఱితోడను మాట్లాడుచుండెను. ఆ దినమున నాయింట దానేశునకు " అల్లునివిందు " — రామప్రాణునిభార్య తన

యుల్లుని నెంతో యాదరించి యెన్నియో మంచిమంచిమాటలచేఁ బరితుష్టుని గావించెను. ఇఁక నన్నుఁ దమ నల్లునకు, కూఁతురునకును విశ్వాసము నొసంగ కుండునట్లు కటాక్షింపు మని యామె దేవుని బ్రార్థించెను.

వసంతప్రభాతమునందలి మలయవాయువులు వీచుటచే బుష్పనికుంజము సవిలాసముగ నుత్తేజిత మైనను నించుక కంపానుభవమును గాంచు నట్లే — యా శుభసంయోగమునందును దానేశునిహృదయము నానందో ల్లాసమును గాంచి యున్నను, శాంతి దేవి సుఖముగ యుండునా కాదా యను ననుమానముచే నించుక ప్రకంపితముకూడ నగుచుండెను. ఇంచుక వికలముగూడ నగుచుండెను. గళితకేశుఁ డగు రామప్రాణ బాబు మంచి లోకానుభవము గలవాఁడు. అతఁడు దానేశునిహృదయ భావమును సంపూర్ణముగ గ్రహింపఁగలిగెను. అందుచేతనే యాతఁడు భోజనానంతరమున దానేశునిం గాంచి "బాబా! నాకు నీవల్ల నొక పని చేయవలసి యున్నది!" అనియెను.

దానే — ఏమిపని ?

రామ — భార్యాభర్తల సంబంధము మిగులఁ బవిత్రమైనది. ఇట్టి సంబంధమునందు బరస్పరవిశ్వాసము దృఢపడి యుండవలయును. ఏ మాత్రపు టవిశ్వాసమైనను, ననుమానమైనను గలిగిన నో నది యిరువు రకును నేకాంత అసుఖకారణము గాక తప్పదు ; అందుచేతనే నేనొక యూహ గావించితిని.

దానే — అది యేమో సెలవిండు !

రామ — శాంతిచరిత్రము పరమపవిత్రమ య్యైనది. ఆమె తన యమూల్యస్త్రీధర్మమును సంరక్షించుకొనుటకై ప్రాణమునుగూడఁ ద్యజించుట కుద్యోగించినది. అయినను నీకు సందేహము కలుగవచ్చును. అట్టిసందేహమునకుఁ బరిణామము మనఃకష్టమును, నశాంతియు నే —

దానే — మీరు విజ్ఞానధనులు. మీరు చెప్పినమాట యెన్నఁడు

నసత్యము కానేరదు.

రాము — ఇప్పుడు శాంతిదేవి పవిత్రచరిత్రకు ప్రమాణముగ నిరూపించుటయే మా యుపస్థిత శ్రేయముకు గోరుచుండు నాత్మీయులకుఁ బ్రధానకర్తవ్యమై యున్నది. అందుకొఱకే నేనిప్పుడు నిన్ను వెంటఁ బెట్టుకొని తిరుగ రామపురమునకుఁ బోవనెంచితిని.

దానే — అక్కడకుఁ బోవుటవలన నేమగును?

రాము — శాంతిదేవి తనపినతల్లితోఁ జెప్పినవిషయము లన్నియు సత్యము లగునో కాదో యచ్చటఁ దెలిసికొనవచ్చును.

దానే — మీరాము పరమబంధువులు. శుభయుల హితమును గోరినవారు. మీరాలోచించి నను తోడుచేసికొని పోవుఁడు. సోదరమరణదుఃఖముచే నాహృదయము ముక్కలైపోవుచుండె నని చెప్పనక్కఱ లేదుగదా — దానిపై నీజ్వాల సామాన్యమైన దైనను నుపేక్షింపఁదగినది మాత్రము గాదు. ఇప్పుడు కేవలమును నామనసు స్థిమితముగా లేదు.

రామప్రాణబాబు విహారనౌక నదియందే సిద్ధపఱుపఁబడి యుండెను. ఆజ్ఞ యైనంతనే సేవకులు వలయుద్రవ్యములం గొనిపోయి యందుఁ జేర్చిరి. పశ్చిమదేశీయులగు నలుగురు డఫేదారులతోడను, వంటవాని తోడను, దానేశునితోడను రామప్రాణబాబు ప్రయాణము గావించెను.

దానేశుఁ డీసారి వచ్చినదిమొదలు లోకసారియైనను శాంతిదేవిని దర్శింపలేదు. రామప్రాణుఁడు గాని యాతనిభార్య గాని యందుకుఁ దగుయత్నమునుగూడఁ గావింపలేదు. శాంతిచరిత్రము విషయమునం దాతనియనుమానము తీరి నిస్సంశయుఁ డైనప్పుడే యిరువురికిని దర్శన స్పర్శన సంభాషణము లుచితములై యుండునని వారు నిశ్చయించుకొనిరి. సందేహవాహినీ వేగము నరికట్టినచో నది పూర్ణముగ నిండి గట్లు త్రెంచుకొని యనిరుద్ధవేగముతో నుద్వేలితమై దరులను ముంచి ప్రవహింపక మానదు. ఇట్లు భావించియే రామప్రాణబాబు దానేశుని యనుమతిం

గాంధీ యాత్రసపద్ధతి ననుసరించియే యూరిలో వైద్యునిచే శాంతిదేవికి జికిత్స చేయించుట కేర్పాటు గావించెను.

౨౩

శ్యామపురినుండి గంగారామ పురమునకు మూఁడుదినముల ప్రయాణము. ఆ నౌక రెండు దినములు, రాత్రులు నవిరామముగఁ బయనముచేసి మూఁడవనాఁటి యుదయమునకే గంగారామ పురముచేరెను. అప్పుడు రామప్రాణబాబు దానేశునితోఁ గూడఁ బడవలోనుండి యొడ్డునకు దిగెను. ఇరువురు డఫేదారులు లాటీలు పట్టుకొని వారి వెనుకముందుల నడచుచుండిరి. తక్కిన వారందఱును బడవలోనే యుండిరి. రామప్రాణ దానేశు లూరిలోనికిఁ బోయి గోపాలదేవుని యింటిని గూర్చి యనుసంధానము చేయుచుండిరి. గోపాలదేవుఁ డప్పుడు హుక్కాను సేవించుచు ముంగిటఁ గూర్చుండి యాపెద్దమనుష్యులను డఫేదారులను జూచి, భయపడి చేతిలోని హుక్కా గొట్టమును గ్రిందఁ బారవైచి, వారియెదుటికి వచ్చి వినమ్రుఁడై నిలువఁబడెను. రామప్రాణబాబాతనిం గాంచి "నీపేరేమి?" అని ప్రశ్నించెను. అతఁ డదరిపడి నమస్కారము చేసి "గోపాల చంద్రదేవు" అనియెను.

రామ — ఇప్పటికి గొన్నిదినముల క్రిందట మీయింటి కొక యువతి వచ్చి యున్నదఁట గాదా?

గోపా — లేదు! లేదు బాబూ! మేము దీనులము!

రామ — అసత్యము చెప్పవలదు. నీ కేమియును భయములేదు. కాని నిజము చెప్పకున్నచోఁ గష్టములపా లగుదువు.

గోపాలదేవు నిజముగా దుఃఖించుచు "బాబూ! ఆ యమ్మమూలమునసనే మా కింతటిసర్వనాశము సంభవించినది!" అనియెను.

రామ — ఏమి?

గోప — చిత్తగింపుఁడు! మా గ్రామాధికారి రాయమహాశయుఁడు మాయిల్లు, వాకిలి, పొలము, కృష్టి మొదలగునవి యన్నియును విక్రయము చేయించెద నని పంతము పట్టి యున్నాఁడు.

రామ — ఎందుచేత? నీకు భయము లేదు. చెప్పుము!

గోపా — ఆయొకరాత్రి యొకనాఁడు తెల్లవారెడు వేళ నదీ కూలమునఁ గూర్చుండి యేడ్చుచుండెను. అప్పుడు నా భార్యయు, మా పొరుగింటి గృహిణి యొక తెయు నామె నూఱడించి మాయింటికిఁ దీసికొని వచ్చిరి. వారు వచ్చుచుండఁగా ద్రోవలో రాయమహాశయుఁ డామెను జూచెను. ఆతని స్వభావము మంచిది గాదు. పెద్దవారే యట్లయినచో నిఁక నెట్లు? ఆతఁ డొకవిధవను మాయింటికిఁ బంపించెను. ఆమెమాటలు విని నా భార్య మండిపడియెను. అయమ్మ చాల సత్తమురాలు బాబూ! ఆమెకూడ నా విధవమాట లాలకించి యెంతో దుఃఖపడినది. ఆమె దేవునిఁ బ్రార్థించుచు రాయమహాశయు ననేకవిధముల శపించినది.

ఆమాట విని దానేశుఁ డొకయుష్ణదీర్ఘశ్వాసమును విడిచి యట నుండి యించుక జరగి నిలువఁ బడియెను.

గోపా — అప్పు డావిధవ పోయి యిక్కడి వృత్తాంత మంతయు రాయమహాశయునకుఁ దెలిపినది. అందుపై నాతఁడు నన్నుఁ బిలిపించి యా యువతిని దన కొప్పగించినచోఁ దగిన బహుమాన మిచ్చెద నని నా కాశ కల్పించెను. ఒప్పింపకపోయినచో నీకు సర్వనాశనము గావించెద నని నన్ను భయపెట్టెను. నీవు పంపకున్నచో నలుగురు మనుష్యులను నీయింటికిఁ బంపి యామెను బలవంతముగా రప్పించుకొందు నని ధిక్కరించి పలికెను — నేను మారుమాటాడక యింటికి వచ్చి నా భార్యతో నెల్ల సంగతులను జెప్పితిని. అయమ్మకన్నీరు చూచి నాభార్య జాలిపడి, తన ప్రాణములైన నర్పించి యామెసతీత్వమును రక్షింతు నని శపథము చేసెను. ఆమెమాట లాయువతికూడ విని యుండును. అప్పటికి రెండు

జాముల రాత్రియైనది. మేమామె నిదురించుచున్న దనుకొన్నాము. తరువాతఁ గొంత సేపటికిఁ జూడఁగా నామె మాయింట నగుపడలేదు.

రామ — ఆమె మూలమున నా సర్వస్వమును బోయెనని నీవు చెప్పితివే! ఎందుచేత?

గోపా — ఆ మఱునాఁ డామె యగుపడక పోవుటచే నేనే యామెను బంపివైచితి నని కోపించి గాయమవాళిమ్యుఁడు నాపేరఁ గొన్ని వందలకు దొంగనోటులను సృష్టించి దావాలు చేయించినాఁడు.

రామ — నీకు భయము లేదు. నేను కామపురపు జమీందారుఁడ నగు రామప్రాణబాబును! ఇప్పుడు నే నా పాపాత్ముని జూడఁ దలఁచుకొన లేదు. ఆ దావాలు నిన్ను బాధింప కుండునట్లు సహాయము చేసెదను. ఆ దురాత్మునకుఁ గూడఁ దగిన శాస్తి చేయించెదను.

కామపుర మక్కడకు మూఁడుదినముల ప్రయాణపుదూరమం దున్నను గంగారామపురప్రజలకు రామప్రాణబాబు గొప్పతనము పరిచితమే యైయుండెను. ఆతనికీర్తిప్రతాపము లామండల మంతటను సువిదితములై యుండెను. గోపాలదేవప్పు డాయనకు సాష్టాంగప్రణామము గావించి కూర్చుండుఁ డని ప్రార్థించెను. కాని రామప్రాణబా బాతని కభయ మిచ్చి యటనుండి వెడలిపోయెను. అట్లు కొంతదూర మరిగిన తరువాత రామప్రాణుఁడు దానేశు నుద్దేశించి "నీవెప్పుడైన నీయూరు వచ్చితివా? మాయూరి కిది సమీపమే యనుకొందును. దూరమైనచో నొక్కరాత్రిలో శాంతిదేవి తెల్లవాఱునప్పటి కిక్కడకు రాఁగలుగునా?" అనియెను.

దానే — ఒక్కరాత్రిలోనే వచ్చియుండునని మన మెట్లూహింపఁ గలము?

రామ — శాంతిదేవి తనపినతల్లితోఁ జెప్పినది గాదా?

దానే — నేను చిన్నతనమునుండియుఁ గలకత్తాయందే యుంటిని.

ఇచ్చటి గ్రామములనుగూర్చి నాకుఁ దెలియదు.

అప్పుడు రామప్రాణబాబు గోపాలదేవుని మరలఁబిలిచి "ఇక్కడ నుండి శోణపుర మెంతదూరమున నున్నది!" అని యడిగెను.

గోపా — సమీపమే బాబా! కొంచె మెచ్చుతక్కువగా మూఁడు క్రోశము లుండును.

రామ — పడవమీఁదినుండి పోయినచో నెంతసేపటికిఁ బోఁగలము?

గోపా — ఇదిగో! నది యిచ్చటనే కాఁబా! పడవమీఁదఁ బోయి నచో సాయంకాలమునకుఁ బోవచ్చును.

రామప్రాణుఁ డాతని కుపకారము చేసెద నని చెప్పి పంపించి తానును దానేశుఁడును, పరివారమును దిగి వచ్చి నౌకయందుఁ బ్రవేశించిరి. ఆ మధ్యాహ్నస్నిగ్ధ వాయుభరమున నౌక వేగమును మందమును గాని గమనముతో నదీమధ్యమునుండి తరలి పోవుచుండెను.

౨౩

రాత్రి రెండుజాము లయ్యెను. శోణపురప్రజ లందఱును నిద్రలో నుండిరి. చల్లనిగాలి యడవిపూవులపరిమళములతో బయలు వెడలి, ఝిల్లీరవము లతోఁ జంద్రకిరణాలంకృతమై యలరారు ధాత్రీదేవివక్షమునందు మంద గమనమునఁ బ్రసరించుచుండెను. విరహపీడచే విగతనిద్రమై వృక్షచూడ మున వసించి పెంటికై యెదురుచూచుచున్న యొకభరతపక్షి సప్తమ స్వరమున విషణ్ణగీతము నాలాపించుచు దిగంతములఁ బ్రతిధ్వనింపఁ జేయుచుండెను. తీరమునందు నౌకను నిలిపి దానేశ రామప్రాణు లొడ్డున దిగిరి. పాచకుఁడును, నౌకడఫేదారును మాత్రము నౌకయం దుండిరి. తక్కినవా రందఱును దిగి వారిని వెంబడించిరి. వారందఱు నప్పుడు నిశీధని స్తబ్ధపల్లీపథము ననుసరించి శోణపురమధ్యమునఁ బ్రవేశించిరి. వీధిలో వారి కెవ్వరు నగపడ లేదు. అచ్చటచ్చట నిండ్లముందరఁ బరుండి

యున్న యొకటికొంచు కనక, [illegible] మాత్రము [illegible] యిచ్చి
తత్తరము [illegible] పవిత్రమైనఁగొంచు [illegible]
మనల శయనించెను.

చిరకాలమునకు దానేశుఁడు తనపైతృకజీర్ణశీర్ణావసన్న మందిరము నొక్కగుంగిటిద్వారముకడకుఁ జేరుకొనియెను. ద్వారము బంధింపఁ బడి యుండెను. అప్పుడు డాసుఁడు బిగ్గరగా "అమ్మా!" అని కేక వైచెను. నిశ్శబ్దనీరవ మధురాంతరమును గొనపోయి యామహాశబ్ద మంతటను బ్రతిధ్వనింపఁ జేసెను. ఆయింటిలో నింకను దీపము వెలుఁగు చుండెను. గంగాదేవి, జయంతి, గౌరాంగి, శివమోహిని, దాసి మొదలగువా రందఱు నింకను మేల్కొనియే యుండిరి. వారు విజయదశమికి గంగాస్నానార్థము పోవలయునని సిద్ధపడుచుండిరి. శోకతాపములచే నింటివారందఱును జివికి యుండిరి. విష్ణుచంద్రసర్కారు, తనభార్యను, తనయను, చెల్లెలిని గంగాస్నానార్థము తీసికొనిపోవఁ దలఁచెను. వారితోఁ గూడ వీరును బోవుటకుఁ బయనమగుచుండిరి. వారి సుఖసంసార మంతయును నిప్పుడ డస్తవ్యస్తమైపోయెను. ఈ భాగీరథీస్నానమువలన జన్మజన్మార్జితములగు తమపాతకము లన్నియును నశించి యాశ్వాసానుగ్రహమున నెప్పటికైనఁ గుటుంబశ్రేయము లభింపఁగల దని వారియాశ! పవిత్ర మగుగంగాయాత్ర యిహసుఖము గూర్చుటే కాక పరసుఖమును గూడఁ గల్పించు నని వారినమ్మకము! హిందువుల పరలోకవిశ్వాసమే వారిధర్మసౌధమునకు సరళ సోపానస్వరూప మైనది! వారొకపడవపై కలకత్తాకుఁ బోవుటకు సిద్ధపడుచుండిరి. తెల్లవాఱుజామున విష్ణుచంద్రసర్కారువచ్చి వారిని బిలుచును. అందువేతనే వారు ముందుగా లేచి యాతని పిలుపునకు నిరీక్షించుచుండిరి. ఇంతవఱకును నిద్రించుచున్న యతీశచంద్రుఁడు కూడ నప్పుడు లేచి యుండెను.

ఆకస్మికముగాఁ జిరపరిచిత మగునామధురస్వరము — "అమ్మా!"

యను నాయమృతమధురశబ్దము రమాదేవి కర్ణకుహరమునందు చల్లగా బ్రవేశించెను. బిడ్డ తప్పిపోయి వెదకికొనుచున్నయావు, దూడయఱపు విని యెట్లుత్కర్ణయై యుండునో యట్లే దానేశుని తల్లియగురమాదేవి యాశబ్దమును విని యశ్రుపూర్ణనయనములతో దాసిని దిలకించుచు "నిస్తారిణీ! మనదానేశుఁడు వచ్చిన ట్లున్నది! ఆతని కంఠస్వరము వంటి స్వరముతోనే "అమ్మా!" యనుపిలుపు వినఁబడినది!" అను చుండఁగనే దానేశుఁడు మరల "అమ్మా!" అని కేక వైచెను.

అది విని పెద్దకోడలు జయంతి "ఔను! నిజమే! మఱఁది గారే వచ్చి యున్నారు!" అనియెను. దాసి పరుగెత్తుకొని పోయి తలుపులను దెరచెను. దానేశుఁడు తనతో వచ్చినవారి నందఱిని వెంటఁబెట్టుకొని గృహమధ్యమునఁ బ్రవేశించెను. వారందఱును గూర్చుండుటకు దాసి తివాసులను బఱచెను. దానేశుఁడు ముందుగఁ బోయి మాతృచరణ ములకుఁ బ్రణామ మాచరించెను. రమాదేవి పెద్ద పెట్టున నేడువనారంభిం చెను. దానేశుఁడుకూడ నేడువఁదొడంగెను. తల్లియేడుపు మరణించిన చిన్నమనుమఁడు శచీశుని కొఱకును, గృహమునుద్యజించిన చిన్న కోడలి కొఱకును — దానేశుని దుఃఖము పాంచకడీ కొఱకు — కాని రమాదేవి కాసంగతి తెలియదు. దానేశుఁడుకూడ శాంతిదేవికొఱకును శచీశుని కొఱకునే యేడ్చుచుండె నని యనుకొనెను. పిమ్మట రమా దేవి పాంచకడీ క్షేమమునుగూర్చి ప్రశ్నించెను. దానేశుఁడు కంపిత కంఠస్వరముతో "క్షేమముగనే యున్నాఁడు!" అని చెప్పెను.

ఆనందడి విని యతీశుఁడు లేచి వచ్చి రామప్రాణ బాబు పరిచయ మును దెలిసికొని యాతని నుచితరీతి సభ్యర్థనకుశల ప్రశ్నాదులచే గౌరవించెను. తరువాత యతీశుఁడు తన కుటుంబావస్థంగూర్చియు, విచారముం గూర్చియు రామప్రాణునకు విన్నరించి నిశ్శబ్దముగ నశ్రు మోచనముం గావించెను. రామప్రాణుఁ డంతయు నాలకించి "ఇట్టి

కట్టుబాటు లేకుండుటకును, నింతటి యశాంతి ఘటిల్లుటకును, ఈ సంసార మిట్లు పాడైపోవుటకును మూలకారణము కేవలము నీ యలక్ష్యమే — సంసారము నందు ధైర్యముతోడను, వివేచనముతోడను దృఢనిశ్చయము తోడను గార్యములను గావింపఁ జాలకున్నచోఁ దుదకిట్టి విషమ ఫలములనే యనుభవింపవలసి వచ్చుచుండును. ఏమైననేమి? — ఇఁక ముందైనను జాగ్రత్తగా నుండుట మంచిది!'' అనియెను. యతీశుఁడు నిట్టూర్పు విడిచి "దీప మారిపోయిన తరువాత జమురు పోయుట వలన నేమిలాభము!'' అనియెను.

ఇంతలో నొకదాసిని వెంటబెట్టుకొని విష్ణుచంద్రసర్కారచ్చటికివచ్చి యపరిచితుఁ డగు నొకపెద్దమనుష్యునితో నింటికి వచ్చియున్న దానేశునిం గాంచి తనలో "ఇఁక వీరింటికి దాళము వైచికొని గంగాస్నానమునకు వచ్చుట కవకాశములేదు.'' అని యనుకొనెను. విష్ణుచంద్రునిం గాంచినంతనే యతీశుఁడు "నాన్నగారూ! ఈయన శ్యామపురపు జమీందారుఁడు — బాబు రామప్రాణ చౌధురి!'' అని పరిచయముం గావించెను. ఆపేరు విన్నంతనే విష్ణుచంద్రుఁ డాశ్చర్యముతో "ఈ మహాశయుఁ డిచ్చటికేల వచ్చెను?'' అని ప్రశ్నించెను.

యతీ — ఈయన మన దానేశునకుఁ బినమామగారు!

విష్ణు — ఆలాగా? ఈసంగతి నేనింత వఱకును విననే లేదు! ఇప్పుడు వీరి యాగమనము వలన మనగృహము పవిత్రమైనది. మన గ్రామము పవిత్రమైనది. కాని మిక్కిలి విచారింపవలసిన విషయ మేమనఁగా—

రామ ప్రాణబాబు విష్ణుచంద్రుని మాట కడ్డము వచ్చి "మా యమ్మాయి మాయింటికి వచ్చినది! ఆమెకొఱకుఁ బరితాప పడ నక్కఱలేదు! అందుచేతనే నేనిక్కడకు వచ్చితిని'' అనియెను.

ఆ చల్లనిమాట విని యందఱును బులకితులైపోయిరి. మొదటి

నుండి తుదివఱకు నెల్లసంగతులను రామప్రాణబాబు వారికి వినిపించెను. అంతయును విని విష్ణుచంద్రుఁడు "ఆమె ధర్మమే యామెను సంరక్షించినది. దీనినిబట్టి ధర్మ మెన్నఁటికిని ధార్మికులను ద్యజింపదని లోకు లందఱును విశ్వసింతురుగాత!" అనియెను. తరువాత దుర్బుద్ధి యగు రామసేవకుని దుష్ప్రవర్తన మంతయు నాద్యోపాంతముగా రామప్రాణ బాబున కెఱుక పఱచెను. రామప్రాణుఁడు దానేశునిం గాంచి "బాబూ! వింటివా?" అనియెను.

అంతయును విని దానేశుఁడు తల వంచుకొనియెను. ఏమియు మాటాడఁ జాలకపోయెను. రమాదేవి, జయంతి మున్నగువా రందఱు నానందోత్ఫుల్లనయనలై యుండిరి. దాసి రామసేవకుని పేరెత్తి శత సహస్రవిధముల శపింప నారంభించెను. అప్పుడు విష్ణుచంద్రుఁడు "యతీశా! మీరందఱును వచ్చుట కవకాశము కలుగదేమో! గంగాస్నానమునకు మీయమ్మను మా వెంటఁ దీసికొని పోయెదము!" అనియెను. అది విని రామప్రాణబాబు "అందఱమును గలసియే పోవచ్చును. ఇదియే మంచి శుభయోగము. పడవ్రతోవను బోయినచోఁ గామపురము మీఁదుగనే కలకత్తాకుఁ బోవలయును. మేమిప్పుడు పడవనుండియే యిటకు వచ్చితిమి. ఈ రాత్రియే మనము బయలుదేఱవచ్చును. శాంతి కింకను బూర్ణారోగ్యము కలుగలేదు. కావున మేమిట నాసింపఁ గూడదు. మాయింటికిఁ బోవుదము. అందఱు నచ్చట నొకనాఁ డుండి తరువాత గలకత్తాకుఁ బోయినఁ బోవచ్చును. రామపురము నొద్ద గూడ గంగానది యున్నది. దశహరాస్నాన మచ్చటఁ జేసినను, జేయవచ్చును" అనియెను.

అందు కందఱును సమ్మతించిరి. అప్పటి కందఱు నుచితరీతి నుపాహారములు గావించి తేనీరు ద్రావి తెల్లవారుజామున నౌకారోహణము గావించిరి. ముందువెనుకలుగా రెండు పడవలును నదినుండి తరలిపోయెను.

ఆదినము పరమానంద దాయకమైనది. పడవలు రెండును గాయపుర తీరమునకు వచ్చునప్పటికి నిదాఘనిశావసాన మయ్యెను. అందఱు దిగి రామప్రాణబాబు మందిరమునకుఁ జేరిరి. శాంతిదేవికి జ్వరము తగ్గి పోయినది. ఆమె పథ్యము తీసికొన్నది. అందఱును వచ్చినవార్త నాల కించి యామె మిగుల వ్యాకుల చిత్తముతో వారిచెంతకుఁ బరుగెత్తు కొని వచ్చి యొక్కొక్కరికే పాద ప్రణామములను గావించి పెద్దకోడలు జయంతిని బిగ్గఁ గౌఁగిలించుకొని బాలికవలె నేడువఁ దొడంగెను. అప్పుడు జయంతికిఁ గూడఁ గన్నీ రాఁగినది గాదు! తరువాత రమాదేవి, గౌరాంగి, శివమోహిని, విష్ణుచంద్రుని గృహిణి మున్నగువారిం గలసి శాంతిదేవి యథోచితసల్లాపములు గావించుచుండెను. అప్పుడు రామ ప్రాణునిగృహిణి వచ్చి, యందఱిని యథావిధిగ గౌరవించి పరమాదర ముతో నందఱిచెంతను గూర్చుండి యామాటల నీమాటల నాడుచు రాత్రిశేషమును గడపివైచెను.

దానేశుని హృదయమునం దింకను నానందము స్థిరముగ నెలకొనఁ జాలకుండెను. పాంచకడీ మరణదుఃఖము నాతఁ డడంచుకొనఁ జాల కుండెను. ముఖ్యముగా నట్టిదుర్వార్త తల్లి వినినచో నామె యెక్కడ గుండెపగిలి చచ్చునో యని యాతఁడు పరితపించి పోవుచుండెను. అట్టి విచారముతో వ్యాకులహృదయుఁ డగు దానేశుఁడు దర్శనగృహము వైపునకు బోవుచుండఁగా దల్లియగు రమాదేవి యాతనిం బిలిచి "బాబూ! ఇక్కడనుండి కలకత్తా యెంతదూరము?" అని ప్రశ్నించెను.

దానే — ఎంతయో దూరము లేదు. ఎందుకు?

రమా — పాంచకడీ నొకసారి పిలువింతము! వానిని జూచి చాల దినము లైనది.

డాసే — అలాగే!

రమా — మీచిన్నన్న క్షితీశుని వర్తమాన మేమైనఁ దెలిసినదా?

దాసే — లేదు. కలకత్తాలోమనదేశీయు లెక్కడనుండిరో యక్కడి కెల్ల బోయి యనుసంధానము చేసితిని. ఏమియు నాతని వృత్తాంతము తెలియలేదు. ఆయన కలకత్తాకు వచ్చినట్లే లేదు.

రమా — (కన్నీటితో) వాఁడు బ్రదికియే యున్నాఁడో యేమో? ఏసంగతియుఁ దెలియుట లేదు.

సమీపమునందు నిలిచియున్న శివమోహిని యామాట విని పైట చెఱఁగుతోఁ గన్నులను దుడిచికొనియెను. దాసేశుఁ డట నిలువఁ జాలక దర్శన గృహమునకుఁ బోయి యచ్చటఁగూడఁ జాలసేపటి వఱకును మనసు కుదురు పఱచుకొనఁ జాలక పోయెను. అతఁడు క్షితీశుని దలఁచుకొని తనలో "అక్కటా! ఆయన యింకను జీవించి యుండురా? ఏమో — పాంచకడీ మరణవార్త ఎప్పటికైన నమ్మకుఁ దెలుపక తప్పదుగదా — అప్పు డామె యేమగునో, తలచు కొన్నంతనే గుండె పగిలిపోవుచున్నది!" అని యనుకొనుచుఁ, నీ మైదాఱుదినముల నుండియు రామప్రాణబాబు పేర వచ్చియున్న యింగ్లీషు దినపత్రికల నన్నిటిని దీసి చదువ నారంభించెను.

అది గ్రీష్మప్రభాతము! ఇల్లంతటను నించుక వేఁడి వెలుఁగు వ్యాపించి యుక్కగా నుండెను. అం దితరు లెవ్వరునులేరు. గడియారము మాత్రము టిక్కుటిక్కు మని చప్పుడు చేయుచుండెను. దాసేశుఁ డొక పత్రికను విచ్చి యందలి సంపాదకీయవ్యాసమును జదువుచుండెను. అప్పు డాకస్మికముగా నాతనిదృష్టి యావత్రమునందలి యొకవైపునకుఁ బ్రసరించెను. తోడనే యాతఁడు సంచలితుఁడై యాభాగము నందలి విషయము నొక్కసారి — రెండుసారులు — మూఁడు సారులుగ పఠించెను. పిమ్మట నాతఁ డావత్రికను జేతఁబట్టుకొని యటనుండి ప్రధానమందిర

మునకుఁ బోయెను. అచ్చట రామ ప్రాణబాబు, యతీశుఁడు, విష్ణు చంద్రుఁడు మొదలగువా రందఱును గూర్చుండి మాటాడుకొనుచుండిరి. దానేశుఁడు రామప్రాణబాబున కొపత్రిక నిచ్చి యందొక పేరాను వ్రేలితో జూపుచు "ఈ యద్భుతసమాచారమును దిలకింపుఁడు!" అని యెను. రామప్రాణబాబు ససంభ్రమముగ నావిషయముం జదివి యానంద మందస్మిత నయనములతో దానేశునిం గాంచుచు "ఈక్షితీశచంద్రుఁడు నీ కేమగును?" అని ప్రశ్నించెను.

దానే — మా మూఁడవ యన్నగారు!

అప్పుడు యతీశచంద్రుఁడా క్షితీశుని పేరు విని యెట్టి యాపద తటస్థించెనో యని భయపడి దానేశు నుద్దేశించి "తమ్ముఁడా! క్షితీశున కేమైనది?" అని ప్రశ్నించెను.

దానే — ఆయనవర్తమాన మేమియుఁ దెలియుట లేదు. కాని యీ పత్రికయం దాతనితో సంబంధించిన విషయ మొకటి యున్నది! వినుఁడు!

అని, దానేశుఁ డాభాగమును జదివెను. అందిట్లున్నది: — "మేము మిగుల దుఃఖముతో గతసంచికయందు మా సహకారసంపాదకుఁడు మిస్టరు జన్ స్టోనుదొరవారి యాకస్మిక మరణ వార్తను దెలుపుకొంటిమి. ఆయన మరణపర్యంతము నవివాహితుఁడగనే యుండెను. ఆయన కర్మవీరుఁడు; లోకోపకార కృత్యములయందే తనజీవితము నుప యోగించిన వాఁడు! దీనపోషణమునకు వ్యయముకాఁగా మిగిలిన యాతని స్వార్జితవిత్త మంత తక్కువగా లేదు, ఎనుబదివేల రూపాయలు! మరణకాలమునం దాయన యొక్క మరణశాసనము వ్రాయించి రిజిష్టరు చేయించి పోయెను. ఆధనమంతయు గొందఱు మధ్యవర్తులకడ నున్నట్లు విల్లులో నుదహరించి యున్నాఁడు. అందు నలుబదివేలు తన జన్మభూమి యగు లండనునందు గల దరిద్రసమాజమున కర్థ్యుఁడగు వానికి దీన

పోషణార్థమై యిచ్చి వైచెను. ఆతఁ డొకప్పుడు ఓఢ్ర దేశమునందు కఱవు పుట్టినప్పుడు ప్రజలకష్టములను దర్శించుటకై యచ్చట సంచారము గావించెను. ఆసమయమునం దొకపల్లెచెంత పొలములలోఁ బడి సైకిలుపైఁ బ్రయాణము చేయుచుఁ బ్రమాద వశమున నొకచోఁ బడి పోయెను. అప్పు డాతనికి జీవితసంశయముం గలిగించు బలమైనగాయము లయ్యెను. ఆ సమయమందు నిస్వార్థపరుఁడగు నొకపథికుని యమూల్య సాహాయ్యమువలనను, శుశ్రూషలవలనను నాతఁడు జీవింపఁగలిగెను. అట్లు తనకు సాయపడిన యాబంగాళీబ్రాహ్మణునకు మిగిలిన నలువది వేలలో నిఱువదివేల నిచ్చినట్లు వ్రాసి యుండెను. ఆ బంగాళీబాబుపేరు క్షితీశచంద్ర రాయలు! ఆతని గ్రామము వంగదేశమునందలి శోణ పురము! ఇఁక మిగిలిన యిరువది వేలలోను, పదివేలుదుర్భిక్షనివారణ సమితికిని, పదివేలు మిషనరీఫండునకును దానము గావించెను'' అని — దానేశుఁ డట్లు చదివి ముగించినంతనే యతీశచంద్రుఁడు "తమ్ముఁడూ! క్షితీశుఁ డెక్కడ నున్నాఁడు! వాఁడా సొమ్మును దీసికొనియెనా?'' అని ప్రశ్నించెను.

దానే — ఈ పత్రికవిషయ మిది. ఆయన సంగతి తెలిసికొనుట కిందు వలస నవకాశములేదు. నేనీరెండుజాముల బండిమీఁద గలకత్తాకుఁ బోయి యీ పత్రికా కార్య స్థానమున నెల్లసంగతులను దెలిసికొని వచ్చెదను.

యతీ — అట్లయినచో నిఁక నాలస్య మెందుకు? ఆవశ్యకమైనచో నేనుఁ గూడ నీతో వచ్చెదను.

ఇట్లువారు సంభాషించు చొనుచుండఁగా నొక సేవకుఁ డటకు వచ్చి "ఒక పెద్ద మనుష్యుఁడు వెలుపల నిలువఁబడి యున్నాఁడు. ఆయన డాక్టరు బాబును దర్శింపఁ గోరుచున్నాఁడు!'' అని మనవి చేసెను.

రామప్రాణబా బామాట విని "విదేశీయుఁడా?'' అని యడిగెను.

సేవ — ఏమో! నాకుఁ దెలియదు.

రామ — లోపలికి రమ్మని చెప్పుము!

సేవ — లోపలికి దయచేయుఁ డని నేను చెప్పితిని. ఆయన యంగీక రింపలేదు. డాక్టరుబాబును జూచి యాయన యిప్పుడే పోవునఁట!

దానేశచంద్రుడు లేచి సేవకునితోఁ గలసి పోయెను. సింహాద్వారము నొద్ద నొక పెద్దమనుష్యుడు నిలిచి యుండెను. అతఁడు ప్రక్కగాఁ దిరిగి సింహద్వారపు ప్రక్కడపు బనిని బరిశీలించుచుండెను. దానేశుఁడు సమీపించి యేమి మహాశయా యని పలుకరించెను. పెద్దమనుష్యుఁడు తిరిగి చూచెను. దానేశుఁ డొక్క యుదుటనఁ బరుగెత్తుకొని పోయి యాతని పాదములపైఁ బడి పొరలుచు, "చిన్నన్నయ్యా! మమ్మల నందఱిని త్యజించి యెక్కడకుఁ బోయితివి?" అని దుఃఖింప దొడంగెను. క్షితీశుని కన్నులు గూడ జలధారాక్రాంతము లయ్యెను. అతఁడు గద్గద ఖిన్నకంఠముతో "చాలదూరము తిరిగితిని. ధన మెచ్చట లభించునో యన్వేషించుటయే నా సంచారమున కుద్దేశము! తుదకుఁ గలకత్తావచ్చి బౌబజారువీధిలో నీ పేరుతో నున్నబోర్డును జూచి పరమానందముతో నీవో కావో తెలిసికొనఁ దలఁచి లోనికిఁ బోయి యచ్చటివారి నడిగితిని. ఆవైద్యాలయము నీదే యని వారు చెప్పిరి. అచ్చట నుటిరెుక భయంకర దుఃఖవార్త గూడ నా చెవులఁ బడినది. అయ్యో! మన ప్రేమాధారుఁ డగు పాంచకడీ హత్యగావింపఁబడెను! ఎంత దారుణ వార్త! ఎంతటి విపరీత సంఘటనము! అయ్యో!" అని యేడువఁ దొడంగెను.

దానే — చిన్నన్నయ్యా! మాటాడవలదు! ఊరకుండుము! అమ్మ, పెద్దవదినె, పెద్దన్నయ్య యందఱు నిచ్చటనే యున్నారు. ఈ దారుణవార్త నొక్కసారిగా నందఱు నాలకించి దుఃఖపరితప్తులై యేమగుదురో చెప్పఁజాలను. విశేషించి తమ్ముఁ డమ్మకుఁ బ్రియ

మైన యొడిలోనిబిడ్డ! అందువలన నీభీషణవార్త శ్రవణమున నాకస్మికముగాబడిన నన్ను యేమైపోవునో!

క్షితీ — ఏమిరే! కుటుంబము వారందఱు నిక్కడ కేలవచ్చితిరి?

దానే — ఈమందిరాధికారి కామపురపు జమీందారుఁడు రామప్రాణ బాబు నాకుఁ బినమామగా రగుదురు. ఇక్కడ కందఱమును వచ్చుట కనేక కారణము లున్నవి. తరువాత నన్నియును వినఁగలవు. లోపలికి రమ్ము! నేనిక్కడ నున్నట్లు నీవు నా బసలోనే తెలిసికొంటి వనుకొని యెదను.

క్షితీ — ఔను. నేను మొట్టమొదట నిన్న నీ బసకుఁ బోయితిని — మరల నీ యుదయము పోయితిని. అచ్చటికాంపౌండరు నీవు కామపురపు రామప్రాణబాబుగారింటికిఁ జికిత్సకొఱకుఁ బోయితి వనియు, నింకను రాలే దనియుఁ జెప్పెను. ఇంకను నెట్టి దుస్సంఘటనలు కలుగునో యని నేనిటకుఁ బరుగెత్తుకొని వచ్చితిని.

దానే — చిన్నన్నా! నీవెప్పుడైన నోఢ్రదేశమునకుఁ బోయితివా?

క్షితీ — కేవలము నోఢ్రదేశ మననేమి? భారతదేశ మంతయుఁ జాలవఱకు సంచారము చేసితిని.

దానే — ఆ దేశమునం దొకపల్లెటూరి పొలములో నెవరో దొరగా రొకప్పుడు సైకిలుమీఁది నుండి పడి పోయిరఁట! ఆ సంగతి నీకేమైనఁ దెలియునా?

క్షితీ — తెలియ కేమి? అప్పు డాయనను నేనే లేవనెత్తి గాయము పైఁ గట్టు కట్టితిని. తరువాత నాతని నాపల్లెకుఁ దీసికొని పోయితిని. అట నాతని కుపచారములు చేయుచు నారాత్రి యిరువురము నందే యుంటిమి. తెల్లవారజామున నేనే యాయనను బూరీకిఁ బంపించితిని.

దానే — అలాగా? పాప మాదొరగారు మరణించెనఁట!

క్షితీ — అయ్యో! ఆయన చాల మంచివాఁడు. మరణించెనా? నా

దురదృష్టము! ఆతఁడు నా దీనావస్థం గాంచి విని నన్నుఁ గలకత్తాకు రమ్మనెను. ఏదైన నాకొకయుద్యోగ మిప్పించు నని యనుకొంటిని. కాని కొంతకాలము తీర్థయాత్రలు గావించిన నించుక శాంతి గలుగు ననియుఁ, దరువాతఁ గలకత్తాకుఁ బోయి యాతని దర్శింపవచ్చు ననియుఁ దలంచితిని. అట్లే నేను కలకత్తా వచ్చునప్పటికి నీ బననంగతి తెలియవచ్చినది. దొరగారిని కలిసికొనుట కవకాశము గలిగినదే కాదు. ఇఁకఁ గలిసికొనుట కవ రున్నారు? కాని దానేశా! ఈ యోధ్రదేశపు సంగతి నీ కెట్లు తెలిసినది? నీవా దొరగారితో మాటాడితివా? మాటలవరుసను నా ప్రస్తావము కూడ వచ్చినదా యేమి?

దానే — లేదు. ఆతఁడు తన మరణశాసనమునందు నీ కిరువదివేల రూపాయల నిచ్చునట్లు వ్రాసి యున్నాఁడు. ఈసంగతి నేనిప్పుడే పత్రిక యందుఁ జదివితిని. అందు నీపేరును, నప్పుడు జరగిన యుపకారమును కూడ వ్రాయఁబడియుండెను.

క్షితీ — ధన్యహృదయుఁడు! ఈ సామాన్యవ్యక్తిని, అప్పుడు చేసిన సామాన్యోపకారమును మరణకాలమువఱకును స్మృతియం దుంచుకొన్నాఁడు! ఎంత యుత్తముఁడు!

దానే — రమ్ము! లోనికి రమ్ము! అక్కడఁ బెద్దన్నయ్య, విష్ణునాన్నగారు మొదలగువా రందఱును గూర్చుండి యున్నారు. వారిని దర్శింపుము! అమ్మ కగపడుము. ఆమె నీకొఱకుఁ దల్లడిల్లిపోవుచున్నది. తరువాత భోజనము చేసి నీవును నేనును గలకత్తాకుఁ బోవుదము! పోయి నీకు రావలసినసొమ్ము రాఁబట్టుకొనుటకుఁ బ్రయత్నించి తీసికొని వత్తము.

క్షితీశుఁడు దానేశుని వెనుకనే దర్శనగృహమునకుఁ బోవఁ దొడంగెను. ద్వారము నొద్ద చేరినంతనే దానేశుఁడు బొంగురుపోయిన కంఠస్వరముతో "పెద్దన్నయ్యా! చిన్నన్నయ్య వచ్చినాఁడు!" అని

కేక వైచెను "క్షితీశుఁడా!" అని యతీశచంద్రుఁ డొక్కఁడుయెదుటన లేచి వచ్చెను. క్షితీశుఁ డాతనికి సాష్టాంగప్రణామము గావించెను. ఉభయులును బరస్పరప్రేమాలింగనములఁ గావించుకొని కన్నీరు విడిచిరి. అప్పు డాస్థల మంతయు నానందోచ్ఛ్వసిత మయ్యెను. రామప్రాణబాబును, విష్ణుసర్కారును బరమానంద భరితులైరి. తరువాత క్షితీశుఁడు మందిరమునఁ బ్రవేశించి మాతృచరణవందనము గావించెను. అప్పుడు రుద్ధాశ్రుజలములచే రమాదేవికి దృష్టిరోధ మయ్యెను. చిరసంచిత మగు దుఃఖజలప్రవాహ మొక్కసారిగాఁ బొంగి పొరలివచ్చి యామెకన్నులను నింపివైచెను. తుద కామె క్షితీశుని మస్తకమునఁ జేతులతో దువ్వుచు నాశీర్వాదము చేసెను.

రామప్రాణబా బెంతటి విచక్షణుఁడో, యెంతటిసద్వివేచకుఁడో యాతని గృహిణికూడ నట్టిదియే. ఇంతటి దీర్ఘ వియోగానంతరమున దంపతుల కొకసారి కలిసికొనవలయు నను నభిలాష విశేషించి యుండు ననియు, తన యిల్లు పరాయి దగుటచే వారికట్టి యవకాశము, స్వేచ్ఛ కలుగదని వారు శంకింతు రనియు నామె గ్రహించెను. వెంటనే క్షితీశుని లోనికిఁ దీసికొని రమ్మని వారిదాసి నిస్తారిణినే పంపించెను. దాసి క్షితీశుని గాంచి "మీరొకసారి లోనికి రావలయును!" అని పిలిచెను.

క్షితీ — నన్నే పిలుచుచున్నావా ? — నీవు పొరపాటుపడితివేమో!

దాసి — నేను పెద్దమనుష్యులయింటి దాసిని — పొరపాటుపడు నిమిషము నా కెప్పుడును తటస్థింపలేదు ! మీరే రావలయును. మిమ్ములనే పిలుచుచున్నారు.

క్షితీశుఁడు లోపలఁ బ్రవేశించెను. పిచ్చిదానివలె శివమోహిని పరుగెత్తుకొని వచ్చి యాతని చరణతలమునఁ బడిపోయెను. ఆమె యాతని పాదములు పట్టుకొని యేడ్చుచుఁ గంపితకంఠముతో "నన్ను మీరు దయ యుంచి క్షమించెదరా ?" అనియెను.

క్షితి — శివూ ! నీవా ? నన్ను నీవు క్షమింపఁ గోరుచున్నావా ? మీ యన్నగారు భాగ్యవంతుఁడు ! నేను దరిద్రుఁడను. నా చెంతకు వచ్చుట మీవంటివారికి లోకువ — అనవ్యాయము — అవమానము —

శివ — నే నాఁడుదానను. బుద్ధి లేనిదానను. ఇట్టి సేవ ముందుగా నింతవఱకు వచ్చు నని గ్రహింపలేకపోయితిని. స్వామిచరణచ్ఛాయ యందే సతీమణి సకలసుఖములు నాశ్రయించి యున్న వనియు, స్వామి యనుగ్రహావీక్షణము నందే సతీమణి యిహపరకష్టసుఖము లాధారపడి యుండు ననియు నేను మొట్టమొదట దెలిసికొనలేక పోయితిని. నేను మీ యాశ్రితురాలను ; సేవకురాలను ; బుద్ధి లేనిదానన గు నన్ను మీరు క్షమింపవలయును. " క్షమించితిని శివూ !" అని మీరు పూర్వ స్వాభావికం బగుప్రేమమయ కంఠస్వరముతో ననుగ్రహింపవలయును.

క్షితి — శివూ ! నీకీమాట లన్నియు నెవరు పాఠము చేయించిరి ?

శివ — కాదు స్వామీ ! ఇవి కేవలము ముఖస్థము లైనమాటలు కావు ! ఇవి యన్నియును నా ప్రాణాంతరమునందలి వచనములు ! ఇప్పటికి నాకు మీవియోగ మన నెట్టిదుస్సహా మైనదో తెలిసినది ! అత్తవారియి ల్లనిన నెంతటి మాహాత్మ్యము గలదియో తెలిసినది ! అందు చేతనే నేనిప్పుడు పుట్టినిల్లు విడిచి మనయింటికే వచ్చి యుంటిని. అట్టి సత్కర్మఫలమువలననే నా కిప్పుడు మీ సాక్షాత్కారము లభించినది !

క్షితి — కాని నేనుమాత్రము మునుపటి దరిద్రుఁడనే !

శివ — మీరు నారాజరాజేశ్వరులు ! ఒక్కచీర చించుకొని మన మిరువురమును ధరింతము ! ఒక్కపూట వండుకొని మనము మనవారందఱితోడను గలసి భుజింతము ! అదియే మనకు సుఖము ! అదియే మనకు గౌరవము ! అత్తవారిల్లును, ఆత్మేశ్వరుడు మాత్రమే సుదతికి సుఖగౌరవస్థానములు ! ప్రేమానురాగ నిధానములు ! పుణ్యపవిత్ర తీర్థక్షేత్రములు ! !

అప్పుడు క్షితీశచంద్రుని చిరవియోగ విచారక్లేశము లన్నియు నొక్కసారిగా హృదయమునఁ బొంగిపొరలుటచే నాతఁ డిక సహింపఁ జాలక శివమోహినిని గౌఁగిలించుకొని గులాబిపూవులవంటి యామె గండభాగములందు సతీపతులసమ్మేళన సూచకచిహ్నములను దఱచుగ ముద్రించివైచెను.

౨౪

క్షితీశదానేశులు నాఁటి మధ్యాహ్నపు బండిమీఁదఁ గలకత్తాకుఁ బోయి ప్రతికాకార్యాలయమును జేరి యచ్చటివారిని గలిసికొనిరి. అప్పుడు దానేశుఁడు వారికి క్షితీశుని పరిచయము నొసఁగించెను. పత్రికాధికారి వారిని "ఎటర్నీ"యొద్దకుఁ బంపించెను. దొరగారి ధనమంతయును నాతనియొద్ద నుండెను. వారచటికిఁ బోయి తమ పరిచయము దెలిపికొని, కలకత్తాలోని యొక పెద్దమనుష్యునిచేఁ గూడ రుజువు చేయించి యిరువదివేల రూపాయలు నాతనియొద్దనుండి దీసికొనిరి. వైద్యాలయ మెట్లున్నదో చూడవలె నని దానేశుఁ డనుకొనెను. కాని యక్కడకుఁ బోయినచోఁ దనయన్న యెదుటనుండగనే యా నిర్భాగ్యురాలు వచ్చి యేమేమిదుర్భాష లాడునో యని శంకించెను. ఆ మరునాఁడు తానే యొంటిగా వచ్చి చూడవలె నని నిశ్చయించుకొనెను.

ఆ సాయంకాలపు బండిమీఁదనే యన్నదమ్ము లిరువురు బయలు దేఱి యథాసమయమునకుఁ గామపురము చేరుకొనిరి. వారు బండిదిగునప్పటి కాకాశము మేఘాచ్ఛన్నమై యుండెను. వారు వచ్చుటకై రామప్రాణబాబు రెండుగుఱ్ఱములను స్టేషనునకుఁ బంపియుండెను. వారా యశ్వముల నధిరోహించి వాయువేగముతో నింటికి వచ్చుచుండిరి. కాని వర్షమునకు ముందుగనే వా రిల్లు చేరఁజాలకపోయిరి. గ్రామమధ్యమునఁ బ్రవేశించు నప్పటికే వర్షారంభమయ్యెను. ఆ వర్షములోనే

యించుక కదలి దేవాలయము నందు వారు తలదాచుకొని యుండిరి. క్రమముగా నురుములు, మెఱపులు నధికమై కుంభవృష్టి గురియ నారంభించెను.

చాల సేపటికి వాన వెలిసి ప్రకృతి సుస్థిరమూర్తిని వహించి యుండెను. కాని మబ్బులింకను బూర్తిగా విడిపోలేదు. కొంచెము కొంచెముగా జినుకులు పడుచుండెను. నడుమ నడుమ మెఱపులుకూడ మెఱయు చుండెను. ఆ యున్నదమ్ము లిరువురు నింకను దేవాలయము నందే యుండి ప్రసంగవశమునఁ బాంచకడీ మరణముం గూర్చి చెప్పుకొనుచు విచారించుచుండిరి.

ఆకస్మికముగా వెలుపలనుండి "ఈ దేవగృహమునం దెవరున్నారు? అయ్యా! కొంచెము తలుపు తెఱువుఁడు! నేను చాలగాఁ దడిసిపోయి బాధపడుచున్నాను!". అను కేకలు వినవచ్చెను. క్షితీశుఁ డా కేకలు విని విస్మయ చకిత నయనములతో దానేశునిం గాంచుచు చంచల గళ స్వరముతో "దానేశా! దానేశా! అది మన పాంచకడీ కంఠమువలె లేదా?" అనియెను. దానేశుఁ డాత్రముతో లేచి పోయి తలుపు తెఱ చెను. దేవగృహము నందలి దీపకాంతి వెలుపలికిఁ బ్రసరించెను. ద్వారము నెదుట నభావ్యము, నచింత్యము, నద్భుతము నగుదృశ్యము! భయవిస్మయములతో క్షితీశదానేశు లిరువురును గంపితులై పోయిరి. ఆ ద్వారము నెదుట పాంచకడీ!—ఆతని చంకను జిన్ని శచీశుఁడు! ఇరువురును దడిసి పోయి యుండిరి — ఈ దృశ్యము స్పష్టముగా వారి కగపడెను.

అప్పుడు దానేశుఁడు కంపితకంఠస్వరముతో "పాంచకడీ! మేమిప్పుడు మీ ప్రేతమూర్తులను గాంచుచుంటిమా యేమి? మీరిరువురును పర లోకమునుండి వచ్చి యిట్లు మాకన్నులఁబడి యేల భ్రమింపఁ జేయు చున్నారు?" అని ప్రశ్నించెను. పాంచకడీ పెద్దపెట్టున నవ్వుచు "కాదు దాదా! మీరీగ్రామమునం దున్నట్లువిని కలకత్తానుండి యిక్కడకు

వచ్చితిని. నా చంకనున్న వాఁడు శచి! అంతయుఁ దరువాత జెప్పెదను. మేమిరువురమును వానచేఁ దడిసి పోయితిమి. మీయుత్తరీయము నొక సారి యిండు! శచియొడ లంతయుఁ దుడిచి యాతనికిఁ జుట్టబెట్టెదను." అని చెప్పుచు లోపల ప్రవేశించి శచీశుని క్రిందికి దింపెను. దానేశుఁడు కంపితకరములతో శచీశుని స్పృశించెను. అటనుండి శచీశుఁడు పరుగెత్తు కొని పోయి క్షితీశుని గౌఁగిలించి యొడిలోఁ గూరుచుండెను. బాలుఁడగు శచీశుఁడు దానేశు నంతగా నెఱుంగడు. ఆవచ్చిన యిరువురి శరీరములును రక్త మాంసాస్థి మేదో మస్తిష్క సమన్వితములే యనియు, ఛాయామయము లగు ప్రేతమూర్తులు గారనియు వారు స్పష్టముగా గ్రహింపఁ గలిగిరి.

అప్పుడు దానేశుఁడు "ప్రియుఁడవగు తమ్ముఁడా! పాంచకడీ! నేనేమి కల గనుచుంటినా?" అనియెను.

పాంచ — లేదు దాదా! ఇది కల గాదు. నేను మరణింపలేదు. యూధిక నన్నుఁ జంపింపవలె నని దుస్తంత్రము పన్నినది. రాజాసాహేబు తన వంటవానికి రెండువేల రూపాయల నిచ్చెద నని చెప్పి నన్ను జంపుభార మాతనిపైఁ బెట్టెను. కాని యాతఁడు బ్రాహ్మణుఁడు! హత్యచేయకుండఁ గనే రెండువేలను దీసికొనవలె నని యాతఁడు నిశ్చయించుకొని యర్ధ రాత్రివేళ నేను శయనించుగదిలోఁ బ్రవేశించి, నన్ను లేపి "నీవు కొన్నాళ్ళవఱకు నెటకేని బోయి యుండుము! యూధిక వగనుండి నీకు రక్షణము లేదు" అని చెప్పెను. నేనందు కంగీకరించితిని. నా మూలమున నీకు గూడ నెట్టి యనిష్టము కల్పించునో యనికూడ భయ పడితిని. అప్పుడు నన్నాతఁడా యింటనుండి పంపివైచి యొక మేకను గోసి యారక్తముతో నాపడకను దడిపి యింటయం దంతటను రక్తము చల్లి యా ఛాగ శరీరమును దీసికొని పోయెను.

దానే — ఎంతపని చేసినాఁడు! ఇప్పు డాబ్రాహ్మణుఁ డెక్కడ నున్నాఁడు?

పాంచ — ఆతఁ డా మరునాఁడే రాజాసాహెబునొద్ద సొమ్ము దీసికొని సుఖముగా స్వదేశమునకుఁ బోయినాఁడు.

దానే — సరే. తక్కినవిషయములం గూర్చి తర్వాత మాటాడు కొందము. ఈశచి నెట్లు పడయఁ గలిగితివి? వీని మృతకళేబరమును శ్మశానమునఁ బారవైచి వచ్చినట్లు నేను విని యుంటినే!

పాంచ — ఔను! ఆ సంగతికూడఁ జెప్పెదను. ఆ వంటవాని యాలోచననంగీకరించి నేనారాత్రియే యటనుండిబయలుదేఱి శియాల్దా స్టేషనునకుఁ బోయితిని. ఈ బండిమీఁద నింటికిఁ బోవుదమా యని యాలోచించితిని. అక్కడకుఁ బోయినను శాంతి యుండ దనియుఁ, గొంతకాలము దేశసంచారము గావింపవలయు ననియు భావించితిని. కాని పోవుట యెక్కడకు?—అప్పు డాస్టేషనును విడిచి యిసుకతిప్పలవైపు నకుఁ బోయితిని. అచ్చటనున్న కాలవయొద్దనకే తిరుగుచుంటిని. అప్పు డొక పెద్దమనుష్యునితో నాకుఁ బరిచయ మాయెను. ఆతఁ డాయడవి యొద్దనుండియే పోవలసి యుండెను. ఆతఁడు పడవను గుదుర్చు కొనుటకుఁ బ్రయత్నించుచుండెను. నేను గూడ నాతనితో వచ్చెద నని చెప్పితిని. అందు కాతఁడు నంగీకరించెను. ఒకపడవ మాటాడుకొని యిరువురము దాని నధిరోహించితిమి. పడవ యరణ్యాభిముఖముగాఁ దరలి పోవుచుండెను.

సంగ్రామపురమును గూర్చి మీరు వినియున్నారా? అచ్చట యశోహరప్రభు వగు ప్రతాపాదిత్యునకును, ఢిల్లీచక్రవర్తి సేనలకును పూర్వము ఘోరయుద్ధము జరగినది! అప్పుడు ప్రతాపాదిత్యునికే విజ యము లభించెను. మాపడవ యాపురమును విడిచి పయన మగు చున్ననాఁటి రాత్రియే ఝంఝామారుతముతో గొప్పవర్షము కురియఁ దొడంగెను. ఆ దుర్యోగమునందు మాపడవ నదిలో మునిఁగిపోయి నది. ఆ పెద్దమనుష్యుఁడును, బడవవాండ్రు నప్పు డెక్కడకుఁ గొట్టుకొని

పోయెనో తెలియదు. నేనుమాత్రము మిందుకొనుచు నెట్లో యీఁదుచుంటి
నని. ఉగ్రరేకళ యంతయును భయంకరమహారణ్యము! క్రూర సింహములు
మొదలగు జంతువులు గుంపులుగా నన్నులు వినవచ్చుచుండెను. అప్పుడు నేను నీవి
శాఖ వదలుకొని యొక పొదవిలోఁ బడి పోవుచుంటిని. అనేకావమునకు
దెంచుక వెలుఁగు నాకగపడియెను. అచ్చట నెవ్వరైన మనుష్యులు
కూడ నుండవచ్చు నని నా కాశ కలిగెను. ఆ యుత్తరక్షణమునందే
యొకసుంటానాదము వినఁబడెను. నేనించుక ధైర్యము తెచ్చుకొని
యా వెలుఁగున్నవైపునకు లక్ష్య ముంచుకొని పోయి యచ్చోటు చేరితిని.
అచ్చట నొకదేవమందిర మగపడియెను. మందిరద్వారము తెఱచియే
యుండెను. ఆ వెలుగునఁజూడఁగా లోపలఁ గాళీవిగ్రహము నాకంటఁ
బడెను. ఆ తేజోమయ దివ్యమూర్తియెదుటఁ బద్మాసనస్థుఁడై యొక
సన్యాసి యాదేవిని బూజించుచుండెను. అగరుధూపములయు, కర్పూర
దీపములయు, పరిమళములు దిగంతవ్యాప్తము లగుచుండెను. నేనును
లోపలికిఁ బోయి భక్తిపులకితగాత్రుఁడనై మాతృచరణముల సన్నిధిని
బ్రణామము గావించితిని.

దానే — మనళచీశుఁ డేవిధముగా, నెచ్చట దొరకెనో యావిషయ
మింకను జెప్పితివికావు.

పాంచ — ఆవిషయమే చెప్పుచున్నాను. చాలసేపటికి కానన్యాసి
ధ్యానమును విడిచి ప్రకృతిస్థుఁడయ్యెను. నేను తడిబట్టలతోఁ బ్రక్కగాఁ
గూర్చుండి యుంటిని. ఆతఁడు నావంకఁ జూచి నాపరిచయము
నెఱుంగఁ గోరెను. నేను నాచరిత్ర మంతయుఁ దెలిపితిని. ఆ మందిర
పార్శ్వమునం దింకొక గృహమున్నది. సన్యాసి పిలిచినంతనే యా
యింటినుండి యొక మనుష్యుఁడు వచ్చెను. సన్యాసి యాతనిచేఁ బొడి
బట్టలను దెప్పించి నా కిప్పించెను. నే నార్ద్రవసనములను ద్యజించి, వానిని
గట్టుకొని సన్యాసి యనుగ్రహించిన కాళీప్రసాదమును భుజించితిని.

తరువాత నచ్చటనే నిద్రించి యారాత్రి గడపితిని. మఱునాఁ డుదయ మున లేచి సన్న్యాసియొద్ద సెలవుగైకొని పోవలయు నని శ్మశానముకడకుఁ బోయితిని. ఆతనిసమీపమునందే నాశచీశుఁడు !! చూచి నాగుండె గుభిల్లు మనియెను. 'ఈతఁడు నాశచీశుఁడు' యని ప్రశ్నింపఁదలఁచితిని గాని యట్లు ప్రశ్నింపకముందే శచీశుఁడు "చిన్నానాన్నా !" అని పిలుచుచు నొక్క యుదుటున వచ్చి, నా మెడఁ గౌఁగిలించుకొని "ఇంటికి బోవుదము పద!" అని ప్రేమగద్గదస్వరమున పలుకయు నేను నారంభించెను.

ఇది యెంతటి విస్మయకర సంఘటనమో చెప్పవలయునా ? ఆ బిడ్డ మృతకళేబరమును నేనే నాచేతులతో శ్మశానమునం దుంచివచ్చితిని. ఆ బిడ్డయే బ్రదికి వచ్చి "చిన్నానాన్నా ! ఇంటికిఁ బోవుదము పద !" యని నన్నుఁ గౌఁగిలించుకొని యేడువఁదొడంగెను ! అతిదూర మగు విజనారణ్యమునందు — కాళీమందిరమునందు — ఒకసన్న్యాసిప్రక్కను — ఎట్లు వచ్చి శచీశుఁడు నాకంటఁబడియెను !

నేను సన్న్యాసి పాదములపైఁ బడి విస్మయ గద్గద కంఠముతో నీ యద్భుత సంఘటనముం గూర్చి ప్రశ్నించితిని. సన్న్యాసినవ్వుచు "తల్లి మహాకాళి యిచ్ఛామయి ! ఆదేవి యెట్టిసంకల్పములతో నెట్టి యద్భుత కృత్యములను గావించునో యెవ్వరు నెఱుంగఁజాలరు. మీయన్నబిడ్డ యగు నీతని మీరు శ్మశానమునఁ బెట్టి పోయినప్పుడు నేనా శ్మశానము నం దుంటిని. నేను దేశసంచారము చేసి యానాటికి మీగ్రామ సమీ పమును జేరి యారాత్రి నేనచ్చట నమావాస్యారాధనము గావించు చుంటిని. అప్పుడు నాకొక శవదేహము కావలసివచ్చెను. వర్షముమూల మున మీరు వెడలిపోయినప్పుడు నేనీ బిడ్డకళేబరమును దీసికొని పోయి తిని. ఎత్తి చూచునప్పటి కింకను నీని శరీరమునం దపాన వాయు సంచాలన మగుచునే యుండెను. ప్రాణవాయువు మాత్రము పోయి యుండెను. కాని, త్రాడుగట్టి యెగురవైచిన డేగను త్రాడుతో నెట్లు

బ్రదింపవచ్చునో యట్లే యపానవాయు ప్రకోపమ్ముచే నెగసిపోయిన ప్రాణవాయువును నాకర్షించవచ్చును. సర్పవిషముచే నీతనిప్రాణములు పోయినవి. నాకు సర్పవిషచికిత్స తెలియును. దానికిఁ దగిన మందు నాకు నహిమాలయమున లభించును. దానిం గైకొని చికిత్స చేసితిని. పిల్లవానికి బ్రాణము వచ్చెను. అప్పుడు నేను మీ యూరువచ్చి మీసంగతి తెలిసికొని మీబిడ్డను మీ కిచ్చివేయవలె నని యనుకొంటిని. కాని, మీరు వీనిని జచ్చినట్లుగానే భావించి వీనితోడి సంబంధమును త్యజించి కొనియే పోయితిరి. అందుచే నీబాలుని మీకియ్యకున్నచో నాకు దోషము లేదుగదా యని మరల తర్కించుకొంటిని. ఇంతేగాదు. నాకొకపిల్లవాఁడు కావలసియుండెను. నేను మాతృదేవీ సేవకుఁడను. నాయనంతరమున నింకొక సేవకుఁడు గావలసిన యావశ్యకత యున్నది. అందుచే నీ పిల్లవానిని బెంచి, పెద్దవానిని జేసి యుక్తకాలమునఁ మంత్రదీక్షితుని జేసి, నా తరువాత వీనినే కాళీసేవకునిగా నియోగించి శరీరత్యాగము చేయవలె నని నిశ్చయించుకొని వీనిని నా వెంట దీసికొని వచ్చి పెంచుచుంటిని” అని చెప్పెను.

నేను మరల నాతని పాదములపైఁ బడి పొరలుచు “ప్రభూ! మీరీ బిడ్డను బ్రదికించితిరి. ఈతని ప్రయోజనముకొఱకు నేను నా జీవితమును మీకు సమర్పించుకొందును. వీని నెట్లయిన మాయింటికి గొనిపోవుట కనుమతి దయచేయఁగోరెదను. ఈబిడ్డ మాకుటుంబ సర్వస్వమై యున్నాఁడు!” అని ప్రార్థించితిని. సన్యాసి యశాంతదృష్టులతో హాసించుచు “ఔరా! మాయామోహపు లగుమానవు లెంతటి భ్రాంతులు! ఎవ్వరి కెవ్వరున్నారు? ఈతఁడు మరణించెను. ఎవ్వరును వీనిని బ్రదికింపఁ జాలరుగదా! మరలఁ బ్రతికినాఁడు! మీయదృష్టము వలనఁ గాని, యత్నమువలనఁ గాని బ్రదుకలేదుగదా! ఇట్టిస్థితిలో నీకు మమకార మెందుకు? ఈ యజ్ఞాన మెందుకు!” అనియెను. నేను నిరుత్తరుఁడ నై

పోయితిని. అప్పుడా సన్న్యాసి "సరే! నీవు నీ బిడ్డను దీసికొని పొమ్ము నేనును బోయెదను" అనియెను.

నేను — ప్రభూ! ఎచ్చటికిఁ బోయెదరు?

సన్న్యా — ఎచ్చటికా! పరలోకమునకు! నేనీ రాత్రియే యీమానవ శరీరమును త్యజించి వైచెదను. నాకీజన్మమునఁ బరమానందము నిండిపోయినది. నేనీబిడ్డ సంతనఱకును బెంచితిని. కావున వీనికిఁ గొంత స్వామిత్వమును దలఁచితిని.

నేను — ఈబిడ్డ మీదాసుఁడు! మీ యిచ్ఛానుసారము చేయ వచ్చును. కాని నాకుఁ జాల విచారముగా నున్నది. మీ శరీరత్యాగ విషయమును విని నాగుండెలు తల్లడిల్లి పోవుచున్నవి. నా ప్రాణములు సంచలించి పోవుచున్నవి. మీ చరణయుగళము నాశ్రయించి మీకటాక్షమువలనఁ దాంత్రికయోగోపదేశముం గాంచవలయు నని నే నభిలషించుచున్నాను.

సన్న్యా — సరే! నేను నిన్నిప్పుడే దీక్షితునిగాఁ జేసెదను. ఈ దేవీ సేవ యంతయు నీమీఁదనే యుంచి పోయెదను. ఈ దేవియు దేశము కూడ నదియే యని తోఁచుచున్నది. అందుచేతనే తలఁపని తలంపుగా నీ విచటికి యుక్తసమయమునకు వచ్చి యుంటివి.

నేను — మీయాజ్ఞవలన నా దేహ మంతయు నానందపులకిత మగుచున్నది. కాని నేనిప్పు డొకటి రెండుమాటలు మనవి చేయుదును.

సన్న్యా — చెప్పుము!

నేను — మొదటిమాట — మీమాటలనుబట్టి చూడఁగా మృత్యువు మీయిష్టానుసారము వర్తించుచున్నట్లు బోధ యగుచున్నది. కావున మీరింకను గొన్నిదినములు దేహత్యాగము చేయకుండ నుండఁ గూడదా?

సన్న్యా — మృత్యువు నాయధీనమునందు లేదు. అరిష్ట సూచనలను

బట్టి నా కిప్పుడు మృత్యువు సమీపించెనని తెలిసికొంటిని. *అరిష్టదర్శనము వలన నా కిప్పుడు మరణము సమీపించెనని తెలిసికొనఁ గలిగితిని. కాని మఱికొన్ని కాలమునకు నాయాత్మ పితృయానపథమునఁ బోకుండ దేవయానఁ పథమునుఁ బోవుటకై యోగావలంబనము గావింపవలయును. కావున నేను నాయింకాలమునకు పిదవాత యోగావలంబనము గావింతును. తెలిసినదా? ఇఁక నీవు చెప్పఁ దలఁచిన రెండవమాట యేమి ?

నేను — నేను మీయొద్ద దీక్షితుఁడనై మూవలెనే నమాత్మచరణసేవ గావించుచుండెదను. ఇదియే నాజీవితమునకు సార్థకసాధన! కాని ప్రభూ! మీవలె నా కెట్టియైశ్వర్యమును లేదు. అట్టి నేనీ నిర్జనమహారణ్యమునం దుండుటకవకాశ మెట్లుండును ?

సన్న్యా — ఇప్పు డీయిచ్ఛామయి యగు దేవి లోకాంతరమునకుఁ బ్రవే శింపఁ దలఁచి యున్నట్లు నాకు బోధ యగుచున్నది. నీవీమూర్తిని దీసి కొనిపోయి మీయింటనే ప్రతిష్ఠించుకొనుము ! రమ్ము ! నేనీ శచీశున కీయఁదలఁచిన ధనమును, విశ్వమాత యగునీ దేవిధనమును జూపించె దను రమ్ము ! —

అని యాతఁడు నన్ను వెంటఁ బెట్టుకొని యతిసాంద్ర మగు మహా రణ్యమధ్యమునఁ బ్రవేశించెను. అచ్చట నొకపురాతన వృక్షమూలమునఁ ద్రవ్వి చూపించెను. అందేడు బిందె లున్నవి ! వానిఁ జూపి యా సన్న్యాసి “ ఇం దైదుబిందె లీదేవివి ! తక్కినవి రెండును నావి. వానిని శచీశున కిమ్ము ! తక్కినవైదింటిని నీవు తీసికొనిపోయి దేవీసేవ కువయో

---

*మరణమునకుఁ బూర్వమందే కొంచెము కొంచెముగ స్వాభావిక వైపరీత్యములు కాన నగుచుండును. వానితోఁ గూడ వివిధశారీరిక మానసిక వికారములు. మార్పు నందుచుండును. ఆ వికారములును, ఆ మరణ లక్షణములు నందఱును గ్రహింపలేరు. కాని సాధకు లగువారు, యోగు లగువారును మాత్రమే వాని నెఱుంగుదురు. అట్టి వికారములును, అట్టి మరణలక్షణములును, తంత్ర శాస్త్రపరిభాషను బట్టి “అరిష్ట ములు” అను నామమున వ్యవహృతము లగుచుండును.

గింపుము " అని చెప్పెను. తరవాత వాని నెప్పటివలె మూసివైచి నగరల దేవీమందిరసన్నిధానమున కిరువురమును వచ్చితిమి. అంత సన్న్యాసి నాచే స్నానము చేయించి మాతృచరణసన్నిధానమున నూర్ధ్వుండఁ జేసి నాకుఁ బూర్ణాభిషిక్తదీక్షాప్రదానము గావించెను. అప్పుడు నేను నవజీవన లాభము గాంచఁగలిగితిని.

తరువాత మాతృపూజను ముగించి నా పేరు, నా తండ్రిపేరు, నా యూరు, మున్నగువిషయముల నాయన కెఱిఁగించితిని. పిమ్మట సన్న్యాసి యెక్కడకుఁ బోయెనో కాని సాయంకాలమునకు ముందే తిరిగి వచ్చి యొకరిజిస్టరీదానపత్రమును నా చేతి కందించెను. అందు దేవకిని, దేవీధనమును నాయధీనము గావించినట్లు లిఖింపఁబడి యుండెను. సాయంకాలమునకుఁ దరువాత దేవికిఁ గర్పూరహారతి నిచ్చి, సంధ్యాభోగమును స్వహస్తములతోనే దేవికి నివేదించి నా పరమగురువగు — దేవీసేవకుఁ డగుసన్న్యాసి పద్మాసనాసీనుఁడై యోగము నవలంబించి యుండెను. రాత్రి రెండుజాములవేళ నాతని పవిత్రాత్మ యా భౌతిక దేహమును త్యజించి మాతృధామమును జేరుకొనియెను. మఱునాఁటి యుదయముననే నేనాయనపావనదేహమునకు సత్కారముగావించితిని. పిమ్మట శచీశుని, కాళీమూర్తిని, ధనమును నింటికిఁ దీసికొనిపోవుట యెట్లని యాలోచించి, తుదకు పోలీసువారిసాహాయ్యమును బడసి, యా ధనము నంతను వారికొప్పగించి నేను శచీశు నెత్తికొని కలకత్తాకుఁ బోయితిని. అచ్చట నీతో నాలోచించి యాధనము దీసికొనిపోవుటకుఁ దగిన యేర్పాటు చేయింపవలయు ననుకొంటిని. ఇదికాక యచ్చటఁ బడవ కూడ దొరకినది కాదు. కలకత్తాయందున్న నౌకపడవ మాటాడుకొని యున్నటిని దీసికొనిపోవచ్చు ననికూడఁ దలంచితిని. కలకత్తాలో మన యింటికిఁ బోయినప్పుడు నీవు శ్యామపురపుజమీందారగు రామప్రాణ బాబుగారి గృహమునకుఁ జికిత్స చేయుటకై పోయితి వని తెలిసినది.

యూధిక యూయిల్లు విడిచి తనతల్లియింటికిఁ బోయెనఁట ! పోలీసులు రాజాసాహేబు ననేకవిధముల నిర్బంధించుచుండిరి. ఒకపెద్దమనుష్యుఁడు నామూలమునఁ గష్టపడుటను సహింపఁజాలక నేనుపోలీసుకచేరీకిఁ బోయి, నేను మరణింపలేదని యెల్లవృత్తాంతమును వారికి నివేదించితిని. ఖూనీదే యసత్యమైనప్పుడిఁక రాజాసాహేబునకు భయ మేమున్నది. అంతయు మీతోఁ మనవిచేసితినిగదా ! అనంతరకర్తవ్యము మేమిగాని మీరే యేర్పాటు చేయవలయును. చిన్నన్నయ్యా ! మీరెప్పుడిచ్చటికి వచ్చితిరి ?

క్షితీ — నేనీప్రాతఃకాలముననే యిటకు వచ్చితిని. ఆ సన్యాసిగుప్తధనమును పోలీసులకుఁ జూపించియే వచ్చితివా !

పాంచ — లేదు.

క్షితీ — కేవలము నేనే కాదు. అమ్మ, పెద్దన్నయ్య, పెద్దవదినె, చిన్నవదినె, మీ చిన్నవదినె, మామగారలు - అందఱు నిచ్చటనే యున్నారు.

పాంచ — ఎందుచేత ?

క్షితీశుఁ డన్నిసంగతులును దెలియఁజేయుచుఁ దనకు దొరగారివలన లభించిన యిరువదివేలరూపాయల సహాయమునుగూర్చికూడఁ దెలిపెను. అంతయు విని పాంచకడీ యానందముతో "జగన్మాత విశ్వమునందలి జీవలోకము నంతను నేవిధముగ నాడించి పరిభ్రమింపఁజేయుచుండునో యెంత యాలోచించినను గ్రహింపఁజాలము. వెన్నెలవెలుఁగు కానవచ్చుచున్నది. వాన వెలిసినది. రంగు పోవుదము. పుత్రశోకతప్తు లగుతల్లిదండ్రులయొడిలో నీశచీశు నెప్పుడు చేర్తునా యని కుతూహలపడు

యచ్చట వారికుటుంబమువా రందఱు నొకటిసమావేశమునకు సచ్ఛ్వాసితులై పోయిరో లిఖింపశక్యముకాదు. స్పష్టముగా బ్రదర్శించుట కశక్యము కాలను! ఎట్టిమాటలు నప్పటియానందమును బ్రదర్శింపఁజాలవు. ఆ యానందమును మా పాఠకు లెవ్వరికి వారే భావించుకొని, సహృదయుల చేతనే గ్రహింపవలయును.

రామప్రాణబాబు గారాశ్రితులె గెంటుపడకుండ నేర్పాటు గావించెను. యతీశుఁడు క్షితీశున్ని, పాంచకడీని వెంటఁబెట్టుకొని పోయి, ఆ మహా రణ్యమును బ్రవేశించి యందలి కాళీమూర్తిని, ధనరత్నములను దమ యింటికిఁ దీసికొని రావలెనని యాపడవల నధిరోహించి బయలుదేరెను. పోవునప్పుడు శచీశుఁడు పాంచకడీతోఁ దానును వచ్చెద నని పట్టు పట్టెను. అప్పు డాతనితల్లి, గౌరాంగి, పాంచకడీను ద్దేశించి "బాబూ! వీనిని నీవే తీసికొని పొమ్ము! శచి మావాఁడు కాఁడు! నీవాఁడే! మావాఁడనుకొని మమకారముచే మేము వీని నొకసారి పోఁగొట్టు కొంటిమి. నీవే చచ్చినబిడ్డను మరల బ్రదికించి తీసికొని వచ్చితివి. ఇఁక మావాఁడని చెప్పి యెట్టియధర్మమును గల్పించుకొనఁ జాలము. ఈ బిడ్డ మీ యందఱివాఁడును! నావాఁడు మాత్రము కాఁడు. ఇఁక నేనెన్నఁడును నను కొనఁజాలను." అని జాలి పుట్టునట్లు స్వయంకృతాపరాధమును వెల్లడించుచుఁ బశ్చాత్తప్తచిత్తముతో వచియించెను. ఏమైన నేమి-శచీశుఁడు కష్టపడు నని చెప్పి పాంచకడీ యాతని నెట్లో నుఱపించివైచెను. ఇదియంత యును గాంచుచున్న రామప్రాణబాబు ఆనంద పులకితుఁడయ్యెను. రెండు మూఁడుదినము లాతని యింట నీవిధముగా శుభసంయోగ మహోత్స వము చెలంగెను. ఆమహోత్సవమునకు "కులపెద్ద" యగువిష్ణుచంద్ర సర్కారు ప్రధానఋత్విజుఁడై యుండెను.

నాలుగవనాఁడు విష్ణుసర్కారు "ఇఁక మన మందఱము నింటికిఁ బోవచ్చును. ఇక్కడ మనకు గంగాస్నానలాభమును, విచ్ఛిన్నకుటుంబ

శుభయోగమును లభించితివి. అక్కడనుండి యతీశ్వరుని ముస్సోరీవా రీసాలకిఁ బడవమీఁద నింటికిఁ జేరియుందురు. ప్రసాద మింకను నిచ్చుట నాలస్యము జేయుట యుచితము గాదు!" అని చెప్పెను.
ఆమాటలు విని రామప్రాణబాబానందబాష్పపూరితనయనములతో "జగదీశ్వరు ననుగ్రహముచే నీవిధముగా నీకుటుంబమునకు శుభయోగ మగు నని యెవ్వరును స్వప్నమందైన భావించి యుండరు. ఇట్టి యసంభావితసంఘటనము పురుషప్రయత్నముచే సిద్ధించునది గాదు. అంతయును పరమేశ్వరీవిలాసము. అందఱికిని కుటుంబకృత్యము లుండును. అందుచేత మీప్రయాణమునకు నేనిప్పు డెట్టియభ్యంతరమును జెప్పజాలను. కాని యిట్టియానందమును నే నెన్నఁడును నా జీవితమధ్యమున ననుభవించి యుండలేదు!" అనియెను.

పిమ్మట రామప్రాణబాబు రెండుపడవలను సిద్ధము చేయించెను. ప్రాతఃకాలముననే గంగాస్నానమును చేసి యందఱును పెందలకడనె భోజనములు గావించిరి. ప్రయాణసమయమునఁ బరస్పరమును ప్రియసంభాషణములతో సెలవు లందుకొనవలయును గావున గృహిణి యగు రమాదేవి రామప్రాణబాబును, ఆతనిభార్యనుగాంచి "అమ్మా! పాంచకడీ కాళీమూర్తిని దీసికొనివచ్చి మాయింటఁ బ్రతిష్ఠించునని విని యున్నాను. ఎవ్వరిపావనపుణ్యప్రభావముచే మాకుటుంబమున కంతకు నింతటిశుభయోగ మయ్యెనో యట్టిమాపియ్యములగుదంపతులు మీరిరువురును గాళీప్రతిష్ఠగావించుసమయమున మామందిరమును మీచరణములచేఁ బవిత్రముగఁ జేయవలయునని మేమందఱమును, మనఃపూర్వకముగాఁ బ్రార్థించుచున్నాము" అని వేఁడుకొనెను.

రామప్రాణుఁ డందు కంగీకరించెను. శాంతిదేవి తనపినతల్లి పాదములకుఁ బ్రణామము గావించి కన్నీరు పెట్టుకొనెను. పినతల్లియు నామె శిరంబును జుంబించి యాశీర్వాదము గావించెను. జ్ఞానేశుఁడు రామ

బ్రాహ్మణునకు వందన మాచరించెను. అప్పుడు రామప్రాణుఁడు నోటరిజిష్టరీ దస్తావేజును దానేశునిచేతి కందించెను. అప్పుడు దానేశుఁడు "మామ గారూ! ఇది యేమి?" అని ప్రశ్నించెను.

రామ — అల్లునికీయవలసిన యౌతకధనపత్రము! మీ దేశము నందు నేను గోగ్రాసమునకై కొనిన పదునేను గ్రామములు నా జమీందారీకిఁ జేరియున్నవి. వాని వార్షికాదాయము పదునేనువేలరూపాయలుగనే యుండెను. ఆగ్రామములను నీకుఁ గన్యాదానముగా నిచ్చితిని. అదియే యీదానపత్రము!

దానేశుఁడు విస్మయవిహ్వలుఁడై కృతజ్ఞతా సూచకవీక్షణములతో రామప్రాణునివంకఁ జూచుచు నిలువఁబడి యుండెను. అప్పుడు సభలోనుండే యున్న విష్ణుచంద్రశర్మగారు "మీవంటి మహాత్ముల యౌదార్య కలాపములు నిరుపమానములును స్తవనీయములు నైనవి" అని యభి నందించెను. రామప్రాణబాబు నవ్వుచును "ఇందు నాగొప్పతన మే మున్నది? నే నీయీవి దారినిబోవువాని కెవ్వనికైన నిచ్చినచో ఔదార్యమని నట్లు ప్రశంసింపఁ దగినదే— కాని యీతఁడు నా కొమరుఁడు! ఆతఁడు బ్యారిష్టరువని చేయుచు నెలకు నాలుగైదువేలు సంపాదించుచున్నాఁడు. నాకు పలువది వేల యాదాయముగల జమీందారీ యున్నది. అందిరువదియైదువేల యాదాయముగలగ్రామములను నాపుత్రునికొఱకుంచితిని. నాయిరువురు కుమారికలకును జెరియైదువేలరూపాయల యాదాయముగల గ్రామముల నిచ్చితిని. వారితోఁ బాటు శాంతిదేవికిఁగూడ నీగ్రామము లిచ్చితిని. వీనితో నాపుత్రికలు ముగ్గురికిని పదునేనువేలువచ్చు భూసంపత్తి నిచ్చిన ట్లయినది!" అనియెను.

పిమ్మట సందడును సాకారోహణమును గావించిరి. అనుకూలవాయు ప్రావీణ్యమున పడవ వడిగా సాగింపుచుండెను.

శో[illegible] [illegible] భవన మిన్నుముట్టు జ్ఞానంద కోలాహలములచే నూతన శోభ జెందుచుండెను. ఇప్పు డిల్లంతయు బాగుగఁ బరిష్కృతమై, పరిశుభ్రోజ్జ్వల కాంతులచే దేజరిల్లుచుండెను. నలుగురు సోదరులు నేకమనస్కులై గృహకార్యముల నిర్వర్తించు చుండిరి. నలుగురు కోడండ్రు నైకమత్యముతో నెట్టిస్వార్థ పరత్వమును లేక యన్యోన్య సాహాయ్యముతో నింటిపనులఁ దీర్చుకొనుచుండిరి. ఆ దంపతుల ప్రేమవాహిని, యపార శాంతార మధ్యమున నిశ్శబ్దముగఁ బ్రవహించు [illegible] ప్రవహించుచు నామందిరమును బవిత్ర పుణ్యతీర్థముగఁ [illegible] చేయుచుండెను.

[illegible] పాంచకడీకి పెండ్లిసంబంధము లనేకములు తటస్థించు చుండెను. కాని, పెండ్లి చేసికొనుటకు పాంచకడీ యంగీకరించుట లేదు. అతఁడు "విశ్వజనని యగుకాళిక కామినీమూర్తిని బరిత్యజించి మాతృమూర్తితో సాక్షాత్కరించినది. ఇట్టిస్థితిలో వలదుదాదా! నాకు బంధమును గల్పింపవలదు! నేను పూర్ణాభిషిక్తుఁడ నైతిని. తల్లి చరణసేవ గావించుచు నేనుగృతార్థుఁడ నగుదు ననుగ్రహింపుడు! మనశచియే మన వంశోద్ధారకుఁడు!" అనియెను.

సన్యాసి యిచ్చిన రెండు కలశముల ధనముతోడను యతీశుఁడు భూములను గొనుట నారంభించెను. మిగిలిన పంచకలశ స్వర్ణముద్రలును మాతృమూర్తివి! పాంచకడీ యందుఁ గొంత భాగమును వెచ్చించి యొకవిశాల రమణీయ మందిరమును గట్టించెను. ఆమందిరమునకుఁ జేర్చి అతిథిశాల, దరిద్రనిలయము, చికిత్సాలయము, సభాభవనము మున్నగు వానిని గూడఁ గట్టించెను. పాంచకడీ స్వయముగా గైరిక వసనధారియై రుద్రాక్షమాలికలను గళమునఁ దాల్చి, విభూతి పూసి కొని జటాసమన్వితుఁడై పరమయోగిమూర్తిని ధరించి మాతృసేవ

గావించుచుండెను. దేవీపూజాదిక వ్యయమునకై మిగిలిన ధనముతో నొక జమీందారిని గొని దానిని దేవాదాయముగఁ జేసివైచెను. తాను నిరంతర దరిద్ర సేవావ్రత గ్రహణము గావించి పాటు పడుచుండెను. మఱియుఁ దమ విచ్ఛిన్న కుటుంబమునకు లభించిన శుభయోగస్మృతి శాశ్వతమై యుండుట కామందిర ద్వార పార్శ్వమునందు క్షీరశిలాఫలకముపై స్వర్ణాక్షరములతో —

శుభయోగ మిళనమందిరము

అని లిఖింపఁ జేసెను.

ఒక సంవత్సరమునకుఁ దరువాత నామందిరమున మహాసంరంభముతో దేవీపూజా మహోత్సవము లారంభింపఁ బడియెను. ఆ యుత్సవములకు రామప్రాణబాబుకూడ సతీసహితుఁడై వచ్చి యుండెను. రాయ కుటుంబమునకు సంబంధించిన జ్ఞాతిబాంధవు లందఱును, మిత్రు లందఱును గూడ నాహ్వానింపఁ బడి వచ్చియుండిరి. హరి చరణుఁడు అతని తల్లి ఆతని భార్యయును వచ్చిరి!

రామప్రాణబాబు మాతృదేవతోపాసకుఁడు! ఆతఁ డా పూజా విశేషములం గాంచి మోహితుఁడై పోయెను. మందిర మధ్యమునందు నీలమేఘశ్యామలయు, దిగంబరయు, ముక్తకుంతలయు, కరాళవదనయు, విలోలరసనయు, చతుర్బాహు విలసితయు నగు కాళీమూర్తి! ఆజనని సమ్ముఖమునఁ బద్మాసనస్థుఁడగు నవీన సాధకుఁడు పాంచకడీ! పాంచకడీ కేశములు రూక్షములు; జటలు బద్ధములు; వసనములు గైరిక వర్ణములు — ఆతనియొడలి నిండ విభూతిపూత — గళమున రుద్రాక్షమాలికలు — కపాలమున రక్తచందనచర్చ! ఆతని దక్షిణపార్శ్వమునఁ బుష్ప పాత్రయందు రక్తశ్వేత పీతవర్ణ కుసుమములు కుప్పలై యుండెను. వామ పార్శ్వమునఁ బూజాద్రవ్యములును, వానికి సమీపమున సుగంధి

పవిత్ర జల పూర్ణ కలశము నుంచెను. పలుదెసలను ఘృత ప్రదీపములు విరాజిల్లుచుండెను. గుగ్గిలధూపము, అగరుగంధ ధూపమును మందిరము నామోదితముగ జేయుచుండెను. వెలుపల నాట్యమందిరము నందు బ్రాహ్మణపండితులు దేవియజ్ఞము నారంభించి చేయుచుండిరి. కొందఱు హోమములను, గొందఱు పూజలను, గొందఱు జపములను జేయుచుండిరి. కొందఱు కొందఱు ప్రాణాయామ ధ్యానధారణలయందు నియుక్తులై యుండిరి. కొందఱు స్వరలయసంయోగము గావించి చండీ గీతములను గానము చేయుచుండిరి. మందిరప్రాంగణమునఁ గులకాంతల కరతాళధ్వనులును, శంఖారావములును దెసల మాఱుమ్రోగించుచుండెను. సింహద్వారమున వాదకులు వివిధవాద్యములు వాయించుచుండిరి. గాయకులు మలహరిరాగమున మాతృగాథలను బాడుచుండిరి. రామప్రాణబాబు తిరిగితిరిగి వీని నన్నిటిని గాంచి యానందించుచుండెను. అట్లాతఁడు ప్రదక్షిణము చేయుచు నొకచోటఁ గన్నీటితో వక్షము తడిసిపోవుచుండ దేవింగూర్చి గానము చేయుచున్న యొకబ్రాహ్మణుని దర్శించెను. అతఁ డచ్చట సుస్థిరచిత్తముతో నిలిచి శ్రవణపేయమగు నొక గీతము నాద్యోపాంతముగ నానందముతో నాలకించుచుండెను. ఆ బ్రాహ్మణుఁ డిట్లుపాడుచుండెను —

" మేలుకొనుమమ్మ! కాళీ! క ♦ రాళి! జనని
లేచిరావమ్మ! కులకుండ ♦ లిని! భవాని!
ఎంత దుర్బుద్ధియో, రోష ♦ మెంత గలదొ
ఎంత యుత్సేకమో, కాంక్ష ♦ యెంత గలదొ
విజయమదమత్తులగు దైత్య ♦ వీరులెల్లఁ
బాపచింత నీర్ష్యాద్వేష ♦ పరవశులయి

మనుజపశు[illegible] [illegible] హాసిరుల [illegible]
[illegible]చుచున్నారు [illegible] బం [illegible]

మేలుకొనుమమ్మా ! కాళీ ! క రాలి ! జనని !
లేచి రావమ్మా ! కులకుండ లిని ! భవాని !

క్రూరదుష్ట[illegible]సవ వీరసంఘ
[illegible]ణోద్వాస [illegible] [illegible] !
త్రిభువనజనని ! విశ్వధా త్రి ! [illegible] !
చరణానమిత త్రిలోచనా ! శ్యామలాంగి !
ఛిన్నమస్త ! విపర్యస్త చికురదామ !
త్రిపురసుందరి ! లలితాంబ ! దేవ దేవి !
ఖండితోద్దండవినుత [illegible] [illegible] ! విజయ
సమర తాండవామోదిని [illegible] !
మేలుకొను మమ్మ ! కాళీ ! క రాలి ! జనని !
లేచి రావమ్మ ! కులకుండ లిని ! భవాని !"

రామప్రాణుఁ డాగీతము నానందాశ్రువులతో నాలకించి దేవీప్రసాద వితరణమును బరిశీలించుచుండెను. దీనులు, దరిద్రులు మున్నగువా రామందిర ప్రాంతమును నిండి యుండిరి. దరిద్రసేవాగ్రహమునం దన్నపు రాసులు కొండలవోడుగను గూర్పఁబడి యుండెను. జయంతి, గౌరాంగి, శివమోహిని, శాంతి దేవియుఁ బైటచెఱఁగులతో నడుములు బిగించుకొని వంటశాలలో నన్నవ్యంజనాదులు వండి పోయుచుండిరి. [illegible]డు, క్షితీశుఁడు, దానేశుఁడును, మిత్రబాంధవసహితులై యెల్ల వారికిని భోజనములు పెట్టుచుండిరి. ఈ విధముగా దేవీయాగ మహో త్సవము కొన్నాళ్ళవఱకును జరిగెను. కుటుంబసహితముగా దేవీదర్శన మున కేతెంచిన బంధుమిత్రు లందఱును క్రమక్రమముగాఁ దమతమ యిండ్లకుఁ బోవుచుండిరి.

నేను రామప్రాణబాబు ప్రభృతులము. ఆతఁడా యన్నదమ్ములను, ఆయింటికిఁ జెందిన యజమానురాలిని బిలిచి "ఇఁక నాకింటికిఁ బోవుటకు సెలవిండు! మీతోఁ గలసి నేనిచ్చట సుఖముగనే కాలక్షేపము చేసితిని. కాని నేనింటికిఁ బోక తీరదుగదా! ఎట్లయిన నిరాశ్రయుఁడను నేనొకటి రెండు మాటలు చెప్పఁ దలఁచితిని. [illegible] వినవలయును! చూచితిరా! మీలో మీరు స్వార్థపరులై యొకరికిఁ దోఁచినట్లు వారు పోయి పండువంటి సంసారమును పాడు చేసికొంటిరి! అన్నదమ్ములు విడిపోయి యెవరి సంపాదనతో వారు కాలక్షేపము చేయుటయే సుఖముగ నుండు నని దూరదృష్టిలేనికొందఱు కుతూహలపడుచుందురు. కాని యందువలన సుఖ మెంతమాత్రమును గలుగదు. కొన్ని గడ్డిపోచలను జేని దానితో నేనుఁగునైన బంధింపవచ్చును. అట్లే యన్నదమ్ముల యేకీభావముచే నెంతబలమైనఁ జేకూరఁగలదు. మీయీర్ష్యాద్వేషములవలనను, స్వార్థపరత్వమువలననే యిట్టి యున్నతి లభించె నని మీ రెంతమాత్రము ననుకొనవలదు. అట్లు భావించినచో మరల నిర్భ్రాంతిలోఁ బడిపోక తప్పదు. ఎన్నటికిని మీరు విడిపోమనియు నట్టి స్వార్థచింతనమువలననే యిన్నికష్టము లనుభవించితి మనియు, నిదివఱకు వలెనే వేఱుపడి యున్నచో నిప్పటి మహోన్నతస్థితి యెప్పటికిని లభింపదనియు జ్ఞప్తియం దుంచుకొనుఁడు! మీ రెట్టితప్పు గావించితిరో దానికిఁ దగినశాస్తి యైనది! పశ్చాత్తాపమువలన దానికిఁ బ్రాయశ్చిత్తముకూడ నైపోయినది. తుదకు మీ రెవరియదృష్టమునకుఁ దగిన ఫలమును వారందఱ గలిగిరి. బిడ్డయగు శచీశుని మరణము మీ కొక పాఠము నేర్పినది - ఎవరికొఱకు కూడఁబెట్టుట? ఎవరికొఱకు [illegible]
దాఁచి కుటుంబమువారి నందఱిని గష్టపెట్టుట?
మునిఁగిపోయెను! ఎంత యేడ్చినను, నెన్ని
మరలఁ దీసికొని రాఁగలి[illegible]

ష్టమే యన్నిటికిని మూలకారణము. ఎవనియదృష్టముబట్టి వాని యిష్టఫలములు లభించుచుండును. కాకున్నచో శచీసింగను రెండు లక్షల స్వర్ణముద్రలను బడయఁగలఁడా! మీ కెన్నఁడైన సంపాదించని యింతధనము వీనికిఁ గూడఁబెట్టి యియ్యఁగలదా? — పాంచకడీ మీ వంశమునకుఁ దిలకప్రాయుఁడు! ఈతని సంయమబలమువలననే మహారణ్యవాసిని యగు కాళీదేవి మీ మంటపాధిష్ఠాత్రి యైనది! ఈతని మాతృపూజాబలమువలననే మీకు విశ్వజననీప్రసాదము లభించినది." అని బోధించెను.

పిమ్మట నందఱును వినీతహృదయములతో రామప్రాణబాబుచరణములకు సాష్టాంగప్రణామములఁ గావించిరి. అంత నాతఁడు భార్యాసహితుఁడై వారియంపకముం గాంచి పరివారముతోఁగూడ పడవ నధిరోహించి స్వగ్రామమునకుఁ బయనము గావించెను.

22

పెద్దకోడలు జయంతి సుస్థిరభక్తిభావ హృదయముతో దేవీమందిర కార్యభార మంతయును వహించెను. దేవీభవనపరిచర్యలకై యనేక దాసదాసీజను లున్నను, మందిరమార్జనము, సభామందిర పరిష్కారము, నిర్మాల్యవిసర్జనము, రోగులకుఁ బథ్యాన్నపాచనము, మున్నగువాని లన్నియు నామెయే స్వయముగాఁ జేయుచుండెను. పాంచకడీ యాదేవికి నిత్యారాధనము గావించుచుండెను. తనకుఁ దోడుగా నింకొక పూజక బ్రాహ్మణునిగూడ నియోగించుకొనియెను.

ఒకనాఁడు పాంచకడీ దాసేశుని బిలిచి "చిన్నన్నయ్యా! ఈదేవి దయవలన వత్సరమున కైదువే లాదాయముగల భూసంపత్తి యేర్పడినది. ఆశ యనునది చాల చెడ్డది. దాని నెంతవఱకుఁ బోషించిన నంతవఱకు వర్ధిల్లుచునే యుండును. తృప్తి యనుమాట యెక్కడ?

ఇంకను "చాకిరీ" చేసి డబ్బు నంపాదించి యేమిచేయుదుము? ఈతల్లి సొమ్ము కొంత తీసికొని నీవు కలకత్తాకుఁ బోయి వైద్యాలయమునకుఁ గావలసినపరికరములు, మందులు మొదలగువానిని గొనితీసికొనిరమ్ము! దేవీదర్శనార్థమై వచ్చుచుండు యాత్రికులలో జబ్బుచేసినవారికిఁ జికిత్సా సేవ గావించుచు ధన్యజీవనమును గడపుచుండుట ధర్మముగాదా? దీన మానవసేవనముకంటెఁ బరమార్థమేమున్నది?" అని విన్నపము గావించెను. దానేశుఁడు పరమానందముతో నందు కంగీకరించి కలకత్తా ప్రయాణమునకు నంసిద్ధుఁ డగుచుండెను.

ఆ సాయంసమయమున నంతఃపుర మందిరమునకు వచ్చియున్న యాత్మేశ్వరుఁడగు దానేశునిం గాంచి శాంతిదేవి చిఱునవ్వునవ్వుచు, "మీరు కలకత్తాకుఁ బోవుట యీరాత్రిబండిమీఁదనేనా?" అని ప్రశ్నించెను.

దానే — (మందహాసముతో) ఔను! ఏమీ? నాప్రయాణమున కభ్యంతర మేమైన నున్నదా?

శాంతి — అభ్యంతరము లేదు - కాని యొకభయ మున్నది!

దానే — ఎందుకొఱకు భయము?

శాంతి — యంత్రజలముకొఱకు - అది యెంతో పరిష్కృత మైన దఁట గాదా?

దానే — అచ్చటియంత్రజలము పరిష్కృతమైన దనుమాట నిజమే-కాని యంతస్సారశూన్య మైనది! కాని యొడ్లు త్రెంచుకొని రివ్వునఁ బ్రవహించుచుఁబోవునదీజలమువలె నది యిచ్చవచ్చినట్లు పోఁజాలదు!

శాంతి — ప్రియుఁ డగునముద్రుఁడు దానివంకఁ గన్నెత్తి యొకసారియైనఁ గటాక్షింప కున్నప్పుడు గత్యంతరములేక యూతరంగిణి మహావేగముతో నముద్రాభిముఖముగఁ బ్రవహించి పోక యింకేమి చేయఁగలదు? పోకున్నచో నెవ్వ రానముద్రుని దనకొంతకు రప్పింపఁ

గలుగుదురు?

దానేశుఁ డప్పు డా యనింద్యసుందర పులకితగండస్థలమునం దొక ప్రీతిచుంబనముద్ర గావించి నవ్వుచు "వర్షజల మీయంత్రజలమునఁ బడకయే యున్నచో నాకోటినిర్భాగ్యులదాహము శాంతించుట కవకాశమేమున్నది?" అనియెను.

శాంతి — (నవ్వుచు) మరల నెప్పటికి వచ్చెదరు?

దానే — రేపటిరాత్రిబండిమీఁద వచ్చెదను.

శాంతి — అక్కడి మీ యా వైద్యాలయమునుగూడ నొకసారి చూచి వచ్చెదరా?

దానే — ఆ. పోయెదను. అవకాశమునుబట్టి యచ్చటఁగావలసిన యేర్పాటులు చేసి వచ్చెదను.

శాంతి — అట నున్నరోగికి మందులనుగూడ నిచ్చివచ్చెదరా?

దానే — ఆరోగి కిప్పుడు డాక్టరులమందు లక్కఱలేదు - భూతవైద్యుల మంత్రచికిత్సలును - నస్యములును గావలయును.

శాంతి — ఒకసారి మనశ్చీశు నెత్తికొని మఱిపోఁగూడదా?

దానే — బండివేళ యైనది. పోవలయును.

అని చెప్పి దానేశుఁడు వెడలిపోయెను. శాంతిదేవి సాశ్రునయనయై శయ్యపై నొరఁగెను. సరిగా తెల్లవారునరికి దానేశుఁడు కలకత్తా చేరుకొని బౌబజారునకుఁ బోయి చూచెను. అతని వైద్యాలయము కేవలము తెఱువఁబడిమాత్ర ముండెను. సేవకుఁ డాతనికి సలాము చేసెను. కాంపౌండరు వందనము చేసి యెదుట నిలువఁ బడియెను. దానేశుఁ డౌషధాలయ పరిస్థితింగూర్చి యాతని నడుగగా "మీరు వచ్చుట లేదు. మీకొకటిరెండుత్తరములుగూడ వ్రాసితిని. వానికిఁ బ్రత్యుత్తరమును లేదు. అందుచేత నిచ్చటి యితరపరిచారకుల నందఱిని సెలవిచ్చి పంపివైచితిని. ఈ సేవకునిమాత్ర ముంచుకొని నేనే యి

వైద్యాలయ కృత్యములను గావించు చుంటిని. మా జీతములును, కర్చులును బోఁగా గొంతలాభముకూడ వచ్చినది. మీకుఁ దెలిసియే యుండు ననుకొందును. యూధికాబీబీ మానవమయమందే తనధనమును వస్తువులను దీసికొని యిక్కడనుండి వెడలిపోయినది" అని చెప్పెను.

దానేశుఁడు వైద్యాలయ మంతయును బరీక్ష గావించెను. అందలి మందులును బరికరములును దేవీమందిరమునకు వచ్చురోగులకుఁ జికిత్స చేయుటకు జాలినన్నియుండె నని యాతఁ డూహించుకొనెను. అప్పు డాతఁడు సేవకుని, కాంపౌండరును దనతో రావలయునని కోరెను. వారందు కంగీకరించిరి. ఆవెంటనే యందలి సమస్త పరికరములను పెట్టెలలోఁ జేర్పించి రైలుపైఁ బంపుటకు సిద్ధపఱుపుఁ డని దానేశుఁడు వారి కాజ్ఞాపించెను. పిమ్మట నాతఁ డొకబండిమీఁద గంగాస్నానార్థము పోయెను. అతఁడు స్నానముచేసి మరల బండిపై నెక్కు చుండఁగా సమీపమందున్న రాధా ఘట్టమునకుఁ బార్శ్వమునఁ గూర్చుండి యున్న యొకయున్మాదిని యాతని కంటఁ బడియెను. అనేక లఘుబాల బాలిక లామెచుట్టును మూఁగి యుండి యామె పిచ్చిని మరింత వర్ధిల్ల జేయుచుండిరి. చూచిన మాత్రముననె యామె యూధిక యని దానేశుఁడు గ్రహింపఁ గలిగెను.

యూధికయే యాయున్మాదిని. ఆమెకన్నులు గుంటలుపడి నిప్పులను వర్షించుచుండెను. మేలిమి బంగరువంటి యామె నెమ్మేనిచాయ మలినపంకిలమై యుండెను. ఆ నవనీతకోమల తనువల్లి శుష్కించి పోయెను. ఆ సాహిత్యవిజ్ఞానము — ఆ రూప రసగంధ శబ్దస్పర్శాది సమస్తేంద్రియ జ్ఞానము — అంతయు విలుప్తమై పోయెను. దానేశుఁ డామె చెంతకుఁ బోయినను నామె గుర్తుపట్టఁ జాలకపోయెను. ఆవహాలే పల్కినచో భావాంతరము గలిగి యొకమాటయైన నాడకుండునా? కాని యామె యాతనితో మాటాడలేదు. సరిగదా! నాతనివంక చూడనే

లేదు. ఆ పావనజలకల్లోలనినాదిని యగు భాగీరథీసైకతమున, బహు జనాకీర్ణ తటసన్నిధానమున నిలువఁబడి యూథికను జూచిచూచి విచారించుటవలన నప్పు డాతనిహృదయమునం దొకతత్త్వజ్ఞాన ముదయించెను. ఆప్రేమ యంతయు నేమైపోయె నని యాతఁడు భావించెను – ఏ రూపమును జూచి, యే గానమును విని, యే బాహ్యగుణములకు ముగ్ధుఁడనై నే నామెను ప్రేమించితినో యా రూపగానగుణములకు స్థిరత్వ మెక్కడ నున్నది? యూథికకు రూప మున్నది; గుణ మున్నది; వయ సున్నది; మనోహరకటాక్ష విలాస మున్నది; వచనమాధుర్య మున్నది – అందుచేతనే నే నామెను ప్రాణాధికముగఁ బ్రేమించితిని. కాని యిప్పు డవి యన్నియును రూపు మాసిపోయినవి, ఆ రూపము పోయినది! ఆ గుణము పోయినది! వానితోఁ గూడ నా ప్రేమయును బోయినది! ఏమిది? ప్రేమకు స్థిరత్వము లేనేలేదా? – గంగాతటము నుండి యలవోక తెమ్మెరలు "తప తప" యని ధ్వనించుచు నాతని ప్రశ్నకు నదుత్తరము నిచ్చెను. ఆపిల్లవాయువులు "రూపము జడము! గుణమును జడమే-చైతన్యస్వరూప మగు నాత్మను జడముతో నాకర్షింప గల సమర్థు లెవ్వ రున్నారు? సుందరవదనముం గాంచి మోహాంధుఁడ వైతివి. బాహ్యగుణములకొఱ కున్మత్తుఁడ వైపోయితివి. ఆరూప గుణములు రెండును జడములే! ప్రకృతియే జడాత్మిక! కొన్ని జడపరమాణువులు జీవాత్మను మోహింపఁజేసి విభ్రాంతిం గూర్పఁగలవా? ఎన్నఁడు నట్లు చేయఁ జాలవు! కాని యీ జడపదార్థాంతరాళము నందు దివ్యమగు నీశ్వరశక్తి నిహితమై యున్నది. అందుచేతనే వానిలో నుండి యీశ్వర సంబంధ మగు ప్రేమవాహిని ప్రవహించు చున్నది. ఓమానవుఁడా! తపస్సు చేయుము! అప్పుడు నీకుఁ బరమేశ్వరుఁ డొక పెద్దసూదంటురాయి యనియు, మానవులందఱును లోహాణుస్వరూపు లనియు బోధపడఁ గలదు. మానవు లందఱును సర్వథా, సదా

యీశ్వరునిచేతనే యాకర్షితు లగుచున్నారు. అందఱు నాతనిఁ బడయుటకు శక్తికొలఁదిఁ బ్రయత్నించుచున్నారు. కాని రూపరసగంధ స్పర్శ శబ్దమయి యగు ప్రకృతి యాద్వారమున కడ్డపడి యున్నది. ప్రకృతిని నీవెంతకాలము కామినీమూర్తిగా భావించుచుందువో; దాని నుపభోగించుటకై వాంఛించుచుందువో యంతకాలము వఱకును నీవా జడబాహ్యపులచే నాకర్షింపఁ బడి దయారహితుఁడవై క్షమతాశూన్యుఁడవై జ్వాలామయదుఃఖ వేదనల ననుభవించు చుందువు. ఎప్పటికైన నీవు భార్యను మాతృభావమున దర్శింపఁ గలిగినచో నప్పుడే నీకాప్రకృతిబాధ లన్నియు నిశ్శేషములై పోవును. అప్పుడే నీవు స్వరూప ప్రేమయొక్క స్వరూపానందలాభముం గాంచుటకు సమర్థుఁడవు కాఁగలవు!" అని చెప్పుచుండెను.

ఆగాలి తిరిగిపోయినది! దానేశునిచూపులు యాధికవంకకుఁ దిరిగినవి! యాధిక కిప్పుడు బాహ్యజ్ఞానమే లేదు. ఆమె తనలోఁ దానే యేమో మాటాడుకొనుచుండెను. ఒకప్పుడు పకపక నవ్వుచుండెను. ఒకప్పుడు గొంతెత్తి యేడ్చుచుండెను. ఒకప్పుడు నిస్తబ్ధ యగుచుండెను. దానేశుఁడు కొంతసేపటివఱకును నిలువఁబడి చూచెను. అంతలో నింత వఱకును గూర్చుండియున్న యాధిక లేచి నిలువఁబడియెను. అప్పు డామె యున్మత్తనయనద్వయమునుండియుఁ నశ్రుధారలు ప్రవహించు చుండెను. ఆమె యున్మత్తవికృతస్వరముతో "పాంచకడీ! ప్రాణ ప్రియుఁడ వగు పాంచకడీ! నేనే నిన్నుఁ జంపుకొంటిని. నేను పిశాచిని! — రమ్ము ప్రియమిత్రమా! రమ్ము! రమ్ము! నాపయ్యెద చెఱఁగు పఱచెదను — నీవిం దాసీనుఁడ వగుము! నేను నిన్నే ప్రేమించి తిని — పువ్వువలెఁ బ్రేమించితిని! — పిట్టవలెఁ బ్రేమించితిని — బిడ్డవలెఁ బ్రేమించితిని — అయినను నెంతయో యధికముగఁ బ్రేమించితిని! ఇంతటి ప్రేమ నేనిదివఱ కెవ్వరియెడలను గలిగి యుండలేదు — కాని నా

యెట్టయెదుట నీ ప్రేతముఖమా? మగఁడు దోషమును నానెత్తిపైఁ బెట్టి పోయెదవా? అహ్హాహ్హాహ్హా! పోవద్దు పోవద్దు! నిన్నుఁ బట్టుకొని తీరెదను. ఎక్కడకుఁ బాఱిపోయెదవు?" అని ప్రలపించుచు యూధిక తన్మయురాలై పఱుగెత్తి పోవుచుండెను. అల్లరిపిల్లలు "పిచ్చిది! పిచ్చిది!" అని కేకలు వైచుచు నామెను వెంబడించిరి. కాని యందొక్కరును నామెను కలిసికొనలేకపోయిరి.

దానేశుఁడామెయవస్థఁ గాంచి చాల విచారించెను. ఆతఁడు సంక్షుభిత వికలచిత్తముతోఁ బండిపై నెక్కిపోయెను.

ఆనాటి రాత్రియే యూతనివైద్యాలయము సందలి వస్తువుల నన్నిటిని దీసికొని రైలులో పార్సెలు చేయించి తానును శోణపురమునకు బయలుదేఱి వచ్చెను. అప్పటినుండి దానేశుఁడు పాంచకడీ దేవీమందిర పక్షమున డాక్టరుగా నుండి రోగులకు జికిత్సగావించుటలో తనజీవిత మంతయును సుఖముగాఁ గడపివైచెను. ఆనాటినుండియు నాయన్న దమ్ములు నలువురు నైకమత్యముతోఁ దమతమజీవితములను సుఖమయములుగఁ జేసికొనుచుండిరి. అప్పటినుండియు నా కుటుంబమునకు లభియించిన శుభయోగము దేవదేవుని కరుణాకటాక్షవీక్షణములచేఁ గ్రమ క్రమాభివృద్ధి నందుచుండెను!

సంపూర్ణము

సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి. 5347/1949

ఆయుర్వేద యోగ ముక్తావళి

గ్రంథకర్త — పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు.

ఇందులో, కషాయాలూ, చూర్ణాలూ, ఘృతాలూ, తైలాలూ, లేహ్యాలూ, కజ్జలిఔషధాలూ, వంటఔషధాలూ, ఆసవాలూ, అరిష్టాలూ వీటికి సంబంధించిన ముఖ్యయోగాలన్నీ కూర్చబడ్డాయి, ఒక్కొక్క ఔషధానికి విద్వద్వైద్యుల వాడుకలో వుండిన ఒక్కొక్క యోగమే పొందుపరచబడ్డది. శ్రీ శాస్త్రిగారు, తమ గంధర్వఫార్మసీలో ఔషధాలు తయారుచెయ్యడంలో 30 సంవత్సరాలుగా ఆర్జించిన అనుభవం అంతా యిందులో క్రోడీకరించారు. తెనుగుభాషలో, ఇంత వరకూ, ఇంత ఉపయోగకరమైన వైద్యగ్రంథం మరొకటి లేదు. శ్రీ శాస్త్రిగారి రచనామాధుర్యం తెలిసినవారికి వారి టీక ఎంత సులభంగానూ, ఎంత సరళంగానూ వుంటుందో వేరే చెప్పనక్కరలేదు. 300 పేజీల గ్రంథం, కాలికోబైండు. వెల 4—0—0 మాత్రమే.

వైద్యక పరిభాష

ఇదిన్నీ పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు రచించినదే. యుర్వేదవైద్యానికి సంబంధించిన పరిభాషాపదాలు ఎన్నో ఇందులో క్కగా వివరింపబడ్డాయి. ఇది చెంత ఉంచుకున్నవారు ఎలాంటి ష్ట వైద్యగ్రంథం అయినా సులువుగా బోధపరుచుకోవచ్చు. తి వైద్యునకూ ఇది మిక్కిలి ఆవశ్యమైనది. వెల 4—0—0 మాత్రమే.